
# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక


01-06-2026 సంపుటి-4 జూన్/జూలై సంచిక -3 రూ 50/-





# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక



## సుమతి పాఠకులకు
## తెలుగు సాహితీ ప్రియులకు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు
## గత 3 సంవత్సరాలుగా
# సుమతి
## (సమగ్ర సకుటుంబ మాసపత్రికను)

**మీ ప్రేమానురాగాలతో ఆదరాభిమానాలతో ఆదరిస్తున్నందుకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూ**

**- ఎడిటోరియల్ బోర్డ్**

## రచనలకు ఆహ్వానం

యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి.

రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com



## సుమతి పరివారం


**సుమతి**

మాసపత్రిక

సంపుటి : 4 సంచిక:2

మే 2026





**సంపాదకురాలు**

అవుతు శ్రీవిద్య

**సహ సంపాదకులు**

శ్రీనివాస్ ఈదర

**ముఖచిత్రం**

మోక్ష

**గ్రాఫిక్స్**

జ్ఞానిక



చందా వివరాలు

సంవత్సర చందా రూ 500

ఐదేళ్ళ చందా రూ 2500

ప్రకటనలు , చందాలకు మరియు

అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathi.salahaalu@gmail.com

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,

గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

అనివార్య కారణాల వల్ల జూన్ నెల సంచిక విడుదల చెయ్య లేక పోయినందుకు చింతిస్తున్నాము .జూన్ /జూలై కలిపి ఈ మాసం సంచిక ను విడుదల చేస్తున్నాము . మా అభిమాన పాఠకులు అర్థం చేసుకుంటారని ఆశి స్తూ ..

మీ

**సుమతి**

## సుమతి – సుభాషితాలు

పేరు ప్రతిష్టల కోసం పాకులాడుతారు
ప్రాణం పోగానే శవం అనే పిలుస్తారు
నిమిషం కూడా నట్టింట్లో నిలువనీయరు
కనికరం లేకుండా కాటికి పంపుతారు

# COGNIFUSE TECHNOLOGIES LTD

A Unit of SU-MATHI Group

## BECOME MASTER IN AI

### LEARN AI FULL STACK

01 Machine learning

02 Deep learning

03 Generative AI & LLMs

04 Agentic AI

05 Quantum Computing

06 Explainable AI (XAI)

💡 **Hands-on Experience** embedded in every course

📜 **Certification** awarded on project completion

| DURATION | MODE | FEE |
|---|---|---|
| 30 Days | Online<br>BATCH STARTS July 10th | Rs. 10000 |

Timings: 6.30 PM to 8.00 PM

REGISTER NOW

https://forms.gle/tmGrmzXsn8as3Msk9

Powered by COGNIFUSE TECHNOLOGIES LTD, A Unit of SU-MATHI Group



# ముఖచిత్ర కథ



## ఎస్. జానకి

## దివికేగిన మధుర గాయని

నీలి మేఘాలలో గాలి కెరటాలలో నీవు పాడే పాట వినిపించునే వేళ.. అనే పాట వినిపించినప్పుడు దిగులంతా పోయి మనసు దూదిపింజలా తేలికవుతుంది.

మేఘమా దేహమా మెరవకే ఈ క్షణం.. మెరిసినా కరుగు నీ యవ్వనం.. ఈ పాట విన్నప్పుడు సన్నని విషాదంతో గుండె బరువెక్కుతుంది.నీ లీల పాడెద దేవా.. అని నాదస్వరంతో ఆ గొంతు పోటీ పడుతుంటే.. ఈమె పలకలేని స్వరం వుందా అనిపిస్తుంది.

శివదీక్షాపరురాలనురా.. అనే ఘనం శీనయ్య పదం పాడుతుంటే ఇంతకన్నా శృంగార భావవ్యక్తీకరణ ఉంటుందా? అనిపిస్తుందిఇంకా ఇలా చెప్పాలంటే ఎన్నో పాటలు.. ఆమె పాడిన వేల పాటల్లో మంచి పాటలు ఎంచడం ఎంత కష్టమైన పని.

పైన చెప్పిన పాటలలో ప్రతిభంతా ఆమె దేనా? ఆ పాట వెనక పనిచేసిన రచయితలూ, సంగీత దర్శకులు, నటించినవారు, చిత్రీకరించిన వారూ లేరా? అంటే ఉన్నారు. కానీ రచయిత రాసిన సాహిత్యాన్ని, సంగీత దర్శకుడి బాణీనీ జాగ్రత్తగా ఆకళింపు చేసుకుని, ఆ పాటకు మెరుగులు దిద్ది.. తన గొంతులో సొగసుగా పలికించడ మనే పని అత్యంత ప్రతిభా వంతంగా చేశారామె.

అందుకే ఇళయారాజా లాంటి సంగీత దర్శకులు తమ పాటలు ఆమే పాడాలని పదే పదే కోరి, వెంటపడి మరీ పాడించుకునే వాళ్లు. ఈ మాట జానకి తన ఇంటర్వ్యూల్లో చాలా సార్లు చెప్పారు.ఆవిడ గొంతు సన్నగా తీగలాగా సాగుతూ, పై స్థాయిలో శ్రుతులు కూడా అవలీలగా పలుకుతూ అలరిస్తుంది.

గాయనీ గాయకులకు అనుకరణ అనేది ప్రధానంగా వచ్చి వుంటుంది. మిమిక్రీ కాదు అది మళ్లీ వేరే. అలా మిమిక్రీ చేస్తూ నటులను అనుకరిస్తూ పాడేది బాలసుబ్రహ్మణ్యం. ఈ అనుకరణ ఆవిడ చాలా బాగా చేస్తారు. అందుకే ఆవిడ ఏ రకమైన పాటయినా అంటే సోలో అయినా, యుగళమైనా, క్లబ్ సాంగయినా ,లాలి పాటయినా, ఏదైనా పాడి మెప్పించ గలరు.

అంతే కాదు రెండేళ్ల పిల్ల లాగానూ, 90 ఏళ్ల ముసలమ్మ లాగానూ, టీనేజి పిల్లవాడి లాగానూ కూడా పాడి మెప్పించగలరు.ఇన్ని వేల పాటలు పాడి ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానం సంపాదించిన యస్.జానకి గాన ప్రస్థానం ఎలా మొదలయిందో ఒక సారి పరిశీలిస్తే ఆమె కృషి ఎంతటిదో తెలుస్తుంది. ఆమె అసలు పేరు శిష్ట్లా జానకి. తల్లిదండ్రులు శిష్ట్లా శ్రీరామమూర్తి, సత్యవతి. ఆమె పుట్టింది గుంటూరు జిల్లాలోని రెపల్లె దగ్గరున్న "పల్లపట్ల" అన్న గ్రామంలో. తండ్రి స్కూల్ టీచర్‌గా పనిచేసేవారు. ఆమె చాలా చిన్నతనం నుంచే ఏ పాటయినా ఇట్టే పట్టేసి పాడుతూ వుండేవారు.

ప్రత్యేకంగా సంగీతం నేర్చుకున్నది తక్కువ. ఏదైనా సరే అనుకరించడం ఆమె బాగా వచ్చేది. ఒకసారి వాళ్ల ఊరిలో సర్కస్ వస్తే, ఆ సర్కస్‌లో పిల్లని అనుకరిస్తూ పిల్లి మొగ్గలేసి, రూపాయి బిళ్ల నోటితో అందుకున్నానని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు.ఆమె తండ్రి ఉద్యోగ రీత్యా కరీంనగర్ దగ్గరున్న సిరిసిల్లలో చిన్నతనమంతా గడిపారు. ఆ రోజుల్లో చూసిన సినిమాల్లో పాటలు ఆమె అచ్చంగా అలాగే పాడుతుంటే అందరు మరీ మరీ పాడించుకుని వినేవారు. జానకి అక్కచెల్లెళ్లంతా కూడా బాగా పాడే వారట.కుటుంబం రాజమండ్రిలో ఉన్నప్పుడు తల్లి బలవంతం మీద గాడవల్లి పైడిస్వామి అనే నాదస్వర విద్వాంసుడి వద్ద ఒక సంవత్సర కాలం జానకి సంగీతం నేర్చుకున్నారు.జానకి పాటవిని "నీకు సరిగమలు నేర్పవలసిన పనిలేదు. అవి నీగొంతులోనే పలుకుతున్నాయి." అని చెప్పి నేరుగా "నగుమోము గనలేని" అనే త్యాగరాజ కీర్తన నేర్పడం మొదలు పెట్టారు.

జానకి ఒక సంవత్సరం సంగీతం నేర్చుకున్నాక ఆయన కాలంచేశారు. ఆ తర్వాత ఆమె గురువు దగ్గర సంగీతం నేర్చుకోలేదు. కర్ణాటక సంగీతం మీద తనకి పెద్దగా ఆసక్తి లేదనీ, హిందీ సినిమా పాటలు, తెలుగు సినిమా పాటలు బాగా పాడేదాన్నని ఆమె చెబుతారు.హిందీలో లతా గొంతే తనకి గురువని చెబుతారు జానకి. లతా పాట పాడే విధానం తనని బాగా ఆకర్షించిందనీ ఆమె పాడిన "రసికబలమా" అనే పాట తను ఎవరు పాడమన్నా పాడేదాన్నని చెబుతారు. అలాగే ఘంటసాల, లీల, సుశీల.. వీరి పాటలు కూడా పాడే వారట. తండ్రి మరణించిన తర్వాత అక్కాబావల దగ్గర హైద్రాబాద్‌లో జానకి వుండేవారు.ఆమె బావగారు గరిమెళ్ల నరసింహా రావు మంచి సంగీత విద్వాంసులు. ఆయన కుమారుడే నేడు అన్నమయ్య ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న ప్రముఖ సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్.బావ గారింట్లో వుంటూ లలిత సంగీత కచేరీలు చేస్తున్న జానకి డాక్టర్ చంద్రశేఖర్ దృష్టిలో పడింది. ఆయన ఒక మిమిక్రీ కళా కారుడు. తక్కువ వ్యవధిలో అనేకమంది ప్రముఖుల వేషాలు వేసి మిమిక్రీ చేస్తుండేవారు. ఆయన మేకప్ మార్చుకునే వ్యవధిలో జానకి పాట వుంటే బాగుంటుందని భావించారు. దీనికి జానకి బావగారు కూడా ఒప్పుకున్నారు.

అలా కొంత కాలం జరిగాక ఆయన జానకి పాట అందరూ వింటే బాగుంటుందని భావించారు. అప్పుడే ఏవీఎం స్టూడియోకి ఒక సిఫారస్ లెటర్ రాస్తే వాళ్లు రమ్మన్నారు. జానకి వెళ్లి అక్కడ పాడగానే వాళ్లు ఆనందించి స్టాఫ్ ఆర్టిస్టుగా తీసుకున్నారు.జానకి మొదటగా 1957లో తమిళ్ సినిమా "విధియున్ విలయాట్టు" కోసం పాట పడారు. టీ చలపతి రావు దర్శకత్వంలో పాడిన ఈ పాట, సినిమా రిలీజ్ కాకపోవడంతో వెలుగు చూడలేదు.ఆ వెంటనే, అదే సంవత్సరంలో తెలుగులో తిలక్ దర్శకత్వంలో వచ్చిన "ఎంఎల్ఏ" సినిమాలో పాడే అవకాశం లభించింది. పెండ్యాల దర్శకత్వంలో ఘంటసాలతో కలిసి "నీ ఆశ అడియాస" అనే పాట పాడారు. ఆ తర్వాత తనకి బాగా పేరు తెచ్చిన పాట ఎస్ఎం సుబ్బయ్య నాయుడి దర్శకత్వంలో "కొంజుం సెలంగై"1962) సినిమాలో "సింగార వేలనే దేవా. దీనిలో నాదస్వరం వాయించింది కారైకురుచి అరుణా చలం. ఆయనతో పోటీగా పాడే గాయని కోసం చాలామందిని అడిగారట. చివరికి లతా మంగేష్కర్‌ను కూడా సంప్రదించారట. ఇలా వెదికేటప్పుడు గాయని లీల.. జానకి పేరు సూచించారట. ఆమె ఒక్కతే పాడగలదు అంత పై శ్రుతిలో అని చెప్పారట.

అయితే ఈ పాటలో నాదస్వరం ముందే రికార్డు చేసి పెట్టారు. అది విని జానకి అలాగే పాడారు. అయితే పాటలో ముందు జానకి పాడితే దానికి అనుగుణంగా నాదస్వరం వాయించినట్లు వినపడుతుంది. ఆ తర్వాత ఇదే పాట "నీలీల పాడెద దేవా" అని తెలుగులో కూడా ఆమెనే పాడారు.ఇక అక్కడ నుంచి ఆమె గాన ప్రస్థానం వేగంగా సాగింది. 1957 నుంచి 2016వరకూ కొన్ని వేల పాటలు వివిధ భాషల్లో ఆమె పాడారు. 2016 నుంచి ఆమె పాడటం ఆపేస్తున్నానని ప్రకటించారు.★★★

# నా తెలంగాణ

నా తెలంగాణ

– దాశరధి

కోటి తెలుగుల బంగారు కొండక్రింద
పరచుకొన్నట్టి సరసులోపల వసించి
ప్రొద్దు ప్రొద్దున అందాల పూలుపూయు
నా తెలంగాణ తల్లి; కంజాత వల్లి

వేయిస్తంభాల గుడినుండి చేయిసాచి
ఎల్లొరా గుహ లందున పల్లవించి
శిల్పిఉలి ముక్కులో వికసించినట్టి
నా తెలంగాణ, కోటి పుణ్యాల జాణ

మూగవోయిన కోటి తమ్ముల గళాల
పాట పలికించి కవితా జవమ్ము కూర్చి
నా కలానకు బలమిచ్చి నడిపినట్టి
నా తెలంగాణ, కోటి రత్నాల వీణ

# నడుస్తున్న చరిత్ర



## చైనా దగ్గర అణ్వాయుధాలు

చైనా తన అణ్వాయుధాల సంపత్తి, వారి వ్యూహం విషయంలో చాలా రహస్యంగా వ్యవహరిస్తోంది. తన అణు విధానం ప్రాథమికంగా ఆత్మరక్షణ కోసమేనని ఆ దేశ అధికారిక వైఖరి తెలియజేస్తోంది.

'ముందుగా అణ్వాయుధాలను ఉపయోగించం' (నో ఫస్ట్ యూజ్ ) అనే విధానాన్ని అది నిరంతరం నొక్కిచెబుతోంది.కానీ అదే సమయంలో, త్రైపాక్షిక అణ్వాయుధ నియంత్రణ చర్చలలో అమెరికా, రష్యాలతో కలిసి చేరాలనే ఆహ్వానాన్ని చైనా తిరస్కరిస్తోంది కూడా.ఇటీవల సంవత్సరాల్లో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాన్ని వేగంగా ఆధునీకరించుకుందని పశ్చిమ దేశాల నిపుణులు అంటున్నారు.

ఆ దేశాల అంచనాల ప్రకారం.. 2023 నుంచి 2025 మధ్య కాలంలో.. చైనా ఒక్కో ఏడాదికి సుమారు 100 కొత్త అణ్వాయుధాలను సమకూర్చుకుంది. అయితే, గత ఏడాది కాలంగా, ఈ పెరుగుదల కాస్త తగ్గి, 20కి చేరింది.

పశ్చిమ దేశాల మీడియా కథనాల ప్రకారం, చైనా తన మిసైల్ సైలో వ్యవస్థను కూడా గణనీయంగా బలోపేతం చేసుకుంది.''సెకండ్ స్ట్రైక్ ''ను అంటే ప్రతీకార అణుదాడిని చేపట్టేందుకు తన సామర్థ్యాన్ని మెరుగుపర్చుకోవడమే చైనా ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

మిసైల్ సైలో అంటే.. భూగర్భంలో నిర్మించిన క్షిపణి ప్రయోగ కేంద్రం.దీనిని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణులు లేదా మధ్య శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను నిల్వ చేయడానికి, ప్రయోగించడానికి ఉపయోగిస్తారు.

తన అణ్వాయుధ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు బీజింగ్ ఏమాత్రం జంకడం లేదు. 2024లో బీజింగ్ తన నిరాయుధ ఖండాతర బాలిస్టిక్ క్షిపణిని పసిఫిక్

# నడుస్తున్న చరిత్ర

మహాసముద్రంలోకి ప్రయోగించింది.రెండో ప్రపంచ యుద్ధంలో సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించిన వార్షికోత్సవాల కోసం 2025లో ఒక పరేడ్‌ను నిర్వహించింది. ఇందులో తొలిసారి 'న్యూక్లియర్ ట్రయాడ్'ను ప్రదర్శించింది. దీనిలో భూమి, సముద్రం, ఆకాశం నుంచి ప్రయోగించగలిగే అణ్వాయుధ వ్యవస్థలు ఉన్నాయి.దీనిలో భూమి, సముద్రం, ఆకాశం నుంచి ప్రయోగించగలిగే అణ్వాయుధ వ్యవస్థలు ఉన్నాయి.

బీజింగ్ తన తన అణ్వాయుధాల సంపత్తిపై ఎక్కువ సమాచారాన్ని బహిరంగంగా వెల్లడించడం లేదు. తమ అణ్వాయుధ విధానం ''స్థిరంగా, నిలకడగా, ఆచరణాత్మకంగా'' సాగుతుందని మాత్రం అధికారికంగా తెలిపింది. ప్రధానంగా ఆత్మ రక్షణ కోసమే ఇది అవసరమని నొక్కి చెప్పింది.

కనీస స్థాయిలోనే తన అణ్వాయుధాలు ఉంచుకున్నామని, అంటే, తమ దేశ భద్రతకు అవసరమైనంతేనని చైనా పదేపదే చెబుతోంది. తాము అణ్వాయుధ పోటీలో ఎన్నడూ పాల్గొనలేదని, ప్రపంచ వ్యూహాత్మక సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషించామని కూడా అది నొక్కి చెబుతోంది.

చైనా తన అణ్వాయుధాగారాన్ని వేగంగా విస్తరిస్తోందన్న ఆరోపణలను "నిరాధారమైన ఊహాగానాలు, ప్రచారం" అని కొట్టిపారేసింది.చైనా కూడా మొదట అణ్వాయుధాలను వాడకూడదనే విధానాన్నే (''నో ఫస్ట్ యూజ్'' పాలసీని) తరచూ ప్రోత్సహిస్తోంది.

2024లో చైనా అణ్వాయుధాల కోసం ''నో ఫస్ట్ యూజ్'' (ఎన్ఎఫ్‌యూ) విధానాన్ని తీసుకొచ్చింది. అణు నిరాయుధీకరణ ఒప్పందం (ఎన్‌పీటీ) అమలు దిశగా ఇదొక ఆచరణాత్మక అడుగుగా అభివర్ణించింది. ఎన్ఎఫ్‌యూ విధానాన్ని అవలంబించాలని ఇతర అణ్వస్త్ర దేశాలను చైనా కోరింది. అంతేకాకుండా, అణ్వాయుధాలు లేని దేశాలపై ఈ ఆయుధాలను ఉపయోగించకూడదని లేదా ఉపయోగిస్తామని బెదిరించకూడదని తెలిపే ఒప్పందంలోకి ఆ దేశాలు రావాలని ప్రతిపాదించింది.

అయితే.. వాషింగ్టన్, మాస్కోతో త్రైపాక్షిక ఆయుధ నియంత్రణ చర్చలలో పాల్గొనాలనే అమెరికా ప్రతిపాదనను మాత్రం బీజింగ్ పదేపదే తిరస్కరిస్తోంది.అమెరికా–రష్యా మధ్య కుదిరిన సరికొత్త వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందానికి (ఎస్‌టీఏఆర్‌టీ) ఫిబ్రవరిలో కాలం తీరనున్న నేపథ్యంలో ఈ డిమాండ్ మరింత పెరిగింది.

ఈ డిమాండ్లు "సహేతుకమైనవి కావు, అనవసరమైనవి, ఆచరణ సాధ్యం కానివి" అని చైనా అధికారులు అభివర్ణించారు.ప్రపంచంలోని అణ్వాయుధాలలో అధిక భాగం అమెరికా, రష్యాల వద్ద ఉన్నాయని, అందువల్ల నిరాయుధీకరణకు ప్రాథమిక బాధ్యత ఈ రెండు దేశాలదేనని చైనా అధికారులు వాదిస్తున్నారు.

చైనా గోప్యత పాటిస్తున్నప్పటికీ.. ఇటీవల కాలంలో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాలను వేగంగా ఆధునీకరిస్తుందని పశ్చిమ దేశాల నిపుణులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ భద్రత సంస్థ ఎస్ఐపీఆర్ఐ (సిప్రి) 2026 నివేదిక ప్రకారం.. 2026 జనవరి వరకు.. చైనా వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్‌లు సుమారు 620 ఉన్నాయి. ఈ సంఖ్య గతేడాది 600.ఎస్ఐపీఆర్ఐ ప్రకారం.. 2023 నుంచి 2024 మధ్య కాలంలో చైనా తన ఆయుధ నిల్వలలో 90 వార్‌హెడ్‌లను పెంచుకుంది. 2024 నుంచి 2025 మధ్య కాలంలో ఈ సంఖ్యను మరో 100 పెంచుకుంది.

# నడుస్తున్న చరిత్ర

గత పదేళ్లలో ఇది చాలా వేగవంతమైన పెరుగుదల. కానీ, ఇప్పుడు ఈ వేగం కాస్త నెమ్మదించింది. 2030 నాటికి చైనా వద్ద అణ్వాయుధాలు 1000కి పైగా ఉండొచ్చని అమెరికా రక్షణ విభాగం తన 2024 నివేదికలో అంచనావేసింది.2022 నివేదికలో 2035 నాటికి ఈ సంఖ్య 1500కి చేరుతుందని అంచనావేసింది. అయితే, ఈ అంచనాను 2024 నివేదికలో చేర్చలేదు.

2030 నాటికి చైనాలో వెయ్యికి పైగా అణ్వాయుధాలు ఉన్నప్పటికీ.. అమెరికా, రష్యాల వద్ద ప్రస్తుతమున్న అణ్వాయుధ నిల్వలతో పోలిస్తే కేవలం నాలుగో వంతు మాత్రమే దీనివద్ద ఉంటాయని సిప్రి తెలిపింది.

దేశంలోని ఉత్తర భాగంలో ఉన్న మూడు అతిపెద్ద సైలో ప్రాంతాలకు వందల సంఖ్యలో క్షిపణులను చైనా మోహరించడంపై సిప్రి ఆందోళన వ్యక్తం చేసింది. అదేసమయంలో, ఈశాన్య పర్వత ప్రాంతాల్లో కొత్తగా 30 సైలోలను ఏర్పాటు చేసే పనిలో ఉంది చైనా.

చైనా వాయువ్య ప్రాంతమైన జిన్‌జియాంగ్ ఎడారిలో భారీ నిర్మాణాలను ఏర్పాటు చేశారని మే నెలలో రాయిటర్స్ నివేదిక పేర్కొంది.ఇక్కడ 80కి పైగా ప్రయోగ వేదికలు, పటిష్టమైన బంకర్లు, అష్టాగోనల్ కమాండ్ సెంటర్లు నిర్మించారు.ఈ సన్నాహాలను సైలో–ఆధారిత, మొబైల్ క్షిపణులు రెండింటికీ మద్దతు ఇవ్వడానికి ఏర్పాటు చేశారు.ఇది చైనా ప్రతీకార అణుదాడిని లేదా “సెకండ్ స్ట్రైక్” సామర్థ్యం గణనీయంగా బలపడటాన్ని సూచిస్తుంది

పశ్చిమ దేశాల డేటాపై చైనా ప్రభుత్వ మీడియా స్పందించనప్పటికీ, బీజింగ్ ఇటీవల ఏళ్లల్లో తన అణు సామర్థ్యాలను బహిరంగంగా ప్రదర్శిస్తోంది.ఉదాహరణకు, 2024లో చైనా నిరాయుధ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పసిఫిక్ మహాసముద్రంలోకి ప్రయోగించింది. 1980 తర్వాత ఇలా జరగడం ఇదే మొదటిసారి.

అయితే, చైనా రక్షణ శాఖ దీనిపై తక్కువ సమాచారం అందించినప్పటికీ, హవాయి దీవులకు ఆగ్నేయంగా



# నడుస్తున్న చరిత్ర

2,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని డీఎఫ్–31ఏజీ క్షిపణి ఛేదించిందని చైనా మీడియా నివేదించింది.

ఈ క్షిపణి 12,000 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణించింది.దాని దాడి సామర్థ్యం ఎంతగా ఉందంటే... అది దక్షిణ ధ్రువం, యూరప్ ఖండం మొత్తం, అమెరికా పశ్చిమ తీరంలోని ప్రధాన నగరాలను కూడా చేరుకోగలదని మీడియా నివేదికలు తెలిపాయి.

ఈ ప్రయోగం ఉద్దేశ్యం వ్యూహాత్మక సందేశాన్ని చేరవేయడమేనని చైనా సైనిక నిపుణుడు ద్యూ వెన్లాంగ్ తెలిపారు. చైనాకు బలమైన లాజిస్టిక్స్, మ్యాపింగ్ సామర్థ్యాలు ఉన్నాయని నిరూపించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

తమ క్షిపణులు ఎలాంటి వైమానిక రక్షణనైనా, క్షిపణి నిరోధక వ్యవస్థనైనా ఛేదించగలవనే విశ్వాసంతో చైనా ఉందని ఆ నిపుణుడు పేర్కొన్నారు.

ఇదే సమయంలో తైవాన్ సైనిక నిపుణులు మాత్రం ఈ పరీక్షను భిన్నమైన కోణంలో చూస్తున్నారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో అవినీతికి వ్యతిరేకంగా ఒక అతిపెద్ద ఉద్యమం చేపట్టినప్పుడు ఈ పరీక్ష జరిగినట్లు తెలిపారు.

అదే సమయంలో రాకెట్ ఫోర్స్‌కు చెందిన చాలామంది సీనియర్ అధికారులను తొలగిస్తున్నారు.

★★★★

# అంతర్నేత్రం



## మన జీవితాన్ని నడిపించేది ఎవరు?

. అసలు మన జీవితాన్ని నడిపించేది ఏది?
1 బ్రహ్మదేవుడు రాసిన తలరాతనా?
2 మనం చేసుకున్న కర్మఫలమా?
3 దేవుడు ఆడిస్తున్న నాటకమా?
4 విధి అనే శక్తి ప్రభావమా?
5 గ్రహచారమా?
6 వాస్తు దోషమా?
7 ఏదో యాదృచ్ఛికంగా జరిగిపోతుందా?
8 లేక మన ఇష్టానుసారమే జరుగుతుందా?

ఈ ప్రశ్నలను ఒక్కొక్కటిగా పరిశీలిద్దాం.

1. బ్రహ్మదేవుడు రాసిన తలరాతనా?
బ్రహ్మదేవుడు అందరికీ సమానమైన సృష్టికర్త అయితే, ఆయనకు ఎవరి మీద ప్రేమా, ద్వేషమా ఉండకూడదు.
అయితే ఎందుకు ఒకరు ధనవంతులు, మరొకరు పేదవారు?
ఎందుకు ఒకరు ఆరోగ్యంగా పుడతారు, మరొకరు అనారోగ్యంతో పుడతారు?
కాబట్టి బ్రహ్మదేవుడు పక్షపాతంతో రాశాడని చెప్పడం సరైనది కాదు.

2. దేవుడు ఆడిస్తున్న నాటకమా?
దేవుడు నాటకం ఆడిస్తుంటే అందరికీ ఒకే పాత్ర ఇవ్వాలి.
కానీ వాస్తవంలో ఒకరు గుడ్డివారు, ఒకరు కుంటివారు, ఒకరు అందగారు, మరొకరు సాధారణ రూపంతో ఉంటారు.
ఒకరు రాజులా జీవిస్తారు, మరొకరు కూలీలుగా జీవిస్తారు.
దేవుడు అన్యాయం చేసే వాడు కాదు.
అందువల్ల ఈ భేదాలకు కారణం దేవుడు మాత్రమే అని చెప్పడం పూర్తిగా సరిపోదు.

3. విధి ఆడిస్తున్న నాటకమా?
విధికి స్వంత ఇష్టాయిష్టాలు ఉండవు.
అది అందరినీ ఒకే విధంగా నడిపించాలి.
కానీ ప్రతి ఒక్కరి జీవితం వేరుగా ఉంది.
అందువల్ల విధి మాత్రమే కారణం అని కూడా చెప్పలేం.

4. జీవితం ఏదో అలా గడిచిపోతుందా?
అది కూడా నిజం కాదు.
మనం విశ్రాంతిగా నిద్రపోవాలని అనుకున్నా పరిస్థితులు లేపుతాయి.
చేయకూడదనుకున్న పనులు కూడా చేయాల్సి వస్తుంది.
జీవితం మనల్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది.

5 ఏ గ్రహచారమైన తన కర్మ సిద్ధాంతం మీదనే నడుస్తుంది
ప్రారబ్ధ కర్మలు
ఆగామి కర్మలు
సంచిత కర్మలు మూడు

అనుభవించే కర్మలు
అనుభవించబోయే కర్మలు
తర్వాత మిగిలి ఉన్నవి తర్వాత వచ్చే కర్మలు

6 ఏ వాస్తు దోషమైనా కర్మ సిద్ధాంతం మీదే ఆధారపడి ఉంటుంది నీవు ఎలాంటి ఇంట్లో ఉండాలి ఎలాంటి ఇంట్లో ఉండకూడదు అనేది కర్మ సిద్ధాంతం నిర్ణయిస్తుంది

7. మన ఇష్టానుసారమే జరుగుతుందా?
ప్రతి మనిషి ధనవంతుడు కావాలని కోరుకుంటాడు.
అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.
అందరూ సుఖంగా జీవించాలని కోరుకుంటారు.
కానీ అందరికీ అలా జరగదు.
అంటే జీవితం పూర్తిగా మన ఇష్టానుసారం కూడా నడవడం లేదు.

8. మరి అసలు కారణం ఏమిటి?
ఇక మిగిలేది కర్మ సిద్ధాంతం.
ఎవరు ఏ విత్తనం వేస్తారో అదే మొలకెత్తుతుంది.
ఎవరు ఏ కర్మ చేస్తారో అదే ఫలితంగా వారికి తిరిగి వస్తుంది.

బ్రహ్మదేవుడు కూడా ఆ కర్మకు అనుగుణంగానే తలరాతను వ్రాస్తాడు.దేవుడు కూడా అదే ధర్మాన్ని కాపాడుతాడు.విధి కూడా అదే క్రమాన్ని అమలు చేస్తుంది.

గ్రహచారం వాస్తు ఇది కూడా కర్మ సిద్ధాంతం అనుసరించే ఉంటాయిఅంటే వీరంతా కర్మనియమానికి విరుద్ధంగా వ్యవహరించరు.

ఉదాహరణలు

రైతు వరి విత్తి వేసి గోధుమ పంట కోరుకోడు
ఏ విత్తనం వేశాడో అదే వస్తుంది

ప్రేమ, గౌరవం ఇచ్చిన వ్యక్తికి
అదే తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ.

ద్వేషం, మోసం చేసినవాడు
వాటి ఫలితాలను కూడా ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కొంటాడు.

చెట్టుకు నీళ్లు పోస్తే అది నీడ, పండ్లు ఇస్తుంది.
నరికేస్తే ఏమీ ఇవ్వదు.

ఒక బంతిని ఎంత స్పీడ్ తో కొడితే
అంతే స్పీడ్ తో తిరిగి వస్తుంది
చర్యకు ప్రతి చర్య ఉంటుంది

ప్రకృతిలో ప్రతి చర్యకు ప్రతిఫలం ఉంటుంది.
మన జీవితమూ అలాగే ఉంటుంది.
మనిషి ఇవేమీ ఆలోచించకుండా కర్మలు చేస్తూ ఉంటారు

( కర్మలను తగ్గించుకోవడం ఎలా? )

మంచి ఆలోచనలు పెంచుకోవాలి.
ధర్మబద్ధంగా జీవించాలి.
సత్యాన్ని పాటించాలి.
ఇతరులకు హాని చేయకూడదు.
నిస్వార్థ సేవ చేయాలి.
జ్ఞానాన్ని సంపాదించాలి.
గురువును ఆశ్రయించి ఆత్మజ్ఞాన మార్గంలో నడవాలి.

కష్టాలు వద్దు, కానీ సుఖాలు మాత్రమే కావాలి అనుకోవడం సాధ్యం కాదు.

సుఖం ఉన్నచోట కష్టం కూడా ఉంటుంది.
కష్టం ఉన్నచోట సుఖం కూడా వస్తుంది.
ఈ రెండూ ద్వంద్వాలు.

ఈ ద్వంద్వాలను దాటాలని కోరుకునే వారు
జ్ఞానమార్గాన్ని ఆశ్రయించాలి.

గురువు చూపిన మార్గంలో నడుస్తూ, కర్మబంధాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

మన జీవితంలో జరుగుతున్న ప్రతిదానికీ మన కర్మలే ప్రధాన కారణమని కర్మ సిద్ధాంతం బోధిస్తుంది.

.★★★

# అవి-ఇవి



## "ప్రీపెయిడ్ మరణం"

బెంగళూరులోని బయ్యతరాయణలో 70 ఏళ్ల నారాయణప్ప అనే రిటైర్డ్ బస్సు కండక్టర్ ఉండేవాడు. అతని భార్య లక్ష్మి ఐదేళ్ల క్రితం మరణించింది. ఇద్దరు పిల్లలు — కొడుకు రమేష్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కూతురు సుమా దుబాయ్‌లో నర్స్.

నారాయణప్ప ఒంటరిగా జీవించేవాడు. నెలకు ₹18,000 పెన్షన్ వచ్చేది. అందులో ₹8,000 అద్దెకు, మిగిలిన ₹10,000 మందులు, ఆహారం, విద్యుత్ బిల్లులకు సరిపోయేది.

ప్రతి ఆదివారం పిల్లలకు వీడియో కాల్ చేసేవాడు. "ఎలా ఉన్నావు నాన్న?" అని అడిగినా, వారి సమాధానం ఒక్కటే...

"Busy Dad... తర్వాత మాట్లాడతాం."

రెండేళ్లుగా నారాయణప్పకు కిడ్నీ సమస్య. వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించుకోవాలి. ఒక్కోసారి ₹2,000 ఖర్చు. నెలకు ₹16,000.

ఒకరోజు డాక్టర్ చెప్పాడు:"నారాయణప్పగారు, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తే బతికే అవకాశం ఉంది. ఖర్చు దాదాపు ₹10 లక్షలు."నారాయణప్ప నవ్వుతూ అన్నాడు:

"డాక్టర్ గారు, నా కొడుకు నెలకు ₹5 లక్షలు సంపాదిస్తాడు. కానీ నాతో 5 నిమిషాలు మాట్లాడటానికి సమయం లేదు. ఇక నా కోసం ₹10 లక్షలు ఎక్కడ ఖర్చు చేస్తాడు?"ఆ రోజు నుంచి ఆయన ఒక నిర్ణయం తీసుకున్నాడు.డయాలసిస్ ఆపేశాడు.పిల్లలకు చెప్పలేదు.

అలాగే ఒక డైరీ కొనుగోలు చేసి దానికి పేరు పెట్టాడు: "Prepaid Death" (ప్రీపెయిడ్ మరణం)

మొదటి పేజీలో ఇలా రాశాడు:

> "జియో, ఎయిర్‌టెల్‌లా నా జీవితానికీ రీచార్జ్ కావాలి. కానీ ఎవరూ చేయరు. అందుకే నా మరణానికి నేనే ముందుగానే చెల్లిస్తున్నాను."ప్రతి రోజు ఒక పని పూర్తి చేసి "PAID" అని రాసేవాడు.తన ఫోటో ఫ్రేమ్ చేయించాడు — PAIDశ్మశానంలో తన స్థలం ఎంపిక చేసి అడ్వాన్స్ ఇచ్చాడు — PAIDదహన సంస్కారాల కోసం కట్టెలు కొనుగోలు చేశాడు — PAID13వ రోజు కర్మల కోసం దక్షిణా కవర్లు సిద్ధం చేశాడు — PAID

పిల్లలకు చివరి లేఖ రాశాడు — PAID

20 రోజుల తర్వాత ఆరోగ్యం విషమించింది.

పక్కింటి పాపన్న ఆసుపత్రిలో చేర్పించాడు.

డాక్టర్ రమేష్‌కు ఫోన్ చేశాడు:

"మీ నాన్నగారికి కేవలం 48 గంటల సమయం ఉంది. వెంటనే రండి."రమేష్:

"డాక్టర్, నేను ప్రాజెక్ట్ డెలివరీలో ఉన్నాను. మూడు వారాలు పడుతుంది. వీడియో కాల్ చేయండి."

డాక్టర్ ఆశ్చర్యపోయాడు.సుమాకు ఫోన్ చేశాడు.

ఆమె:"టికెట్ లక్ష రూపాయలు అవుతుంది. ఇప్పుడే రావడం కుదరదు. డబ్బు పంపిస్తాను."

నారాయణప్ప ఇవన్నీ విని చిరునవ్వు నవ్వాడు.

డైరీ చివరి పేజీ తెరిచాడు.

అందులో ఇలా ఉంది:> డయాలసిస్ — ఆపివేశాను. PAIDపిల్లలపై ఆశలు — సున్నా. PAID

జీవితం — రేపు ముగుస్తుంది. ముందుగానే PAID

కింద ఇంకో వాక్యం: "నా మరణాన్ని నేనే రీచార్జ్ చేసుకున్నాను. నాకు ఒక మిస్డ్ కాల్ ఇవ్వడానికి కూడా ఎవరూ లేరు. అందుకే నా టాక్‌టైమ్ మొత్తం నేనే వాడేసుకున్నాను."

ఆ రాత్రే నారాయణప్ప ప్రశాంతంగా కన్నుమూశాడు.

అమెరికా నుంచి రావడానికి లక్ష రూపాయలు ఖర్చవుతాయి కదా.నా శవం చూడటానికి అంత ఖర్చు చేయొద్దు.ఈ ₹500 బస్సు చార్జీ.నా సమాధి దగ్గర 2 నిమిషాలు నిలబడి వెళ్ళిపో.నీ సమయానికి నేనే ముందుగానే PAID చేశాను.— నీ Prepaid Appa"

★★★



శృంగార
కథ



బహుమతి పొందిన శృంగార కథ

# * కామమే మోక్ష పధం*

డా. సి.యస్.జి.కృష్ణమాచార్యులు

హవిష్, విశ్వవిద్యాలయ గ్రంధాలయంలోకి ప్రవేశిస్తూ యిలా అనుకున్నాడు.

“మనిషికి మనశ్శాంతినిచ్చే ప్రదేశాలు రెండే రెండు. ఒకటి దేవాలయం, రెండోది గ్రంధాలయం. పెళ్ళి పేరుతో నాన్నా, అమ్మా కలిసి సంయుక్తంగా పెట్టే చికాకుని తొలగించే మార్గం గ్రంధ పఠనం. ఏదైనా తెలుగులో ఒక మంచి పుస్తకం చదివాలి, ”

అలా అనుకున్న అతను నేరుగా, తెలుగు విభాగంలోకి వెళ్ళాడు. అక్కడ పుస్తకాల గాలిని పీలుస్తూ, ముందుకు సాగాడు. ఒక ప్రక్క పుస్తక సంపదతో అలరారే అలమరాలు. మరొక ప్రక్క, పాఠకులు కూర్చుని చదువుకునేందుకు కుర్చీలు, బల్ల లు. అతని దృష్టి ఒక బల్ల మీద వున్న “సాహిత్య విమర్శ– మౌలిక లక్షణాలు” అన్న పుస్తకం మీద పడింది. అతను ఆ బల్ల వద్ద కూర్చుని ఆ పుస్తకాన్ని చదవడం మొదలుపెట్టి, యాదాలాపంగా తలెత్తాడు. అతని కెదురుగుండా అయిదారు పెద్ద పుస్తకాలను మోసుకుని వస్తున్న ఒక యువతి కనబడింది. “కడవెత్తుకొచ్చింది కన్నె పిల్ల” అన్న పాట గుర్తుకొచ్చి, ముసి ముసి నవ్వులు నవ్వాడు. ఆ యువతి అతని నవ్వుల్ని గమనించింది. నేరుగా అతని దగ్గరకు వచ్చి, “స్త్రీలను వంకరగా చూడడం అసభ్యత. ఆ పుస్తకం తీసుకోవడం అమర్యాద.” అంది.

“నేను మిమ్మల్ని కాదు, మీరు తెస్తున్న పుస్తకాలనే



# కథ

చూసాను. ఈ పుస్తకం బల్ల మీద వుంది. తీసుకోవడం తప్పా."

"ఆ పుస్తకం ఒక ప్రక్కగా నేను పెట్టుకున్న మరో నాలుగు పుస్తకాల పైన వుంది. ఆ మాత్రం అవగాహన లేని వారు విమర్శనా గ్రంధాలు చదవడం విడ్డూరమే."

ఆమె అభిమానం దెబ్బతిన్నదని హవిష్ అర్థం చేసుకున్నాడు. ఆమెను చూసి నవ్వడం తన తప్పేనని భావించిన అతను లేచి నిలబడి" నన్ను క్షమించండి. నా పేరు హవిష్, మేనేజ్మెంటు విభాగంలో అసిస్టెంటు ప్రొఫెసరుని" అని కరచాలనం కోసం చేయిజాచాడు.

అసిస్టెంటు ప్రొఫెసరు అన్న మాట చెవిన బడగానే ఆమె వదనం ప్రసన్నమైంది. ఆమె నవ్వుతూ" నా పేరు కావ్య. తెలుగు విభాగంలో అసిస్టెంటు ప్రొఫెసరుని," అంటూ చేయి కలిపింది.

" ఒక్క మాట, మీరు కోపం తెచ్చుకోవద్దు. మీరు పుస్తకాలతో సరస్వతీ దేవిలా, అందంగా ఆరాధ్యనీయంగా వున్నారు. మీ పేరు కూడా అందుకు అనుగుణంగా వుంది."

"మీ ప్రశంస గౌరవనీయంగా వుంది. కోపమెందుకు వస్తుంది? వస్తే అనుమానం వస్తుంది. సరసానికిదొక తెలివైన దారి యేమోనని."

"ఆ భయం వద్దు. నేను ప్రేమకు పెళ్ళికి దూరం. పెళ్ళి చేసుకోమని అమ్మా నాన్నా కలిసి తలనొప్పి కలిగిస్తే, ఒక మంచి విమర్శనా గ్రంధం చదివి, తగ్గించుకుందామని వచ్చాను. అలా "రిఫ్రెష్" కు వెళ్ళి ఒక టీ త్రాగుదామా?"

కావ్యది కూడా అదే పరిస్థితి కావడంతో, ఆమె అతని పెళ్ళి చికాకుకి ఆశ్చర్యపోలేదు. అయితే విమర్శనా గ్రంధం చదివి తలనొప్పి తగ్గించుకోవడం వింతగా అనిపించింది. "రిఫ్రెష్" అన్నది లైబ్రరీలో వున్న ఒక చిన్న రెస్టారంటు. ఇక్కడ యంత్రాల ద్వారా కాఫీ టీలు లభిస్తాయి.

చెరో టీ కప్పు తీసుకుని కూర్చున్నాక కావ్య, హవిష్ తో ఇలా అంది,' ఇంతవరకు విమర్శనా గ్రంధాలతో తలనొప్పి వచ్చిందన్న అనేవారినే చూసాను. వారికి భిన్నంగా, మిమ్మల్ని చూస్తున్నాను."

"విమర్శనా గ్రంధాలలో శోధన వుంటుంది. గుణాగుణాలను కనుగొని, వాటిని తులనాత్మకంగా విశ్లేషణ చేసే విచక్షణ కనబడుతుంది. విమర్శ చేయడమంటే ఒక గ్రంధం యొక్క ఆకృతినే కాదు, ఆత్మని కూడా సమగ్రంగా దర్శించాలి. అది రచన కన్నా కష్టమైనది. అందుకే నాకిష్టం."

కావ్య విప్పారిన కళ్ళతో అతడిని చూసింది. ఇలా ఆలోచించే ఈ వ్యక్తికి పెళ్ళి కావడం కష్టమే అని అనుకుని ఇలా అంది.

" మీ అభిప్రాయం బాగుంది. క్షమించాలి. మీ విమర్శనా దృష్టి వల్ల, మీకు యే అమ్మాయి ఇంతవరకు నచ్చలేదని అనుకోవచ్చా?"

"పరవాలేదు. మీరు నా స్వవిషయం మేధోపరంగా అడుగున్నారు కాబట్టి, నాకు అభ్యంతరం లేదు. నిజమే, వివాహమంటే ఆత్మల కలయిక అని కదా అంటారు. నాకు ఇంకో ఆడపిల్ల ఆత్మ యెలా తెలుస్తుంది"

"ఒకరి కొకరు యెదురుపడగానే గతజన్మానుబంధంవల్ల ఆత్మలు పలకరించుకుంటాయని చెబుతారు. ఆ వింత నాకూ జరగలేదు కాబట్టి, నేనూ చెప్పలేను."

"మిమల్ని చూసినప్పుడు నాకు అలాంటి అనుభూతి కలిగి వుంటే బాగుండేది. మీతో మాట్లాడుతూంటే, ఎంతో ఆహ్లాదకరంగా వుంది."

"మీ మాటలతో నన్ను ఇబ్బంది పెట్టేస్తున్నారు. ధన్యవాదములు. నాకు క్లాసు వుంది." అని కావ్య అతని దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయింది.

@@@

కావ్యని హవిష్ ఆలోచనలు వదలడం లేదు. ఎంత చాకచక్యంగా తనని పడేసే ప్రయత్నం చేసాడు. బుద్ధిని చైతన్యపరిచే మాటలకు, మనసుని గిలిగింతలు పెట్టే ప్రశంసలు జోడించాడు. ఇంత చదువుకుని, జ్ఞానమున్న నేను, అతని మాటలకు ముగ్ధురాలినయ్యానంటే, అది నా వయసు దోషం. ఒక పురుషుడి వలపు ఆకర్షణకు లొంగిపోయే మగువ నైజం. వారం రోజులైనా అతని జాడలేదు. ఆ నాడు తాను ఎన్ని వూహించుకుంది? రేపటినుండి అతడు పువ్వు చుట్టూ తిరిగే భ్రమరంలా నా కోసం వస్తాడని తన స్నేహితురాలు అనూషతో చెప్పింది. అలా చెప్పినప్పుడు తొణికిసలాడిన గర్వం, ఇప్పుడు చిధ్రమై వెక్కిరిస్తోంది.

కావ్య అతనికోసం లైబ్రరీకి, వెళ్ళింది. అతను కనిపించాడు. అదే స్థలంలో. బహుశా తన కోసమే నన్న భావన ఆమె మనసులో అలజడిని రేపింది. ఆమెను చూసి అతడు లేచి నిలబడ్డాడు.

" రండి.మిమ్మల్ని కలవాలనిపించింది. అంతే, లైబ్రరీకి వచ్చాను. మీ శ్రావ్యమైన మాటలు వినాలని వుంది. రిఫ్రెష్ కి వెడదాం. కాదనకండి." అని అన్నాడు త్వర త్వరగా.

కావ్య కాదనలేదు. ఇద్దరూ రిఫ్రెష్ కి వెళ్ళారు. టీ తీసుకుని పూర్వం కూర్చున్న చోటే కూర్చున్నారు.

"మీరు ఎందుకో ఇవాళ కాస్త గంభీరంగా, మౌనంగా వున్నారు" అన్నాడు హవిష్ చిరునవ్వుతో.

"ఏమీ లేదు. మొన్న మీకు వచ్చినట్లే పెళ్ళి తలనొప్పి ఇవాళ నాకు వచ్చింది"అని అబద్ధం చెప్పింది.

"మీరు నాలా పెళ్ళి వద్దనుకుంటున్నారా?"

"లేదు, లేదు. సరైన వ్యక్తి కనబడితే చేసుకుంటాను. అలాంటి వ్యక్తిని వెదుక్కోవడం ఒక తలనొప్పిగా మారింది."

"ఓ! అలాగా! మీలాంటి సౌందర్యవతులకి, వుద్యోగమున్న ధీమంతులకి వరుడు కావడానికి పెట్టిపుట్టాలి. నాకు పెళ్ళి అంటే అసహ్యం లేకుంటే మీ ప్రేమభిక్షువు నైపోయేవాడిని." అని హవిష్ గలగల నవ్వాడు.

సరసమైన మాటలు అలవోకగా చెప్పే యితను నిజంగా పెళ్ళికి విముఖుడా? లేదా ప్రేమించా అనే మాట నాతో పలికించాలని నాటకం ఆడుతున్నాడా? అని కావ్య సందేహపడింది. ఆమె అతడినిలా అడిగింది,

". మీకు పెళ్ళి అంటే అసహ్యం యెందుకు? "

హవిష్ ఒక్క నిమిషం మౌనంగా వుండిపోయాడు. ఆ తర్వాత, కావ్య ముఖంలోకి చూస్తూ మంద్రస్వరంలో ఇలా చెప్పాడు.

"పెళ్ళి అన్నది ఒక ఆడదాని దేహాన్ని తనకిష్టమొచ్చిన రీతిలో అనుభవించే హక్కుని పురుషుడికి దానంచేసే తతంగం, అవునా? దానికి పెళ్ళెందుకు? అదో భారం, అదో రొటీన్. అదే యాప్స్ వుపయోగిస్తే, సంసార భారం లేకుండా వెరైటీగా సుఖించవచ్చు అని నా స్నేహితుల వాదన."

"మీరు వుపయోగించారా?"

"లేదు. రక్త మాంసాలతో కూడిన ఒక శరీరాన్ని చూసి ఆకర్షింప బడడమేమిటి? కోరికలతో కామ జ్వరం తెచ్చుకుని, దిగజారి పొందుకోసం వెంపర్లాడడమేమిటి? ఇవన్నీ నీచంగా లేవా? నా వుద్దేశ్యం స్త్రీ శరీరాన్ని కోరుకోవడమంటే కోరికల బురదలో పొర్లాడడమే. కాదంటే చెప్పండి వింటాను."

"చపల చిత్తులైన స్నేహితులని, వారి ఒక రాత్రి



కథ

ప్రియురాళ్ళని చూసి మీకు శృంగారానికి అర్థమే తెలియడంలేదు. ఏ సంబంధమూలేని వారితో, భౌతిక వాంఛలతో జరిపే శృంగారం, శరీర వేడిని తగ్గించే కార్యక్రమం. రాక్షసం. దైవ శృంగార రహస్యం వినండి.

స్త్రీ కాళ్ళు ధ్వజస్తంభాలు. శిశువుకి జీవశక్తిని ప్రవహింపచేసేది నాభి. స్త్రీ గర్భమే ఆలయ గర్భగృహం. పరబ్రహ్మ సృష్టి అక్కడ ప్రకాశిస్తుంది. ఆ శక్తిని వుజ్జీవింపచేయడానికి, పురుషుడు స్త్రీతో సంగమిస్తాడు. లింగ స్వరూపానికి దైవత్వం అందుకే లభించింది. మన దేశంలో అస్సాం లోని కామాఖ్య దేవాలయంలో, యోని ఆరాధన ఇప్పటికీ వుంది. పరిశుద్ధ మనసులతో, పరస్పరానురాగాలతో జరిపే శృంగార క్రీడ ఆత్మల కలయికకు, పరమానందానికి దోహదం చేస్తుంది.

" నీవు చెప్పిన ఆనందం, స్వర్గ సౌఖ్యం వంటివి ఏ స్త్రీతో పడుకున్నా వస్తుందని మా వాళ్ళు అంటూంటారు."

"వారు చెప్పేది క్రింది స్థాయి ఆనందం గురించి, యోగశాస్త్రం ప్రకారం మన శరీరంలో సప్తచక్రాలు ఉంటాయి. శృంగారంలో మొదలయ్యే కామజ శక్తి నాభి కింద మూలాధార చక్రం వద్ద మేల్కొంటుంది. అది జననేంద్రియ ప్రాంతం లోని స్వాధిష్టాన చక్రం వద్ద సృజన శక్తి అవుతుంది. కోరిక చల్లార్చే శృంగారశక్తి ఇక్కడే ఆగిపోతుంది. ఇదే వేడి తగ్గించుకునే పశు శృంగారం. ఇది అసంపూర్ణం.

స్త్రీ పురుషులు మరింతగా పరస్పరారాధన కలిగివుంటే, వారి శక్తి వూర్ధ్వ ముఖంగా ప్రయాణిస్తుంది, శృంగార శక్తి నాభి ప్రాంతం లోని మణి పూర చక్రం చేరినప్పుడు వుత్సాహంగా, హృదయ ప్రాంతం లోని అనాహత చక్రం వద్ద ప్రేమగా, కంఠం ప్రాంతం లోని విశుద్ధి చక్రం వద్ద సృజనాత్మక మేధోశక్తిగా మారుతుంది. ఆ తర్వాతవారి శక్తి, కనుబొమల మధ్య వుండే ఆజ్ఞా చక్రం వద్ద జ్ఞానానందమై చివరగా శిరోప్రాంతంలోని సహస్రార చక్రాన్ని చేరి బ్రహానందమవుతుంది. శివశక్తి యోగం సిద్ధించి ఆత్మలు ఏకరూపం ధరిస్తాయి. ఇది, మనకి ఆదర్శం."

"ఇది ఆచరణలో అసాధ్యమైన సిద్ధాంతంలా లేదు?"

"అసాధ్యాన్ని సుసాధ్యం చెయ్యడానికే దాంపత్య ధర్మం యేర్పాటు చేసారు. పూర్వం ఋషులు కూడా భార్యలను కలిగివుండే వారు. కామి గాకుండ మోక్షార్ధ కామి గాడు అని ప్రబోధించారు. దేవాలయాలపై వున్న శృంగారం, దానికీ దైవత్వానికి వున్న విడదీయరాని అనుబంధాన్ని సూచిస్తుంది. ఒకే జీవితం, ఒకే భార్య, ఒకే లక్ష్యం. ఇదే రాముడి ఆదర్శం, అదే మనకు మోక్ష సాధనకై శిరోధార్యం."

"మన పూర్వీకులు మోక్ష సాధనకు అనుగుణంగా, జీవితాన్ని ధర్మబద్ధంగా గడప మన్నారని అందరికీ తెలుసు. కానీ దానిని నేటి విద్యావంతులైన యువతులు భిన్న వైఖరి నవలంబించి, జీవనం సాగిస్తున్నారు. ఈ పరిస్థితిలో నీవే నా జీవిత భాగస్వామివయితే నాకు బాగుంటుంది. నన్ను అంగీకరించి నా జీవితాన్ని మోక్ష పథంలో నడిపించు, " అని హవిష్ ఆమె చేతులు పట్టుకుని అడిగాడు.

@@@

ఎంతో వైభవోపేతంగా హవిష్ కావ్యల పెళ్ళి జరిగింది. వధూ వరులకు శోభనం యేర్పాటైంది. కావ్య నూతనోత్సాహంతొ హవిష్ చెంతకు వచ్చింది. హవిష్ ఆమె చేయి పట్టుకుని దగ్గరకు తీసుకుని ఇలా అన్నాడు."నీవు చెప్పిన బ్రహ్మానందం పొందడమే మనలక్ష్యం. ఔనా? "

కావ్య అతనికి మరింత దగ్గరై, బదులు చెప్పింది.

"విద్యుత్తు రెండు ఎలెక్ట్రోడుల మధ్య పుడుతుంది. బ్రహ్మానందం, రతీ మన్మధుల కలయికలో వికసిస్తుంది."

"అర్ధమైంది. నా వుత్సాహాన్ని శంకించకు" అంటూ అతను ఆమె శిరస్సు మూర్కొన్నాడు. ఆ ముద్దు ఆమెలో అతని పట్ల ఆమెకున్న మమకారాన్ని పెంచింది. ఆమె మరింతగా ఆతనిని గుండెలకు హత్తుకుంది. ఆమె మృదు వక్షోజాల తాకిడికి అతనిలో పులకింతలు కలిగాయి.అతడు ఆమెను మెల్లగా మంచం దగ్గరకు తీసుకుని వెళ్ళాడు. అడుగు అడుగుకి ఆమె గుండె వేగం పెరిగింది. ఆమెలో

కథ

మోహావేశం మొలకెత్తింది. అతను మెల్లగా ఆమె ఛాతీ పైనున్న ఆచ్ఛాదనలను తొలగిస్తూ ఆమె నుదుటిపై, కనులపై  వరుసగా చుంబించి, నాకు బదులివ్వవా అని అడిగాడు.  ఆమె ముఖం సిగ్గుతో ఎర్రబడింది. ఆ లేత ఎరుపురంగుని చూసి అతని హృదయం రాగ రంజితమైంది.

అచ్చాదనలతో పాటు ఇద్దరిలో వున్న బెరకు తొలగిపోయింది. ఆమె కంపించే పెదవులను అతడు గాఢంగా ముద్దు పెట్టాడు.వారి ఆత్మలు జాగృతమై సంభాషించడం మొదలుపెట్టాయి. అతని పెదవులు మెల్లగా కంఠ సీమను ముద్దాడి, అక్కడ నుంచి జారి ఆమె కుచ గిరుల సానువులపై నర్తించాయి. అతని చర్యలకు ఆమె జఘన ప్రాంతం అలజడికి గురైంది. అతడు ఆమె చరణాలను ప్రేమతో స్పృశించి ఈ పాదాలే నిన్ను నా దగ్గరికి తీసుకుని వచ్చాయి అని  ముద్దాడాడు. ఆమె శరీరంలో ప్రకంపనలు ఎక్కువయ్యాయి.  ఇద్దరు వృద్ధతులమధ్య జరిగిన పోరులా వారి క్రీడ సాగింది, క్రీడానంతరం వారు ఆనందజలధిలో తేలియాడారు . భూమిస్వరూపమైన వారి దేహాలు  కామాగ్నికి జ్వలించి, వుపశమన చర్యల దారా జల శక్తిని పొందాయి. కాలక్రమేణా, సాధనా బలం వల్ల  వారి దేహాలు గాలిలో తేలి,  ఆకాశం అంచులను తాకిన అనుభూతిని పొందుతాయి. అదే శృంగార కేళి పరమార్ధం.

@@@

వారి తొలి వివాహ వార్షికోత్సవం బంధుమిత్రుల సందడితో మనోరంజకంగా జరిగింది. బంధుమిత్రులందరినీ సాగనంపిన తర్వాత వారిద్దరూ విశ్రాంతిగా కూర్చున్నారు. ఆ సమయంలో వారిద్దరి మనసుల్లో  ఒకటే ప్రశ్న," నిజంగా, మా వివాహం విజయ వంతమైనదా?"

తనలో చెలరేగుతున్న ఆ ప్రశ్నని  కావ్య హవిష్ ని అడిగింది. హవిష్ ఇలా బదులిచ్చాడు.

" వివాహానికి పరమార్ధం ఐక్యత అని, శృంగారానికి ఫలితం బ్రహ్మానందం అని నాకు అర్ధమైంది. మనం అయిదు సూత్రాలని మరింత చిత్త శుద్ధితో  పాటించాలి. "

"సూత్రాలా అవేమిటి?"  కుతూహలంతో అడిగింది కావ్య. హవిష్ లేచి నిలబడి, అర్జునుడికి గీతను బోధిస్తున్న కృష్ణుడిలా,  అభయ హస్తాన్ని చూపిస్తూ ఇలా వక్కాణించాడు.

"కావ్యా! నా శాశ్వత ప్రేయసీ! విను.  మోక్ష శృంగారానికి అయిదు సూత్రాలు: (1) నీ భాగస్వామిని ఆరాధించు, (2). నీ హృదయ, శారీరక కల్మషములను తొలగించు, (3). శృంగారాన్ని ప్రేమవర్ధక క్రీడగా భావించు, (4). సహనము, శ్రద్ధ, దీక్ష కలిగి వ్యవహరించు, (5). బ్రహ్మానంద సాధన అంతిమ లక్ష్యంగా క్రీడించు.

 కావ్య మోకాళ్ళపై కూర్చుని, ప్రణమిల్లి ," అవశ్యం నేను పాటిస్తాను ప్రాణేశ్వరా!" అని చిరునవ్వుతో అంది.

ఆ సమయంలో టీవీలో  పండితుల వారు ధర్మ బోధ చేస్తూ ఇలా  చెబుతున్నారు.

"కామో హి ధర్మమార్గే పతన పదవీం, కామః పునర్మోక్షహేతుః "అని భర్తృహరి, తన వైరాగ్య శతకంలో చెప్పాడు.  దీని అర్ధం,  కామమే నిజానికి ధర్మమార్గంలో పతనానికి దారితీస్తుంది. అయితే అదే కామం, సరిగా మార్గనిర్దేశం చేయబడితే, మళ్లీ మోక్షానికి కూడా కారణమవుతుంది.

( కథ సమాప్తం )



చారిత్రక కథ

బహుమతి పొందిన చారిత్రక కథ

# ఇళావని

ప్రతాప్ రాజులపల్లి

గోదావరీ నదీ తీరాన , పైథాన్ నగరానికి సమీపం లో వున్న కర్పసిపురం నివాసి ఇళ ఒక తెలుగు తరుణి. ప్రతిష్ఠానపురం శాతవాహనుల రాజధానిగా వున్న నాటినుండో, అంతకు ముందే వందల ఏళ్ల క్రిందటి నుండో తర తరాలుగా అక్కడే నివసించే తెలుగు రైతు కుటుంబపు ఆడ బిడ్డ. పత్తి పండించే ఆమె కుటుంబానికి తిండికి లోటు లేదు గానీ, వారు గొప్ప ధనవంతులేమీ కాదు. ఆమని కాలం ; పత్తి తీసే సమయం. కొన్ని వారాల్లో పైథాన్ నుండి బంగారు , ఇతర వస్తువులతో పత్తి ని , ధాన్యాలను ఇచ్చిపుచ్చుకోవడానికి టోకు వ్యాపారులు, కొనుగోలుదారులు వచ్చే రోజులు. అంతలోగా పత్తి ముడియాలు సిద్ధంగా ఉంచాలి. పత్తి తీసే పని వేగంగా సాగుతోంది .

కానీ ఇళ పొలం లో లేదు . గోదావరి ఒడ్డున కూర్చొని వుంది.

“విసుగొచ్చేసింది “ – తనలో తానే బిగ్గరగానే గొణుక్కుంటోంది .

ఆమె మనసు లో చెదురుమదురు గా కదులుతున్న ఆలోచనలకు ప్రతిబింబమా అన్నట్లు , ఆమె చిక్కటి కురులను కదిలిస్తూ గాలి జోరుగా వీచింది. ఆలోచనలో మునిగి వున్న ఆమె కుడివైపు నుండి ఓ చేయి ఆమె కళ్ళను మూసే ప్రయత్నం చేసింది. క్షణం లో జాగ్రత్తపడ్డ ఇళ తన ఎడమ వైపుకు పల్టీ కొడుతూ , ఆ చేతిని పట్టుకుని లాఘవంగా, గట్టిగా ముందుకు లాగింది. సాము, గరిడీ నేర్చిన ఆమెకు ఇలాంటివి వెన్నతో పెట్టిన విద్యలే. ఆ ఒడుపుకు దభేలున ఇసుకపై ముందుకు పడ్డాడో యువకుడు ;

“భళా ! ఇళా !! నువ్వు నేర్చిన యుద్ధవిద్యలేవీ వృథా పోలేదు సుమా “– అని బిగ్గరగా నవ్వాడు ఆ యువకుడు .

“ ఓహ్ విక్రమ్ ! ఎప్పుడొచ్చావు ?” – ఆశ్చర్య పోయింది ఇళ.

“ ఇప్పుడే ; పొలం లో నీవులేకపోతే నిన్ను వెదుక్కుంటూ వచ్చా . ఎకిమీడు పని పై పైథాన్ కు వచ్చా “ – ఇంకా నవ్వుతూనే జవాబు చెప్పాడతను .

విక్రమ్ రాయగఢ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ రాజసౌధం లో పని చేస్తాడు . అతను ఇళ కు బావ ;



కథ

కర్పసిపురం వాడే .

“రాజసౌధం లో మీరు అన్ని వసతులూ అనుభవిస్తారు . కానీ, సామాన్య ప్రజలు ... ముఖ్యంగా ఆడవాళ్ళ కష్టాలు పట్టించుకోరు. మగవాళ్ళకెంతైనా ఆడవాళ్లంటే అలుసే !” – మూతి త్రిప్పింది ఇళ .

“ అబ్బే ! అలాంటిదేమీ లేదు .... “– అతను ఇంకా ఏదో చెప్పబోతుండగానే కలుగ జేసికుంది ఇళ .

“ఏం జేశారు మీరు ? శివాజీ మహారాజ్ స్వరాజ్యానికి సమరం ప్రకటిస్తే , ఆడవాళ్లు ఎన్ని కలలు కన్నారు . ఆయన పట్టాభిషేకంతో వారి ఆకాంక్షలు రెట్టింపయ్యాయి . ఇప్పటికి ఐదేళ్లయినా స్వాతంత్ర్యం మగవాళ్లకే ! మాకు రెండో దర్జే నే . కూలి , ఆస్తి , సంఘం లో హోదా , మత పరమైన పూజాపునస్కారాల్లో కూడా వివక్షే ! చాలా సార్లు , బానిసల కంటే హీనం. కుటుంబానికి , సమాజానికి మా విధేయతను , కృషిని , సహాయ సంపత్తిని – ఎవ్వరూ పట్టించుకోరు . మా స్థితి ని మెరుగు పరచడానికి ఎవ్వరూ , ఏమీ చెయ్యరు .” – ఆమె మాటల్లో కోపం ప్రస్ఫు టిస్తోంది.

“ నీ మాటలు నిజమే గానీ , మేమంతా రాజాస్థానం లో అర్భకులం ; ఏ అష్ట ప్రధానో లేదా మహారాజా గారో ఉత్తర్వు జారీ చేస్తే తప్ప , ఇలాంటి విషయాలు కొలిక్కి రావ్ “– సమాధాన పరచపోయాడతడు .

“రాజు గారి దృష్టికి మీరెందుకు తేకూడదు “– ప్రశ్నించింది ఇళ .

“ అది అలా జరగదు “– అన్నాడతడు

“ మరి మా కష్టాలెలా తెలుస్తాయి రాజు గారికి” – అమాయికంగానే అడిగింది ఇళ .

“ ఓ అవకాశం వుంది ; గోప్యంగా ఉంచాలి సుమా !” – అంటూ దగ్గరకి పిలిచి ఇళ చెవిలో తగ్గు స్వరం లో ఏదో చెప్పాడు .

“ విన్నవించుకో !” – సలహా ఇచ్చాడు విక్రమ్ .

“ ఉహు ! అలా కుదర్దు .... ఇంకేదైనా భిన్నంగా ఆలోచించాలి . “– అడ్డంగా తల ఊపింది ఇళ .

“ ఉగాదికి పదిహేను రోజులున్నాయంతే . ఏం చేస్తావో తెలియదు . వెధవ పనులేమీ చెయ్యొద్దు . మొదటే నీకు సాహసమెక్కువ . రాజరికంతో చెలగాటం కత్తిమీద సాములాంటిది . తప్పు జరిగిందో తలే పోతుంది . “–అన్నాడతడు .

కానీ , ఇళ ధైర్యం కోల్పోలేదు . వాళ్లిద్దరూ మాట్లాడుకుంటూ అతని గుర్రం వైపు వెళుతుంటే , దగ్గిరి పొలాలలో పనిచేసే ఆడవాళ్లు పాడే పాట వీనుల విందుగా వినిపిస్తోంది .....

“తల్లి యమున సుడులు తిరిగె వేగంగా ,

తమకమున రాధ జుంకీలూగె మెల్లంగా

తటిలో, కృష్ణ గన్న త్రుటిలో రాధకు తన్మయత్వం ,

దరిలో, దరిదాపుల రాధ జూసి కృష్ణునికి పారవశ్యం

గోపాలుడు గోవని – గోవృషభపు పొదుగు వెదికె,

చెలువపు చెలి చెలగున పొట్టి కుండ వెన్నజిలికె

పెల్లుబికె ప్రేమ గోదారి దరి, దారి తప్పిరిద్దరూ – ఈ సరణి,

అల జనార్ధన గురువు ఇల దొరికిన ఏకనాథుని భక్తి భావ కరణి”

★★★

న

సూర్యుడింకా కొండ దిగలేదు

కథ

. నీరెండ నిండుగుంది . గూళ్లకు చేరుకునే గువ్వల కువకువలు ఎక్కువవుతున్నాయి . దూరాన్నుండి గుర్రాల సకిలింపులు వినిపిస్తున్నాయ్ . సంజె హంగుల్లో శిబిరాలు రంగు సంతరించుకున్నాయి .

శిబిరాల నడుమ "హిందూ హృదయ సామ్రాజ్య నేత , హైందవ స్వరాజ్య నిర్మాత, మహామాత జిజియా మాతా సంజాత , క్షత్రియ కులవంత సింహాసనాధీశ్వర , మహారాజాధిరాజ, యోగిరాజ , శ్రీమంత శివాజీ మహారాజా – జయహో ! విజయహో!!" వంది మాగధుల విజయ స్తుతి ప్రతిధ్వనిస్తోంది .

భల్దారులు , చోప్దారులు , ప్రతీహారులు తలలు వంచి 'ముర్జురా' సలుపుతూ " మహారాజా విజయ్ అసో ( మహారాజుకు విజయం )" అంటూ జయ ,జయ ధ్వానాలు చేశారు. శుభ్రంగా వున్న కొల్హాపూర్ జోళ్ళు, తళ , తళ ఒరలో మెరుస్తూ , నడుమున వేలాడుతున్న తుల్జా భవాని ప్రసాదిత ఖడ్గం హుందాగా వాళ్ళను దాటి వెళ్లడమే వాళ్లకు కన్పించింది.

శివాజీ మహారాజు దర్బారులో ప్రవేశించాడు . ఆయన చుట్టూ అయన అంగ రక్షకులు జీవా మహాలే , సర్వ సైన్యాధిపతి హంబిర్రావు మోహితే, ఆయన దళపతి దర్యాఖాన్, పీష్వా ఇతర ముఖ్య అతిథులున్నారు. జీవా మహాలే వెనుకే విక్రం కూడా వున్నాడు .

కలశాలు మోసుకుని వస్తూ, మంత్రాలు వల్లిస్తూ పురోహితులు , పూలు , చందనం , పూజా సామాగ్రి తరలిస్తున్న సేవకులు ఒక ప్రక్కగా ఒదగగా , శివాజీ ఓ పెద్ద తెర ముందు నిలబడ్డాడు. తెరను మెల్లిగా క్రిందికి దించారు . వాద్యకారులు కొమ్ములు పూరించారు ; కాహళికులు బిగ్గరగా బాకాలు ఊదారు . తెర వెనుక క్రమేణా తన ఏడు చేతుల్లో ఆయుధాలు , ఎనిమిదవ చేతిలో తను ఖండించిన మహిషాసురుని తలను పట్టుకున్న, భయం రేకెత్తించే రీతిలో బీభత్సంగా తుల్జా భవాని విగ్రహం కనిపించింది. కోపంతో వెలికి వస్తున్నాయా అన్నట్లు దేవి వెండి కళ్ళు తళ, తళ మెరుస్తున్నాయి . తెర క్రిందికి దించినప్పుడు, భవానీ దేవి నడుం స్థాయి లో జిజా మాత చిత్రపటం కనిపించింది .

"జై తుల్జా, జై అంబా , జై భవానీ ...... జై జిజియా మాతా ! " జయకారాలు మిన్నంటాయి .

తుల్జా భవానీ, జిజియా మాత లిద్దరికీ శివాజీ పూలు సమర్పించాడు. ఒక వృద్ధ పురోహితుడు కూడా ఇద్దరికీ పూలు అర్పించాడు. మిగతా పురోహితులు మంత్రాలు చదువుతుండగా , ఆ వృద్ధ పురోహితున్ని ఓ సింహాసనం పై ఆశీనుని చేశారు.

ఇంకాస్త ఎత్తులో శివాజీ తన సింహాసనాన్ని అధిష్టించాడు . శివాజీ సైగతో ఓ ఉన్నతాధికారి రాజ శాసనాన్ని చదవసాగాడు.

" జంబూ ద్వీపే , భరత ఖండే , భరత వర్షే , గోదావరి తీరే , ప్రతిష్ఠానపురే, రాజ్యాభిషేక శకే, సిద్ధార్తి నామ సంవత్సరే , చైత్ర మాసే , రవి వారే , గుడి పడ్వా శుభ సందర్భే , శ్రీ శాహాజీ సుపుత్ర , మహారాజాధిరాజ , యోగిరాజ , శ్రీమంత ఛత్రపతి శివాజీ మహారాజ్ ముద్రతో అధీకృతం చేయబడిన ఈ ఫర్మానా ఏమనగా , వారే తమ స్వహస్తాలతో సమగ్ర విద్య పారంగతుడూ , ఈ ప్రాంతపు ప్రసిద్ధ పురోహితుడూ అయిన శ్రీ కవ్లే పండితుని మరాఠా సామ్రాజ్యపు ఆస్థాన పురోహితుని గా నియమిస్తూ , అభిషక్తుని చేస్తున్నారు."

ఇంతలో మిగతా పురోహితులు మంత్రాలు చదువుతూ శివాజీ మీద , కవ్లే మీద పవిత్ర జలాన్ని చల్లారు. శివాజీ లేచి నిలబడి నారికేళంతో వున్న కలశాన్ని , పసుపు, కుంకుమ , కదళీ ఫలం , తమలపాకులూ, వక్కలూ వున్న వెండి పాత్రతో కవ్లే కి సమర్పించాడు. బంగారు జరీ వున్న ఓ పట్టు శాలువాను కూడా ఆయనకు కప్పాడు .

కవ్లే వినమ్రంగా వాటిని స్వీకరించి , కుడి చేతి నెత్తి " అమ్మ తుల్జా భవాని నీకు జయం చేకూర్చుగాక మహారాజా !" అని ఆశీర్వదించాడు .



శివాజీ ఆయనకు కైమోడ్చి నమస్కరించాడు.

పిదప అక్కడ చేరిన పౌరుల వైపు తిరిగి , వారిని ఉద్దేశించి ఇలా అన్నాడు .

"నా ప్రియ పౌరులారా ! అమ్మ భవాని ఆశీర్వాదం వల్ల అంతా సుభిక్షమే నని విశ్వసిస్తాను. జల్నా వెళుతూ నేను పైథాన్ లో ఆగాను. పైథాన్– ఆంధ్ర శాతవాహనుల కాలం నుండి– ఎన్నో ఏళ్లుగా పవిత్ర మోక్ష తీర్థం; నా హృదయానికి చాలా దగ్గిరయింది కూడా . మనందరి చే గౌరవించబడే పండితుడూ , జ్ఞానీ ఐన శ్రీ కవ్లే పండితుని విద్వత్తు ను గుర్తిస్తూ మన హిందూ సామ్రాజ్యపు ఆస్థాన పురోహితుని గా నియమించాం. ఇది పైథాన్ ప్రతిభకే సమ్మానం.

" జై ఆయ్ తుల్జా భవాని , జై హైందవీ స్వరాజ్ , బోలా భవాని మాతేచ ఉదో, ఉదో "– పిలుపు నిచ్చాడు శివాజీ.

ప్రజలు జేజేలు కొట్టారు.

విక్రమ్ ఇళ కోసం వెదికాడు. ఆమె ఎక్కడా కనిపించలేదు. ఆమె పథకమేమిటో తెలియలేదు. ఎప్పుడొస్తుంది ? ఏం చేయబోతోంది ?? సభ ముగియ బోతోంది. అశాంతి అలుముకొంది అతణ్ణి .

సంబరాలలో భాగంగా అక్కడే ఏర్పాటు చేసిన వేదిక . శివాజీ తో సహా అందరూ వేదిక ముందు , సముచిత స్థానాల్లో ఆశీనులయ్యారు.

తెర ముందు , ఒక సూత్రధారుడు రాజుకు సవినయంగా 'ముఝురా' చేస్తూ , ఓ నృత్య నాటిక ప్రారంభమౌతుందని ప్రకటించాడు.

వినాయకునికి , సరస్వతికి వందనార్పణ ముగియగానే , మెల్లిగా తెర తీయబడింది. దివటీల తో వేదిక ప్రకాశవంతంగా కనిపిస్తోంది.

ముసుగుతో ముఖాలు కప్పుకున్న కొందరు తరుణులు నృత్త భంగిమలో శిల్పాల లాగా నిల్చొని వున్నారు . ఇరు వైపులా వాద్య విద్వాంసులు , గాయకులు , సంగీతస్రష్టలు కనిపించారు. సాంప్రదాయ సంగీతం మంద్ర స్థాయిలో ప్రారంభం కాగానే , దానికనుగుణంగా వృత్తాకారం లో నాట్యం చేస్తూ ఆ తరుణులు మెల్లిగా వారి మేలి ముసుగులు తొలగించారు.

ఓహ్ ! ముఖ్య నటీమణి ఇంకెవరో గాదు ; అక్షరాలా ఇళ. విక్రమ్ ఆశర్యపోయాడు ; అతడి కుతూహలం మరింత ఎక్కువైయ్యింది.

ఇళ వేదికలో, ముందుకొచ్చి శివాజీ మహారాజ్ కు వినమ్రంగా 'ముఝురా' చేసింది . కవ్లే మొహం మీద ఓ దరహాసం మెరిసింది .

లావణి సాంప్రదాయ రీతి లో యువతులు పాట పాడుతూ, నాట్యం చేయసాగారు .

"జయహో , జయ జయహో రాజా శివాజీ– జన నాయకా !

జయహో మేరు కీర్తి సాంద్ర , హైందవీ స్వరాజ్య వైతాళికా !!

మహిళకు గౌరవం, మన సమ సమాజ ఘన సంప్రదాయం;

ఘోష , లోప , మైత్రేయి , గార్గి – సుజన పాండితీ గరిమ ప్రదేశం,

సంస్కృతీ, చరిత ల వారసత్వ వేదిక – మన భారత దేశం || జయహో||

తల్లి పేరునే మేళవించి, తా గారవించె సార్వభౌముడు ,

తొల్లి భరతవర్ష సామ్రాట్ చంద్రగుప్త మౌర్యుడు ;

ప్రతిష్ఠానమునకే ప్రతిష్ఠ కూర్చిన అలనాటి

శాతవాహనులు ,

అమ్మపేరునే ముందుగ దాల్చిన శ్రీ గౌతమీ పుత్ర , శ్రీ వాసిష్ఠీ పుత్ర – మన ధన్య జనులు ||జయహో||

మమ్మేలే ఎకిమీడా ! ఎదురులేని మా రేడా ! !!

సుస్థిర , సుభిక్ష , సురాజ్య గీత గాత్రుడా ! !!

జీజా మాయి పుత్రుడా , తుల్జా మాతా అనుగ్రహపాత్రుడా !!

సర్వ సమాన న్యాయ అభి నేత్రుడా !!

పాట ఒక్క క్షణం పాటు ఆగింది . సంగీతం విషాదాన్ని సూచిస్తోంది . గాయనీమణుల గొంతులు గద్గదమయ్యాయ్.

శత్రువీరుల గుండెలలోనే కొలువుదీరినావా ?

అమ్మలక్కల ఆక్రందనలు నీ నెలవు చేరలేవా ??

అతివల బదుకు పశువులకన్నా అతి హీనమాయె;

పురుషుల ముందు బానిస పగిది, భవిత క్షీణమాయె ||జయహో||

నేసే ఆమె హస్తకౌశలం – మెచ్చిరి దూరపు రోమనులు,

నేతల దాచిన పైకము సైతము –తాగిరి తీరపు దమనులు

బంగరు జరి నే మించిన కుశలత – ఆమె ఘన నైపుణి,

రంగరు చీరెల నాణ్యత మెచ్చిరి ఎల్లరు – ఈ జనావని

||జయహో||

మండుటెండలో పత్తిని తీసే వనిత, జన్మ ప్రదాత !!

తీరని బాధను నుదుటే వ్రాసెను తరుణికి పురుష విధాత !

తనలో సగమని జగతికే చాటే మహాదేవదేవుడు ,

అందుకె ఆమెకు సగమే దొరికెను మహి లో కూలి ఇపుడు

కని, పెంచెనే కడివెడు పిల్లల, కంటికి రెప్పల ఇంటిని కాచే ఇల్లాలు ,

పరువే కరువై , పాట్లకు గురియై , బదుకే బరువై –గతి లేని పేదరాలు ||జయహో||

అల్లన సాగే యానపు వడిలో , అలుపు లేని నెచ్చెలీ

తల్లీ , చెల్లీ , పాలవెల్లి – ఆమె క ల్యాణ కల్పవల్లీ;

మరి ఎందుకు ఈ పురుష వివక్ష?

ఇదేనా సురాజ్య పోరాటపు భిక్ష !!!??? ||జయహో||”

ఆటా , పాటా సాగుతుండగానే , ఓ దృశ్యం అందరినీ ఆకర్షించింది . నాట్యగత్తెకతె ఒక పెద్ద చిత్రపటాన్ని పట్టుకుని వేదిక ముందు వైపున నిల్చున్నది . ఆ చిత్రం లో తుల్జా భవాని , జీజా మాత ల ముందు శివాజీ ప్రార్థన చేస్తున్నాడు . పీక్కుపోయిన కళ్ళనుండి నెత్తురు కారుతుంటే , పాలిపోయిన మొహం తో , చిరిగిన దుస్తుల్లో , శృంఖలాలలో బంధించబడిన ఓ మహిళ , శివాజీ కాళ్ళను బతిమాలుతున్నట్లు గట్టిగా పట్టుకుని వుంది . జిజాబాయి ఆమె వైపు దీనంగా , జాలిగా చూస్తోంది . భవానీ మాత ఎనిమిది చేతులూ , ఆమె వైపే వేలు చూపిస్తున్నాయి . శివాజీ మాత్రం భక్తి తో కళ్ళు మూసికొని ప్రార్థన చేస్తున్నాడు

పాట కొనసాగింది .....

"కళ్ళు మూసి , అమ్మపూజలో మునిగిన అవనీ జన నాయకా !

కళ్ళు తెరిచి ఈ అమ్మల గోడు ఇక వినవా మా ఏలిక

మహిళల పట్ల ఈ వివక్ష , చాలు , చాలు, చాలిక

కట్టడి జేసి , కైయూత నిచ్చి కరుణతో కాపాడవా మమ్మిక "

బృందగానం ఉచ్ఛ స్థాయిలో ఆ చరణాన్ని మరో సారి పాడింది. చిత్రపటం పట్టుకున్న నటి ఇంకాస్త ముందుకు వచ్చి , దివటీల కాంతిలో అందరికీ మరింత స్పష్టంగా కనబడేటట్లు పట్టుకుంది. శివాజీ చలించిపోయాడు గాని , కోపాన్ని అదమాయించుకున్నాడు. కోపం, విసుగు ఇంకా ఎన్నో రకాల ఆవేశాలతో ముప్పిరిగొన్న ఆయన ఉచ్ఛ్వాస, నిశ్వాసాల జోరు పెరగడం తో , తన జిరేటోప్ లోని తురాయి వణికింది; ముత్యాలసరాలు కదిలాయ్. సర్వ సైన్యాధిపతి హంబిర్రావు మొహితే సింహాసనం లో ఇబ్బందిగా కదిలాడు . రాజు ప్రక్కనే వున్న జీవా మహాలే ఒరనుండి కత్తి దూయబోయాడు. ఓర్పు వహించమన్నట్లు చేత్తో సైగ చేశాడు శివాజీ.

డోలు శబ్దం మరింత వేగాన్ని పుంజుకుంది. ఓ నాట్యగత్తె ఒక చిన్న గంట వాయిస్తూ దేవి కి వృత్తాకారం లో కర్పూర హారతిని ఇచ్చింది.

బృంద గానం మరింత ఉత్సాహంగా సాగింది.

"తల్లి దేవి అండదండలే ధరణీపతి కైదండలు కాగా

సమతా భావం, సమ ధీ ధర్మం మెండుగ నిండగా

దేశమంతటా ఇక సమ సమాజమే ధ్యేయంగా

ఇల మా రాజు పాలన నూరేళ్లు నడువ న్యాయంగా

జయం , జయం నీకు ఛత్రపతీ !

విజయం నీకు హైందవ సామ్రాజ్య మహీ పతీ !! ||
జయహో ||

గీతం, సంగీతం ఊర్ధ్వ స్థాయి నందుకుంటుండగా , శివాజీ ని స్తుతిస్తూ నటీమణులు ఒక్కపాటున సమతుల్యంగా , గిర,గిరా తిరుగుతుండగా నృత్య నాటికకు తెర పడింది .

శివాజీ మహారాజ్ కోపం తో ఊగిపోతున్నాడు. ఒరలోంచి కత్తి దూసి ఆజ్ఞాపించాడు అయన – "బంధించండి "

మోహితే , మహాలే ఇద్దరూ కత్తులు దూస్తూ వేదికవైపుకు లంఘించబోయారు . వెలుపలికి వచ్చిన ఇళ నిశ్చేష్టితయై, రాయిలాగా నిలబడిపోయింది.

చూస్తున్న విక్రమ్ ఎద దడ, దడ లాడింది. చేయి కత్తి మీదకు వెళ్లినా రాజభక్తి కట్టి వేసింది.

"నాట్యగత్తెలను కాదు.... " కోపం తో మందలించాడు శివాజీ

అందరూ ఆశ్చర్యపోయారు.

"........ఈ ప్రాంతపు అధికారులను"– ఉరిమాడు రాజు .

"నాట్యగత్తెలను ప్రవేశపెట్టండి " – వెంటనే ఆదేశించాడు మహారాజు.

నాట్యగత్తెలు గుమికూడుతుండగా, ఇళ ను ఉద్దేశించి గంభీరంగా అడిగాడు శివాజీ "ఎవరు నువ్వు?"

"ఇప్పుడు మీరు చూపింది నిజమేనా?"

జవాబు అనుకోని వైపు నుండి వచ్చింది .."మహారాజా ! ఆమె కర్ణసిపురం కు చెందిన తెలుగు రైతు– శైలేంద్ర కన్నంవార్ సుపుత్రి; పేరు ఇళ; చదువు,సంధ్యలే గాక బహుముఖ ప్రజ్ఞాశాలి. "– అన్నారు కవ్లే పండితుడు .



"ఓహ్!...... కానీ అది నిజమా !? " – రాజు గొంతులో అసహనం తొణికిసలాడింది.

"దురదృష్టవశాత్తూ ... నిజమే మహారాజా!" –నిట్టూర్పు విడిచాడు రాజ పురోహితుడు .

అంతలో , పైథాన్ కు చెందిన దేశముఖ్ , దేశపాండే, కర్పసిపురం తదితర గ్రామాలకు చెందిన పాటిల్, కులకర్ణీ లు కూడా ప్రవేశబెట్టబడ్డారు.

"ఇవ్వాల్టి నుండి లింగ వివక్ష రద్దు; సమానమైన పని, సమానమైన వేతనం "– ఆదేశించాడు శివాజీ .

"మన్నించండి , మహా ప్రభూ"– మోకాళ్ళ పై కూర్చొని దళపతి దర్యాఖాన్ అభ్యర్థించాడు. "అంతే కాదు ప్రభూ ! కుల , మత , భాష ,పక్షాల కతీతంగా – అని ఆదేశంచవలసిందిగా ప్రార్థన మహారాజా ! "

"శహభాష్ దర్యా ! చక్కగా చెప్పావు. అవును, కుల , మత, భాష, పక్షాల కతీతంగా స్త్రీ, పురుష భేదం లేకుండా అందరూ సమానులే ! స్త్రీలను అన్ని రకాలా సరిసమంగా గౌరవించాలి . విచక్షణ ను సహించబోము. అధికారులు సదా తమ చెవులు, కళ్ళూ తెరచి వుంచుకొని గమనించాలి . అలాంటి దేమైనా ఉంటే యంత్రాంగం దృష్టి కి తేవాలి. లేదంటే సామాన్యుల కష్టాలు ఎలా తెలుస్తాయ్? ఇలాంటి తప్పు పద్ధతులు మా దృష్టికి ఎలా వస్తాయ్ ?? కర్పసిపురం యువతి ఇళ ను , ఆమె బృందాన్ని అభినందిస్తున్నాం. స్త్రీల కష్టాలు స్త్రీలకే బాగా అర్ధమవుతాయ్. ఇళ ను త్వరలోనే మరో శాసనం ద్వారా పైథాన్ ప్రాంతపు స్త్రీ సంక్షేమాధికారిగా నియమించబోతున్నాం. "

కవ్లే పండితుడు అంగీకార పూర్వకంగా తలా ఊపాడు . విక్రమ్ ముఖం వికసించింది.

" స్త్రీలను క్షోభపెట్టే వారెవరైనా కఠినంగా శిక్షింప బడతారు . ఈ ఆదేశాలను కార్యనిర్వహణ లో పెట్టని వారు , ఉల్లంఘించే వారి పదవులే గాదు, తలలు కూడా పోయే అవకాశముంది ; తప్పు చేసే వాళ్ళ తలల గతి కూడా అంతే ! జాగ్రత్త !" – పైథాన్ అధికారులను సూటిగా చూస్తూ, చేయెత్తి చెప్పాడు శివాజీ .

కరతాళధ్వనులతో , ప్రజలు గొంతెత్తి కీర్తించారు.... " శివాజీ మహారాజ్ కు జై "!

ఇళ ముఖం ప్రకాశవంతమైంది; ఆమె చప్పున శివాజీ కాళ్ళ మీద పడింది . ఆయన ఆమె భుజాల్ని పట్టుకొని, నిలబడేందుకు ఆసరా నిస్తూ

" నేటి నుండి ఇదే చట్టం. ఈ ఫర్మాన్ ను ఇప్పుడే , ఇక్కడే మా రాజముద్ర తో అధీకృతం చేస్తున్నాం "– అని ఆదేశించాడు.

ఎవరో గాయకుడి గొంతు ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది .

" ప్రతిపత్చంద్ర లేఖేవ వర్ధిష్ణు విశ్వవందితా !
శాహసూనోశ్శివస్యైషా ముద్రా భద్రాయ రాజతే "

(వెన్నెల పక్షపు, ప్రథమ దినపు ప్రవర్ధమాన చంద్రునిలాగా ప్రభాస భాసమై శ్రీ శాహాజీ సుతుడు , శివాజీ మహారాజ్ రాజముద్రిక ప్రకాశించి శుభ శకునాలను కల్గించుగాక; ప్రపంచ నీరాజనమును శాసించుగాక ! ").

సాధువొకడు ఉత్సాహం తో దిక్కులు పిక్కటిల్లేలా శంఖం ఊదాడు.

తల్లి తుల్జా భవాని ప్రాంగణపు గంటలు నిరాటంకంగా " గణ, గణ, గణ " మ్రోగసాగాయ్.

శుభం

# పంచవటి
## ఓ పదిళ్ళ లోగిలి

కామెడి సీరియల్



అలేఖ్య

గుడి లోపల పెద్దగా భక్తులెవరూ లేరు. నేరుగా వర్లుగారు గర్భ గుడి దగ్గరకు వెళ్ళారు ., బహుశా పూజారి  భోజనానికి వెళ్ళాడేమోగర్భగుడి తలపులు దగ్గరకు వేసి ఉన్నాయి ఓనిమిషం ఎవ్వరూ చూడట్లేదని నిర్ధారించుకుని తనతో తెచ్చిన స్వామీజీ తాలుకు కాగితాలన్నిటిని గర్భ గుడి  ఎదురుగా వున్న హుండీ లో వేసారు

.

వెనకాలే ఆయాస పడుతూ వచ్చిన తాతారావు, ఆ పరిణామాన్ని చూసి ఆశ్చర్య పోతూ 'ఏమిటా ) నువ్వ చేస్తోంది.. " అన్నాడు తాతారావు

" గట్టిగొ అరవకు.... చెప్తాను పద" అంటూ ఓ సారి చుట్టూ చూసారు వారలు  గారు, తమని ఎవ్వరూ గమనించటం లేదని నిర్ధారించుకుని ,తాతారావు చెయ్యి పట్టుకుని "వెళ్దాం  పద అంటూ గుడి లోనుంచి బయటకు నడిచారు






# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .స్వామిజి హోమం జరిగే ప్రదేశం లోకి దొంగ చాటుగా ప్రవేశిస్తారు వర్లు ,తాతారావు లు .శంకరం కుడా వెనక నుంచి ప్రవేశిస్తాడు .
**ఇక చదవండి**

బేరాలు లేవేమో ఇందాక వర్లుగారిని గుడికి తీసుకొచ్చిన ఆటో అతను అక్కడే నిలబడి వున్నాడు వారలు గారిని చూడగానే, "రండి సార్ వెళ్ళాం' అంటూ ఆటో తీయబోయండు

వారలు గారు "ఆటో ఎక్కు దామా లేదా అని ఆలోచించే లోపే , తాతరావు ఆటో ఎక్కేసి "రారా తొందరగా ' అంటూ వర్లు గారిని పిలుస్తు న్నాడు

సరే ఎద్దైతే అది అవుతుందని వారలు గారు కూడా ఆటో ఎక్కి, 'పోలీస్టేషనుకు పోనీ అన్నారు"

" ఇప్పుడు స్టేషను కెందుకు రా " అంటు భయంతో గొణగ సాగాడు తతాతారావు

'నీకు తెలియదులే.. స్టేషనుకి పోని అన్నారు"వర్లు గారు వీళ్ళ వాలకం అర్ధంకాక "ఏం సార్ గుళ్ళో ఏమన్నా గడ బిద జరిగిందా౼."' ఆటో అతను అడిగాడు

'అలాంటి దేమిలేదు.. స్టేషన్లో చిన్న పని వుంది. "అన్నారు వర్లు గారు , తడుముకోకుండా ఆటో నేరుగా పోలీస్టేషన్ వైపుకు పరుగు తీసింది

★★

ఆశ్రమంలో గొడవ జరుగుతుందని తెలిసి బయట కాపలాగా వున్న పోలీసులు లోపలికి వెళ్ళ టానికి ప్రయత్నించారు. బయట వేచివున్న ఉమ, అవకాశం దొరికిందని, మిగిలిన వాళ్ళతో తనూ లోపలికి వెళ్ళటానికి ప్రయత్నించింది .

లోపల అంత గందర గోళంగా వుంది. ఎవరు, ఎటు వెళుతున్నారు అర్ధం కాకుండా , ఎందుకు వెళుతున్నారో కూడా అర్ధం కాకుండా పరిగెడుతున్నారు .

వాళ్ళందరిని చూసిన పోలీసులకు ఏమి

# పంచవటి ఓ పదిళ్ళ లోగిలి

చెయ్యలోపాలు పోలేదు

ఉత్తప్పుడైతే ఏ లాటీ ఛార్జ్ చేసి పరిస్థితిని చక్క దిద్దే వాళ్ళు. కాని అక్కడున్న వాళ్లందరూ భక్తులు కావటంతో ఏమి చెయ్యలో పాలు పోక, వాళ్ళను చూస్తూ మిన్నకుండి పోయారు

ఉమ మాత్రం మెల్లగా ఎవ్వరూ చూడకుండా స్వామిజి వున్న మందిర దగ్గరకు వెళ్ళింది. స్వామిజీ వున్న మందిరం తలుపులు వేసి వున్నాయి.. బయట ఓ నలుగురు స్వామిజీ అనునాయలు కాపలా కాస్తున్నారు.

ఉమను చూడగానే, "మేడమ్ ఇటురా కూడదు "అన్నారు వాళ్ళలో ఒకడు

"బయట గోడవగా వుంది. ఏం జరుగుతుందో తెలుసుకుందామని వచ్చాను" అంటూ సమాధానం ఇచ్చింది.

వాళ్ళుతిరిగి సమాధానం చెప్పేలోపు స్వామిజీ పి. ఏ శరత్ బయటకు వచ్చి "అసలు మిమ్మల్ని ఎవరు లోపలికి రమ్మన్నారు. అంటూ గట్టిగా అరవసాగాడు,

ఆ అరువులు విన్న డి. ఎస్ .పి అటుగా రావటం చూసిన ఉమ మారు మాట్లాడకుండా అక్కడనుంచి తప్పకుంది

డిఎస్పి, శరత్ దగ్గరకు వచ్చి "ఏం జరిగింది సార్" అంటు అడిగాడు.

"మీ పోలీసులను లోపలికి ఎవరు రమ్మన్నారు". అంటూ ప్రశ్నించాడు.

""లోపల అంత గందరగోళంగావుంటే, ఏమైందా " అంటూ నసిగాడు డి.ఎస్.పి

" ఏం జరగలేదు, ఎవరో భక్తుడి కాలికి పాము తగిలిందట, అది పామో లేక తాడో కూడా తెలియదు, భయంతో పరిగెడుతున్నారు. కొద్ది దెప్[ఉ ఆగితే అంతా సద్దు మనుగుతుంది మీరికి వెల్లవచ్చు అన్నాడు " శరత్

అతను చెపుతోంది అబద్ధం అని డిఎస్ పి కి తెలుసు కాని ఏమి చెయ్య లేని పరిస్థితి.ఇంకోసారి ఇంకోసారి అయితే నాలుగు తగిలించి స్టేషన్ కి లాక్కు పోయేవాడు

డి ఎస్ పి మాధానం కోసం

చూడకుండా లోపలికి
వెళ్ళిపోయాడు.
శరత్

ఇక అక్కడ ఉంది
ప్రయోజనం లేదని ఉమా
పోలిస్తేషన్ దారి పట్టింది
★★

ఉమా పోలిస్తేషన్ లోకి
వెళ్ళగానే ఎదురుగా
వర్లుగారు ,తాతారావుగారు
కనపడ్డారు

" మావయ్య ..మీరేమిటి
ఇలా ..''అంటూ
ఆశ్చర్యంగా అడిగింది ఉమా

"ఒక్క నిమిషం బయట
మాట్లాడుకుందాం ..."
అంటూ వారలు గారు
ఉమను బయటకు
తీసుకువెళ్ళారు

(ఇంకా ఉంది )

# “జీవ నది “



ఈ శ్రీనివాస రెడ్డి

ప్రతి ఉదయం నదిలా ఉద్భవిస్తా
ఆత్మీయ తీరాలను పలకరిస్తూ
రోజంతా నిశ్చలంగా ప్రవహిస్తూ
ప్రశాంతంగా గడచిపోవాలని ఆశిస్తా

సాయం వేళకి సముద్రంలా మారిపోతా
బయటకు గంభీరంగా కనిపిస్తున్నా
లోపల ఎన్నో జ్ఞాపకాల సుడిగుండాలు
ఆలోచనల అగాధాలు అగ్నిపర్వతాలు

సముద్రం ఇంకిపోయి ఎడారిగా
మారే వేళకు నిద్రలోకి జారిపోతా
రాత్రి చీకట్లో ఇసక గుళ్ళు కట్టుకుని
కలలు కాపురం చేస్తుంటాయి

గుండె లోతుల్లో చెలరేగే ఇసుక తుఫాన్లకు
కలల మేడలన్ని కుప్పకూలి కనుమోరుగౌతాయి
నిరాశతో మనసు కార్చే కన్నీటి చుక్కలతో
మళ్ళీ ఓ కొత్త నదిగా ఉద్భవిస్తా

# "అంతర్గత యుద్ధం"

: అవధానుల విజయలక్ష్మి

రచనవెలుగుతో చీకటి యుద్ధం చేస్తోంది...
అది బయట కాదు, గుండెలోనే.
ఒక కిరణం సత్యం అవుతుంటే,
ఒక నీడ పాపంలా పొంచి ఉంటుంది.

ఆశ అనే గుర్రం పరిగెడుతోంది,
దాని కాళ్ల కింద ధూళి... కలలు!
అభిమానం అనే ధ్వజం ఎగరుతూ,
వినయం అనే పావురం గాలిలో
తూలుతోంది.

మనసు ఒక కోట,
దాని గోడలపై చీలికలు... సందేహాల
రూపంలో.
భావాలు బాణాలు...
నిశ్శబ్దం ఒక కవచం....

రక్తం కాదు,
ఇక్కడ జ్ఞాపకాలు కారుతున్నాయి.
ఒక చిరునవ్వు సైనికుడు పడిపోతే,
ఒక కన్నీరు అతనిని లేపుతోంది.

ఆత్మసాక్షి అనే రాజు
చాలా కాలంగా సింహాసనం విడిచి,
ప్రపంచం అనే అరణ్యంలో
సంచరిస్తున్నాడు.
అతడిని వెతికే ప్రయాణమే
మానవ జీవిత యుద్ధం.

గెలుపు?
గాయాల గణన కాదు అది...
తనలోని చీకటిని కౌగిలించుకునే ధైర్యం.

# అవగాహన



## 40 ఏళ్లు పైబడిన పురుషులు తప్పనిసరిగా చేయించుకోవాల్సిన వైద్య పరీక్షలు?

పాఠకులు తమ సందేహాలు ,ప్రశ్నలును
sumathi.doctorsalahalu@gmail.com కు పంపవచ్చు.

**డా.. మణికంఠ రెడ్డి**

40 ఏళ్ల వయసుకు చేరుకోవడం అంటే.. కేవలం సంఖ్య మారడమే కాదు. అదే చాలా ముఖ్యమైన మలుపు. అప్పటి వరకు ఒక వ్యక్తి తీసుకున్న ఆహారం, వ్యాయామం, జీవనశైలి అలవాట్ల మొత్తం ప్రభావం ఆయన శరీరంలో బయటపడటం ప్రారంభమయ్యేది అప్పుడే.

ఈ సమయంలో అధిక రక్తపోటు, మధుమేహం, ఎక్కువ కొలెస్ట్రాల్ లేదా గుండెకు సంబంధించిన వ్యాధులు బయటపడటం ప్రారంభమవుతాయి. ఒకప్పుడు యాభై లేదా అరవై ఏళ్లు పైబడిన వారిలో మాత్రమే కనిపించే ఇటువంటి కేసులు గత రెండు దశాబ్దాలుగా ముప్పై, నలభై మధ్య వయస్కుల్లో కూడా పెరుగుతున్నాయి. ఈ కాలంలో పరీక్షలు చేయించుకుంటే రాబోయే అనేక ప్రమాదాలను నివారించుకోవచ్చు.

చేయించుకుంటే రాబోయే అనేక ప్రమాదాలను నివారించుకోవచ్చు.

''నేను చాలా ఆరోగ్యకరంగా ఉన్నాను. చూడానికి చాలా ఫిట్‌గా ఉన్నాను'' అని చాలామంది పురుషులు చెబుతుంటారు. కానీ, శారీరకంగా పరీక్షలు చేయించుకున్నప్పుడు మాత్రమే ఈ మాటలు నిజమా కాదా అన్నది తెలుస్తుంది.

సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ముందుగా వ్యాధిని నిర్ధరించడానికి, తగ్గించుకోవడానికి సాయపడుతుందని చాలామంది నిపుణులు చెప్పారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధులను గుర్తించడమే కాకుండా.. నాణ్యమైన జీవనాన్ని మెరుగుపరుచుకునే అవకాశం దొరుకుతుందని తెలిపారు.

40 ఏళ్ల వయసు తర్వాత.. నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పురుషులు కొన్ని ముఖ్యమైన వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం.

40 ఏళ్లు నిండిన తర్వాత క్రమం తప్పకుండా కొన్ని పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. రక్తపోటును పరీక్షించుకోవడం చాలా ముఖ్యమైనదిగా చెబుతున్నారు. అధిక రక్తపోటు తరచూ ప్రారంభ దశలో ఒక స్పష్టమైన హెచ్చరిక సంకేతంగా కనిపించదు.

అలాగే, మధుమేహ ప్రమాదాన్ని గుర్తించడానికి ఖాళీ

కడుపుతో, ఏదైనా తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవడం చాలా ముఖ్యం.

కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను అర్థం చేసుకోవడానికి ఏడాదికి ఒకసారి 'లిపిడ్ ప్రొఫైల్' పరీక్ష చేయించుకోవడం చాలా ప్రయోజనకరం.

గుండె జబ్బుల ప్రమాదాన్ని తీసుకుంటే.. స్ట్రెస్ టెస్ట్, 2డీ ఎకోకార్డియోగ్రఫీ వంటి పరీక్షలు చాలా ఉపయోగపడతాయి. అంతేకాక, కిడ్నీల పనితీరును తెలుసుకునేందుకు 'సీరం క్రియేటినిన్' పరీక్ష, కాలేయం, ప్రొస్టేట్ గ్రంథికి అల్ట్రాసౌండ్ పరీక్ష చేయించుకోవడంతో ప్రారంభ మార్పులు వెంటనే బయటపడతాయి. 40 ఏళ్ల తర్వాత.. ప్రొస్టేట్ సంబంధిత సమస్యలను తెలుసుకునేందుకు పీఎస్ఏ పరీక్ష కూడా చాలా ముఖ్యమైనదిగా చూస్తారు.

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కేవలం శరీర బరువుపైనే కాకుండా.. శరీరంలో కొవ్వు పరిమాణంపై కూడా శ్రద్ధ వహించడం చాలా ఉపయోగకరం. ఎందుకంటే, అత్యధికంగా బెల్లీ ఫ్యాట్ ఉంటే.. అది మధుమేహానికి, గుండె జబ్బులకు, ఇతర వ్యాధులకు సంకేతం. అందువల్ల క్రమం తప్పకుండా చెకప్‌లు, సరైన జీవనశైలి మార్పులు అవసరమని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ వంటి వాటిని పరీక్షించుకునేందుకు ఎంత తరచుగా ఈ పరీక్షలు చేయించుకోవాలనే ప్రశ్నకు స్పందించిన డాక్టర్ దోషి, ''40 ఏళ్లు పైబడిన పురుషులు ప్రతి మూడు నెలలకు ఒకసారి తమ రక్తపోటును పరీక్షించుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను, లిపిడ్ ప్రొఫైల్‌ను ఏడాదికి ఒకసారి చేయించాలి. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తెలుసుకోవడం వల్ల జీవనశైలి మార్పులు చేసుకునేందుకు, గుండెకు రాబోయే ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు సాయపడుతుంది'' అని తెలిపారు.

''ఈ పరీక్షలన్నింటితో పాటు, చేయించుకోవాల్సిన మరో ముఖ్యమైన పరీక్ష టెస్టోస్టెరాన్. నలభైలలో, టెస్టోస్టెరాన్ స్థాయిలను తగ్గే ప్రమాదం ఉంది. తీవ్రమైన అలసట, కండర ద్రవ్యరాశి కోల్పోవడం, లైంగిక ఉద్రేకం, ఆసక్తి తగ్గడం, అంగస్తంభన లోపం, శారీరక శక్తి తగ్గడం, మూడ్ స్వింగ్స్ వంటి సంకేతాలు ఉన్నప్పుడు టెస్టోస్టెరాన్ స్థాయిలను పరీక్షించుకోవాలి. ఒకవేళ ఊహించిన స్థాయి కంటే తక్కువగా ఉంటే.. దానికి చికిత్స చేయించుకోవాలి'' అని వైద్యులు సూచిస్తున్నారు.

చాలామంది బరువును మాత్రమే ఒక ప్రమాణంగా చూస్తారు. కానీ, మీ బరువు, మీ మొత్తం శరీరాన్ని అర్థం చేసుకోలేదు. పొత్తికడుపు చుట్టూ ఉన్న కొవ్వు, నడుము చుట్టుకొలతను చెక్ చేసుకోవడం ద్వారా మీ జీవక్రియ స్థితిని (మెటబాలిజాన్ని) తెలుసుకోవచ్చు.

బరువుతో పాటు ఈ శారీరక మార్పులు ఇన్సులిన్ రెసిస్టెన్స్, టైప్ 2 డయాబెటిస్, ఫ్యాటీ లివర్, కిడ్నీ వ్యాధులు, గుండె జబ్బులు, నరాల సంబంధిత రుగ్మతలతో దగ్గర సంబంధం కలిగి ఉంటాయి.

శరీర కొవ్వు స్థాయిలు ముఖ్యంగా పొత్తికడుపు చుట్టూ కొవ్వుపై (బానపొట్టపై) ఒక కన్నేసి ఉంచాలి. భవిష్యత్‌లో వచ్చే ఆరోగ్య సమస్యల ప్రమాదానికి చాలా ముఖ్యమైన సంకేతం ఇది. సరైన సమయంలో జీవనశైలిలో మార్పులు చేసుకునే అవకాశాన్ని ఇది అందిస్తుంది.

★★

# నెట్టింటి రామాయణం

## సెటైర్

## 'రిప్'



-ఈ. సాయి అలేఖ్య

" చావు కుడా పెళ్లి లాంటిదే .." అని అన్నాడు ఓ మహా కవి .ఒకప్పుడు  ఊరిలో ఎవరైనా మరణిస్తే ఊరంతా కదిలి వచ్చేది .. అంతిమ యాత్ర రథ యాత్ర లా సాగేది . ఊరేగింపు చనిపోయిన మనిషికి ఇచ్చే గొప్ప నివాళిగా వారు భావించేవాళ్ళు .ఊళ్ళోని అందరు చనిపోయిన కుటుంబానికి సాయం చేసే వాళ్ళు .పాలు పెరుగు ఉప్పు పప్పు ఎవరికీ తోచినది వాళ్ళు చనిపోయిన కుటుంబానికి అందించేవాళ్ళు . చాల మంది పెళ్ళిళ్ళలో కానుకలు చదివింపులు ఇస్తూ ఉంటారు . దీనికి కారణం , కొత్త దంపతులు కొత్త కాపురం పెడితే ఖర్చులు ఉంటాయి కాబట్టి తల కొంత సాయం చేసేవాళ్ళు . అల్లాగే చనిపోయిన కుటుంబానికి కుడా సాయం చెయ్యాలి .ఇంటి పెద్దను కోల్పోతే కుటుంబం బజారున పడుతుంది .వాళ్ళకు అండగా నిలబడాలి . చాల వరకు పల్లెటూళ్ళలో ఇప్పటికి ఊరంతా అండగా నిలబడుతోంది .ఎటొచ్చి పట్నాలలోనే ఎవరికీ వారే ఏమునా తీరే .

పైపెచ్చు ఇప్పుడు మానవ సంబంధాలన్నీ పూర్తిగా ఆర్థిక సంబంధాలు అయిపోతున్నాయి .నేటి అంతర్జాల యుగం లో మనిషి తను ఉన్న చోటు నుండి కదలకుండా నే అన్ని సంకురుతున్నాయి . మనిషి సుఖానికి అలవాటుపడ్డాడు . ఎంతగా అంటే , తన సొంత కుటుంబంలో వాళ్ళను కుడా పట్టించుకోనంతగా .ఇక బయట వాలు చనిపోతే పలకరించటానికి వెళతారని ఆశించటం అత్యాసే అవుతుంది .ఆత్మీయుల చావు కబురు తెలిసినపుడు వాట్సాప్,ఇన్స్టా వంటి సోషల్ మీడియా వేదికల్లోసంతాపం ప్రకటిస్తున్నారు తప్ప , తమ వీధిలోనే మృతుని ఇల్లు ఉన్నా అక్కడికి వెళ్ళి బంధుమిత్రులను కలవరు, పలకరించరు. శవాన్ని మ్మ్వ్యతానికి నలుగురు మనుషులు కుడా దొరకక , మహా ప్రస్థానానికి వానుల్లో శవాన్ని తరలిస్తున్నారు .

కాని మన జెన్ జెడ్ తరం మాత్రం చావు వార్త వినగానే ,సామాజికమాధ్యమాల నిండా పవిత్ర (అపవిత్ర ఆత్మలుకూడా ఉంటాయా?) ఆత్మకు శాంతి కలుగుగాక,రెస్ట్ ఇన్ పీస్ (ఆర్.ఐ.పి.= రిప్) వంటి వాక్యాలతో నిమ్పేస్తుంటారు .రిప్ అన్న ఆంగ్ల పదానికి చింపడం, తీవ్రంగాహింసాత్మకంగా లాగడం అని అర్థాలు. రెస్ట్ ఇన్పీస్ అంటే పరలోకంలో ఆత్మ శాంతించుగాక అనిభావం. ఆత్మపరమాత్మలను నమ్మని సిద్ధాంతాలవారు కూడా ఈ పదాలను వాడుతారు.

ఇంకా చెప్పాలంటే కొంత మంది చవకపోయినా వారిని సామాజిక మాధ్యమాల్లో చంపేస్తూ సందేశాలు పమపటం నేడు చూస్తున్నాము .కొంతమంది ప్రముఖులు మేము చని పోలేదు , బతికే ఉన్నాం

# సెటైర్

అని ప్రకటనలు ఇచ్చుకోవాల్సిన దుస్తుతి నేడు దాపురించింది .

నగరాల్లో నేడు  చావు కూడా  పెద్ద వ్యాపారమే . చచ్చిన మంసిహి చుట్టూ కుర్చుని ఎదవటానికి , శవాణ్ని మోయటానికి ..అన్నిటికి మంశుల్ని ఏర్పాటు చేసే సంస్థలు నేడు బయలుదేరాయి . మరి కొన్ని సంస్థలు ఓ అడుగు ముందుకేస్ ఐ చావుని కుడా ఈవెంట్ మనగిమేంట్ గా మార్చేసి , పెళ్లి లాగా అన్ని వల్లే చూసుకుంటాము అంటున్నారు ,lల కాకపోతే కాస్త ఖర్చవుతుంది అంతే . అందుకే అన్నాను చావు కుడా పెళ్లి లాంటిదే అని .

ఇక రాజకీయ నాయకుల సంగతి తెలిసిందే కదా .అన్నిటికీ రాజకీయ జోక్యం నడుస్తున్న నేటి సమాజంలో కొందరు  రాజకీయు నాయకులు మృతదేహ దర్శనంలో పోటీ కండూతి, ప్రచార ప్రయోజనాలు ఉంటాయి. మృతుని వద్ద దండ వేస్తూ, వేసిన తర్వాత, జెండా కప్పుతూ, కప్పిన తర్వాత మృతుని బంధు వులతో కలిసి ఫొటోలు దిగుతారు. ఇందులో వీరి  అను చరులను, స్మార్ట్ ఫోన్లను అభినందిం చాలి. ఈ ఫొటోలను ఊరికి ఉపకారం చేసిన పరోపకారి పాపన్న లాగా సోషల్ మీడియాలోకి ఎక్కిస్తారు.

మనిషి బతికి ఉండగా పలకరించరు. అతని యోగక్షేమాలను పట్టించుకోరు. సంతాప, సంస్మ రణ సభల్లో కొందరి హాజరు ప్రచార ఆర్భాటా లకే. డ్రైవర్ తో పాటు వాహనాలు, ఇతర సౌక ర్యాలు ఉన్నా ఈ సభలకు ముందుగా సమ యానికి రారు. మృతునికి నివాళిగా ఆయనతో తమ అనుభవాలను, ఆయన సమాచారం, విశేషాలను, తమ అనుభవాలను అందరి మిత్రులకు పంచరు. ఇక్కడ కూడా కీర్తిప్రచార పోటీయే. పత్రికల్లో వచ్చిన తమ ఫోటోలను, వార్తలను అన్ని సామాజిక మాధ్యమాల్లో పంచు తారు.

‘ఈయన లేని లోటు తీరనిది.’ ఇది పడికట్టు మాట. కనీసం 60 ఏళ్లలోపు వాళ్లయితే సరే. 90–95 ఏళ్లు పైబడి మంచాన పడిన వారి పట్ల కూడా ఇదే మాట.

“ఆయన లేని లోటును మనం భర్తీ చేయ లేము “

చేయ లేకపోతే అది మన అసమర్థత. ‘ఈ అమర వీరుని ఆశయాలను కొనసాగిస్తాం.’ ఇది పడికట్టు నినాదం. అసలు ఆయన ఆశయాలు ఆయన బతికి ఉండగా గుర్తుండవు. ఆశయాలను పాటిస్తే కదా కొనసాగించడానికి?

ఏది ఏమైనా , పెళ్లిళ్లకు వాళ్లక పోయిన పర్వాలేదు , చావు ఇంటికి మాత్రం మచిపోకుండా వెళ్ళండి . బాధల్లో ఉన్నవాళ్ళకి కాస్తంత స్వాంతన చేకుర్చండి .రేపు మన చనిపోతే మొయ్యటానికి నలుగుర కావలి కదా .మన ముందు వెళితే , వాళ్ళు వస్తారు .ఆ ఉరికి ఈ ఉరు అంతే దూరం కదా. మనం వాట్సప్ సందేశాలు  పెట్టి ఉరుకుంటే , వాళ్ళు అలగే చేస్తారు .చివరికి మన శవం అనాధ శవం లా స్మశానానికి తరలిపోతుంది .

తస్మాత్ జాగ్రత్త !

★★★

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన**
**కవిత**

## జీవితం

----------

జీవితానికి
నిర్ణీత రూపముండదు!
నిశ్చిత
గుణ స్వరూపముండదు!
ఆకృతి రీత్యా
ప్రకృతి రీత్యా
పరివర్తనశీలి అది!
స్వతంత్ర గుణశాలి అది!
బాధల బాంధవ్యాల రాపిళ్ళు
హతాశయాల తాపాల నూర్పిళ్ళు
ఫలితాకాంక్షల వేడుకల జడులు
సుఖ సాంగత్యాల సందళ్ళు
తమ తమ ఉపస్థితిని చాటుతూ
జీవితం స్థితిని మార్చుతుంటాయి!
స్వజనుల వియోగ ఖేదాలు
ఆత్మీయుల సంయోగ ప్రమోదాలు
సహనాన్ని పరీక్షించే సందర్భాల
బారులు
సాంత్వనను ప్రసాదించే సన్నివేశాల
జోరులూ
తమ తమ అస్తిత్వాన్ని వెల్లడిస్తూ
జీవితం గతిని మార్చుతుంటాయి!
జట్టుకట్టే ఆశల నీకాశాల
నిర్మలాకాశ ప్రదేశాలు
చుట్టుముట్టే నిరాశల
నిబిడాంధకారాల
అగాధ కోశాలూ
తమ తమ ఉనికిని ప్రకటిస్తూ
జీవితం సృతిని మార్చుతుంటాయి!
సిద్ధాంత పత్రంలా
శాస్త్రీయ సూత్రంలా
చిత్రించిన చిత్రంలా
ఎల్లప్పుడూ ఒకేలా ఉండదు జీవితం!
కాలం మాదిరి
కాలం శీలం మాదిరి
జీవితంలోనూ మార్పులుంటాయి!
భిన్న స్థితుల చేర్పులుంటాయి!
నొప్పించే
శిశిర కాలాల కలయిక ఉంటుంది!
రహిని చొప్పించే
ఆమనుల చేరిక ఉంటుంది!
జీవితం పూర్ణ కుంభం కాదు!
అది సగం నిండిన కలశం!
వెలితి సహజం అనిశం!
అదవదల అలికిడి ఉంటుంది!
అలజడుల ఒత్తడి ఉంటుంది!

జీవితం
అనివార్య సమయాలతో సంయుక్తం!
జీవిత చరితం
అనిశ్చిత సందర్భాలతో సంధితం!
జీవితం
సూటిగా సుళువుగా ఉండే
నునుపైన రాజమార్గం కాదు!
అది చీకటి వెలుగుల మధ్య
ఎన్నో మలుపుల రథ్య!
ఆ దారి
విరులు, ముండ్లూ పరచిన రహదారి!

జీవితం
సదా ఒకే స్వరాన్ని పలికించే
సాధనం కాదు!
వివిధ స్వరాలను వినిపించే
విపంచిక అది!
విభిన్న స్వర తంత్రుల
సంచిక అది!

జీవితం
నవరసాల చలన చిత్రం!
నవ రంధ్రాల దేహా కోసం
అమరిన
పరిమిత కాల ప్రయాణం క్షేత్రం!

----------

★★★★★★----------

ఎరుకలపూడి గోపీనాథ రావు



# సోమనాథ ఆలయం





ఘజిని మహ్మద్ భారతదేశంపై 17 సార్లు దండెత్తాడు.. దొంగతనం చేసి డబ్బులు అయిపోయాక మళ్ళీ డ్యూటీ ఎక్కి దొంగతనం చేసే దొంగలా, తన రాజ్యంలో డబ్బులు అయిపోయినప్పుడల్లా అతనికి భారత దేశం అక్షయ పాత్రలా కనిపించేది.. నిల్వలు లేనట్లు అనిపించిన వెంటనే సైన్యంతో బయల్దేరి భారత్ లో ఏదొక ప్రాంతాన్ని కొల్లగొట్టి ఇక్కడి ధనరాసులను, వెండి, బంగారాలను తన దేశానికి తరలించేవాడు.. ఈ విధంగా క్రీ.శ. 1000 నుండి 1027 మధ్య కాలంలో భారతదేశంపై 17 సార్లు దండెత్తాడు.. కానీ ఘజిని మహ్మద్ చేసిన దండయాత్రలన్నింటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొదటిదైన సోమనాథ్ ఆలయంపై చేసిన దండయాత్ర అత్యంత క్రూరమైనదిగా చరిత్రలో నిలిచిపోయింది.. ఎంతో ధనరాసులతో తులతూగే సోమనాథ్ ఆలయం కాస్త ఘజిని మహ్మద్ వల్ల వెలవెలపోయింది..

సోమనాథ్ ఆలయంలో గాలిలో తేలే శివలింగం ఉండేది.. శివుడి మహిమ వల్ల ఆ శివలింగం తేలియాడేదని భక్తులు, పూజారులు నమ్మేవాళ్ళు.. శివుడి శక్తి ఆలయంపై ఉండటం వల్ల ఆలయ రక్షణ మొత్తం శివుడే చూసుకుంటాడన్న నమ్మకం ఉండేది.. అప్పట్లో అత్యంత ధనిక ఆలయంగా పేరున్న సోమనాథ్ పై ఘజిని మహ్మద్ కన్ను పడటంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి..

సోమనాథ్ ఆలయంలో అడుగుపెట్టిన ఘజిని మహ్మద్ గాల్లో తేలే శివలింగాన్ని చూసి ఆశ్చర్యపోయాడు.. లింగం ఎలాంటి తాళ్ళూ, స్తంభాల ఆధారం లేకుండానే గాల్లో తేలుతుందని నిర్ధారించుకున్నాడు... ఇలా తేలియాడటం వెనుక దైవ శక్తి లేదని బలంగా నమ్మిన ఘజిని, ఆ రహస్యాన్ని ఛేధించాలనుకున్నాడు.. గాల్లో తేలే శివలింగానికి, చుట్టుపక్కల ఉన్న గోడలను, ఆలయ పైకప్పును నిశితంగా పరిశీలించాడు.. తన సైన్యానికి ఆలయ పైకప్పులో ఉన్న రాళ్లను తొలగించమని ఆజ్ఞ ఇచ్చాడు.. దాంతో సైనికులు ఆ పనిలో నిమగ్నమై ఉన్నారు..

ఘజినీ మహ్మద్ సోమనాథ్ ఆలయంలోకి చొరబడ్డాడనే



# యాత్ర







వార్త చుట్టుపక్కల గ్రామాల్లోకి వేగంగా పాకింది.. వెంటనే చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు, భక్తులు ఆలయాన్ని కాపాడుకునేందుకు త్వరితగతిన తరలివచ్చారు.. వాళ్ళు వచ్చే సమయానికి ఆలయ పైకప్పులో రాళ్లు తీసివేయడం వల్ల శివలింగం కాస్త పక్కకి ఒరిగి, కింద పడిపోయింది.. ఆ పరిణామం చూసిన భక్తులు మానసికంగా కృంగిపోయి బిక్కచచ్చిపోయారు.. గాల్లో శివలింగం తేలడం వెనుక శివుడి శక్తి లేదని, కేవలం శిల్పకళా నైపుణ్యం మాత్రమే ఉందని ప్రపంచానికి తెలిసిన రోజది.. ఆలయ నిర్మాణంలో నాటి వాస్తు కళ నిపుణులు సహజ అయస్కాంత శిలలను వాడారు.. పై కప్పులో, గోడల్లో, భూమిలో నాలుగువైపులా అయస్కాంత ఆకర్షణ సమానంగా ఉండేలా ఆలయ నిర్మాణం సాగించారు.. శివలింగాన్ని ఇనుము వంటి పదార్థంతో చేయడంతో, అయస్కాంత శిలల ప్రభావంతో ఎలాంటి ఆధారం లేకుండా శివలింగం గాల్లో తేలింది.. అయస్కాంత శక్తిని ఒకేలా నాలుగువైపులా సమానంగా ప్రసరింపచేసే నిర్మాణం చేపట్టడం దాదాపు అసాధ్యం.. కానీ ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన భారతీయ వాస్తు నిపుణుల ఇంజనీరింగ్ సామర్థ్యాన్ని మెచ్చుకుని తీరాలి..

శివలింగం కింద పడటంతో మానసికంగా దెబ్బతిన్న భక్తులు, పూజారులను ఘజిని సైన్యం ఊచకోత కోసింది.. అప్పుడు మొదలైన నరమేధం మూడు రోజుల పాటు కొనసాగింది.. ఈ మూడు రోజుల్లో సుమారు 50000 మందిని వధించి ఆలయాన్ని పూర్తిగా దోచుకున్న ఘజిని, ఆలయంలోని శివలింగాన్ని ముక్కలు చేసాడు.. దానితో పాటు దేవత మూర్తుల విగ్రహాలను కూడా పగలగొట్టి ఆ ముక్కలను తనతో పాటు తీసుకెళ్లాడు.. అప్పట్లోనే సుమారు 2 కోట్లు దిన్నార్ల విలువైన సంపదను దోచుకున్నాడు.. ఇప్పటి విలువతో లెక్కిస్తే వేలాది కోట్ల రూపాయల సంపద అది.. అంతేకాకుండా ధ్వంసం చేసి తనతో పాటు తరలించిన శివలింగం, దేవతా మూర్తుల విగ్రహ అవశేషాలను,

ఘజిని నగరంలో నిర్మించిన మసీదు మెట్ల నిర్మాణంలో ఉపయోగించాడు.. ఆ విధంగా అత్యంత ధనిక ఆలయం ధ్వంసమైంది..



అత్యంత ధనిక ఆలయంగా పేరొందిన సోమనాథ్ ఆలయంపై దాడులు జరగడం కొత్త విషయం కాదు.. క్రీ.శ. 725లో జునాయద్ ఇబ్న్ అబ్దుల్ రెహమాన్ తొలిసారిగా సోమనాథ్ ఆలయంపై దాడి చేశాడు.. తరువాత ఘజిని మహ్మద్, అల్లా ఉద్దీన్ ఖిల్జీ, ముజఫర్ షా 1, మహమూద్ బేగడ చేతుల్లో ధ్వంసమైంది.. చిట్టచివరిగా మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు 1706లో ఆలయాన్ని పూర్తిగా నేలమట్టం చేయించాడు.

నేడు మనం చూస్తున్న ఆలయం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సంకల్పం వల్ల తిరిగి ప్రాణం పోసుకుంది.. జునాగఢ్ విముక్తి తర్వాత సోమనాథ్ శిథిలాలను సందర్శించిన పటేల్, అక్కడి సముద్రపు నీటిని చేతిలోకి తీసుకుని, "సోమనాథ్ ఆలయాన్ని మళ్లీ వైభవంగా నిర్మిస్తామని" ప్రతిజ్ఞ చేశారు.. మహాత్మా గాంధీ సూచన మేరకు, ఈ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు వాడకుండా, కేవలం ప్రజల నుండి సేకరించిన విరాళాల ద్వారా నిర్మాణం జరిగింది.. పటేల్ మరణానంతరం కె.ఎమ్. మున్షీ ఈ ప్రాజెక్టును ముందుకు నడిపించారు. భారతదేశపు తొలి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా 11 మే 1951న నూతన ఆలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠాపన జరిగింది... ఎన్నిసార్లు విదేశీ దండయాత్రలకు గురై, ముక్కలు ముక్కలుగా ధ్వంసమైనా... ప్రతిసారీ ఫీనిక్స్ పక్షిలా తిరిగి ప్రాణం పోసుకున్న ఈ ఆలయం "శాశ్వతమైన ఆలయం" గా పేరు పొందింది.

★★★



క్రైం సీరియల్



# రక్షకుడు



**డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు**

కిరణ్మయికి యిచ్చిన మాట ప్రకారం నీహారిక తన స్నేహితులతో కలిసి తోటకు వెళ్ళింది. ప్రవేశ ద్వారం అందమైన పూల తీగలతో, వయ్యారంగా స్వాగతిస్తోంది. పూల పరిమళాలు, నాసికా పుటాలను తాకి, మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. పైన "అరుంధతి గార్డెన్స్" అన్న పేరు, ఇదొక ప్రకృతి కాంత దేవాలయమన్న భావన కలిగిస్తోంది. నీహారిక కారు దిగి ప్రేమగా తల్లి పేరుని చదివింది. ఈ తోటలో వున్నప్పుడు, అమ్మ ఒడిలో వున్న భావన కలుగుతుందని ఆమె బుద్ధికి, మనసు చెప్పింది. ఆ భావన ఆమెలో పులకింతలను రేపింది.

కారు మెల్లగా పోనిచ్చి ఫామ్ హౌస్ ముందు నిలిపింది. ఆమె స్నేహితులు కారు దిగే లోపు, కిరణ్మయి సంతోషంతో వెలిగిపోతున్న వదనంతో, పరుగున వచ్చి, నీహారిక చేతులు పట్టుకుని, " రండి. నిజంగా ఇది, పండుగ రోజు." అని స్వాగతం పలికింది.

ఆ తర్వాత తోటవైపు తిరిగి, చేతులు చాపి,"పువ్వుల్లారా, మొక్కల్లారా, తరాలను చూసిన వృక్షాల్లార, కొమ్మలపై సేద దీరే, పక్షుల్లారా, మన యజమాని వచ్చింది." అని అరిచినంత పని చేసింది.

నీహారిక కిరణ్మయి, నడుం చుట్టూ చేయి వేసి దగ్గరకు లాక్కుని, ఆమె పెదవులపై, చూపుడు వేలునుంచి," మనం అక్కా చెల్లెళ్ళం. తప్పిపోయిన చెల్లి వచ్చింది అని చెప్పు."అంది.

అంతలో ఆమె భర్త జగన్ వచ్చి, వారిని చూసి ఒక ఫోటో తీశాడు. ఆ తర్వాత, అందరినీ కలిసి నిలబడమని వారికి మరొక ఫోటో తీసాడు. నీహారిక చనువుగా " బావా! మాతో కలిసి సెల్ఫీ" అంది. జగన్ ఆనందంగా వారి చెంత నిలబడి, ఒక సెల్ఫీ తీసాడు.

అందరికీ ఆనందంగా వుంది. పచ్చని ప్రకృతిలో జీవనమెంత అదృష్టమని అనుకుంటూ వారు ఫామ్ హౌస్ లోనికి వెళ్లారు. అక్కడ హాలులో అరుంధతి, వెంకట రమణల ఫోటో వుంది. బల్ల మీద ఒక దీపం వెలుగుతోంది. అగరొత్తుల సుగంధం గది నిండా వ్యాపిస్తోంది. అక్కడ ఒక పళ్ళెంలో పూలు వున్నాయి. నీహారిక ఆమె స్నేహితులు అ పూలని ఆ ఫోటోలో వున్న వారి పాదాల చెంత వుంచి భక్తి తో నమస్కరించారు.

ఆ తర్వాత, జగన్ వారి నడిగాడు.

"ఒక్క సారి తోటంతా నడిచి చూస్తారా? బాటరీ కారులో వెళ్ళి వస్తారా?"




# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్థపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

నీహారిక, ఆమె స్నేహితులు నడిచి వెళ్ళడానికి వుత్సాహం చూపారు.
"పదెకరాల తోట. కాస్త టైం పడుతుంది. అఫ్ కోర్స్. కాళ్ళు నొప్పి పెడితే బాటరీ కారులో తిరిగి వచ్చెయ్య వచ్చు" అని ముందు జాగ్రత్తగా చెప్పాడు జగన్
అందరూ నవ్వులు, కేరింతలతో కబుర్లాడుకుంటూ నడక సాగించారు. వీరి హడావుడికి కొన్ని పక్షులు కిల కిలారవములతో ఎగిరిపోతూ కనువిందు చేసాయి. కిరణ్మయి దగ్గరుండి తోటలో చెట్లు, మొక్కల గురించి వర్ణించి చెప్పింది. వాటి నుంచి వచ్చే పళ్ళు, కాయలు,పూల గురించి పూసగుచ్చినట్లు వివరించింది. భోజనాల సమయానికి అంతా ఫామ్ హౌస్ కి తిరిగి వచ్చారు.
"భోజనాల తర్వాత అంతా రెస్ట్ తీసుకోవడానికి వీలుగా పడకగదులు సిద్ధ చేసాను. అందుకని కడుపు నిండా తిని, కొద్దిసేపు కునుకు తీయండి " అని భోజనాల దగ్గర హుషారు చేసింది కిరణ్మయి.
నీహారికతో కిరణ్మయి ఎక్కువ సేపు గడపడానికి వీలుగా, జగన్ ఒక వంట మనిషిని యేర్పాటు చేసాడు. ఆమె తన ప్రావీణ్యం అంతా చూపిస్తూ, కోరిన పదార్థాలను రుచి గా వండింది. నీహారికతో బాటు ఆమె స్నేహితులు ఆమెను ఎంతగానో ప్రశంసించి. ఒక చీర బహుమతిగా యిచ్చారు. చేసిన కష్టానికి ప్రతిఫలం దక్కిందని ఆమె కూడా సంతోషించింది.
అందరూ హాలులో కూర్చుని అంత్యాక్షరి ఆట మొదలు పెట్టారు. ఆ టైంలో జగన్ నీహారికను పిలిచాడు. ఆమెను అక్క డ వున్న నర్సరీ లోని ఆఫీస్ గదికి తీసుకుని వెళ్ళాడు.
"యజమానిగా, నువ్వు ఈ తోటలో జరిగే పని, పని చేసే వారు, వారి జీత భత్యాలు, తోటకయ్యే ఖర్చులు, వచ్చే రాబడి అన్నీ తెలుసుకోవాలి. అలాగే, నీకు నా మీదగాని, కిరణ్మయి మీద గాని అనుమానం వుంటే, చెప్పు. మేము వెళ్ళిపోతాము. మేము ఇంతవరకు ప్రేమనే చూసాము. ఇప్పుడిప్పుడే లేనిపోని పుకార్లని వింటున్నాము." అని మంద స్వరంలో చెప్పాడు.
"మొదటిది. తోట నిర్వహణ. ఈ తోట నాది, అక్కది. అందువల్ల బాధ్యత మీది. ఇంక లాభాలు మా యిద్దరికీ చెరిసగం. పుకార్లను పట్టించుకోకండి. ఖర్చులు, రాబడి గురించి మెల్లగా తెలుసుకుంటాను, ఇప్పుడు మీరుంటున్న ఇల్లు నాకు నచ్చలేదు."
"అది గుడిసె నుంచి పెంకుటిల్లయ్యింది. ఆ తర్వాత డాబా ఇల్లయ్యింది.మామయ్య గారు క్రొత్త యిల్లు కట్టిస్తానంటే, కిరణ్ ససేమిరా వద్దంది. నీకు అర్థమై వుంటుంది. దానికి ప్రేమ వుంది , స్వాభిమానం వుంది." జగన్ ఆ మాటలు అంటూ వుండగా కిరణ్మయి వచ్చింది.
"ఇంటి గురించా? దానికి అవసరమేముంది. వృధా ఖర్చు" అంది కిరణ్మయి.
"నువ్వు ముందు ఒక బిడ్డ తల్లివి కావాలి. నువ్వు ఇప్పుడు కంటే, నాన్న పుడతాడు. ఆయన తిరగడానికి మంచి ఇల్లు కావాలి. సో, నువ్వు నాకు ఎదురుచెప్పకు. చెప్పినా వినను. ఇది నాన్న కాదు నీకు భయపడడానికి. చెల్లి. "
నీహారిక మాటలు విని జగన్ నివ్వెర పోయాడు.
"వెంకటరమణని మించిన ప్రేమ. ఆహా ఆ ప్రేమ మూర్తులకు తగిన బిడ్డ" అని మనసులో అనుకున్నాడు.
కిరణ్మయికి నోట మాట రాలేదు. ఆమె మెల్లగా మాటలు కూడబలుక్కుని ఇలా అంది
" ప్రేమ, చదువు, భర్త, ఇల్లు, అన్నిటికి మించి నాన్న నాకు ఒక చెల్లిని, ఆ పుణ్యదంపతుల ప్రతి రూపాన్ని నాకు దగ్గర చేసాడు. ఎంత అదృష్టవంతురాలిని. "
సాయంత్రం అయిదు గంటల వేళ, నీహారిక,

# క్రైం సీరియల్

స్నేహితులతో కలిసి తిరుగు ప్రయాణమైంది. అందరి మనసుల్లో ఒకే మాట," ఎంత సరదాగా గడించిందీ రోజు." నీహారిక మనసులో మరొక్క మాట," నాన్న కోరిక నెరవేర్చాను".
ఇంటికి తిరిగి వచ్చాక, ఆమెకు ఈ రోజు మాధవ్ గ్రామానికి వెడతానని చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. ఏమైందో నని ఆమె ఒక్క నిమిషం కలవరపాటుకు గురైంది.

@@@@

ఊరంతా ఒక దారయితే ఉలిపి కట్టెది ఒక దారి అన్నట్టుగా మాధవ్ స్నేహితుడు రంగ ప్రసాద్, ఒక డిటెక్టివ్ అయ్యాడు. అందరూ డాక్టర్లు, ఇంజినీర్లు, టీచర్లు అవుతూంటే, డిటెక్టివ్ కావాలని కలలు కనడమేమిటి అని అతని తండ్రి వాపోయాడు.
" నాకు తెలుసు నాన్నా" అనే కొడుకుకి తనకు తోచిన ఒక సలహా యిచ్చాడు.
" ఇలాంటి ఉద్యోగాల ప్రకటన నేను వినలేదు. నేర పరిశోధక పోలీసు అని విన్నాను. నేరాన్ని శోధించిన లాయర్ల గురించి కూడా విన్నాను. అందువల్ల, నువ్వు పోలీసో, లాయరో, అవ్వడం మంచిది. అడుక్కు తినే పరిస్థితి తెచ్చుకోకు."
"అలాగే నాన్నా! డిటెక్టివ్ అంటే, మామూలు పని కాదు. నేరాల గురించి, నేరస్తుడి మానసిక పరిస్థితి గురించి, దేశంలో చట్టాల గురించి, తెలిసి వుండాలి. ఇవన్నీ చదివి తెలుసుకునేవి. పరిశోధనకు కావల్సిన వుత్సాహం, ప్రమాదాన్ని ఎదుర్కొనే ధైర్యం, అన్నిటినీ మించి ఆరో ఇంద్రియ శక్తి వుండాలి. ఇవి మనిషికి స్వతహాగా వుండాలి. నేను అన్నీ తెలిసే అడుగు ముందుకు వేస్తున్నాను. "అని చెప్పి తండ్రిని ఒప్పించాడు.
లా చదివి, ఒక శిక్షణ సంస్థలో కోర్సులు చేసి, చెన్నయి లోని "టాప్ డిటెక్టివ్ ఏజెన్సీ" లో చేరాడు. వివాహ సంబంధమైన కేసుల్లో ఆసక్తి చూపి, ఆ రకమైన కేసుల పరిశోధనలో ఆరితేరాడు. వివాహానికి దారి తీసేది నమ్మకం, నిలబెట్టేది నమ్మకం. కానీ మనుషుల్లో నమ్మకాన్ని నిలబెట్టుకునే మానసిక దృఢత్వం వుండడంలేదు. అందువల్ల ఈ మధ్య కాలంలో వివాహాలు,యెక్కువ సంఖ్యలో విడాకులకు దారి తీస్తున్నాయి. ఈ పరిణామం వల్ల డిటెక్టివ్ ఏజెన్సీలు, లాయర్లు, మరియు ఫామిలీ కోర్టులకు తీరికలేకుండాపోయింది. అది రంగప్రసాదుకి బాగా కలిసి వచ్చింది.
అతని ఆఫీసులో, చల్లని ఏసి గదిలో విశ్రాంతిగా కూర్చుని మాధవ్ తన సమస్య గురించి చర్చిస్తున్నాడు.
"గాయం. దీని విలువ చెప్పలేనిది. ఎలక్షన్ ముందు రాజకీయ నాయకులు గాయపడ్డ నాటకం ఆడతారు. ప్రియుడు గాయం నటిస్తే, అంతవరకూ ఐ లవ్ యూ చెప్పకుండా ఆడిస్తున్న హీరోయిన్, పరుగున వచ్చి, హీరో ముందు నిలబడుతుంది. ఇలా ఎన్నో చెప్పవచ్చు. గాయం మనసులను, గెలిచే బ్రహ్మాస్త్రం." అని రంగప్రసాద్ వివరిస్తున్నాడు.
"గాయం అని రిస్క్ తీసుకుంటే ప్రాణమే పోతే" అని మాధవ్ సందేహం.
"ఏముంది. నీహారిక నీ నిలువెత్తు ఫోటో కి దండ వేసి, " దిల్ ఏక్ మందిర్ హై" అని పాడుతుంది.అక్షయ్ గిటారు వాయిస్తాడు. గురువు మాట నిలబెట్టడానికి ప్రాణ త్యాగం అని పత్రికల్లో వస్తుంది. యూనివర్సిటీ ప్రొఫెసర్లు రామ నామంలా, నీ పేరు, వాళ్ళ స్కాలర్లతో అనిపిస్తారు."
" పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం. అలా వుంది నీ సలహా. కానీ అదే సరైనదని అనిపిస్తోంది."
ఆ మాటకు వుత్తేజితుడై, రంగప్రసాద్ ఇలా చెప్పాడు.
" నీ లక్ష్యం: ఇల్లు, పొలం అమ్మడం.
నీకు ప్రధమ ఆటంకం: రమణి,శేషగిరి. ఇల్లు అమ్మాలంటే వారు కూడా అంగీకరించి నీతో కలిసి రావాలి. వారికి ఇంటి మీదే గాని, పొలం మీద హక్కులు లేవు. కానీ ఆశలు వున్నాయి.
రెండో ఆటంకం: న్యాయ స్థానంలో కేసు. ఇది శేషగిరి ఎంచుకున్న మార్గం. అది నిన్ను చికాకు పెట్టే సమస్య.
కలిసివచ్చే అంశం: పొలం, ఇల్లు, రెండూ కొనే పెట్టుబడి దారుడు. సిద్ధంగా వున్నాడు
అవగాహన: నీ సమస్య రమణిని, శేషగిరిని భయపెట్టి మన దోవలోకి తెచ్చుకోవడం.

# క్రైం సీరియల్

పరిష్కార మార్గం: ఇందులో రమణిని నువ్వు మంచి మాటలతో కొనేయవచ్చు. కానీ శేషగిరిని ఒప్పించలేవు. అందుకే కేసులో ఇరికించాలి.
అతను నీ మీద హత్యా ప్రయత్నం చేసే మూడ్ లో వున్నాడు. కనీసం కొట్టిస్తాడు. నా మనుషులు రమణి పంపిన మనుషులుగా వారితో కలిసిపోయి, నిన్ను కాస్త మెల్లగా కొట్టి బెదిరిస్తారు. నువ్వు కూడా కాస్త బెట్టు చేసి, ఆ తర్వాత పత్రాలపై సంతకాలు పెట్టు. నా మనుషులు, శేషగిరి కుట్ర సంభాషణలను, నిన్ను కొట్టిన సన్నివేశాలను వీడియో తీస్తారు. నిన్ను ఆస్పత్రిలో చేరుస్తారు. అప్పుడు నువ్వు ఆ వీడియో వారికి చూపించి, జైలా? సహకారమా? అంటావు. ఖేల్ ఖతం దుకాణ్ బంద్.
"నిన్ను నమ్మమంటావా?"
"నమ్మి చెడిన క్లయింట్ లేని రికార్డ్ నాది. ఇందులో ఒక లొసుగు వుంది. నీహారిక మనసు ఇప్పుడు ఊగిసలాడుతోంది. అక్షయ్ బలహీనపడుతున్నాడు. నువ్వు బలపడుతున్నావు. ఈ నాటకంతో ఆమె అక్షయ్ మీద కోపంతో, అతడిని వద్దనుకునే పరిస్థితి వుంది."
"నీకు తెలియదు, తొలి ప్రేమ బలమైనది. అది కూడా తెలిసీ తెలియని వయసులో కలిగిన బలమైన భావోద్వేగమైతే జీవితాంతం వుండిపోతుంది. మరణించైనా సాధించుకోవాలనిపిస్తుంది. అందువల్ల ఆమెలో మార్పు రాదు. రావలన్న కోరికా లేదు నాకు. కానీ ఒక్కటి చెయ్యి. నేను ఆస్పత్రిలో వున్నప్పుడు, నువ్వు చొరవ తీసుకుని ఒక సమావేశం యేర్పాటు చెయ్యి. అక్కడ వారికి నీ వీడియోలు చూపించు. నీహారికను యేం చెయ్యాలో నిర్ణయం తీసుకోమను. వారి కుటుంబంలో నిర్ణయాలను వారే తీసుకునేలా చెయ్యి"
"అంటే నువ్వు ఇంక నిష్క్రమించడం మొదలవుతుంది."
"అవును. నా బాధ్యత నీహారికను నిలబెట్టడం. ఇంతకీ నన్ను కొట్టిన వాళ్ళను యేం చేస్తావు?"
"చీకటి కొట్టు, భోజనాలు పెట్టు. శేషగిరి భయపడాలంటే వాళ్ళు నా దగ్గరే వుండాలి. అన్ని చిక్కుముడులూ విప్పిన తర్వాత వారికి తలా ఒక అయిదువేలు యిచ్చి పొమ్మంటా."

వ్యాపారమైనా, జీవితమైనా ప్రమాదాల మయం. కొన్నింటికి మనం యెదురు వెడతాం. కొన్ని వద్దనుకున్నా, వచ్చి మన మీద పడతాయి. ప్రమాదాలకు వెరపు చెందితే, మనుగడ సాగదు. మాధవ్, మేనేజ్మెంట్ ప్రొఫెసరుగా, రిస్క్ తీసుకోని వ్యాపారముండదు. కానీ రిస్క్ తీసుకునేటప్పుడు, లెక్కించి మరీ తీసుకోవాలని పాఠం చెబుతాడు. ఇప్పుడు జీవితంలో ఒక రిస్క్ కి అతను సిద్ధమయ్యాడు. రంగప్రసాద్ సహకారంతో, శేషగిరి కదలికలు, అతను తీసుకోబోతున్న చర్యలు తెలుసుకుని, ఈ రిస్క్ తీసుకుంటున్నాడు.

(ఇంకా ఉంది )



సీరియల్



# నీకు తోడు నాకు నీడ

బొందల నాగేశ్వర రావు

అది ప్రజ్ఞా విమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి. అందులో దాదాపు అయిదు వందల మంది ఇంజినీరింగ్ స్టూడెంట్స్ చదువుకొంటున్నారు.

ఆ రోజు బి.టెక్., ఫైనల్ ఇయర్ స్టూడెంట్సుకు ఫెర్వేల్ పార్టీ జరుగుతోంది. కాలేజీ వాతావరణం స్టూడెంట్సుతో అహ్లాదకరంగా వుంది. కాలేజి ఆవరణలో వున్న ఆడిటోరియంలో నాడు జరిగే సమావేశం,కల్చురల్ కార్యక్రమాలకు ఏర్పాటు చేశారు.

కాలేజీ గ్రవుండ్సులో దాదాపు వంద టేబుల్లను వేయించి వాటిమీద తెల్లటి బట్టలను పరచి పైన ప్లవర్ వాజులను వుంచి, ప్రతి టేబుల్కు నలుగురు వంతున కూర్చుని స్నాక్సును అంటే స్వీటు, కారం, ఐస్ క్రీమ్లను ఆరగించే విధంగా వుంచారు. కాస్త దూరాన రెండు కాఫీ క్యానుల ను కూడా వుంచారు కాఫీ కావాలనుకున్నవారు వెళ్ళి తీసుకొని తిగటానికి వీలుగా!,

అయిదున్నర గంటలకే లైట్లు,అక్కడక్కడా కట్టి వుంచిన సీరియల్ సెట్లను వెలిగించటంతో ఆ ప్రాంగణం మొత్తం శోభాయమానంగా వుంది.

పిల్లలందరూ కలసి మందే మాట్లాడుకున్నారా అన్నట్టు సాంప్రదాయ సిద్ధంగా తెలుగుదనం వుట్టిపడేలా అందమైన చీరలు ధరించి కట్టు బొట్టుతో చక్కగా తయారై సీతాకోక చిలుకల్లా ప్రాంగణానికి వచ్చారు. కొందరైతే తల్లిదండ్రులతో,మరి కొందరు అన్నదమ్ములతో వచ్చి ప్రతి టేబుల్కు వేసి వుంచిన కుర్చీలలో కూర్చొన్నారు. స్వీటు,హాటుతో పాటు కాఫీ,ఐస్ క్రీములను ఆనందంగా ఆరగించారు. అక్కణ్ణుంచి ప్రక్కనే వున్న ఆడిటోరియంలో స్టూడెంట్సు ఏర్పాటు చేసిన డాన్సు, నాటకం చూడ్డానికి వెళ్ళిపోయారు.

ఆ ఫేర్వల్ పార్టీలో డాన్సు, డ్రామాలో పాల్గొనబోయే ముగ్గురు ముఖ్యులైన బి.టెక్ .,ఫైనల్ ఇయర్ స్టూడెంట్సు శ్వేత, మేఘన, స్నేహలు ప్రాణ స్నేహితురాళ్ళు. అందుకే కాలేజీ ప్రిన్సిపల్ ఆ ఫేర్వల్ ఫంక్షను గ్రాండ్ సక్సస్ అయ్యేలా చూడమని ఆ బాధ్యతను వాళ్ళకే అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశాడు.అందువల్లనేమో ఆ ముగ్గురు స్నేహితురాళ్ళు ఎంతో శ్రద్ధతో ఆ ఫంక్షన్ను సక్సస్ చెయ్యాలని తీర్మానించుకొని అన్ని పనులను వాళ్ళే చకచక చేసుకు వెళుతున్నారు. అంతే కాదు ఆ ముగ్గురూ నాడు జరుగబోతున్న ప్రోగ్రాంలో డాన్సు చేస్తూ, నాటకంలో ప్రధాన



# సీరియల్

భూమికలను పోషించటం చెప్పుకోదగ్గ విషయం. అనుకున్న సమయానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ స్పీచ్చితో ప్రారంభమైన ఆ కార్యక్రమం నలుగురు గొప్పగా చెప్పుకునేటట్టు డాన్సు,నాటకంతో పాటు ఇతరత్రయమైన ఐటమ్సుతో ప్రేక్షకులను అలరించి మంత్ర ముగ్దులను చేసి మరో లోకానికి తీసుకు వెళ్ళారనటంలో ఎలాంటి సందేహము లేదు.
గంట తొమ్మిదిన్నర కావస్తుండగా ప్రిన్సిపల్ స్టూడెంట్సుకు భవిష్యత్తుతో ఉపయోగపడే చివరి సందేశం యివ్వగా కార్యక్రమమం ముగిసింది. అందరూ ఇంటి ముఖం పట్టారు.
మొదటే ప్లాన్ చేసుకున్న ప్రకారం ఆ రోజు రాత్రికి స్నేహితురాళ్ళు ముగ్గురూ శ్వేత ఇంట్లో గడపాలనుకున్నారు. అందుకే శ్వేత తన కారును తెచ్చి మేఘన, స్నేహ ముందాపింది. కారెక్కి కూర్చొ న్నారు వాళ్ళు. కారు కదిలింది.పావుగంటలో శ్వేత ఇంటికి చేరుకున్నారు.
పనిమనిషి శేషమ్మ డైనింగ్ టేబుల్ మీద రకరకాల వంటకాలతో భోజనాలు ముందే వడ్డించి తయారుగా వుంచింది.కారు దిగిన స్నేహితురాళ్ళు ముగ్గురూ గోలగోలగా నవ్వుకొంటూ లోనికి వెళ్ళారు.
పిల్లలొచ్చారని తెలుసుకున్న శ్వేత తల్లిదండ్రులు రాజారావు,సుందరీలు గబగబ క్రిందికి దిగారు.
"హాయ్ అంకుల్ !మేము వచ్చేశాం!"అన్నారు ఏక కంఠంతో మేఘన,స్నేహ.
"రండమ్మా!ఇంతసేపూ మీ కోసమే ఎదురు చూస్తూ పైనే వుండిపోయాం .రండి భోంచేద్దాం" అన్నాడు శ్వేత తండ్రి రాజారావు డైనింగ్ టేబుల్లో కూర్చొంటూ.
"ఓకే అంకుల్ "అంటూ మేఘన,స్నేహ వాష్ బేసిన్లో చేతులు కడుక్కొని వచ్చి కూర్చొ న్నారు. వాళ్ళతో పాటు శ్వేత కూడా కూర్చొంది.పావుగంటలో భోంచేయటం అయ్యిందనిపించి లేచారు. హాల్లోకి వచ్చి రిలాక్సుడుగా కూర్చొన్నారు.
వారం క్రితమే ఇంటికి సున్నాలు వేయించాడు శ్వేత తండ్రి. రంగు రంగుల సున్నాలు వేయించటం ద్వారా అందంగా కనబడుతూ అందర్ని ఆకట్టుకొంది ఆ ఇల్లు. ఎట్రాక్టీవ్ ఫర్నిషరుతో పద్ధతిగా వున్న హాలును అలా చూస్తూ...
"ఏయ్ శ్వేతా!మీ ఇల్లు మునుపటికన్నా చాలా అందంగా వుందే ! మంచి రంగులు వేయించారు కదూ?" అంది మేఘన.
"అవునమ్మా!త్వరలో శ్వేతకు పెళ్ళి నిశ్చయం కాబోతుంది.అందుకే వున్నదానిలోనే చిన్న చిన్న ఆల్టేషన్సుతో ఇంటిని బాగుచేయించాను"అన్నాడు రాజారావు.
"అవునా అంకుల్ !ఇది మాతో ఓ మాటైనా చెప్పలేదే!"బుగ్గను గిల్లింది స్నేహ.
"దానికి సిగ్గులేమ్మా.అందుకే చెప్పలేదేమో!"అంది శ్వేత తల్లి సుందరి.
"సిగ్గెందుకు ఆంటీ !ఆడపిల్ల అన్నాక పెళ్ళి తప్పదుగా. రేపు మా పరిస్థితీ అంతే!" అంటూ నవ్వింది మేఘన.ఆ నవ్వుతో నవ్వు కలిపారు తతిమ్మా వాళ్ళు.
అందరూ శ్వేత పడకగదిలోకి వెళ్ళారు. మంచం మీద కూర్చొన్నారు.కాలేజీ ఆడిటోరియంలో వాళ్ళ ప్రదర్శించిన డాన్సు,నాటకంపై ప్రేక్షకుల్లోనుంచి వచ్చిన స్పందనల గూర్చి మాట్లాడు కొంటున్నారు.
అంతలో తలుపు చప్పుడైయ్యింది.ముగ్గురూ అటు



# సీరియల్

తిరిగి చూశారు.శ్వేత తల్లిదండ్రులు నవ్వు కొంటూ లోనికొచ్చారు.
వాళ్ళను చూసిన స్నేహ "శ్వేతా!నాన్న అమ్మ వచ్చారు. ఇక మనం నిద్రపోయినట్టే!"
అంది ఆవలిస్తూ.
"వస్తే రానీ...హాయిగా వాళ్ళ మాటల్ను వింటూ చక్కగా ఈ రాత్రి జాగారం చేద్దాం!" అంది స్నేహ చెవిలో మేఘన.
"ఏమిటీ... చెవులు కొరుక్కొంటున్నారు.మా గూర్చేనా?"అడిగాడు కుర్చీలో కూర్చొంటూ రాజారావు.
"అదేం లేదు నాన్నా!కాలేజీలో మేము పాల్గొన్న నాటకం, డాన్సును గూర్చి మాట్లాడుకొం టున్నాం. ఏమిటి నాన్నా!ఈ వేళప్పుడొచ్చారు?"అడిగింది కూతురు శ్వేత.
"ఏమి లేదమ్మా!ముగ్గురు స్నేహితురాళ్ళని ఇలా ఒక్కటిగా చూడ్డం నాకు, నాన్నకు ఆనందం గా వుంది. కాస్సేపు మీతో గడపాలని..."అంది శ్వేత తల్లి మంచం మీద ఓ మూల కూర్చొంటూ.
"ముగ్గురం ఇలాగే ఎల్లప్పుడూ వుంటాం ఆంటీ!"అంది మేఘన.
"పెళ్ళయి మొగుళ్ళ ఇళ్ళకు పోయిన తరువాత ఎలా వుంటారమ్మా?"రాజారావు అడిగాడు.
"అదేంటంకుల్! ఎలాగైనా సరే మా భర్తలను ఒప్పించి సంవత్సరంలో ఒక్కసారైనా అందరం కలుస్తాము. ఓకే!"అంది మేఘన.
"అది కష్టమేమో!మా శ్వేతకు ఫారిన్ సంబంధమమ్మా!వరుడు అమెరికాలో సాఫ్ట్ వేరు ఇంజనీరు. రెండు కోట్లు కట్నం, లాంఛనాలతో పెళ్ళి చేసి పంపుతున్నాం. ఇంకా ఓ.ఎం ఆర్ లో మాకున్న రెండుకోట్లు విలువ చేసే ఓ ఫ్లాటు కూడా శ్వేత పేరా రిజిస్టరు చేయిస్తున్నాం" అన్నాడు రాజారావు .
"శ్వేత అదృష్టవంతురాలు. దానికి అన్నీ చక్కగా అమరతాయి అంకుల్! ఇంకా మీరు సంపాయించిన ఈ ఇల్లు, కారు కూడా దానికేగా!" అంది స్నేహ.
అందరూ నవ్వారు.శ్వేత తండ్రికి ఏదో సందేహం రాగా
"అవును!నువ్వే కదమ్మా మేఘన అంటే...నీకు బ్యాంకు క్యాషియర్ తో పెళ్ళి చూపులని చెప్పింది మా శ్వేత"
"అవునంకుల్ !దానికి ఎల్లుండి సాయంత్రమే పెళ్ళి చూపులు.చక్కగా జరిగి ఆ బ్యాంకు క్యాషియరే దీనికి మొగుడుగా రావాలని మీరూ ఆశీర్వదించండి " అంది స్నేహ.
మా ఆశీర్వాదాలు ఎప్పుడూ మీ ముగ్గురికీ వుంటాయమ్మా!"అంటూ స్నేహ ముఖంలోకి చూసి
"మరి నీ సంగతి ఏంటమ్మా!నీకూ పెళ్ళి సంబంధాలు వస్తున్నాయని విన్నానే!" అన్నాడు రాజారావు.
"అవునంకుల్ !కానీ...ఇదే అన్ని సంబంధాలను త్రోసి పుచ్చుతోంది.ఇంతకు ఇది ఓ పెద్ద ఎం.ఎన్ .సీ.కంపెనీలో క్యాంపస్ లో సెలక్టు అయ్యింది. మరో వారంలో అసిస్టంటు మేనేజరుగా వుద్యోగంలో చేరనుంది. అయినా తనకు అప్పుడే పెళ్ళి వద్దంటోంది.ఎందుకని అడిగితే కారణం చెప్పదు" అంటూ స్నేహ బుగ్గను గిల్లింది మేఘన.

(ఇంకా ఉంది )





## నాలుగో కోతి



# మానసిక ఆరోగ్యం దెబ్బతింటోంది ...!

ఏ వ్యక్తి అయినా సరే పతనం అయిపోవడానికి ప్రధానంగా రెండు కారణాలుంటాయి. ఒకటి– ఆచరణాత్మకమైన హద్దులు ఎరగని ఆశ! రెండు– తమ గురించి వేరొకరు ఏం అనుకుంటారో? అనే గుంజాటన! కోడిపీకకు వడ్లగింజను మింగగలదు గానీ వెలగపండు మీద ఆశపడితే ప్రాణం మీదికి తెచ్చుకుంటుంది కదా! అలాగే కుక్క మొరుగుతున్నదని వీధివెంబడి నడవడం మానేస్తే ఏనుగు కార్యదక్షత మిగులుతుందా? తార్కికంగా చూసినప్పుడు ఈ రెండూ కూడా అర్థం పర్థంలేని విషయాలే అనిపిస్తుంది. కానీ మన సమాజాన్ని పట్టి పీడించేవి ఇవే. అనేకానేక అంశాల్లో ఇది సత్యం! అమెరికాతో తమ కలల్ని ముడిపెట్టుకుంటున్న భారతీయ మధ్యతరగతి జీవితాల విషయంలో కూడా.. ఇదే సత్యం! ఆ పరిస్థితిని నిష్కర్షగా బేరీజు వేసే ప్రయత్నమే ఈ వారం గ్రేట్ ఆంధ్ర కవర్ స్టోరీ 'వ్యక్తి ఆశ.. వ్యవస్థ చూపు..!'

మురళి తిరుపతి జిల్లాలో ఒక గ్రామానికి చెందిన వ్యక్తి. నాలుగున్నర దశాబ్దాల కిందట ఇంజినీరింగ్ పూర్తిచేసి, ఐటీ రంగం వేళ్లూనుకుంటున్న తొలిరోజుల్లోనే అమెరికాకు వెళ్లాడు. అన్ని అవకాశాలనూ అందిపుచ్చుకున్నాడు. ఇంచుమించుగా స్థిరపడ్డాడు. గ్రీన్ కార్డు కూడా వచ్చింది. తర్వాతి పరిణామాల్లో అమెరికాలోని ఉద్యోగ జీవితాలు మరింత భారీ వేతనాలవైపు మళ్లుతున్న సమయంలోనే వ్యక్తిగత కారణాలవల్ల తిరిగి స్వదేశానికి వచ్చేశాడు. వ్యాపారాల్లో స్థిరపడ్డాడు. కాలక్రమంలో ఇద్దరు కొడుకులు పెద్దవాళ్లయ్యారు. పెద్దకొడుకు క్యాంపస్ సెలక్షన్స్ లో భారీ వేతనాల ఉద్యోగం దక్కించుకుని హైదరాబాదులోనే స్థిరపడ్డాడు. చిన్న కొడుకు మాత్రం ఎమ్మెస్ కలలతో అమెరికా పయనమయ్యాడు. పూర్తయింది. అక్కడి ఉద్యోగాల మార్కెట్ లో ఉన్న స్తబ్దత ను గమనిస్తూ అక్కడే ఉండిపోయాడు. పరిస్థితులు ఏ కొంచెం సానుకూలంగా మారినా ఉద్యోగం దొరుకుతుందని ఎదురుచూస్తున్నాడు.

ఇలాంటి కుర్రాళ్ల సంఖ్య వేలల్లోనో లక్షల్లోనో ఉంది. అమెరికాలో ఎమ్మెస్ పూర్తిచేసేసి ఉద్యోగం దొరికితే ఇక జీవితం సెటిలైపోయినట్టే అని ఎదురుచూస్తున్నారు. అక్కడి పరిస్థితులు మాత్రం చక్కబడడం లేదు. ఓపీటీ గడువు మీరిపోతున్న సమయంలో.. రకరకాల తప్పుడు మార్గాలు వెతుక్కుంటున్నారు. మరో కోర్సు జాయిన్



# నాలుగో కోతి

అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. కోర్సు పూర్తి కానట్టుగా రికార్డుల్లో ఉంచుకుని జాగ్రత్త పడుతున్నారు. గజకర్ణ గోకర్ణ టక్కుటమార విద్యలు ఎన్ని ప్రదర్శించినా.. అమెరికాలోని జాబ్ మార్కెట్ మాత్రం ఎంతకూ మనవారిపట్ల సానకూలంగా స్పందించడం లేదు. ఈ పరిస్థితుల్ని కొన్నాళ్లు గమనించిన మురళి మాత్రం నిర్ణయం తీసేసుకున్నాడు.
అమెరికాలో నిరీక్షణ పర్వం ఇక చాలు.. తిరిగి వచ్చేయమని కొడుకును పురమాయించాడు. ఉద్యోగార్థిగా ఎదురుచూస్తూ, లీగల్ గా ఇబ్బందిలేకుండా చూసుకోడానికి అవసరమైతే మరో కోర్సు ఏదైనా చేర్చగల స్తోమత.. కొన్నేళ్లపాటు ఉద్యోగం దొరక్కపోయినా.. ఇక్కడినుంచి నెలవారీ ఖర్చుల నిమిత్తం డబ్బు ఎడ్జస్ట్ చేస్తూ ఉండగల సంపద రెండూ వారికి ఉన్నాయి. కానీ.. అలాంటి సంభావ్యతల జోలికి వెళ్లకుండా మురళి నిర్ణయం తీసేసుకున్నాడు. ఎదురుచూపు అక్కర్లేదు.. ఇండియా వచ్చేస్తే ఇక్కడ దొరికిన జాబ్ ఏదో చేసుకోవచ్చునని చెప్పేశాడు. కొన్నాళ్లుగా ఆ కుటుంబంలో సూచ్యంగా ఉన్న ఆందోళన మొత్తం ఒక్క నిర్ణయంతో తుడిచేసినట్టుగా మాయమైపోయింది. ఇప్పుడంతా ప్రశాంతతే.

కీలకం ఇక్కడే ఉంది. మురళి లాగా ఎంతమంది నిర్ణయం తీసుకోగలుగుతున్నారు. అదే అతిపెద్ద ప్రశ్న. మనం ముందు చెప్పుకున్న రెండు అంశాలు సగటు సమాజాన్ని నిర్ణయం తీసుకోనివ్వకుండా వెనక్కు లాగుతున్నాయి. చిన్నదో పెద్దదో ఒకసారి ఉద్యోగం వచ్చేసిందంటే చాలు.. ఇక లైఫ్ సెటిలైపోయినట్టే అనే భావనే ఎక్కువ మందిని కీలుబొమ్మల్లాగా ఆడిస్తోంది. కేవలం ఓపీటీల మీద ఉంటున్న అమెరికాలోని భారతీయ యువత.. చట్టానికి వ్యతిరేకంగా అక్కడ పార్ట్ టైం ఉద్యోగాలు చూసుకుంటూ.. ఏ క్షణాన అమెరికన్ అధికార్లకు దొరికినా సరే.. తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధపడే అక్కడ కొనసాగుతున్నారు. కొంతమంది చట్టాలకు, శిక్షలకు భయపడి పార్ట్ టైం ఉద్యోగాల జోలికి వెళ్లకుండా రోజులు నెట్టుకొస్తున్నారు. అంటే చదువు పూర్తయిపోయిన తర్వాత కూడా.. అక్కడ ఉద్యోగాలు దొరక్క, ఇంకా ఇంటినుంచే నెలవారీ ఖర్చులకు డబ్బు తెప్పించుకుంటూ నానా కష్టాలు పడుతుంటారు.
విత్తిన విత్తు మొక్కగా మొలిచి చెట్టుగా ఎదిగే క్రమంలో ఏదో ఒక నాటికి అది మనకు ఫలాలను అందిస్తుందనే నమ్మకంతోనే ఎవరైనా.. దానికి ప్రతిరోజూ నీళ్లు పోస్తూ పెంచుతారు. కానీ... ఫలాలను ఇస్తుందో లేదో తెలియకపోతే ఎవరైనా చెట్టును ఎందుకు పెంచుతారు? అలాంటి ఆశ నిరాశల దోబూచులాటగా తయారైంది అమెరికాలో తమ పిల్లలను ఉద్యోగార్థులుగా ఉంచేసిన భారతీయ తల్లిదండ్రుల పరిస్థితి కూడా.
వారికి ఉద్యోగం వస్తుందనే ఆశ వారిని వీడిపోవడం లేదు. అక్కడ పరిస్థితులు ఉద్యోగాల మార్కెట్ అంత సానుకూలంగా కనిపించకపోయినప్పటికీ కూడా.. వారు ఆశను చంపుకోలేకపోతున్నారు. ఒకసారి ఉద్యోగం వచ్చిందంటే లక్షలకు లక్షల జీతాలు వచ్చేస్తాయి. ఇన్నాళ్లు పడిన కష్టాలన్నీ తీరిపోతాయి. అప్పులు తీర్చేయచ్చు అనుకుంటూ.. ప్రతినెలా అక్కడి ఖర్చులకు రమారమిగా సగటున నెలకు రూ. లక్ష వంతున పంపుతున్నారు. ఈ వ్యవహారం మధ్యతరగతి కుటుంబాలను సర్వనాశనం చేసేస్తోంది.

★★★



హాస్య కథ



బహుమతి పొందిన హాస్య కథ

# భయం నీడ

ఆచంట సుదాకల్యాణి

వణుకుతున్న ప్రభాకర్ చేతిలో కర్రకి అంటుకున్న రక్తం, బొట్లు బొట్లుగా అంచు వెంబడి కిందకి కారుతూ ఉంది!క్రింద అచేతనంగా పడి ఉన్న రాకేష్ లో చలనం లేదు!

కొద్దిగా వంగి,దగ్గరగా మొహం పెట్టి చూడసాగాడు ప్రభాకర్.

'కిర్ ర్ ' మంటూ... నిశి రేయిలో మంచు దుప్పటిని కప్పుకున్న నిశ్శబ్దాన్ని చెదరగొడుతూ చప్పుడు.ఎవరిదో మనిషి నీడ కాస్త దూరంగా!

తనింటి తలుపు తెరుచుకుని బయటికొస్తున్నాడు టీ స్టాల్ రంగ స్వామి.అతన్ని చూడగానే భయంతో ప్రభాకర్ కి చెమటలు పట్టసాగాయి. ఇటే పట్టి, పట్టి చూస్తున్నాడు స్వామి.

అర్ధరాత్రి ఆ బస్తీలో వెలుగుతున్న వీధి దీపాలు మిణుకు మిణుకు మంటున్నాయి,అంతకంతకు ధైర్యం సన్నగిల్లుతున్న ప్రభాకర్ గుండెలా!

ఓ సారి క్రింద చలనం లేని రాకేష్ ని,మరో సారి పట్టి పట్టి తన వైపే చూస్తున్న స్వామిని చూసి, తన చొక్కాతో నుదుటికంటిన చెమట తుడుచుకుంటూ పరుగందుకున్నాడు. కనిపించిన ప్రతి మలుపూ తిరిగేస్తూ,ఎటు వెళ్ళాలో తెలియని గందరగోళంలో పరిగెడుతూ ఉన్నాడు.

10–15 నిముషాలు పరిగెత్తాడో లేదో...

చెత్తకుండీ పక్కన తింటున్న రెండు వీధి కుక్కలు,'భయ్యి మంటూ' అతని అడుగుల చప్పుడుకి బెదిరి వెంటపడసాగాయి! ముందు వెనుకా ఆలోచించకుండా చేసిన తప్పుకి,అది చూసిన మనిషికీ భయపడుతూ, పరుగెడుతున్న ప్రభాకర్ రెండింతల వేగం పెంచాడు.

అంతే...రెండే రెండు నిమిషాల్లో స్పృహ తప్పిపోతుండగా,తాను గుద్దుకున్న స్తంభాన్ని చూస్తూ

క్రిందకి జారిపోయాడు! ★★★★

"రేయ్, నిన్నే... పిలుస్తుంటే వినపడలేదా ?" గట్టిగా



కథ

ఎవరో బయట అరుస్తుంటే, ఉలిక్కిపడి లేచాడు ! రాత్రి స్పృహ తప్పినా,ఆ మగతలో ఇంటికొచ్చిన విషయం గుర్తుకొచ్చింది.గాలికి అల్లాడుతున్న కిటికీ తెరల మాటునుండి సూరీడి బాణాలు కళ్ళల్లో గుచ్చుతుంటే కిటికీ దగ్గరికి వెళ్ళాడు ప్రభాకర్.

వీధి మలుపులో పోలీసు బండి.పక్కనే నలుగురైదుగురు మనుషులు.వాళ్ళని ఏదో అడుగుతున్న పోలీసు బండి డ్రైవరు! నిలుచున్న వాళ్ళల్లో, టీ స్టాల్ రంగ స్వామి కూడా ఉన్నాడు. 'అంతే...' చటుక్కున వెనక్కి అడుగేసాడు.నిన్న రాత్రి తలకి తగిలిన దెబ్బని రుద్దుకుంటూ వణుకుతున్నాడు!

'దబ్ బ్ ...' మంటూ కిటికీ మూసిన చప్పుడుకి, పక్కకి తిరిగి చూసాడు.నిద్ర లేక నీరసించిన కళ్ళతో, అతని భార్య దీప!

"ఇదరా నా వల్లే జరిగింది. నీకసలు నేను ఏమీ చెప్పకుండా ఉండాల్సింది." అంటూ ఏడవటానికి కూడా సత్తువ లేక నేల మీద కూలబడింది.

'అసలు, ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్ళింది విషయం!'

గత కొన్ని రోజులుగా తనకి ఫోన్ చేసి వేధించేది,వెనకింటి రాకేష్ అని దీప తెలుసుకుని చెప్తే, ముందు వెనుకా ఆలోచించకుండా అర్ధ రాత్రి రాకేష్ ని పట్టుకుని రోడ్డుమీద రక్తం కారేలా కొట్టడం... కొట్టడమేంటి? ఆ పళంగా చనిపోతే !!

మళ్ళీ పెద్దగా హారన్ మోగిస్తూ పోలీసు వెహికల్ వెళ్ళిపోతున్న చప్పుడు.ఉలిక్కిపడ్డారు భార్య భర్తలిద్దరూ!!

"నే ముందే చెప్పాను కదా..షీ టీంకి చెప్దామని...ఇప్పుడు చూడు." అంది దీప కిటికీ నుంచి ఓరగా బయటికి చూస్తూ .

ఏదో గుర్తుకొచ్చి, ఇంటివెనక్కి వెళ్ళి రాకేష్ ఇంటి వైపు చూసాడు ప్రభాకర్.

'రాత్రి లాగే తలుపులు మూసి ఉన్నాయి !'

ఆ ఇంటి చుట్టుపక్కల రేకుల షెడ్లు. వాటిల్లో వెల్డింగ్ పని చేసుకునే వాళ్ళు రెండు రోజులుగా రావట్లేదు.

"మరి రాకేష్ శవం ఏమైనట్టు..." తనలో తానే అనుకుంటున్నట్టుగా బయటికే అంటున్న భర్త నోటిని మూసేస్తూ,ఇంట్లోకి తీసుకొచ్చింది దీప.

ఇంతలో పోలీసు వెహికల్ హారన్ మళ్ళీ వినపడుతుంటే,

" ఒక వేళ,ఏ పెట్రోలింగ్ చేసే పోలీసులకో కనపడిదంటావా?"

ఆందోళనతో వణికిపోతున్న భర్త మాటలు వింటూనే

"హుష్.. ఇంక ఆగు.ఇప్పుడైనా నే చెప్పేది విను. కోపం రాగానే ముందు వెనుకా చూడకుండా కొట్టడం ,ఇప్పుడిలా భయంతో బేజారైపోవడం చాలు. ముందు మనూరెళ్లిపోదాం.నాలుగు రోజులాగి అప్పుడు ఏమి చేయాలో,పోలీసులనే సాయమడగాలో చూద్దాం." అలుపు తీర్చుకోడానికన్నట్టు ఆగింది దీప.

ఓ అరగంటకల్లా జూబ్లీ బస్టాండులో ఉన్నారిద్దరూ.

"అపరిచిత మొబైల్ నంబర్స్ నుంచి వచ్చిన సందేశాలలో లింక్స్ ఓపెన్ చేయకండి. మోసపోకండి."

బస్టాండులోని టీవీ యాడ్ ని తలెత్తి చూస్తున్న ప్రభాకర్ భుజంపై బరువుగా ఓ చెయ్యి పడింది.వెనక్కి తిరిగి చూసిన ప్రభాకర్ గుండె జల్లుమంది!

ఓ కాని స్టేబుల్, చిరాగ్గా మొహం పెట్టుకుని ఉన్నాడు. అక్కడే ఉండాలో,గబా గబా పరిగెత్తాలో తెలియని అయోమయంతో చూస్తుంటే..

"ఏయ్,ఏంటలా చూస్తున్నావ్? నీ బస్సు టికెట్ పడేసుకున్నావ్ చూసుకోకుండా.." అంటూ చేతిలో టికెట్ పెట్టేసి, ప్రభాకర్ సమాధానానికి ఎదురు చూడకుండా

వెళ్ళిపోయాడు!

పోలీసు వెళ్ళిన వైపే చూస్తున్న తన చేయి పట్టుకుని, బస్టాండులో ఓ పక్కకి లాక్కెళ్ళింది భార్య దీప.

“ఎక్కడికెళ్ళావ్? అటు చూసావా..” పోలీసు వెళ్ళిన వైపు చూపిస్తున్న ప్రభాకర్ చెయ్యి వెనక్కి లాగి, అటు,ఇటు ఓ సారి చూసి తన మొబైల్ లో ఓ వీడియో చూపించసాగింది.

‘ఫ్లాష్...ఫ్లాష్, పలువురు ఆడవాళ్ళను వేధించి,ఒక్కో సారి బలవంతంగా డబ్బులని వసూలు చేస్తూ ఇబ్బంది పెడుతున్న రాకేష్ అనే ప్రబుద్ధుడు.తరచూ మకాం మార్చే ఇతను,నిన్న రాత్రి ఎవరో కొట్టిన దెబ్బలకు రోడ్డుపై స్పృహ తప్పగా...నాటకీయంగా పోలీసులకు చిక్కిన వైనం!’

అంటూ....దెబ్బలతో ఉన్న రాకేష్ మొహాన్ని,ఆ వెంటనే అతని మీద ఫిర్యాదు ఇచ్చిన కొంతమంది ఆడవారిని బ్లర్ చేసి చూపిస్తున్నారు,ప్రముఖ టీవీ ఛానల్ లో !!

ఒకే సారి వంద కేజీల బరువు దింపేసుకున్నట్టుగా ఉంది ప్రభాకర్ కి.

గత 20 గంటలుగా,తన చేతిలో మనిషి చచ్చిపోయాడని బేజారైపోతున్న భర్తని చూసి అనుభవిస్తున్న బాధంతా కరిగి కన్నీరై ముంచెత్తగా కిందే కూర్చుండిపోయింది దీప!!

కాసేపటికి, మెల్లిగా బయటికి వచ్చారిద్దరూ.

దారిలో వాళ్ళిద్దరికీ ఇష్టమైన పానీ పూరి తిని,గుడికి వెళ్ళి భారమంతా దించేసుకుని మెల్లగా రాత్రి పదింటికి ఇల్లు చేరారు.

పక్కలు సర్దుకుని,మెల్లగా నిద్రలోకి జారుతుండగా ‘కిర్ ర్...’ మన్న శబ్దం మళ్ళీ!!

ఉలికిపాటుతో కిటికీ దగ్గరకి వెళ్ళి,ఓరగా తొంగి చూస్తే ఎవరిదో మనిషి నీడ !ఇంకాస్త కళ్ళు చికిలించి చూసారు. టీ స్టాల్ రంగ స్వామి తనింటి బయట నిల్చుని దేన్నో పట్టి పట్టి చూస్తున్నాడు.


“నీకీ నిద్రలో నడిచే అలవాటు ఎప్పుడు పోతుందో? రోజూ ఇంట్లో కి తోసుకెళ్ళలేక,నా చేతులు పడిపోతున్నాయి.” విసుక్కుంటూ తీసుకెళ్తోంది అతని భార్య!!

ఆశ్చర్యంగా ఒకరినొకరు చూసుకున్న ప్రభాకర్,దీప పెదాలపై కదలాడిన ఆ చిరునవ్వు,వెన్నెలకు పోటీగా మెరిసింది.

★★★★

# రేపటి కోసం-మేలుకొలుపు

## నమ్మకాలు- నిజాలు



## మన జీవితాన్ని నడిపించేది ఏది?

అసలు మన జీవితాన్ని నడిపించేది ఏది?

1 బ్రహ్మదేవుడు రాసిన తలరాతనా?
2 మనం చేసుకున్న కర్మఫలమా?
3 దేవుడు ఆడిస్తున్న నాటకమా?
4 విధి అనే శక్తి ప్రభావమా?
5 గ్రహచారమా?
6 వాస్తు దోషమా?
7 ఏదో యాదృచ్ఛికంగా జరిగిపోతుందా?
8 లేక మన ఇష్టానుసారమే జరుగుతుందా?

ఈ ప్రశ్నలను ఒక్కొక్కటిగా పరిశీలిద్దాం.

1. బ్రహ్మదేవుడు రాసిన తలరాతనా?
బ్రహ్మదేవుడు అందరికీ సమానమైన సృష్టికర్త అయితే, ఆయనకు ఎవరి మీద ప్రేమా, ద్వేషమా ఉండకూడదు. అయితే ఎందుకు ఒకరు ధనవంతులు, మరొకరు పేదవారు? ఎందుకు ఒకరు ఆరోగ్యంగా పుడతారు, మరొకరు అనారోగ్యంతో పుడతారు?
కాబట్టి బ్రహ్మదేవుడు పక్షపాతంతో రాశాడని చెప్పడం సరైనది కాదు.

2. దేవుడు ఆడిస్తున్న నాటకమా?
దేవుడు నాటకం ఆడిస్తుంటే అందరికీ ఒకే పాత్ర ఇవ్వాలి.
కానీ వాస్తవంలో ఒకరు గుడ్డివారు, ఒకరు కుంటివారు, ఒకరు అందగారు, మరొకరు సాధారణ రూపంతో ఉంటారు.
ఒకరు రాజులా జీవిస్తారు, మరొకరు కూలీలుగా జీవిస్తారు.
దేవుడు అన్యాయం చేసే వాడు కాదు.
అందువల్ల ఈ భేదాలకు కారణం దేవుడు మాత్రమే అని చెప్పడం పూర్తిగా సరిపోదు.

3. విధి ఆడిస్తున్న నాటకమా?
విధికి స్వంత ఇష్టాయిష్టాలు

# రేపటి కోసం-మేలుకొలుపు

ఉండవు.
అది అందరినీ ఒకే విధంగా నడిపించాలి.
కానీ ప్రతి ఒక్కరి జీవితం వేరుగా ఉంది.
అందువల్ల విధి మాత్రమే కారణం అని కూడా చెప్పలేం.

4. జీవితం ఏదో అలా గడిచిపోతుందా?
అది కూడా నిజం కాదు.
మనం విశ్రాంతిగా నిద్రపోవాలని అనుకున్నా పరిస్థితులు లేపుతాయి.
చేయకూడదనుకున్న పనులు కూడా చేయాల్సి వస్తుంది.
జీవితం మనల్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది.

5 ఏ గ్రహచారమైన తన కర్మ సిద్ధాంతం మీదనే నడుస్తుంది
ప్రారబ్ద కర్మలు
ఆగామి కర్మలు
సంచిత కర్మలు మూడు

అనుభవించే కర్మలు
అనుభవించబోయే కర్మలు
తర్వాత మిగిలి ఉన్నవి తర్వాత వచ్చే కర్మలు

6 ఏ వాస్తు దోషమైనా కర్మ సిద్ధాంతం మీదే ఆధారపడి ఉంటుంది నీవు ఎలాంటి ఇంట్లో ఉండాలి
ఎలాంటి ఇంట్లో ఉండకూడదు అనేది కర్మ సిద్ధాంతం నిర్ణయిస్తుంది

7. మన ఇష్టానుసారమే జరుగుతుందా?
ప్రతి మనిషి ధనవంతుడు కావాలని కోరుకుంటాడు.
అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.
అందరూ సుఖంగా జీవించాలని కోరుకుంటారు.
కానీ అందరికీ అలా జరగదు.
అంటే జీవితం పూర్తిగా మన ఇష్టానుసారం కూడా నడవడం లేదు.

8. మరి అసలు కారణం ఏమిటి?

ఇక మిగిలేది కర్మ సిద్ధాంతం.
ఎవరు ఏ విత్తనం వేస్తారో అదే మొలకెత్తుతుంది.
ఎవరు ఏ కర్మ చేస్తారో అదే ఫలితంగా వారికి తిరిగి వస్తుంది.

బ్రహ్మదేవుడు కూడా ఆ కర్మకు అనుగుణంగానే తలరాతను వ్రాస్తాడు.

దేవుడు కూడా అదే ధర్మాన్ని కాపాడుతాడు.

విధి కూడా అదే క్రమాన్ని అమలు చేస్తుంది.

గ్రహచారం వాస్తు ఇది కూడా కర్మ సిద్ధాంతం అనుసరించే ఉంటాయి

అంటే వీరంతా కర్మనియమానికి విరుద్ధంగా వ్యవహరించరు.

ఉదాహరణలు

రైతు వరి విత్తి వేసి గోధుమ పంట కోరుకోడు
ఏ విత్తనం వేశాడో అదే వస్తుంది

ప్రేమ, గౌరవం ఇచ్చిన వ్యక్తికి
అదే తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ.

ద్వేషం, మోసం చేసినవాడు
వాటి ఫలితాలను కూడా ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కొంటాడు.

చెట్టుకు నీళ్లు పోస్తే అది నీడ, పండ్లు ఇస్తుంది.
నరికేస్తే ఏమీ ఇవ్వదు.

ఒక బంతిని ఎంత స్పీడ్ తో కొడితే
అంతే స్పీడ్ తో తిరిగి వస్తుంది
చర్యకు ప్రతి చర్య ఉంటుంది

ప్రకృతిలో ప్రతి చర్యకు ప్రతిఫలం ఉంటుంది.
మన జీవితమూ అలాగే ఉంటుంది.
మనిషి ఇవేమీ ఆలోచించకుండా కర్మలు చేస్తూ ఉంటారు

( కర్మలను తగ్గించుకోవడం ఎలా? )

మంచి ఆలోచనలు పెంచుకోవాలి.
ధర్మబద్ధంగా జీవించాలి.
సత్యాన్ని పాటించాలి.
ఇతరులకు హాని చేయకూడదు.
నిస్వార్థ సేవ చేయాలి.
జ్ఞానాన్ని సంపాదించాలి.
గురువును ఆశ్రయించి ఆత్మజ్ఞాన మార్గంలో నడవాలి.

కష్టాలు వద్దు, కానీ సుఖాలు మాత్రమే కావాలి అనుకోవడం సాధ్యం కాదు.

సుఖం ఉన్నచోట కష్టం కూడా ఉంటుంది.
కష్టం ఉన్నచోట సుఖం కూడా వస్తుంది.
ఈ రెండూ ద్వంద్వాలు.

ఈ ద్వంద్వాలను దాటాలని కోరుకునే వారు జ్ఞానమార్గాన్ని ఆశ్రయించాలి.

గురువు చూపిన మార్గంలో నడుస్తూ, కర్మబంధాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

మన జీవితంలో జరుగుతున్న ప్రతిదానికీ మన కర్మలే ప్రధాన కారణమని కర్మ సిద్ధాంతం బోధిస్తుంది

★★★

# పచ్చబొట్లు

అమ్మ ఒడిని జారి పాకేటి పసికందు

మోరయెత్తి చంక చేర మారాము చేసిన

మనోహర దృశ్యమింకా మనసు దాటలేదు

గరుకు వెంట్రుక గుచ్చుకుంటుందని

మెత్తని దిండును ఎదపై వేసుకుని ఆడించే వేళ

కదలిన కాలి మువ్వల సవ్వడులు మది వీడనే లేదు

తన మాట కాదని తల్లి మాట విన్నానని

బుంగ మూతి పెట్టి పిలిచినా పలుకక అలిగితే

చెంపలేసుకునే వరకు చేరువకాని స్మృతిని మరువనేలేదు

కాలమెంత వేగమాయెనో తెలియలేదు గాని

నా చేతులు మోసిన పసితనం చీరకట్టి

చేయెత్తు ఎదిగి పెళ్ళికూతురై ఎదురొచ్చింది

కాలాన్ని తిట్టనూలేక, కంటిపాప దూరాన్ని భరించనూ లేక

ఉబికి వస్తున్న కన్నీటి సంద్రాన్ని రెప్పమాటున బంధించాను

పాదాల వాలిన జంటను దీవించి హత్తుకున్నాను

"నా కంటిపాపను నీ ఇంటిదీపంగా పంపుతున్నాను

ప్రేమ చమురు పోసి అఖండజ్యోతిగా వెలిగించుకో..

ఏడు వారాల నగలతో వేడుక చేయనక్కర లేదు

ఏడుపు కనిపించని మోమును వరమివ్వు చాలు"

మనసులోని భావాలు పెదవుల జాలువారాయి

నేనిపుడు పంటను తరలించి దిగాలుపడిన రైతునయ్యాను

ఎగిరిపోయిన పక్షిని చూసి దిగులుపడ్డ గూడునయ్యాను

గతాలు స్వప్నాలు కావు..కాలం చెక్కిన శిల్పాలు

కన్నబిడ్డలు వదిలిన జ్ఞాపకాలు

పిడికెడు గుండె మీద వేయబడిన పచ్చబొట్లు.

శింగరాజు శ్రీనివాసరావు

# కరెంట్ అఫైర్స్




.పగలంతా సూర్యకాంతి.. రాత్రయితే చీకటి. ఇదీ ప్రకృతి ధర్మం. అయితే దీన్ని మార్చేస్తా అం టోంది రిఫ్లెక్ట్ ఆర్బిటల్, రాత్రిళ్లు కూడా సూర్యు ళ్లను వెలిగిస్తాను అంటోంది. రాత్రిపూట సూర్యుడేంటి అని ఆశ్చర్యపోవద్దు. రిఫ్లెక్ట్ ఆర్బిటల్ ప్రతిపాదిస్తున్నది నేరుగా సూర్యుడిని రాత్రిపూట వెలిగే చేస్తానని కాదు. భూమి చుట్టూ భారీ అద్దాలు అమర్చి ఎక్కడ కావాలంటే అక్కడ సూర్యుడి వెలుగు ప్రతిఫలించేలా చేస్తానూ అని. నిజానికి ఏడాది క్రితం ఇదే ఐడియాతో కంపెనీ ఏర్పాటైంది కానీ తాజాగా అమెరికా సమాచార. ప్రసార విభాగం ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ పచ్చజెండా ఊపడంతో కంపెనీ ఆలోచన మళ్లీ వార్తల్లోకి ఎక్కింది. ఇంతకీ ఈ కంపెనీ ప్రణాళిక ఏమిటి? లాభాలున్నాయా? అల్యూమినియం గురించి మీకు తెలిసే ఉంటుంది. ఈ లోహాన్ని

ఫుడ్ ప్యాకేజింగ్ మొదలు చాలాచోట్ల వాడుతూం టారు. రిఫ్లెక్ట్ ఆర్బిటల్ కూడా అత్యంత పలుచటి అల్యూమినియం పొరలనే అద్దాలుగా మార్చి భూమి చుట్టూ పెడతానని చెబుతోంది. కాకపోతే ఒక్కో అద్దం అరవై అడుగుల పొడవు, అంతే వెడల్పు ఉంటుంది. భూమికి సుమారు 680 కిలో మీటర్ల ఎత్తులో వీటిని ఏర్పాటు చేయాలన్నది ప్లాన్. ముందుగా ఎరిన్స్టల్–1 పేరుతో తయారు చేసిన ఒక ఉపగ్రహం ద్వారా ఒక్క అద్దాన్ని అక్కడి వరకూ పంపించి పరీక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ తరువాత 2035 నాటికల్లా దశలవారీగా భూమి చుట్టూ కనీసం 50 వేల అద్దాలు ఏర్పాటు తిరిగేలా చేస్తారు. ఒక్కో అద్దం భూమివైపునకు మళ్లితే ఐదు చదరపు కిలోమీటర్ల మేర వెలుగులు నిండుతాయి. పోలిక కావాలం టే... హైదరాబాద్లోని సెంట్రల్ యూనివర్సిటీ

క్యాంపస్ దాదాపు 2,300 ఎకరాలు ఉంటుంది. రిఫ్లెక్ట్ ఆర్బిటల్ అద్దం ఒకటి దీంట్లో సగం ప్రాం తాన్ని వెలుగుతో నింపేయగలదు.

ఉపయోగాలేమిటి?

కంపెనీ చెబుతున్నదాని ప్రకారం బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. సూర్యుడి వెలుగు రాత్రిళ్లు

# కరెంట్ అఫైర్స్

కూడా అందుబాటులోకి వస్తే పంటలు డబుల్ స్పీడ్ ఎదుగుతాయి. భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్న చోట జనరేటర్ల అవసరం లేకుండా రాత్రిళ్లూ పనులు చేయవచ్చు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాత్రిపూట సహాయక చర్యలు చేపట్టవచ్చు. విలువైన ప్రాణాలు కాపాడవచ్చు. ఏ అద్దాన్ని ఎటు మళ్లిస్తే ఎక్కడ వెలుగులు పడ తాయో లెక్కేసేందుకు కంప్యూటర్లు సరిపోతాయి. ఐడియా బాగానే ఉంది కానీ దీనిపై ఇప్పటికే

బోలెడన్ని విమర్శలు వస్తున్నాయి. 1990లలో రష్యా జన్మయా పేరుతో ఇలాంటి ప్రాజెక్టే ఒకటి చేపట్టి విఫలమైంది. అల్యూమినియం పొరలు అంతరిక్షంలో సర్రున చిరిగిపోయాయట. పైగా విశాల విశ్వాన్ని, అంతరిక్షాన్ని మధించే దుకు ఖగోళ శాస్త్రవేత్తలు చేసే ప్రయత్నాలకు ఈ ప్రకాశాలు పెద్ద అడ్డంకి. గాల్లో ఎగురుతూం డగా అకస్మాత్తుగా వచ్చిపడే ప్రకాశం వల్ల తాము గందరగోళానికి గురవుతామని విమానాల పైలెట్లు కూడా హెచ్చరిస్తున్నారు. పక్షులు, ఇతర జీవజాతుల పరిస్థితి ఏమిటన్నది పర్యావరణవేత్తల ఆందోళన. అద్దాలను ఎటు కావాలంటే అటు తిప్పేసుకోవచ్చు కాబట్టి ఇవన్నీ సమస్యలే కావన్నది కంపెనీ వాదన. చూద్దాం ఏమవుతుందో?!

★★★

కథ

# శవం ఎవరిది



ఓట్ర ప్రకాష్ రావు

అర్ధరాత్రి పన్నెండు గంటలు కావస్తుంది. అదొక పాడుపడిన భవనం. వెలుతురుకోసం సెల్ ఫోన్ నందున్న టార్చ్ లైట్ ఉపయోగించుతున్నారు. ఆ నలుగురు కిరాయి హంతకులు కలిసి ఎక్కువ కష్టపడకుండా అరవై ఎనిమిది సంవత్సరాల అతని దుస్తులు సులభంగా తీసేసి కాళ్ళను తాడుతో కట్టారు. ప్యాంటు జేబులోనున్న పర్సు తీసి అందులోని కరెన్సీ నోట్లను జేబులో వుంచుకొని, ఆ పర్సును క్రిందవున్న దుస్తులపై వేశారు. అతను నగ్నంగా సిగ్గుతో, అసహనంగా నిలబడి వున్నాడు. తనముందున్న వారి వైపు ఒక్కసారి చూసాడు. వీళ్ళను బ్రతిమలాడి ప్రయోజనం లేదని తెలుసుకొని మౌనంగా వున్నాడు. అతను ధరించిన దుస్తులను అతని కళ్ళముందే పెట్రోల్ పోసి నిప్పంటించారు .

అతని చేతి వేలికున్న ఉంగరాన్ని తీసుకొని ఒకడు జేబులో వేసుకొన్నాడు . అతని చేతికున్న గడియారం చేతిలోకి తీసుకొని "నాకు వాచ్ అలవాటు లేదు. తీసుకొంటావా "పక్కనున్న వాడిని హిందీలో అడిగాడు

"నాకూ అలవాటు లేదు . ఆ మురికి నీళ్ల గుంటలో వేసేయ్ గురూ" హిందీలో అన్నాడు.

ఒకడు అలాగే అన్నటుగా తలాడిం చాడు . ఒక రాయి తీసుకొని ఆ గడియారం అద్దంపై బాగా కొట్టిన తరువాత అక్కడున్న మురికి నీటి గుంటలో వేసాడు .

ఆ నలుగురూ ముఖానికి ముసుగులు ధరించాక సెల్ ఫోన్ నందున్న వీడియో కెమెరా ఒకడు ఆన్ చేసాడు. నగ్నంగా నిలబడివున్న అతని నోటికి ప్లాస్టర్ అతికించిన తరువాత చేతులు కట్టివేసారు. అక్కడ పేర్చి వుంచిన కర్రలపై అతనిని ఎత్తుకొని పడుకొనపెట్టారు.అతను వ్యతిరేకత చూపించి ప్రయోజనం లేదనిపించి మౌనంగా బాధతో కళ్ళుమూసుకొన్నాడు .తనపై పెట్రోల్ పోస్తున్నారని గుర్తించాడు .కొన్ని క్షణాలలో మరణం తప్పదని భావించాడు. లైటర్ సాయంతో అంటించగానే ఒక్కసారిగా మంటలు ఎగిసింది . వీడియో ఆఫ్ చేసాడు.

కథ

" పద మనం ఇక్కడ ఒక్క క్షణమైనా వుండకూడదు " హిందీలో అన్నాడు.

వారెక్కిన కారు వేగంగా వెళ్ళసాగింది .కారులో వెళుతూ హత్య చేస్తున్నపుడు తీసిన వీడియోను వాట్స్ అప్ ద్వారా కోటీశ్వరురాలు ఛాయాదేవికి పంపాడు .

హంతకుల కారు వెళ్లిన కొన్ని క్షణాలకే అటుగా వెళ్తున్న ఇన్స్పెక్టర్ జానీ మంటల వెలుగు చూసి అనుమానంతో " డ్రైవర్ మంటలు వస్తున్న అటువైపు వెళ్ళండి "అన్నాడు .

డ్రైవర్ పాడుపడిన భవనం ముందు జీపు నిలబెట్టగానే మంటల దగ్గరకు వెళ్ళగానే ఎవరో హత్యచేసి నిప్పు పెట్టారని ఊహించాడు.

శవం పూర్తిగా కాలకమునుపే మంటలార్పాలి అనుకొంటూ పక్కనే నిలువవున్న మురికి గుంట నీటిని అక్కడున్న డబ్బారెకుతో పోయడం ప్రారంభించాడు.

★★★

ఛాయాదేవి ఆ వీడియోను చూసింది. పగ తీరిందన్న సంతోషంలో మరోసారి ఆ వీడియో చూడసాగింది .

"మనం చెప్పినవిధంగానే ఎటువంటి సాక్ష్యం దొరకకుండా కాల్చేశారు. ఆ శవం ఎవరిదో పోలీసులయినా, బ్రహ్మదేవుడయినా గుర్తుపట్టలేరు." అంటూ రాక్షసంగా నవ్వింది ఛాయాదేవి. భార్య ప్రక్కనే కూర్చొన్న భర్త సంతోష్ మెల్లగా నవ్వాడు

★★★

"హతుడికి సుమారు అరవై ఎనిమిది సంవత్సరాలు వుండవచ్చని డాక్టరు చెప్పారు " .

"ఎవరు చెసింటారు సార్ "అడిగాడు పోలీస్ వెంకటస్వామి

" శవం ఎవరి తాలూకు అని తెలిసిందంటే హంతకుడు ఎవరో సులభముగా పట్టుకోనవచ్చు.శవం ఎవరిది అని కనిపెట్టాలి .మనం హత్య జరిగిన చోటుకి వెల్దాము. ఏదైనా క్లూ దొరకవచ్చు. " అన్నాడు జానీ

అనుకొన్న విధంగానే వారికి ఒక ఆధారం లభించింది

ఆ ఫోటో తీసి అఖిలాష్ కు వాట్స్ అప్ నందు పంపిన తరువాత ఫోన్ చేసాడు

" గుడ్ మార్నింగ్, నేను ఇన్స్పెక్టర్ జానీ అను మాట్లాడుతున్నాను. మాకు గుర్తు తెలియని శవం దగ్గర ఒక వాచీ దొరికింది. డయల్ మీద మీ సంస్థ పేరు మరియు ఎంబ్లెమ్ (చిహ్నం) కనబడింది. మిగిలినదంతా దెబ్బతినింది . ఆ వాచీ ఎవరికి ఇచ్చారో తెలిపితే బాగుంటుంది .హంతకులను పట్టుకొనడానికి మీరు సాయం చేసినట్లవుతుంది. మీకు దెబ్బతిన్న ఆ వాచ్ ఫోటో పంపుతున్నాను. " అన్నాడు.

"నమస్కారమండీ , ఇన్స్పెక్టర్ జానీగా మీ గురించి ఎన్నో విన్నాను .మీరు ఎన్నో కేసులు పరిష్కరించడం గురించి తెలుసుకోనున్నాను. మీలాంటి వారికి నేను సాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆ ఫోటో చూసి మీకు కాస్సేపట్లో సమాధానము పంపుతాను. "అన్నాడు అఖిలేష్ .

★★★

ఆ వీడియో చూస్తున్న ఛాయాదేవి గుండెల మంటలు చల్లారుతున్నట్లు అనిపించింది .

" ఆ వీడియో ఎన్ని సార్లు చూస్తూ ఉంటావు ,దాన్నిసెల్ ఫోన్ నుండి తొలగించవచ్చుగా " అసహనంగా భర్త అడిగాడు

"మన ఇంటి పరువుప్రతిష్ఠలమీద దెబ్బతీసిన వాడి చావు ఇంత తొందరగా చూస్తాననుకోలేదు . చూస్తున్నకొద్దీ నా కడుపు మంట తగ్గుతోంది "

కథ

ఒక ఫోన్ వచ్చింది.విసుగ్గా ఫోన్ ఎత్తి హలో ఎవరూ అంది

" మీరు హత్య చేయించిన విషయం తెలుసుకున్న వ్యక్తిని "

ఆ మాటతో పక్కనే బాంబు పేలినంతగా ఉలిక్కి పడింది ఛాయాదేవి

" ఏయ్ ఎవరునువ్వు "

" తిరుత్తణికి చెందిన ఒక చిన్న రచయితను ఎందుకు చంపించావో నాకు తెలుసు .నేనిప్పుడు పోలీసులకు చెబితే నీవూ నీ భర్త జైలులో ..,"

"ఏయ్ ఎవరునువ్వు.. పోలీసులకు చెప్పద్దు ..నీకేం కావాలో చెప్పు " కోపంగా వణుకుతూ అంది

"నీవు ఏర్పాటు చేసిన ప్రొఫెషనల్ హంతకులలో ఒకడు నా చేతిలో దొరికాడు. వాడు తాగిన మత్తులో నాతో వివరంగా చెప్పడమంతా వీడియో తీసాను ."

"మీకేమి కావలి ." వణుకుతున్న గొంతుతో అడిగింది.

"పది కోట్లు "

"ఇది చాలా అన్యాయం " అంటున్న ఛాయాదేవి ముఖానికి చెమటలు పెట్టసాగింది

" న్యాయం అన్యాయం గురించి నీతో మాట్లడను .నేను అడిగిన డబ్బు ఇస్తావా..లేదా ఆ శవం తాలూకు వివరాలు పోలీసు స్టేషనులో ఇవ్వమంటావా "

"ఇవన్నీ ఫోనులో వద్దు .నేరుగా కలుసుకొని మాట్లాడుకొందాం " అంది

"రేపు మధ్యాహ్నం మీ ఇంటికి నేనొక్కడినే వస్తాను.మీ ఇంటినుండి క్షేమంగా అరగంటలో నేను నా హోటల్ రూముకు వెళ్లకుంటే నా మిత్రుడు ఆ వీడియోను పోలీసులకు ఇస్తాడు." అన్నాడు

మరుసటి రోజు మధ్యాహ్నం కాలింగ్ బెల్ శబ్దం విని భర్తతో కలసి తలుపు దగ్గరకు వెళ్ళింది.ముందు జాగ్రత్తగా డోర్ ఐ గ్లాస్ నందు చూసింది .బయట ఒక వ్యక్తి మాత్రమే నిలబడివున్నాడు

ఒక్కడే వున్నాడు .అన్నట్లుగా భర్తతో సైగచేస్తూ తలుపులు తెరిచింది

తలుపులు తెరవగానే ,అటువైపు నిలబడివున్న అతనిని తోసుకొంటూ ముగ్గురు ఆడపోలీసులు వేగంగా వచ్చి ఒక్కసారిగా ఛాయాదేవి పట్టుకొన్నారు . ఛాయాదేవి చేతిలోని సెల్ ఫోన్ తీసుకొన్నారు.

ఎదురుగా వణుకుతున్న సంతోష్ చెంప చెళ్లుమనిపించాడు ఇన్స్పెక్టర్ జానీ.

బార్యాభర్తలిద్దరినీ జీపులో ఎక్కించి పోలీసుస్టేషనుకు తీసుకెళ్లారు.

ఛాయాదేవిని ఎటువంటి ప్రశ్నలు వెయ్యకుండా తన దగ్గరున్న లాఠీతో ఇన్స్పెక్టర్ ఈశ్వరి చేతులునొప్పేలా బాగా కొట్టడం ముగించిన తరువాత " పదికోట్లు కావాలని బ్లాక్ మెయిల్ ఫోన్ చేసింది నేనే. జరిగిందేమిటో మర్యాదగా చెప్పు" అంటూ ఇన్స్పెక్టర్ జానీ హుంకరించాడు.

★ ★★★

" తిరుత్తణి లో వుండే ఆ వెధవ నా కూతురు మతాంతర వివాహానికి ప్రోత్సహించి వివాహం జరిపించి మా ఇంటి పరువు గంగలో కలిపాడు. వాడింటికెళ్లి తిట్టినా నాకు తృప్తి కలుగలేదు. అవకాశం దొరికితే చంపించాలనుకొన్నాను. ఏదో కథకు బహుమతి వచ్చిందని విజయవాడ వెళ్తున్న సంగతి తెలుసుకొని వాడిని చంపడానికి ఎక్కువ



కథ

మొత్తంతో  ప్రొఫెషనల్ కిల్లర్స్ తో ఒప్పందం కుదుర్చుకొన్నాను . రేణిగుంట స్టేషనులో వాడిని కిడ్నప్ చేసి కారులో ఆ ఊరికి తీసుకెళ్లి, అక్కడున్న పాడుబడిన భవనంలో నేను చెప్పినవిధంగా చంపారు .శవాన్ని ఎవరూ గుర్తు పట్టరనుకొన్నాను. ఎటువంటి సాక్ష్యం లేదని సంతోష పడ్డాను . నన్ను ఇంత తొందరగా ..” ఏడుపుగొంతుతో అంటూ తల వంచుకొంది నాగలక్ష్మి.

“ సార్, అంత తొందరగా హంతకులను ఎలా గుర్తుపట్టారు “ అప్పుడే లోనికి వచ్చిన ఎస్పీ జయరాం అడిగాడు

“ శవం దగ్గర దొరికిన చేతి గడియారం నందు పత్రిక సంస్థ ఎంబ్లమ్ (చిహ్నం) లీలగా కనబడింది. ఆ పత్రిక వారికి ఫోన్ చేసి చెప్పాను. కథల పోటీని నిర్వహించిన ఆ పత్రికవారు బహుమతి పొందిన వారికి  పత్రిక చిహ్నం తో పాటు రచయిత పేరు కూడా వాచ్ డయల్ మీద ముద్రించారు.  బహుమతిగా చేతి గడియారం తీసుకొన్నరచయితలందరితోనూ ఆ సంపాదకుడు అఖిలాష్ మాట్లాడటానికి ప్రయత్నిస్తే తిరుత్తణి రచయితతో మాత్రం మాట్లాడలేకపోయానని చెప్పారు. అలాగే ఆయన చిరునామా పంపారు. తిరుత్తణి రచయిత విజయవాడకు వెళ్ళడానికి ముందు సెల్ ఫోన్ తిరుత్తణిలోనే మరచి పోయి వెళ్లినట్లు ఆయనభార్య చెప్పినట్లు చెప్పారు. ఆ రచయిత గురించి మా వాళ్ళు విచారించితే ఈ ఛాయాదేవి కూతురు మతాంతర పెండ్లి విషయంలో రచయిత సహకరించిన విషయం, వీళ్ళు గొడవచేసిన విషయం తెలిసింది . బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా నేను పదికోట్లు అడగగానే భయంతో బేరం మాట్లాడటానికి సిద్ధం కాగానే హంతకులు వీరేనన్న నిర్ణయానికి వచ్చాను.” అంటూ చెప్పాడు జానీబాషా.

(అయిపోయింది)




# "అగ్ని ధార"

దాశరథికి సాహిత్యం కేవలం సాహిత్యం కాదు; అది నిర్బంధం, చిత్రహింసలకు వ్యతిరేకంగా జాతిని జాగృతం చేయాల్సిన పవిత్ర కర్తవ్యం. అందువల్లే, 'అగ్నిధార', 'రుద్రవీణ', 'మహాంధ్రోదయం', 'పునర్నవం', 'తిమిరంతో సమరం' లాంటి కావ్యాలు వెలువరించాడు. 'అగ్నిధార అనేపేరును కొందరు ఆక్షేపించారు. అగ్ని ధారలా ప్రవహిస్తుందా? అన్నారు కొందరు. విద్యుత్తు అగ్ని కాదా? అది ప్రవహించదా?' అన్నాడు దాశరథి. అగ్నిని చైతన్యానికి సంకేతంగా, అది ఒక మానవహృదయంలోనుండి ఇంకొకనిలోకి ప్రవహించి, జాతినంతటినీ ఏకసూత్రాన కట్టిపడేసేదిగా ఆయన తలచాడు.

'నా గమ్యం ప్రపంచశాంతి. నా ధ్యేయం ప్రజాస్వామ్య సామ్యవాదం' అని ప్రకటించుకున్న దాశరథి జీవితాన్నే పోరాటంగా మలుచుకున్నాడు. 'తిమిరంతో ఘనసమరం, జరిపిన బ్రతుకే అమరం' అన్నాడు. 'ఈ కొరగాని లోకమున కిప్పుడె నిప్పురగల్చి కాల్చి, నాలో కదలాడు నూహలకు రూపమొసంగి పునస్సృజింతు' అని ప్రకటించాడు. కార్యాచరణ కూడా కవి కర్తవ్యంగా భావించినవాడు కాబట్టి, కటకటాల పాలయ్యాడు.

1948లో ఆయన్ని వరంగల్లు జైలునుంచి నిజామాబాద్ జైలుకు మార్చినప్పుడు మొదట వట్టికోట ఆళ్వారుస్వామి కనిపించి సంబరపడ్డాడట. వట్టికోట కోసం దాశరథి జైలుగోడమీద బొగ్గుతో ఈ పద్యం రాశాడు: 'ఓ నిజాము పిశాచమా! కానరాడు / నిన్నుబోలిన రాజు మాకెన్నడేని; / తీగెలను తెంపి అగ్నిలో దింపినావు / నా తెలంగాణ, కోటిరత్నాల వీణ.'

గాఢమైన యౌవనప్రాయంలో ఆయన జైలుగోడల్లో బందీ అయ్యాడు. కానీ ఆయన మధురస్వప్నాల్ని ఎవరు బంధించగలరు? 'అంగారం, శృంగారం నీ రచనలో కలగలిసి ఉంటాయి,' అనేవారు ఆయన్ని చనువున్న

మిత్రులు. సైనికుడు యుద్ధంలో పోరాడుతూకూడా అప్పుడప్పుడూ తన ప్రియురాలి అందమైన కళ్లను తలచుకోవడం అస్వాభావికమా? అని ప్రశ్నిస్తాడు దాశరథి. అందుకేనేమో, ఆ భయానక ఒంటరి క్షణాల్లో వాళ్ల ఊరి నదికి మంచినీళ్లు తీసుకుపోవడానికి వచ్చే పచ్చని అమ్మాయి తలపుల్లో మెదులుతుండేదట! ఆకాశంలోకి తలెత్తి చూస్తే, మేఘాలు అందమైన అమ్మాయిల ఆకారాలు ధరించి, పొంగిన వక్షస్థలాలతో కవ్వించేవట! మరోపక్కేమో జైలు బ్యారకు, నగ్న ఖడ్గం ధరించిన తుపాకీ భటుడు కనిపించేవాడు. వాణ్ని నరికేసి, లేదా వానిచే నరకబడి, ఆకాశంలోని మేఘభూమి వైపు సాగిపోవాలనిపించేదట! ఏ శషభిషలు లేకుండా రాయడం దాశరథి నిజాయితీ!

'నేను పోతన కవీశానుగంటములోని ఒడుపుల కొన్నింటిని బడసినాను' అని తన అభిమానాన్ని వెల్లడించిన దాశరథి... 'మంచి కవిత్వం ఏ భాషలో వుంటే అది నా భాష/ మంచి కవి ఎవరైతే అతడు నా మిత్రుడు' అని తన రసహృదయాన్ని చాటుకున్నాడు. గాలిబ్ను అందువల్లే ఆయన పలవరించివుండొచ్చు. దాశరథిని తలుచుకోవడానికి నిజానికి గాలిబ్ గీతాల అనువాదం ఒక్కటి చాలు. 'ప్రతిది సులభమ్ముగా సాధ్యపడదు లెమ్ము/ నరుడు నరుడౌట యెంతొ దుష్కరము సుమ్ము'. 'దేవి! మన పూర్వబంధమ్ము త్రెంచబోకు/ ప్రేమలేకున్న నుండనీ ద్వేషమేని'. 'మనిషి ఏకాకియౌనను మనసులోన/ గుంపులుగ భావములు జేరి గోష్ఠి జరుపు'.

ఇక... 'ఖుషీఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ', 'నా కంటిపాపలో నిలిచిపోరా, నీ వెంట లోకాలు గెలువనీరా', 'ఆ చందమామలో ఆనందసీమలో వెన్నెల స్నానాలు చేయుదమా'... సినిమా పాట స్థాయిని దిగజార్చకుండా పాటలు రాసిన అతికొద్దిమందిలో దాశరథీ ఒకరు.

ఆయన 'ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థానకవి'గా నియమితుడయ్యాడు. 'యాత్రాస్మృతి' పేరిట చక్కటి వచనం రాశాడు. ఆయన్ని ఎరిగినవారు స్నేహశీలి, మృదుస్వభావి, నిరాడంబరుడు అని చెబుతారు. వేటూరి అన్నట్టు, 'అతను బుడుగైనా ఆర్తి పొడుగు. మూర్తి చిన్నదైనా కీర్తి దొడ్డది'!

★★★

## చూడాల్సిన సినిమాలు ఆణిముత్యాలు






ఈదర శ్రీవిద్య

సినిమా కష్టాలన్నీ పడి రిలీజయిన ఈ మనీ సినిమా ఓ చరిత్ర సృష్టించింది . సినిమా తీయటం పూర్తయ్యాక రిలీజవటానికి మూడేళ్ళు పట్టిందట . కిందాపైన పడి నిర్మాత రాంగోపాల్ వర్మ తన మిత్రుల సహకారంతో రిలీజ్ చేయించారు . 55 లక్షల రూపాయల బడ్జెట్టుతో తీస్తే మూడు కోట్ల రెవిన్యూ వచ్చిందట .

వినూత్న పాత్రలు . విభిన్నమైన పాటలు . పంచ్ డైలాగులు . ఖాన్ దాదాతో గేమ్స్ ఆడొద్దు , శాల్తీలు లెగిసిపోతాయ్ . ఈ బ్రహ్మానందం డైలాగ్ తెలుగు నాట ఊతపదం అయిపోయింది . బ్రహ్మానందం పాత్ర సినిమా మొత్తాన్ని మింగేసింది . అతని ఏక్షన్ , డైలాగ్ డెలివరీ , expressions హేట్సాఫ్ . అందుకే ఉత్తమ హాస్య నటుడిగా నంది అవార్డు కూడా వచ్చింది .

జయసుధ ఏ పాత్రయినా అలవోకగా చేసేస్తుంది . ప్రౌఢగా చాలా అందంగా కనిపిస్తుంది . ఆమె cunning భర్తగా పరేష్ రావల్ . అదరగొట్టేసాడు .

ముందు ఈ పాత్రకు బాలసుబ్రమణ్యం , దాసరి నారాయణరావు అనుకున్నారట . దర్శకుడు శివ నాగేశ్వరరావు ఛాయిస్ మేరకు పరేష్ రావల్ తెర మీదకొచ్చాడు . సంగీత దర్శకుడు చక్రవర్తి డబ్బింగ్ చెప్పారు .

నిరుద్యోగ యువకులుగా చిన్నా , జె డి చక్రవర్తిలు . చాలా బాగా నటించారు . జె డి చక్రవర్తికి మంచి బ్రేక్ వచ్చింది ఈ సినిమాతో . కాసేపే కనిపించినా బొమ్మల చొక్కాతో కోట శ్రీనివాసరావు ఇరగతీసేసాడు . ఇంగ్లీషు , తెలుగు మిక్స్ చేస్తూ ఉత్తేజ్ తో మాట్లాడే డైలాగులు ప్రేక్షకులను బాగా అలరించాయి .

ముఖ్యంగా పెళ్ళి కష్టాల గురించి పాట . భద్రం బి కేర్ఫుల్ బ్రదరూ భర్తగా మారకు బేచిలరూ ఎంత పాపులర్ అయిందంటే పెళ్ళికి ముందు కాబోయే పెళ్ళికొడుకులు ఇచ్చే bachelors parties లో ఈ పాట తప్పక ఉండాల్సిందే .

మరో ముఖ్య పాత్ర తనికెళ్ల భరణిది . సినిమా వాళ్ళకు తాను చాలా క్లోజ్ అని బిల్డప్ ఇచ్చే పాత్రలో గొప్పగా

## చూడాల్సిన సినిమాలు ఆణిముత్యాలు

నటించాడు . వారెవ్వా ఏమి ఫేసు అచ్చు హీరోలా ఉంది బాసూ ; వచ్చింది సినిమా ఛాన్సు ఇంక వేసేయి మరో డోసు . Hats off to Sirivennela . ఫ్రెండ్సులో ఒకరినొకరిని గోల చేసుకోవటానికి ఈ పాట పాడేవారు .

సినిమాను చిత్రవిచిత్రంగా మలుపులు తిప్పుతూ ప్రేక్షకుల ఆదరణ పొందారు దర్శకుడు శివ నాగేశ్వరరావు . ఆయన కష్టం ఫలించింది . తాను ఇండిపెండెంటుగా దర్శకత్వం వహిస్తానని రాంగోపాల్ వర్మకు చెప్పినప్పుడు ఆయన చెప్పిన రెండు మూడు కథల్లో Ruthless People అనే ఇంగ్లీషు సినిమా కథ నచ్చిందట . దానికి మన తెలుగు వాతావరణానికి అనుగుణంగా మార్పులు , చేర్పులు , కూర్పులు చేసుకున్నారు శివ నాగేశ్వరరావు .

బిగ్రయిన స్క్రీన్ ప్లేతో సినిమా లాగా కాకుండా మన చుట్టూ జరిగే కథ లాగా ఆవిష్కరించారు . ఇద్దరు నిరుద్యోగ యువకులు డబ్బు కోసం పక్కనే ఉండే ఓ డబ్బున్న లేడీని కిడ్నాప్ చేయటం , భర్త గారికి ఫోన్ చేస్తే ఆయన ఆనందించటం , భార్యను లేపేందుకు ప్రయత్నించటం , చివరకు కిడ్నాప్ చేసిన ఇద్దరు కుర్రాళ్ళే ఆమెను కాపాడటం , వాళ్ళకు ఆమే ఉద్యోగాలు ఇవ్వటంతో సినిమా శుభాంతం అవుతుంది . టూకీగా ఇదీ కథ .

కీరవాణి రెండు పాటలకు సంగీతాన్ని కంపోజ్ చేయగా మిగిలిన పాటల్ని చక్రవర్తి కుమారుడు శ్రీమూర్తి సంగీతాన్ని కంపోజ్ చేసారు . పాటలన్నీ సిరివెన్నెల వారే వ్రాసారు . ఈ సినిమాలో పాటలకు కూడా ప్రత్యేకత ఉంది . బాలసుబ్రమణ్యం , చిత్ర , మనో లతో పాటు జయసుధ , జె డి చక్రవర్తి , శ్రీమూర్తిలు కూడా పాడారు .

చక్రవర్తికీ వీధి భిక్షగత్తెకు బంధువైతానని అంది




మనీ మనీ , అనగనగనగా అననే లేదింకా అపుడే అదా కథ అంటే ఎట్టాగా సరదా సరదాగా సాగుతాయి . చిన్నా , జెడిల మీద పేరడీ పాట కూడా సరదాగా ఉంటుంది . చిన్నా , అతని లవర్ రేణుకా సహానీ , జెడిల మీద లేచిందే లేడికి పరుగు కూర్చుంటే ఏమిటి జరుగు ప్రత్యేకంగా ఉంటుంది .


తెలుగులో సక్సెస్ అయిన ఈ సినిమా ఎనిమిదేళ్ళ తర్వాత హిందీలో లవ్ కే లియే కుఛ్ భీ కరేగా టైటిలుతో రీమేక్ అయింది . సైఫ్ ఆలీ ఖాన్ , పర్వీన్ ఖాన్ , అఫ్తాబ్ , సొనాలి భింద్రే , ట్వింకిల్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించారు . మన తెలుగు సినిమాకు రెండు సీక్వెల్స్ కూడా వచ్చాయి . 1995 లో మనీ మనీ , 2011 లో మనీ మనీ మోర్ మనీ గా వచ్చాయి .

ఇంత కష్టపడ్డ దర్శకుడు శివ నాగేశ్వరరావు గారికి ఉత్తమ నూతన దర్శకుడిగా నంది అవార్డు , ద్వితీయ ఉత్తమ చిత్రంగా మరో నంది అవార్డు వచ్చాయి .

★★★★

కథ

# మూడు పువ్వులు ఆరు కాయలు



డా ఎం సుగుణా రావు

గోవిందరావు ఉలిక్కిపడి లేచాడు. 'గోవిందా... గోవిందా...' అంటూ ఎవరో లీలగా అనుకుంటోన్న మాటలతో తనను ఎవరో మోసుకెళ్తున్నారనుకున్నాడు. లేదు, తను బతికే ఉన్నాడనుకుంటూ ఎదురుగా కనిపించిన ఆ మూడు ఇంగ్లీషు అక్షరాల్ని చదవడానికి ప్రయత్నం చేసాడు. అంటే తను ఐసియు లో ఉన్నట్టున్నాడు. తనను ఎప్పుడు తీసుకొచ్చారో! ఏమీ అర్థం కావడం లేదు.

కొంచెం దూరంలో నర్స్ కనిపించింది. మెల్లగా పిలిచాడు. ''మా వాళ్లెవరైనా ఉన్నారేమో... పిలవమ్మా'' అన్నాడు గోవిందరావు.

బైటికి వెళ్లిన నర్స్ మనవడిని తీసుకొచ్చింది. ఆ తర్వాత డాక్టరు కూడా వచ్చి చూసాడు. ''వారం రోజుల్లో కోమాలోంచి బైటికి వచ్చారు. సూపర్'' అంటూ నర్స్‌ను పిలిచి ముక్కులోను, నోట్లోను ఉన్న ట్యూబ్‌లను తీయమని చెప్పాడు.

''ఫర్వాలేదా... రూమ్‌కి పంపించేస్తారా?'' అడిగాడు గోవిందరావు.

''లేదులెండి. కొంచెం ఫ్రీగా ఉండడం కోసం ఇవి తీయించాను. మళ్లీ పెడదాం'' అంటూ డాక్టర్ ఐసియు లోంచి బైటికి నడిచాడు.

# కథ

మనవడి వంక నవ్వుతూ చూసి ''నేను కోమాలోకి వెళ్లానా?'' అన్నాడు గోవిందరావు.

''అవును. గుర్తులేదా మీకు? 'కోడలు `మామా' సినిమా టీజర్ లాంచ్ చేయడానికి ఆ సినిమా వాళ్లు మీ దగ్గరికి వచ్చారు. ఆ టీజర్ చూస్తూనే మీరు కోమాలోకి వెళ్లిపోయారు'' అన్నాడు మనవడు.

గోవిందరావు ఆలోచనలో పడ్డాడు. మెల్లమెల్లగా గుర్తుకొస్తోంది జరిగిన విషయం. 'కోడలు `మామా టీజర్' షార్ట్‌కట్‌లో 'కోమా' ఆ సినిమా పేరు. ఆ టీజర్‌లో ఒక కోడలు, మామ ఇద్దరూ ఒకరిపై ఒకరు సవాలు విసురుకుంటారు. అది చూసి తనకు షాక్ ఎందుకు కలిగింది? అనుకున్నాడు.

పక్కనే ఉన్న మనవడు ''తాతయ్యా! ఇక ఫర్వాలేదు. నువ్వు సెంచరీ పూర్తి చేసేస్తావు. హ్యాపీగా ఉండు'' అన్నాడు.

'ఏమి హ్యాపీయో... ఏమిటో... తనకు తొంభై తొమ్మిదేళ్లు. ఇంట్లో కోల్డ్‌వార్. ఇంకా ఎంత కాలం మీ నాన్నగారు ఎమ్.ఎల్.ఎ. గా ఉంటారు. మనకు అవకాశం ఎప్పుడిస్తారు? అని చాటుగా మాటుగా కోడలు కొడుకుతో గొడవపడటం గోవిందరావుకు తెలుసు. అయినా పైకి మాత్రం ''మీరున్నంత కాలం మీరే మావయ్యా... ఎమ్.ఎల్.ఎ.'' అంటుంది కోడలు. తమ ఇంట్లో కథే ఆ కోమా సినిమా టీజర్‌లో చూపించారు. అప్పట్నుంచి తను కోమాలోకి వెళ్లిపోయాడు. అదీ విషయం!' అనుకున్నాడు.

తనవంకే చూస్తోన్న మనవడి వైపు చూసి, ''నవ్వుతూ బతకాలిరా అంటారు కదా, నాకు నవ్వుతూ చావాలనిపిస్తోందిరా!'' అన్నాడు.

మనవడు వెంటనే ''అలాంటి మాటలెందుకు తాతయ్యా... నువ్వు కోమాలోంచి బైట పడ్డావు. చూశావా, నీ ఈసిజి కూడా ఎత్తుపల్లాలతో పైకి కిందికి కదులుతోంది'' అన్నాడు.

''జీవితం సాఫీగా గడిస్తే ఆనందం. అదే ఆసుపత్రిలో ఈసిజి మాత్రం సాఫీగా సరళరేఖలా ఉంటే గొల్లుమంటారు'' అన్నాడు.

మనవడు ఆ మాటలకు నవ్వుతూ ''మా తాతయ్య వెంటిలేటర్ మీద ఉన్నాడు'' అన్నాను, ఒక మిత్రుడితో.

'మీ తాతయ్యకు అదేం పనిరా. ఈ వయసులో వెంటిలేటర్ ఎక్కడమేమిటి? ఎక్కి ఏం చూద్దామని? పైగా సిట్టింగ్ ఎమ్.ఎల్.ఎ.' అంటూ జోక్ వేసాడు.

''బాగుందిరా పంచ్...'' అంటూ గోవిందరావు మళ్లీ నవ్వాడు.

పక్కనే ఉన్న నర్స్ ''గట్టిగా నవ్వకండి. ఇప్పుడే కదా కోమా సినిమాలోంచి బైటికి వచ్చారు'' అంది తను నవ్వుతూ.

''అన్నట్టు... ఒక ముఖ్య విషయం చెప్పడానికే నిన్ను పిలిచాను'' అన్నాడు గోవిందరావు.

''అర్థమైంది. మీ ఆటోబయోగ్రఫీ రాయడం గురించే కదా? ఆల్రెడీ ఒక రచయితకు పురమాయించాము. గొడుగులు రిపేర్ చేసే స్థాయి నుంచి సమాజంలోని అవకతవకలు రిపేర్ చేసే స్థాయికి ఎదిగిన గొడుగు గోవిందరావు ఆత్మకథ అని నీ గురించి ఘనంగా రాయిస్తాం'' అన్నాడు మనవడు.

''అది కాదురా...'' అన్నాడు గోవిందరావు

''ఓహో... మీ మీద బయోపిక్ తీయాలి కదా? దానికి కూడా ఒక సినిమా దర్శకుడిని పురమాయించాను. మీ జీవితం గొడుగులు బాగుచేసే పనితో మొదలైంది. మిమ్మల్ని ఇంతవాడిని చేసింది ఆ గొడుగు. అందుకే మీ పార్టీకి గొడుగు గుర్తు పెట్టుకున్నావు. ఇండిపెండెంట్‌గా ముప్ఫయ్ ఏళ్ల క్రితం అసెంబ్లీ ఎలక్షన్లో బరిలో దిగావు. గెలిచిన తర్వాత మెజారిటీ పార్టీలోకి జంప్ చేసావ్. మళ్లీ ఐదేళ్ల తర్వాత గొడుగు గుర్తుమీద ఇండిపెండెంట్‌గా పోటీ చేసావు. గెలిచిన తర్వాత యధాతథంగా మెజారిటీ

# కథ

పార్టీలోకి దూరావు. ఇలా గోవిందరావు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే గోవిందరావు అని కూడా ప్రజలు చెప్పుకుంటారు'' అన్నాడు మనవడు, చిన్నగా నవ్వి.

''ఒరేయ్... అవన్నీ రాయించకు. నెగిటివ్ పబ్లిసిటీ కదా?'' అన్నాడు గోవిందరావు.

''సరదాగా అన్నాను గానీ, అది ఎడిట్ చేస్తానులే. నువ్వు ఎలక్షన్‌లో పోటీ చేసినపుడు డబ్బులు కాకుండా గొడుగులు పంచుతావు. నీ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ఎన్ని ఓట్లు ఉంటే అన్ని గొడుగులు అందుతాయి. ఇలా ముప్పై ఏళ్లుగా ఏ ఒక్కసారి ఓడిపోకుండా తొంభైతొమ్మిదేళ్ల వయసులో కూడా నువ్వు సిట్టింగ్ ఎమ్.ఎల్.ఎ. గా ఉండడం గ్రేట్ కదా...'' అన్నాడు మనవడు.

మనవడి మాటలకు గోవిందరావు ఆలోచనలో పడ్డాడు. తన జీవితం గొడుగుల వ్యాపారంతో మొదలైంది. ఆ తర్వాత కాంట్రాక్టర్ అవతారం ఎత్తాడు. రోడ్లు, భవనాలు కట్టే దశనుంచి వారసత్వంగా తన కొడుకు ఇప్పుడు గేటెడ్ కమ్యూనిటీలు, వంతెనలు నిర్మించే దశకు చేరుకున్నాడు. మనవడికి విమానాశ్రయాలు కట్టే కాంట్రాక్టు అప్పజెప్పాలి అనుకున్నాడు.

''చెప్పు తాతా... ఈ వారంరోజులు చాలా మిస్ అయిపోయాను. నా చదువు అయిపోయింది. మా నాన్నగారి వారసుడిగా పెద్ద కాంట్రాక్టర్‌ని అవ్వాలి. నీ ఆశీర్వాదం కావాలి'' అన్నాడు.

చుట్టుపక్కల ఎవరూ లేరని. ''ఒకే ఒక్క సూత్రం ఉందిరా అబ్బాయ్... దాన్ని తూ.చ. తప్పకుండా పాటించాను కాంట్రాక్టర్‌గా. నా కొడుకు కూడా అదే సూత్రాన్ని అవలంభించాడు. నువ్వు కూడా దాన్ని తప్పకుండా పాటించు'' అన్నాడు గోవిందరావు.

''ఏంటి తాతయ్యా అది?'' అన్నాడు.

''అదే మూడు ఆరు సూత్రం...''

అంటే అర్థంకానట్టు చూసాడు మనవడు.

''గోడలకు చెవులు ఉంటాయి. కాదులే, సెల్‌ఫోన్లు ఈ రోజుల్లో'' అంటూ మనవడిని దగ్గరగా పిలిచి చెవిలో చెప్పాడు.

''సూపర్... గొప్ప సూత్రం. నేను మొదటి కాంట్రాక్టు పని ఈ సూత్రంతోనే మొదలుపెడతాను'' అన్నాడు మనవడు.

''సరే... ఒక విషయం చెబుదామనుకున్నాను. నువ్వు నన్ను చెప్పనివ్వలేదు. మీ అమ్మను, నాన్నను పిలువు'' అన్నాడు గోవిందరావు.

''కింద రిసెప్షన్‌లో ఉన్నారు. పిలుస్తాను ఉండు'' అంటూ ఐ.సి.యు. లోంచి బైటికి నడిచాడు. కొంతసేపైన తర్వాత కొడుకు, కోడలు మనవడితో పాటు వచ్చారు.

''చాలా సంతోషం నాన్నగారూ. మీరు కోమాలోంచి బైటికి వచ్చేసారు'' అన్నారు కొడుకు, కోడలు ఆనందంగా.

''ఏంటీ... ఏదో చెప్పాలన్నారట?'' అన్నాడు కొడుకు.

గోవిందరావు తన మనసులో మాట చెప్పాడు. ''అలాగేనండి'' అంటూ కొడుకు, కోడలు, మనవడు బైటికి వెళ్లిపోయారు.

తర్వాతి రోజు ఉదయమే గోవిందరావుకు మెలకువ వచ్చింది. ఆలోచనలో పడ్డాడు. తన వాళ్లను పిలవమని నర్స్‌తో కబురుపెట్టాడు. మళ్లీ కొడుకు, కోడలు, మనవడు వచ్చారు. మళ్లీ గబగబా చెప్పేసాడు, తను చెప్పాలనుకున్నది. వారిద్దరూ అతని మాటలు మౌనంగా విన్నారు. మనవడు మాత్రం పుసుక్కుమంటూ నవ్వాడు.

''ష్... నవ్వకండి'' అంటూ గోవిందరావు కొడుకు, కోడలు గంభీరంగా ఐ.సి.యు. లోంచి బైటికి నడిచారు. బైటికి వచ్చిన గోవిందరావు మనవడు నోరు విప్పాడు.

“సంధిప్రేలాపన అంటే ఇదే కాబోలు!” అన్నాడు.

“అవును. మావయ్యగారి కోరికలు చాలా విచిత్రంగా ఉన్నాయి” అంది కోడలు.

“అవును. తాతయ్య తన విగ్రహాన్ని కట్టించమని నిన్న చెప్పాడు. సరే అనుకున్నాం. ఈరోజు చెప్పిన విషయానికైతే నవ్వు వస్తోంది” అన్నాడు మనవడు.

“అయితే ఆయన ఎదురుగా నవ్వకూడదు కదా” అంది, కొడుకు వంక సీరియస్‌గా చూసిన గోవిందరావు కోడలు.

“మరి నవ్వు రాదా. ఆయన అడిగింది ఏమిటో అర్థమయ్యేసరికి ఫకాలున నవ్వు వచ్చింది” అన్నాడు మనవడు.

“ఇంతకీ మీ తాతయ్య ఏమన్నాడు?” అన్నాడు పక్కనే ఉన్న వాళ్ల బంధువు ఒకరు.

“ఆయన తన విగ్రహాన్ని కట్టించమన్నాడు. బాగానే ఉంది. చేతిలో గొడుగు పట్టుకున్నట్టు, తల మీద ఒక గొడుగు కూడా పెట్టించమన్నాడు ఆ విగ్రహానికి” చెప్పింది కోడలు.

“గొడుకు దేనికి? పెద్దాయన ఎండ వచ్చినా రాకపోయినా వాన సూచన లేకపోయినా గొడుగును పట్టుకుని వదిలేవారు కాదు. పైగా అది ఆయన పార్టీ గుర్తు. కర్ణుడికి కవచకుండలాలులాగ గొడుగు ఆయన్ని అంటిపెట్టుకునే ఉండేది. అందుకనే గొడుగును విగ్రహం మీద పెట్టించమన్నాడు” అన్నాడు బంధువు.

“అది కాదు” అన్నాడు మనవడు పకపకా నవ్వుతూ. వారి బంధువు ప్రశ్నార్థకంగా చూసాడు.

“గొడుగు దేనికి వాడతాం?” అన్నాడు మనవడు.

“వర్షానికి తడవకుండా, ఎండదెబ్బ తగలకుండా” అన్నాడు బంధువు.

“విగ్రహాలకు ఇంకో ఇబ్బంది కూడా ఉంది” చెప్పాడు మనవడు.

“ఆఁ... అర్థమైంది” అంటూ గట్టిగా నవ్వాడు బంధువు.

“అంతేకదా... అంతేకదా...” అన్నాడు మనవడు.

★ ★ ★

గోవిందరావు విగ్రహం వారంరోజుల్లో తయారయ్యింది. దాన్ని ప్రతిష్ఠించడం కూడా జరిగింది. ఆయన కోరుకున్నట్టుగానే ఆ విగ్రహానికి గొడుగు కూడా ఏర్పాటు చేసారు. ఆ విగ్రహం ప్రతిష్ఠాపనకు ఆసుపత్రి నుంచి అంబులెన్స్‌లో తీసుకొచ్చారు గోవిందరావును. తను బతికి వుండగానే తన ప్రతిరూపం తన ఎదురుగా విగ్రహం రూపంలో ప్రతిష్ఠాపన కావడం గోవిందరావుకు చాలా సంతోషం కలిగించింది. ఆ తర్వాత మరో వారం రోజులకు గోవిందరావు నిద్రలోనే తన తొంభైతొమ్మిదో ఏట ప్రశాంతంగా కళ్లు మూసాడు.

★ ★ ★

రోజులు గడుస్తున్నాయి. వారాలు నెలలయ్యాయి. సంవత్సరం గడిచింది. వర్షాకాలం వచ్చి వెళ్లిపోయింది. ఆరోజు గోవిందరావు మొదటి సంవత్సరీకం. ఘనంగా చేయాలని నిర్ణయించారు గోవిందరావు కుటుంబం. విగ్రహం ప్రతిష్ఠించిన చోటును పార్కుగా తయారుచేసారు. సందర్శకులు వచ్చి పూలదండలు వేసే కార్యక్రమం మొదలయ్యింది.

ఉదయమే ఆ పార్కు దగ్గర పూజలు చేయించి, గోవిందరావుకు ఇష్టమైన పిండివంటల పళ్లాన్ని ఆ పార్కులో ఉంచారు. కాకుల కోసం నిరీక్షిస్తున్నారు. కొన్ని ఘడియలు దాటిన తర్వాత కాకులు చుట్టూ చేరాయి. గోవిందరావుకు ఇష్టమైన వంటకాలను ఆరగించాయి.

ఆ విగ్రహం ప్రతిష్ఠించిన గొడుగు మీద వాలాయి. గోవిందరావు సంవత్సరీకం సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేసారు. ఊళ్లోవాళ్లంతా భోజనాలకు కూర్చున్నారు. ఆ సమయంలో జరిగింది ఆ సంఘటన!

వచ్చిన వాళ్లంతా నవ్వుకున్నారు. 'అయ్యో ఎంతపని జరిగింది? అతని చివరి కోరిక తీర్చలేకపోయాం' అని బాధపడ్డారు అతని కుటుంబం.

'ఎవరు తీసిన గొయ్యిలో వాళ్లే పడతారు' అనే నానుడి నిజమైంది అనుకున్నారు, గోవిందరావుని గిట్టనివారు.

కాంట్రాక్టర్‌గా కోట్లు గడిరచిన గోవిందరావు వేయించిన నాసిరకం రోడ్లు వర్షం వచ్చినప్పుడల్లా కొట్టుకుపోయేవి. 'నువ్వు నేర్పిన విద్యే నీరజాక్షి' అనే సూత్రం గోవిందరావు కొడుకు కూడా పాటించాడు. ఆ పార్ములోని తన కాంట్రాక్టు పనులలో చూపించాడు. గోవిందరావు కూడా తన అంతిమఘడియల్లో అదే 'మూడు ఆరు' సూత్రాన్ని తన మనవడికి చెప్పాడు.

గోవిందరావు కాంట్రాక్టర్‌గా అతని జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగడానికి కారణం అతని వ్యాపార రహస్యం ` మూడు పాళ్ల సిమెంటు, ఆరు పాళ్ల ఇసుక. అదే మూడు ఆరు సూత్రం అంటే. తన చివరిఘడియల్లో మనవడికి అదే సూత్రం చెప్పాడు. అతడి కాంట్రాక్టర్ జీవితం తాతగారి విగ్రహంతో పాటు తల మీద గొడుగు నిర్మించడంతో మొదలైంది. అలా గోవిందరావు విగ్రహం, గొడుగును కూడా మనవడు అదే ఫార్ములాతో నిర్మించాడు.

అంతే! సంవత్సరం క్రితం విగ్రహం తలపై పెట్టిన గొడుగుకు భారీ వర్షాలవల్ల చిల్లులు పడ్డాయి. దానికి కారణం. మూడు ఆరు సూత్రం. తక్కువ సిమెంటు, ఎక్కువ ఇసుక. అలా కాకులు వేసిన రెట్టలు ఆ చిల్లుల్లోంచి విగ్రహం మీద పడ్డాయి. అలా అందరూ ఆ విగ్రహాన్ని చూసి పగలబడడానికి కారణం అయ్యాయి.

ఇదీ ఏ ఎండకు ఆ గొడుగు పట్టిన గోవిందరావు గొడుగు కథ. తన మనవడికి నేర్పిన మూడు ఆరు ఫార్ములా కథ.

¬.★★★★★★

# జీవన చిత్రాలు





## " మహిళా లైన్ ఉమెన్ "

బబ్బురి శిరీష (Babburi Shirisha) తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళా లైన్ ఉమెన్‌గా (Junior Linewoman) చరిత్ర సృష్టించారు. విద్యుత్ శాఖలో కేవలం పురుషులకే పరిమితమైన ఈ కఠినమైన ఉద్యోగంలో, తన ప్రతిభతో అడ్డంకులను బద్దలు కొట్టారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) చరిత్రలోనే తొలి జూనియర్ లైన్ మెన్గా సిద్ధిపేట వాసి బబ్బూరి శిరీష ఘనత సాధించారు. హైదరాబాద్లో విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్వరెడ్డి నుంచి బుధవారం ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆమెను మేడ్చల్ సర్కిల్ పరిధిలో జేఎల్ఎంగా నియమించారు. తెలంగాణ ట్రాన్స్కోలో ఇప్పటికే దాదాపు 200 మందికి పైగా మహిళలను జూనియర్ లైన్ మెన్లుగా నియమించినట్టు మంత్రి తెలిపారు.

దేశవ్యాప్తంగా మహిళలను ఈ పోస్టుల్లో నియమించిన ఘనత రాష్ట్రానికే దక్కుతుందని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని శిరీష ఈ సందర్భంగా పేర్కొన్నారు. లైన్ ఉమెన్ పోస్టుకు ఎంపిక కావడంపై ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ రంగ విద్యుత్ పంపిణీ సంస్థలో మొట్టమొదటి మహిళా లైన్‌మ్యాన్‌గా పురుషాధిక్య రంగమైన దానిని జయించిన తెలంగాణకు చెందిన ఈ మహిళకు, 18 అడుగుల విద్యుత్ స్తంభాలు ఎక్కడం ఇప్పుడు పసిపిల్లల ఆటగా మారింది. తెలంగాణ రాష్ట్ర దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీఎస్ఎస్పీడీసీఎల్)లో బబ్బూరి శిరీష నియామకం, ఆమె తనను లైన్‌వుమన్ అని పిలవాలని కోరుకుంటున్నందున, ఆ పోస్టుకు ఉన్న లింగ-నిర్దిష్ట నామకరణాన్ని మార్చడానికి అధికారులపై ఒత్తిడి తీసుకురావచ్చు. న్యాయ పోరాటంతో సహా సుదీర్ఘ పోరాటం తర్వాత, 21 ఏళ్ల ఈమె టీఎస్ఎస్పీడీసీఎల్‌లోని మెడ్చల్ సర్కిల్‌లో జూనియర్ లైన్‌మ్యాన్‌గా నియమితులయ్యారు.

.★★★





# ఏజెంట్ 007

# ఏకలింగం

“అలాగా ఇంతకీ కిడ్నాప్ అయ్యింది ఎవరు “

ఎవరో పెద్ద తలకాయలే కిడ్నాప్ అయ్యి ఉంటారు అనుకుని మహా లింగాన్ని ప్రశ్నించాడు ఏకలింగం.

“కిడ్నాప్ అయింది. మినిష్టర్ భాస్కరరావు గారి అమ్మాయిల విషయం బయట కొస్తే అ అమ్మాయి గురించి సోషల్ మీడియాలో అనవసరంగా చర్చ లు మొదలౌతాయని, ముడో కంటికి తెలియకుండా కేసు సాల్వ్ చెయ్య మన్నారు ఇ.జి గారు.

. ఒకే దెన్ లెట్స్ గో . ‘అంటూలేఛి నిలబడ్డాడు ఏకలింగం”

“బాస్ ..

“ ఏమిటి...”

బిజినస్ మాట్లాడకుండా ఒప్పేసుకున్నారు కేసు ,అసలే ఊరంతా అప్పులు చేసి ఉన్నాము” అంటూ అడ్డు పడ్డాడు బోడి లింగం “

నేను లేచింది టాయిలెట్ కి వెళ్ళటానికి, నేను వెళ్ళి .. వచ్చే లోపు నువ్వే బిజీసెస్ సెటిల్ చెయ్యి. "అంటూ." ఏకలింగం బాతు)మలో దూరాడు.

విషయం అర్ధమయిన మహాలింగం, మినిష్టరు గారు కదా, మీరు కేసు సాల్వ్ చేస్తే బాగానే ముట్ట చెప్తారు. పదండి' అంటూ తనూ లేచి నిల బడ్డాడు మహేలింగం

""అవుననుకోండి..కాని ఓ ఫిగర్ అనుకుంటే, బావుంటుంది కదా.. "అంటూ ఏవో లెక్కలు వెయ్య సాగాడు బోడి లింగం

"ఇంతకీ ఎంత కావాలిరా. – నస పెట్టుకుండా చెప్పు" బోడిలింగం వంక చూస్తూ చిరాకు పడ్డాడు మహా లింగం

"ఎంత అంటే.. ఓనిమిషం ఆలోచించి '63660 " అన్నాడు బోడిలింగం.

"అదేమి లెక్క రా... ... "అర్ధంగాక అడిగాడు మహాలింగం

"అది మాకున్న మొత్తం అప్పులు సార్.... "అమాయకంగా జవాబిచ్చాడు బోడిలింగం

ఆ జవాబుకు నవ్వుతూ "సరే లక్షరూపాయలు ఇప్పిస్తాను రండి" అంటూ భరోసా ఇచ్చాడు మహాలింగం.

"బాస్. డీల్ ఓకే " అంటూ అరిచాడు బోడిలింగం

"విన్నాను. అంత పెద్దగా అరవక్కరలేదు" అంటూ బయటకొచ్చాడు ఏకలింగం.

"మరైతే వెళామా... అంటూ అక్కడి నుంచి బయల్దేరాడు సిఐ మహాలింగం.

సి ఐ ని అనుసరించారు ఏకలింగం, బోడి లింగం.

ఇంటి బయట కొచ్చి, జీపులో ఎక్కి కూర్చుంటూ,"మీరు వెనక ఎక్కండి అంటూ సగ చేసాడు మహాలింగం

"నో ఖైదీల్లా జీపు వెనకాల కూర్చవటమా మా వల్ల కాదు.... " అంటూ అక్కడే నిలబడి పోయారు ఇద్దరు

'ఇప్పుడు నీ కోసం కారు ఎక్కడించి తేనురా. " అంటు కోపంగా చూసాడు మహా లింగం.

"కారు తెమ్మని నేనడిగానా... మేము మా వెహికిల్లో వస్తాము " అంటూ బోడిలింగం వంక చూసా డు.

". బాస్ ఇప్పుడు నాకంత ఓపికలేరు.." అంటూ దండం పెట్టాడు బోడి లింగం

"నీకు లేకపోతే నాకుంది" అంటూ పక్కనే గోడకు ఆనించి వున్న ఓ తుప్పు పట్టిన సైకిల్ తీసుకుని బయటకొచ్చాడు ఏకాలింగం

"ఇదా మీ వెహికిల్ దీని మీద పెళిది మనం రేపటికి గాని చేరుకోము. రావచ్చి కూ ర్చో అంటూ జీపు నుంచి దిగి, తను వెనక్కి వెళ్ళాడు సి.ఐ ఏకలింగం

ముందు సీతలో ఎక్కి కూర్చోగానే, సి ఐ , బోడిలింగం ఇద్దరూ వెనుక సీట్లోకి ఎక్కారు.

సి ఐ సైగ చెయ్యటంతో మినిష్టర ఇంటి

వైపు దూసుకు పోయింది జీ పు

(ఇంకా ఉంది )

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా




హల్దీరామ్స్ ఉత్పత్తులు (Haldiram Snacks ) భారతదేశ వ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందాయి, ఈ సంస్థ ఉత్పత్తుల విషయానికి వస్తే భారతీయ సాంప్రదాయాలను దృష్టి లో ఉంచుకొని వాటిని తయారు చేస్తుంది, ఇలా 400 కు పైగా ప్రొడక్ట్స్ ను అందుబాటులోకి తేగా అందులో కుకీస్, స్వీట్స్, ఊరగాయలు, పాపడ్ లు మరెన్నో భారతీయ రుచులు ఉన్నాయి.

హల్దీరామ్స్ (Haldiram Snacks ) యొక్క ప్రయాణం రాజస్థాన్ లో ఉన్న ఒక చిన్న దుకాణం నుంచి ప్రారంభం అయినది, హల్దీరామ్స్ రాజస్థాన్ లోని బికనీర్ లో మొదలయింది, ఇది ప్రపంచ ప్రఖ్యాత బికనీర్ భుజియా, ఉప్పగా ఉండే చిరుకు అది, బికనీర్ లోని దాదాపు ప్రతీ ఒక్కరూ భుజియాను తయారు చేస్తారు, కానీ హల్దీరామ్స్ మాత్రం ఒక ప్రత్యేకమయిన గుర్తింపు ఉంది, ఈ సంస్థ భారతదేశము లో నమ్కీన్ లను బ్రాండ్ చేసిన మొట్టమొదటి సంస్థ అయింది.

1937 లో హల్దీరామ్ అగర్వాల్ అని పిలువబడే గంగా బిషన్ అగర్వాల్ భుజియాను విక్రయించడానికి బికనీర్ లో ఒక చిన్న దుకాణాన్ని ప్రారంభించారు, గంగా బిషన్ అగర్వాల్ తాత అయిన తన్సుఖ్ దాస్ భుజియా తయారీని ప్రారంభించారు, హల్దీరామ్ దానిని ముందుకు తీసుకువెళ్ళి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.

1990 లో ఈ హల్దీరామ్ (Haldiram Snacks ) బ్రాండ్ ఢిల్లీ లోని హల్దీరామ్, కోల్‌కత్తా లోని హల్దీరామ్ భుజియావాలా, నాగ్ పూర్ లోని హల్దీరామ్ ఫుడ్స్ అని మూడు భాగాలుగా విడిపోయినది.

మొదటిది ఉత్తరాన ఉన్న మార్కెట్లపై దృష్టి పెడితే, రెండవది తూర్పున ఉన్న మార్కెట్లపై పనిచేస్తుంది, మూడవది పశ్చిమ, దక్షిణాది మార్కెట్లలో పని చేస్తుంది, ఈ సంస్థ అధినేత ప్రతీ ఉత్పత్తి నాణ్యతను, రుచిని నిత్యం పర్యవేక్షించేవారు, ఆ సంప్రదాయం ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది, అందుకే నేటికీ ఉత్తమమయిన వాటిని మాత్రమే హల్దీరామ్ అందిస్తోంది. హల్దీరామ్స్ ఉత్పత్తులను (Haldiram Snacks ) నేటికీ ఇంట్లోనే

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

తయారుచేస్తూ ఉంటారు, ప్రతీ ఉత్పత్తి పరిశీలన ప్రక్రియ పూర్తి అయిన తరువాతే బయటకి వస్తుంది. నాణ్యత, రుచిలో ఏకరూపత సారూప్యత,అద్భుతమయిన ప్యాకేజింగ్, బలమయిన పంపిణీ వ్యవస్థ వల్ల నేడు భారత దేశ వ్యాప్తంగా ఈహల్దీరామ్స్ బ్రాండ్ బాగా ప్రాచుర్యం పొందింది.

ముడి పదార్థాల ధరలు పెరిగినా, పన్నుల భారం పెరిగినా కూడా హల్దీరామ్స్ తన ఉత్పత్తుల ధరలను ఎప్పుడూ పెంచలేదు, అందుకే ఈ సంస్థ తయారుచేసిన స్నాక్స్, సావరీస్, స్వీట్స్, రెడీమేడ్ ఫుడ్, కుకీస్, బిస్కెట్లు, పాల ఉత్పత్తులు, ఊరగాయలు, పండ్ల రసాలు, ఇలా నాలుగు వందల రకాల ప్రొడక్ట్స్ ను హల్దీరామ్స్ ఉత్పత్తి చేస్తుంది.

హల్దీరామ్ బికనీర్ లో తన వ్యాపారంలో విజయం సాధించిన తరువాత, తన నమ్ కీన్ వ్యాపారాన్ని కోల్ కతాలో విస్తరించాలని నిర్ణయించుకున్నారు. బికనీర్ వెలుపల హల్దిరామ్ బ్రాండ్ పేరును ప్రచారం చేయడం ఇదే మొదటిసారి. భారతదేశంలో సూపర్ బ్రాండ్లలో ఒకటిగా మారడానికి బ్రాండ్ మరింత పెరగడం ఇక్కడి నుంచి ప్రారంభమైంది. 1970 – 1980 కాలంలో గంగా బిషన్ మనుమలు కోల్ కతాలో స్థాపించిన తరువాత తమ వ్యాపారమును న్యూఢిల్లీ, నాగపూర్ కుటుంబ వ్యాపారాన్ని ప్రాంతాలుగా విభజించి గంగా బిషన్ మనుమలు నిర్వహించారు.

గుర్గావ్‌లోని హల్దీరామ్‌లో దక్షిణ భారత వంటలు సాంబార్, కొబ్బరి చట్నీ, మసాలా దోస, ఇడ్లీ, ఉల్లిపాయ ఊతప్ప, వడ..

వీటిలో పశ్చిమ – దక్షిణ భారతదేశ ప్రాంతాలలో శివ కిషన్ అగర్వాల్ ఆధ్వర్యంలో ఉండి, హల్దీరామ్స్ నాగ్ పూర్ అనే బ్రాండ్ ను సృష్టించాడు. పశ్చిమ భారత దేశ (నార్త్ ఇండియా) ప్రాంతములో మనోహర్ అగర్వాల్, మధుసూదన్ అగర్వాల్ ల నిర్వహణలో హల్దీరామ్స్ అనే బ్రాండ్ పేరును సృష్టించారు.

తూర్పు భారతదేశ (ఈస్ట్ఇండియా) ప్రాంతములో ప్రభు శంకర్ అగర్వాల్, అశోక్ అగర్వాల్ లకు ఇవ్వబడింది, వారు తమ బ్రాండ్ పేరును హౌస్ ఆఫ్ హల్దీరామ్స్ గా మార్చారు. బహుళ జాతి వ్యాపార సంస్థలు హల్దీరామ్స్ సంస్థలో భాగస్వామ్యం కోసం అగర్వాల్స్ ను సంప్రదించినప్పటికీ, హల్దీరామ్స్ సంస్థ నిర్వాహకులు వారి స్వంత భవిష్యత్తు, ప్రతిష్ఠాత్మకత కోసం ప్రణాళికలతో వ్యాపారం నిర్వహణ చేసి, వారి ఉత్పత్తులు బాగా ప్రసిద్ధి చెందడంతో, వ్యాపారంలో అంతర్జాతీయ మార్కెట్లలో విజయం సాధించారు. రూ .5, రూ. 10 ధరలతో గల చిన్న ప్యాకెట్లతో నమ్ కీన్ లభ్యత భారతదేశం అంతటా 'హల్దీరామ్స్' బ్రాండ్ పేరుగా గుర్తించడానికి చాలావరకు దోహదపడింది

2015 నాటికి, భారతదేశం యొక్క రూ.5,500 కోట్ల సాంప్రదాయ స్నాక్స్ వ్యాపారం లో ఈ హల్దీరామ్స్ అనేది 40% వాటాను కలిగి ఉంది, ఇంకో ఆసక్తికరమయిన విశేషం ఏమిటంటే, ఇప్పటి వరకు మంచి అభివృద్ధి ఉన్నప్పటికీ ఈ సంస్థ వేరే సంస్థల నుంచి ఫైనాన్సింగ్ పొందడానికి ప్రయత్నించలేదు, కానీ పోటీ పెరిగే కొద్దీ, వారు కొత్త కస్టమర్లను ఆకర్షించడానికీ, ఉన్న వియోగదారులను మెయింటైన్ చేయడానికి ఆకర్షణీయమయిన నినాదాలను, రంగురంగుల హోర్డింగు లతో ముందుకు వస్తూ ఉంటారు.

★★★

## వ్యక్తిత వికాసం

# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## మన జీవితాన్ని నడిపించేది ఎవరు

అసలు మన జీవితాన్ని నడిపించేది ఏది?
1 బ్రహ్మదేవుడు రాసిన తలరాతనా?
2 మనం చేసుకున్న కర్మఫలమా?
3 దేవుడు ఆడిస్తున్న నాటకమా?
4 విధి అనే శక్తి ప్రభావమా?
5 గ్రహచారమా?
6 వాస్తు దోషమా?
7 ఏదో యాదృచ్ఛికంగా జరిగిపోతుందా?
8 లేక మన ఇష్టానుసారమే జరుగుతుందా?

ఈ ప్రశ్నలను ఒక్కొక్కటిగా పరిశీలిద్దాం.

1. బ్రహ్మదేవుడు రాసిన తలరాతనా?
బ్రహ్మదేవుడు అందరికీ సమానమైన సృష్టికర్త అయితే, ఆయనకు ఎవరి మీద ప్రేమా, ద్వేషమా ఉండకూడదు. అయితే ఎందుకు ఒకరు ధనవంతులు, మరొకరు పేదవారు? ఎందుకు ఒకరు ఆరోగ్యంగా పుడతారు, మరొకరు అనారోగ్యంతో పుడతారు?
కాబట్టి బ్రహ్మదేవుడు పక్షపాతంతో రాశాడని చెప్పడం సరైనది కాదు.

2. దేవుడు ఆడిస్తున్న నాటకమా?
దేవుడు నాటకం ఆడిస్తుంటే అందరికీ ఒకే పాత్ర ఇవ్వాలి.
కానీ వాస్తవంలో ఒకరు గుడ్డివారు, ఒకరు కుంటివారు, ఒకరు అందగారు, మరొకరు సాధారణ రూపంతో ఉంటారు.
ఒకరు రాజులా జీవిస్తారు, మరొకరు కూలీలుగా జీవిస్తారు.
దేవుడు అన్యాయం చేసే వాడు కాదు.
అందువల్ల ఈ భేదాలకు కారణం దేవుడు మాత్రమే అని చెప్పడం పూర్తిగా సరిపోదు.

3. విధి ఆడిస్తున్న నాటకమా?
విధికి స్వంత ఇష్టాయిష్టాలు ఉండవు.
అది అందరినీ ఒకే విధంగా నడిపించాలి.
కానీ ప్రతి ఒక్కరి జీవితం వేరుగా ఉంది.
అందువల్ల విధి మాత్రమే కారణం అని కూడా చెప్పలేం.

4. జీవితం ఏదో అలా గడిచిపోతుందా?
అది కూడా నిజం కాదు.
మనం విశ్రాంతిగా నిద్రపోవాలని అనుకున్నా పరిస్థితులు లేపుతాయి.
చేయకూడదనుకున్న పనులు కూడా చేయాల్సి వస్తుంది.
జీవితం మనల్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది.

5 ఏ గ్రహచారమైన తన కర్మ సిద్ధాంతం మీదనే నడుస్తుంది
ప్రారబ్ద కర్మలు
ఆగామి కర్మలు
సంచిత కర్మలు మూడు

అనుభవించే కర్మలు
అనుభవించబోయే కర్మలు
తర్వాత మిగిలి ఉన్నవి తర్వాత వచ్చే కర్మలు

6 ఏ వాస్తు దోషమైనా కర్మ సిద్ధాంతం మీదే ఆధారపడి ఉంటుంది నీవు

ఎలాంటి ఇంట్లో ఉండాలి
ఎలాంటి ఇంట్లో ఉండకూడదు అనేది కర్మ సిద్ధాంతం నిర్ణయిస్తుంది

7. మన ఇష్టానుసారమే జరుగుతుందా?
ప్రతి మనిషి ధనవంతుడు కావాలని కోరుకుంటాడు.
అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.
అందరూ సుఖంగా జీవించాలని కోరుకుంటారు.
కానీ అందరికీ అలా జరగదు.
అంటే జీవితం పూర్తిగా మన ఇష్టానుసారం కూడా నడవడం లేదు.

8. మరి అసలు కారణం ఏమిటి?
ఇక మిగిలేది కర్మ సిద్ధాంతం.
ఎవరు ఏ విత్తనం వేస్తారో అదే మొలకెత్తుతుంది.
ఎవరు ఏ కర్మ చేస్తారో అదే ఫలితంగా వారికి తిరిగి వస్తుంది.

బ్రహ్మదేవుడు కూడా ఆ కర్మకు అనుగుణంగానే తలరాతను వ్రాస్తాడు.

దేవుడు కూడా అదే ధర్మాన్ని కాపాడుతాడు.

విధి కూడా అదే క్రమాన్ని అమలు చేస్తుంది.

గ్రహచారం వాస్తు ఇది కూడా కర్మ సిద్ధాంతం అనుసరించే ఉంటాయి

అంటే వీరంతా కర్మనియమానికి విరుద్ధంగా వ్యవహరించరు.

ఉదాహరణలు

రైతు వరి విత్తి వేసి గోధుమ పంట కోరుకోడు
ఏ విత్తనం వేశాడో అదే వస్తుంది

ప్రేమ, గౌరవం ఇచ్చిన వ్యక్తికి
అదే తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ.

ద్వేషం, మోసం చేసినవాడు
వాటి ఫలితాలను కూడా ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కొంటాడు.

చెట్టుకు నీళ్లు పోస్తే అది నీడ, పండ్లు ఇస్తుంది.
నరికేస్తే ఏమీ ఇవ్వదు.

ఒక బంతిని ఎంత స్పీడ్ తో కొడితే
అంతే స్పీడ్ తో తిరిగి వస్తుంది
చర్యకు ప్రతి చర్య ఉంటుంది

ప్రకృతిలో ప్రతి చర్యకు ప్రతిఫలం ఉంటుంది.
మన జీవితమూ అలాగే ఉంటుంది.
మనిషి ఇవేమీ ఆలోచించకుండా కర్మలు చేస్తూ ఉంటారు

( కర్మలను తగ్గించుకోవడం ఎలా? )

మంచి ఆలోచనలు పెంచుకోవాలి.
ధర్మబద్ధంగా జీవించాలి.
సత్యాన్ని పాటించాలి.
ఇతరులకు హాని చేయకూడదు.
నిస్వార్థ సేవ చేయాలి.
జ్ఞానాన్ని సంపాదించాలి.
గురువును ఆశ్రయించి ఆత్మజ్ఞాన మార్గంలో నడవాలి.

కష్టాలు వద్దు, కానీ సుఖాలు మాత్రమే కావాలి అనుకోవడం సాధ్యం కాదు.

సుఖం ఉన్నచోట కష్టం కూడా ఉంటుంది.
కష్టం ఉన్నచోట సుఖం కూడా వస్తుంది.
ఈ రెండూ ద్వంద్వాలు.

ఈ ద్వంద్వాలను దాటాలని కోరుకునే వారు జ్ఞానమార్గాన్ని ఆశ్రయించాలి.


గురువు చూపిన మార్గంలో నడుస్తూ, కర్మబంధాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

మన జీవితంలో జరుగుతున్న ప్రతిదానికీ మన కర్మలే ప్రధాన కారణమని కర్మ సిద్ధాంతం బోధిస్తుంది.

.

★★★

# నవ్వండి ప్లీజ్




**నవ్వటం ఒక యోగం ,**


**నవ్వలేక పోవటం ఒక రోగం ,**


**తరువాత మీ ఇష్టం**



శ్రీనివాస్ కార్టూన్లు



# వార్తల్లో వ్యక్తి






# ఎస్ జానకి

నాద స్వరం తో పోటీబడి పాడగల్గిన మరో గాయని ఈ కలిలో ఈ భువి మీద జన్మిస్తుందా? సందేహమే. కానీ ఎస్ జానకి గారి గానం ఈ భువి మీద సంగీతం ఉండే అంత వరకూ విశ్వావ్యాపితమై ఉంటుంది.

మురిపించే మువ్వలు తమిళ్ కొంజుమ్ సలంగై 1962 దర్శకుడు ఎం వీ రామన్ తీసేప్పుడు ఈ పాట ఎవరు పాడగలరు అని పి లీలను సంప్రదించి మీరు పాడండి అని అడుగగా ఆమె గొప్ప గాయని అయినా ఈ పాట కేవలం ఎస్ జానకి గారు మాత్రమే పాడగలరు అని ఆవిడను అడగమని నిర్మాతలు , సంగీత దర్శకుడు ఎస్ ఎం సుబ్బయ్య నాయుడు గారిని పంపారు. కారై కురిచి అరుణాచలం గారి నాద స్వరానికి ధీటుగా ఆమె పాడటానికి ఒప్పుకుని అందివచ్చిన ఈ అవకాశం ని ఆమె చిరస్మరణీయం చేసారు. తెలుగు డబ్బింగ్ కూడా అంతే హిట్ అయింది. మొన్నీ మధ్య మా ఇంటి వద్ద అయిదు వందలు ఇచ్చి మా నాన్న మా ఇంటి వద్ద నాద స్వర కళాకారుల చేత వాయింపజేశారు రామ నవమి ఉత్సవాల రోజుల్లో .

కొంజుమ్ సలంగై సావిత్రి గారి వందవ సినిమా 1962లో వచ్చింది. జెమినీ, కమల లక్ష్మణ్ గారు కూడా ఉన్నారు. టెక్నీ కలర్ లో వచ్చిన మొదటి తమిళ్ సినిమా ఇది. ఈ పాటను అప్పటిలో ముంబయి లో రికార్డు చేసారు.

★★★

' పద్మ భూషణ్ పురస్కారాన్ని తిరస్కరించి అప్పట్లో సంచలనంగా నిలిచారు గానకోకిల ఎస్. జానకి. 2013లో కేంద్ర ప్రభుత్వం ఆమెకు పద్మ భూషణ్ ప్రకటించే సమయానికి జానకమ్మ వయసు దాదాపు 74 ఏళ్లు. అప్పటికే ఆమె 55 ఏళ్లకు పైగా సంగీత రంగానికి అపారమైన సేవలు అందించారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం సహా అనేక భాషల్లో వేలాది పాటలు పాడి కోట్లాది మంది అభిమానులను సంపాదించిన తనను ప్రభుత్వం చాలా ఆలస్యంగా గుర్తించిందని జానకమ్మ భావించారు. అందుకే పద్మ భూషణ్ పురస్కారాన్ని స్వీకరించేందుకు నిరాకరించారు.

జాతీయ పురస్కారాల ఎంపికలో దక్షిణ భారతదేశానికి చెందిన కళాకారులకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆమె బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కెరీర్ చివరి దశలో అవార్డులు ప్రకటించడం కేవలం నామమాత్రపు గౌరవంగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు.



# వార్తల్లో వ్యక్తి

"నాకు ప్రభుత్వంపై కోపం లేదు. కానీ 55 ఏళ్లుగా సంగీత రంగంలో ఉన్న నన్ను ఇన్నేళ్ల తర్వాత గుర్తించడం బాధగా అనిపించింది. వివిధ భాషల్లో ఉన్న కోట్లాది మంది అభిమానుల ప్రేమే నాకు అతిపెద్ద అవార్డు" అని జానకమ్మ అప్పట్లో వెల్లడించారు.

★★★

గానకోకిల... దానకోకిల ఎస్. జానకి అమ్మ. ఈపైన ఉన్న పగలే వెన్నెల పాట పాడి 62 సంవత్సరాలు అయింది. ఆ శ్వాస/గొంతు ఆగిపోయింది. కానీ మనను అలరించే ఆ స్వరం కాదు.

కొంతమంది వెళ్లిపోతే ఒక కుటుంబం ఏడుస్తుంది. కొంతమంది వెళ్లిపోతే ఒక రాష్ట్రం బాధపడుతుంది. కానీ కొందరు మాత్రమే ఉంటారు... వాళ్లు వెళ్లిపోయిన తర్వాత ఒక తరం మొత్తం నిశ్శబ్దంగా అయిపోతుంది. ఎస్. జానకి అలాంటి పేరు. నేటి కొత్త తరానికి అంత తెలియకపోవచ్చు, మనం పరిచయం చేయాలి, మన బాధ్యత. గీతాంజలిలో "ఓం నమః నయన, భైరవద్వీపంలో " నరుడా నరుడా" జగదేకవీరుడు అతిలోకసుందరిలో యమహా, అలాగే సిరిమల్లె పువ్వా", "సువ్వి సువ్వి", , మంచు కురిసే వేళలో",."చిన్నారి పొన్నారి కిట్టయ్య", "నెమలికి నేర్పిన నడకలివి" మనసు పలికే మౌన గీతం" "ఝుమ్మంది నాదం" ను చెప్తే గుర్తుకు వస్తుందేమో! ఆవిడ అనేక భక్తి పాటలకే మిగతా వాటికి సంగీత దర్శకత్వం వహించడమే కాకుండా తెలుగులో రెవల్యూషనరీ మహిళా చిత్రమైన మౌనపోరాటంకు కూడా సంగీత దర్శకత్వం వహించారు. తెలుగులో భానుమతి గారు శ్రీలేఖ గారి తర్వాత ఆవిడ కూడా మహిళా సంగీత దర్శకులకు వస్తారు. ఎవరి ముందు తలవంచని ఆవిడ ఆత్మగౌరవంకు హేట్సాఫ్.

ఆమె మరణించారనే వార్త విన్న క్షణం నుంచి నా మనసులో ఒకే ప్రశ్న తిరుగుతోంది. ఇంతటి మహా గాయనికి మనం నిజంగా తగిన గౌరవం ఇచ్చామా? తెలుగువాళ్లు కచ్చితంగా ఇవ్వలేదు అని బాధ కలుగుతుంది. ఇదే విషయాన్ని గత దశాబ్దం పైగా మూడు నాలుగు సార్లు నా ఫేస్బుక్లో స్పష్టంగా ఉదహరించాను. ఆవిడ గొప్పతనాన్ని చెప్పటానికి ప్రయత్నించాను. జనం పట్టించుకున్న వాళ్లు తక్కువ. కనీసం జానకమ్మ చనిపోయిన తర్వాతనన్నా వాళ్ళు నివాళులు గట్టిగా అర్పిస్తారా లేదా, ఆ దిక్కుమాలిన రోజూ వచ్చే రాజకీయ అరెస్టులు / ఖండనలు లేదా ఏదో చెత్త మీద ట్రోలింగ్స్ చూస్తారా అనేది వాళ్ళకి వదిలిపెడదాం. ఈ మాటలు బాధతోనే రాశాను.

★★★

జానకమ్మ గురించి మాట్లాడేటప్పుడు మనం ఎక్కువగా చెప్పేది ఒకే విషయం... 48 వేలకుపైగా పాటలు. ఆ సంఖ్య exactly ఎంత అధికారికంగా లేకపోయినా, ఆమె జీవితకాలంలో సంగీత ప్రపంచం మొత్తం అంగీకరిస్తుంది. కానీ నిజం చెప్పాలంటే... జానకి అమ్మ గొప్పతనం ఆ సంఖ్యలో లేదు. ప్రతి పాటలో తన గొంతును కాదు, తన ప్రాణాన్ని పెట్టి పాడిన విధానంలో ఉంది. ఆ లెక్కన రోజుకు ఒక పాట పాడాలన్నా వంద సంవత్సరాలు పైగా పడుతుంది.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం... ఇలా ఇరవైకి పైగా భాషల్లో పాడారు. ఆశ్చర్యం ఏమిటంటే, ప్రతి భాషవాడూ "ఆమె మా గాయని" అని చెప్పుకున్నాడు. ఒక కళాకారిణిని నాలుగు రాష్ట్రాలు తమ ఇంటి మనిషిగా భావించడం చాలా అరుదు. నాలుగు సార్లు జాతీయ ఉత్తమ గాయనిగా మూడు భాషల్లో అవార్డు అందుకున్నా, 30 పైగా ఇతర అవార్డులు వచ్చిన సరే, అదే ఆమె సాధించిన అసలైన గౌరవం.

ఏడు దశాబ్దాల పాటు సంగీత ప్రపంచంలో నిలబడటం చిన్న విషయం కాదు. తరాలు మారాయి. సంగీత దర్శకులు మారారు. రికార్డింగ్ పద్ధతులు మారాయి. కానీ జానకి అమ్మ స్థానం మారలేదు.

ఇళయరాజా సంగీతంలో ఆమె ఉన్నారు. ఎ.ఆర్. రహమాన్ తొలి దశలో ఆమె ఉన్నారు. మన ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పాడిన ఆమె యుగళగీతాలు ఈ రోజు కూడా ప్రతి ఇంట్లో వినిపిస్తూనే ఉన్నాయి.

★★★

అయితే ఇంతటి కళాకారిణి 2013లో పద్మభూషణ్‌ను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చింది?ఆమె చెప్పిన మాట ఒక్కటే "చాలా ఆలస్యంగా వచ్చింది. దక్షిణ భారత కళాకారులకు తగిన గుర్తింపు రావడం లేదు." ఆ మాటలో అహంకారం లేదు. ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు మోడీ గారి మీట్ కి వెళ్లి వచ్చిన తర్వాత దక్షిణాది కళాకారుల వద్ద ఫోన్లు లాక్కుని బాలీవుడ్ వారికి రాజపీఠం వేసిన సంఘటన చెబుతూ ఎంత అవమానం జరిగిందో స్వయంగా ట్విట్ చేశారు, మరవగలమా? రేపు మన జానకమ్మ గారికి చిన్న క్లిప్ న్యూస్ తప్ప పూర్తి వార్త కవరేజ్ చూసి అది జాతీయ మీడియానా లేదా ఉత్తర భారతీయ ఆర్య మీడియానా అనేది ఇక్కడ పోస్ట్ పెడతాను. మీరు కూడా చూడండి.

దశాబ్దాల పాటు పాటలు పాడి, కోట్లాది మంది జీవితాల్లో భాగమైన ఒక కళాకారిణి మనసులో పేరుకుపోయిన బాధ ఉంది. ఆమె తన గురించే మాట్లాడలేదు. తనలాంటి ఎన్నో దక్షిణాది కళాకారుల గురించి మాట్లాడారు. 13 సంవత్సరాల క్రితం అవార్డు తీసుకుని ఒదిగి ఉంటే పద్మవిభూషణ్ భారతరత్న కూడా వచ్చి ఉండేది. అవార్డుల కోసం పైరవీలు చేసుకుంటూ ఉండే వాళ్ళకి వాళ్ళ వీర ఫ్యాన్స్ కి ఈవెన్ అర్థం చేసుకోవడానికి కొన్ని జీవితాలు కావాలి. పదవులు/గౌరవాలు వద్దనుకుని ఆత్మగౌరవంతో తిరస్కరించిన వాళ్ళకి ఈ సమాజంలో విచిత్రంగా గౌరవం లేదు. పద్మభూషన్లో విభ్షన్లో తిరస్కరించిన ఏకైక గాయని అని రేపు ఎన్ని పత్రికల్లో వస్తుందో చూద్దాం!

ఆ నిర్ణయం ఈరోజు కూడా చర్చలో ఉంటుంది. నిజం చెప్పాలంటే, ఎస్. జానకి వంటి కళాకారిణి గురించి భారతరత్న స్థాయిలో చర్చ జరగడం ఆశ్చర్యం కాదు. అది ఆమెపై ఉన్న అభిమానమే కాదు, భారతీయ సినీ సంగీతానికి ఆమె చేసిన అసాధారణ సేవను గుర్తించిన వారి అభిప్రాయం.

★★★

2017లో మైసూరులో "అమ్మ పూవినుమ్" అనే మలయాళ లాలిపాటతో ఆవిడ గాత్ర ప్రపంచానికి వీడ్కోలు చెప్పారు. ఆ పాట పేరే చెప్తోంది కదా — అమ్మ పువ్వు లాంటిది. ఆవిడ స్వరం అంత సున్నితంగా, అంత మధురంగా, శాశ్వతంగా మనతో ఉండిపోయింది.
ఒక్క విషయం ఆలోచించండి — ఆవిడ ఏ ఒక్క భాష అభిమానులకూ అన్యాయం చేయలేదు. తెలుగు వాళ్ళకు తెలుగులో మనసు పెట్టి పాడారు, తమిళులకు తమిళంలో ప్రాణం పోశారు, కన్నడిగులకు కన్నడంలో ఆత్మ ఇచ్చారు, మలయాళీలకు మలయాళంలో గుండె ఇచ్చారు. ఒక్కో భాషలో ఒక్కో జానకి ఉన్నారు — కానీ ఆ నాలుగూ ఒకే ప్రేమ.

ఎస్. జానకి ఇక లేరని చెప్పడం చాలా సులభం. కానీ అది నిజం కాదు. ఈరోజు ఒక అమ్మ తన బిడ్డకు లాలిపాట పాడినా అక్కడ జానకి అమ్మ ఉంటుంది. ఒక ప్రేమికుడు పాత పాట విని కన్నీరు పెట్టుకున్నా అక్కడ జానకి అమ్మ ఉంటుంది.ఒక వృద్ధుడు రేడియోలో ఆమె పాట విని గతాన్ని గుర్తు చేసుకున్నా అక్కడ జానకి అమ్మ ఉంటుంది. కొన్ని గొంతులు చనిపోవు. అవి తరాలను దాటుకుంటూ జీవిస్తాయి.

అందుకే ఎస్. జానకి ఒక గాయని కాదు. ఆమె ఒక జ్ఞాపకం. ఒక సంస్కృతి. భారతీయ సినీ సంగీతం ఎప్పటికీ తీర్చలేని ఒక ఋణం. ఆమె శరీరం నేడు మైసూరులో నిశ్చలమై ఉండొచ్చు. కానీ ఆమె స్వరం ఇంకా కోట్లాది గుండెల్లో పాడుతూనే ఉంటుంది

★★★★

## కొత్త సీరియల్

చారిత్రాత్మక సీరియల్



# గడప దీపం



అవధానుల విజయ

ఇదిలా ఉండగా...

కందుకూరిలో మల్లమ్మ ఇంట్లో నిశ్శబ్దం ముసురుకుంది. దీపం వెలిగించినా ఆ వెలుగు ఒంటరితనాన్ని తొలగించలేదు.

ఆమెకు ఆ రాత్రి ఒక కల వచ్చింది.

ఆకాశం మధ్యలో ఒక వెలుగు.

ఆ వెలుగులో రుద్రమాదేవి రూపం ప్రత్యక్షమైంది.

ఆమె చేతిలో కత్తి కాదు, ఒక దీపం ఉంది.

# చారిత్రాత్మిక సీరియల్

"నీ అన్నయ్యను నేను కాపాడుతాను" అన్న స్వరం వినిపించింది.

మల్లమ్మ కళ్లల్లో కన్నీళ్లు తిరిగాయి.

కలగానే అయినా రాణి తనకు దగ్గరగా వచ్చిందనే నమ్మకం ఆమె గుండెలో కొత్త ఆశ వెలిగించింది.

★★★★★★★

ఆ శిబిరంలో మరుసటి రోజు బాణసంచాల శబ్దం మిన్నంటింది. సైనికులు సన్నద్ధమవుతున్నారు. దూరంలో శత్రు సైన్యపు జెండాలు కనిపించాయి.

రాజన్న తన విల్లు పట్టుకున్నాడు.

అతని కళ్లలో ఇప్పుడు కేవలం ఒకే దృశ్యం....రాణి రుద్రమాదేవి చూపు.

ఆ చూపే అతనికి ఆయుధమైంది!!

★★★★★★★★

ప్రభాత సూర్యుడు ఇంకా మబ్బుల వెనక దాగి ఉండగానే శిబిరం మొత్తం రణగొణ ధ్వనులతో నిండిపోయింది....

శంఖనాదం, డప్పుల శబ్దం, గుర్రాల కాళ్ల మోత ... అన్నీ కలిపి ఒక సింహగర్జన.

"శత్రువు దగ్గర పడుతున్నాడు!" అని ఒక వీరుడు అరవగానే, సైన్యం అంతా కదిలింది.

రాజన్న చేతిలోని విల్లు వణికింది.

తన గుండెలో రక్తం ఉడుకుతున్నా, కాళ్లు ఒక్క క్షణం కదల్లేదు.

కానీ రుద్రమాదేవి గుర్రం మీద ముందుకు సాగుతున్న దృశ్యం అతనిలో ఒక కొత్త ధైర్యం నింపింది.

"ఇది మన నేల కోసం!" అని గుండెలో పలికాడు.

బాణం చాచి శత్రువుల వైపు విడిచాడు.

గాలి చీల్చిన బాణం మొదటిసారి రక్తాన్ని తాకింది.

రాజన్న కళ్లలో ఆ దృశ్యం ఎరుపెక్కింది.

ఒక మనిషి పడిపోవడం చూడగానే, అతని గుండె కొట్టుకోవడం ఆగినట్లనిపించింది. ఈకానీ వెంటనే వెనుకనుంచి వచ్చిన అరుపు....

"రాజ్యం కోసం చావు, వెనకడుగు వద్దు!"

ఆ స్వరం రుద్రమాదేవిదే.

ఆ శబ్దం రాజన్న ఖంగుమన్న వెంటనే, అతను మళ్లీ బాణం విడిచాడు.... ఇక భయం మసకబారింది. అతని లోపల రైతు కాదు, యోధుడు మేల్కొన్నాడు.

దూరంలో శత్రు సైన్యం గర్జిస్తోంది.

కత్తులు ఢీకొన్న శబ్దం ఉరుముల్లా వినిపిస్తోంది.

గుర్రాల దూసుకుపోతుంటే నేల కంపిస్తున్నట్లుంది.

రాజన్న మొదటిసారి ఒక శత్రువుతో ముఖాముఖి అయ్యాడు. ఆ మనిషి కత్తి ఎగరేసి అతని వైపు దూసుకొచ్చాడు. రాజన్నకు క్షణం భయమేసింది.

కానీ విల్లు వదిలి, బాణం నేరుగా ఆ కత్తి చేతిని తాకింది. శత్రువు కత్తి వదిలి నేలపై పడిపోయాడు.

రాజన్న ఊపిరి బిగబట్టుకున్నాడు.

"నేను చంపాను..." అని మనసులో కలవరపడ్డాడు.

కానీ వెంటనే తన పక్కనే ఉన్న యోధుడు పడిపోవడం చూశాడు. "ఇది చంపక తప్పని స్థలం" అని గుండెలో అర్థమైంది.

## చారిత్రాత్మిక సీరియల్

ఇదిలా ఉండగా...

కందుకూరి ఊరికి శత్రు సైన్యంలో కొందరు దొంగచాటుగా చేరుకున్నారు.

మల్లమ్మ గడప వద్ద పిల్లలతో కూర్చుంది. దూరంలో పొగ లేచినట్లు కనిపించింది. ఊరి పెద్దలు గుమిగూడి ఆందోళనగా మాట్లాడుతున్నారు.

“శత్రువు ఊరి వైపు వస్తున్నాడంట. మన ఇళ్లు, మన ఆస్తులు సురక్షితమా?” అని ఒక్కోరు గుసగుసలాడారు.

మల్లమ్మ గుండెలో వణుకు పుట్టింది.

“మామ ఎక్కడ ఉన్నాడు? అతనికి ఏమైనా జరిగితే...” అన్న ఆలోచన ముంచేసింది.

ఆమె చేతిలోని దీపం ఒక్కసారిగా గాలికి రెపరెపలాడింది. మళ్లీ వెలిగించినా, ఆ వెలుగు వణుకుతున్న చేతుల్లో స్థిరంగా నిలువలేదు. ఆ దీపం మల్లమ్మ గుండె వణుకులా కదులుతూ ఉంది.

★★★★★★★

అక్కడ రణరంగంలో...

రుద్రమదేవి స్వయంగా గుర్రంపై అధిరోహించి సైన్యాన్ని నడిపిస్తోంది. ఆమె కత్తి శత్రువుల మీద మెరుపులా పడుతోంది. ప్రతి యోధుడి కళ్లలో ఆమె ధైర్యం మంటలుగా ప్రతిఫలిస్తోంది...

రాజన్న ఆ దృశ్యం చూశాడు.

“మన రాణి ముందుండగా మనం వెనక్కి వెళ్లకూడదు” అని గుండెలో ప్రతిజ్ఞ చేశాడు.

కత్తులు ఢీకొన్న శబ్దం, బాణాల చప్పుడు, రక్తం వాసన... అన్ని కలసి ఒక గర్జనగా మారాయి.అది భయంకరమైనా, అదే సమయంలో గర్వకారణమైన గర్జన!

రాజన్న బాణాలు ఒకదాని తర్వాత ఒకటి విడుస్తున్నాడు.

ప్రతి బాణం వెనుక తన ఊరి గడప, తన భార్య కన్నీళ్లు, తన కొడుకు భవిష్యత్తు ఉన్నాయి.

★★★★★★★

మల్లమ్మ ఊరిలో గడప వద్ద నిలబడి ఆకాశాన్ని చూస్తోంది. ఆమె చెవుల్లో ఆ దూరపు గర్జన చేరింది.

శంఖం, డప్పు, అరుపులు...

“అది యుద్ధమా?”

“మామా, నువ్వు సురక్షితంగా ఉన్నావా?” అని మల్లమ్మ మనసులో ఓ బాధాకరమైన ప్రశ్న...

ఆ రాత్రి ఆమె నిద్రపోలేదు.

గడప ముందు దీపం వెలిగించి,

“రుద్రమా...నా మామను కాపాడుము” అని మౌనంగా ప్రార్థించింది.

★★★★★★★

రాజన్న గుండెలో అగ్ని ఇంకా మండుతూనే ఉంది.

కత్తులు ఢీకొన్న శబ్దం, గుర్రాల కాళ్ల మోత, యోధుల గర్జనలు... అతని లోపలున్న రైతు జీవితాన్ని మాయమైపోయేలా చేశాయి.

ఒక శత్రు సైనికుడు అతనిపై దూసుకొచ్చాడు.

కత్తి గాల్లో మెరుపులా పడింది... రాజన్న విల్లు పక్కకు జారింది.... కత్తి అతని భుజం మీద గీసుకుపోయింది.... రక్తం పొంగి కవచం తడిసింది.

అతను క్షణం తూలాడు. కళ్ల ముందు చీకటి కమ్మింది.

## చారిత్రాత్మిక సీరియల్

కానీ అదే సమయంలో రుద్రమాదేవి స్వరం చెవుల్లో మోగింది...

“వెనక్కి తగ్గకూడదు!”

రాజన్న గుండెలో ఒక జ్వాల ఎగిసింది. భుజం నుంచి రక్తం కారుతూనే ఉన్నా, తను మళ్లీ నిలబడ్డాడు. విల్లు బిగించి, బాణం వదిలాడు. శత్రువు నేలకొరిగాడు.

“నేను రైతు అయినా... ఈ నేల కోసం యోధుడిగా చావగలను” అని అన్న ప్రతిజ్ఞ అతని గుండెలో ఘోషించింది.

(ఇంకాఉంది )



# "పాన్ ఇండియా "

పెనుమాక నాగేశ్వరరావు

''రామూ రాత్రి నేనో కథ వ్రాసా్రా .నీకు వాట్స్ యాప్ లో పంపిస్తా ,చదివి ఎలా వుందో చెప్పారా.''

''నువ్వు కథ వ్రాశావా! '' ఆశ్చర్యం అణుచుకోలేకపోయాను

''అవును పోటీకి''

''పోటీకా!'' తుళ్లిపడ్డాను

ఏ....మేము పంపకూడదా''

''అబ్బే....ఎందుకు పంపకూడదు? మొదటి ప్రయత్నమే పోటీకి వ్రాసావంటే ... యు ఆర్ గ్రేట్''

''అంతలేదులే కానీ..చదవంగానే ఎలా ఉందో చెబుతావుగా''

చెబుతా కానీ...కథకి పేరేం పెట్టావ్'' కుతూహలం ఆపుకోలేక అడిగేశాను

తినబోతూ రుచి... అంటే ... ఇదే. సరే అడిగావుగా ...కథ పేరు'' పాన్ ఇండియా కథ'' చెప్పాడు వాసు

పేరు వినగానే అదిరిపడ్డాను. ''సూపర్... పేరు చాలా బాగుంది '' అన్నాను.

పేరు సరే బాగుంటుందని నాకూ తెలుసు. కథ ఎట్లా ఉందో వెంటనే చెప్పు'' అని ఫోన్ కట్ చేశాడు



# కథ

నేను వెంటనే వాట్స్ యాప్ లోకి వెళ్ళాను. కంటపడ్డ వాసు కథ చదవటం మొదలుపెట్టా....

నిద్ర లేచాను. కళ్ళు తెరిచాను. వెంటనే సెల్ తెరిచాను. నమో వెంకటేశాయ శుభోదయం,శుభ శనివారం అనే మాటలతో శ్రీ వేంకటేశ్వరుని రూపం చక్కగా కనిపించింది. ఆ రూపాన్ని కళ్ళకద్దుకున్నాను. స్క్రీన్ రోల్ చేశాను. నూట ఇరవై సంవత్సరాల తర్వాత కర్కాటక రాశి వారికి పట్టబోతున్న మహర్దశ. కోట్లకి అధిపతి కాబోతున్నారు. ఆపటం ఎవ్వరివల్లా కాదు.ఉత్సాహంగా వున్నా, అది వినే పని వాయిదా వేసుకుని మళ్ళీ స్క్రీన్ రోల్ చేశాను.

సులభంగా సీలింగ్ ఫాన్ శుభ్రం చేయటం ఎలా .నిజానికి ఆ వీడియో వెంటనే చూడాలికానీ,బద్దకం గా ఉంది ప్రస్తుతానికి డ వున్ లోడ్ చేసుకుని మళ్లీ స్క్రీన్ రోల్ చేశాను. ప్రతిరోజూ పరగదుపున ఈ కషాయం తాగారంటే గ్యాస్ రమ్మన్నా రాదు. నమ్మండి. అవునూ గ్యాసు,సుగరూ,కిడ్నీలో రాళ్ళు ,కడుపునొప్పి, వగైరాలు రావాలని ఎవరైనా కోరుకుంటారా!...రమ్మన్నా రాదు అని హెడ్డింగులు పెట్టి చంపుతుంటారు ఈ యూ ట్యూబుల వాళ్ళు ? ఇదీ అవసరమే, నాకు గ్యాస్ సమస్య ఉన్న మాట నిజమే కానీ... అనుకుంటూనే తరువాత దాని కోసం చరవాణి తెరను పైకి తోశాను.

ఈ నంబర్ల నుండి ఫోన్ వస్తే మీ ఫోన్ హ్యాక్ అయినట్లే. అందుకే ఈ పని చేయండి............

పూజా మందిరంలో పెట్టె దీపం ఎటువైపు చూస్తుండాలి. గుడికి వెళ్లినప్పుడు ప్రదక్షిణాలు ఎందుకు చేయాలి............లాంటివి కనబడినై,కానీ నేను ఆగలేదు.తెరని తోసుకుంటూ ముందుకు వెళ్ళాను.

కరెంటు కార్లు కాలిపోతున్నయ్, పేలిపోతున్నై, జాగ్రత్త............. మనం కొనేది లేదుగా ఎందుకు వీటితో

సంచలన ప్రెస్ మీట్ పెట్టిన అధికారపక్ష నాయకుడు.. బయటపడ్డ నిజాలు....... అస్సలు నచ్చని అంశం.. మళ్ళీ తెరను తోశాను

పెళ్ళాం మాట వినడం లో ఇంత సుఖం దాగుందా .........మీరూ తెలుసుకోండి ..ఆ సుఖం మనకు తెలిసిందేగా వీళ్ళు చెప్పాలా? అనుకుంటూ ముందుకు వెళ్ళాను.

ఈ లక్షణాలు కనిపిస్తే మీకు బ్రెయిన్ స్ట్రోక్ రాబోతున్నట్లే........'' ఒర్నాయనో ఇలాంటివి చదవటం కంటే చదవకపోవటమే మంచిది. అనుమానం పెనుభూతం అన్నారు''

హైకోర్టు మొట్టికాయలు............. సుప్రీం కు వెళ్ళే ఆలోచనలో నేతలు .. ఇదీ మన స్కూల్ కాదు

కొత్త తరహాలో హైటెక్ వ్యభిచారం. పట్టుబడిన యువతీ యువకులు...మరీ పొద్దున్నే ఏం చూస్తాంలే అనిపించింది

కాపురానికి రాకుండానే విడాకులకు ప్రయత్నిస్తున్న జంట, వివరాలు వింటే షాకవుతారు..చాలా సార్లు విన్నాం, షాకయ్యేది ఏముంది! అయినా కొత్త కారణం ఎంటో తెలుసుకోవాలనిపించింది. సిబిల్ రిపోర్ట్ లో తేడాలున్నాయని అమ్మాయి, పాత లవర్తో ఇంకా ఆమెకు స్నేహం కొనసాగుతున్నదని అబ్బాయి పరస్పరారోపణలు చేసుకుని విడాకులు కావాలని కోరుకుంటున్నట్లు ఆ వీడియో సారాంశం. ఈ రోజుల్లో విడాకులకి ఇన్ని కొత్త కారణాలు ఉంటున్నయ్యనే విషయం తెలుసుకున్నందుకు సంతోషించి మళ్ళీ తెర ముందుకు నెట్టాను.

ఈ ఆకు రసం రోజుకు మూడుసార్లు తాగితే నూట ఇరవై సంవత్సరాలు బతకటం ఖాయం... అన్నేళ్లు బ్రతకటం ఎందుకు,ఎలా ..అయినా తెలుసుకుందాం అది ఏ ఆకు

రసమో, బతికినన్నాళ్లు ఆ రసం తాగితే చాలనేటట్లయితే, అన్నం,ఇడ్లీ,దోసా స్వీటు,హాటు వగైరాలు అక్కర్లేదుగా,ఆ డబ్బులన్నీ ఎలాగో స్థలాలు కొనుక్కునో,బంగారం బిస్కెట్లు కొనుక్కునో పెట్టుబడిగా మార్చుకుంటే నేనే నంబర్ వన్ శ్రీమంతుడ్ని కావచ్చుగా ‘ అనుకుంటూ ఆ వివరాల్లోపలికి వెళ్లాను. తీరా చూస్తే ఆ ఆకు రసం తో పాటు మామూలు తిండి మామూలుగా తినాలట. ఇదెక్కడి విపరీతం.డబ్బులు దండుగ కదూ. అయినా ఆ ఆకు పేరు మేకలు తినని ఆకు అని చెప్పారు. అది ఎక్కడ దొరుకుతుందో ,ఎలా గుర్తుపట్టాలో చెప్పలేదు. .అనవసరంగా టైము వేస్ట్ చేసుకున్నాను అనుకుంటూ తెరని మరోసారి పైకి తోశాను.

మీ ఇంట్లో చీపుర్ని ఇలా పెడుతున్నారా? అయితే ఇంతే సంగతులు... ఇలాంటి విషయాలన్నీ మా ఆవిడకు అప్పచెబ్తుతుంటాను. కాబట్టి ఆ జోలికి వెళ్లలేదు నేను.

ఎండను పోగుచేసి సూర్యుడ్ని తయారు చేయాలని చూస్తున్నాం, వెన్నెలని ప్రోగుచేసి చంద్రుడ్ని తయారుచేయాలని చూస్తున్నాం, పొగను ప్రోగుచేసి నిప్పునీ తయారుచేయాలని చూస్తున్నాం, సూక్తుల్ని ప్రోగుచేసి ఆత్మను తయారుచేయాలని చూస్తున్నాం, మనం సంపద కావాలని మాత్రమే భగవంతునికి దరఖాస్తు చేసుకుంటున్నాం కానీ ఆ సంపదను అనుభవించాలనే దరఖాస్తుని పెట్టుకోవటం విస్మరిస్తున్నాం. ప్రవచనం లో ఓ నాలుగు మంచి మాటలు వినబడినై.

లేచి దుప్పటి మడతపెట్టాను. మంచం ఎత్తి పెట్టాను. సెల్ చర్జింగ్ కు పెట్టబోతుందంగా బాస్ నుంచి ఫోన్. అర గంటలో మూడు బొమ్మల సెంటర్ లో నిలబడితే తాను కార్లో వచ్చి పిక్ అప్ చేసుకుంటాడ ట . ఇద్దరం కలసి మాచర్ల వెళ్లాలట. ఆయనగారి ఫోన్ సంభాషణ లోని సారాంశం అది.

అంతే. అప్పటివరకూ చూసిన,చదివిన మెసేజులన్నీ ఎటుపోయినయ్యో తెలీదు. పరుగుపరుగున తయారయ్యి మూడు బొమ్మల సెంటర్లో నాలుగో బొమ్మలా నిలుచున్నాను బాస్ కోసం ఎదురుచూస్తూ.

''వాసు ...నీ కథ నాకు నచ్చింది.'' అని వాడికి మెసేజ్ మాత్రం పంపాను

★★★★★

మినీ నవల

# ఇది నా ప్రేమ కథ



**ఆశా పద్మిని**

ఈ ఇంద్రజాలం చేసింది ఎవరు?..

అనే నా ప్రశ్నకు జవాబు ఎప్పుడు దొరుకుతుంది?, నా ఎదురు చూపులకు ముగింపు ఎప్పుడు? అని ఆలోచించే నా ఆలోచనలకు పునాది ఎవ్వరో?

ఈ కవిత ప్రేమ చూపులు నింపుకున్న కన్నులు గురించి ఎంత బాగా రాసారో.. అనుకుంటూ పక్క పేజి తిప్పింది రీట. అక్కడ..,

"నీ రూపం"

నిన్ను చూసిన క్షణమే నా హృదయం ఒక కుంచులా మారి చిత్రీకరించింది నీ సౌందర్యమైన రూపం.. ఆ రూపం అపురూపంగా నిలిచింది నా మనసున నీ గుర్తుగా.

నిన్ను వెతికేందుకు ఆ గుర్తులు అయ్యాయి ఆధారం. నిన్ను చేరేదాకా ఆ గుర్తులు నడిపాయి నన్ను ఓ రథమై. ఆ గుర్తులు నేను నిన్ను చేరేదాకా వెలిగాయి నా హృదయములో ఓ దీపమై.

అబ్బా ఎంత బాగున్నాయో ఈ ప్రేమ కవితలు అనుకుంటూ పక్క పేజి తిప్పింది.. ఇంతలో రీట భుజంపైన ఒక చెయ్యి పడింది. వెంటనే రీట ఉలిక్కిపడి లేచింది. హే నేనే భయ పడకు అని చెప్పాడు అజయ్. ఏంటి అజయ్ ఇంతలా ఎవరైనా భయపెడతారా అని మూతి తిప్పి పక్కకు తిరిగింది రీట. అజయ్ రీట ముందుకు వచ్చి చెవులు పట్టుకుని sorry రీట అని చెప్పాడు. సరే వదిలేయి ఇలా రా కూర్చో ఈ డైరిలో రాసి ఉన్న కవితలు ఎంత బాగున్నాయో తెలుసా చదువుతా విను అంది రీట.

అజయ్ సరే అని విని.. ఈ డైరి ఎవరిది? అని అడిగాడు. నాకు అదే తెలియడంలేదు అంది రీట. డైరిలో ఎవరి పేరు లేదా? అని అడిగాడు అజయ్. డైరి మొదటి పేజీలో "ఇది నా ప్రేమ కథ" అని రాసుంది.. ఇంక తరువాత నుంచి ఇదిగో ఈ చిన్న చిన్న కవితలు మాత్రమే ఉన్నాయి అని చెప్పింది రీట. సరే ఇంక ఆ డైరిను పక్కన పెట్టేసి పడుకుందాం పద ఇప్పటికే బాగా ఆలస్యం అయింది అని అన్నాడు అజయ్. సరే అని రీట అజయ్ తో గదిలోకి వెళ్ళి డైరిను తన మంచం పక్కన టేబుల్ పైన పెట్టి పడుకుంది.

శశాంక్ చూసేవా మన డైరి దొరికింది.. అవునా శిశిర. మళ్ళి మన డైరి మనకు దొరకడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక్కసారి చదివి వినిపించు నీ కవితలు.. సరే చదువుతా ఆగు.. ఆ మాటలకు

నిద్రభంగం అయింది రీటాకు. కాని నిద్రలోంచి లేవకుండా నిద్రపోతున్నట్టు పడుకుని వినిపిస్తున్న మాటలు వినసాగింది రీట.

శిశిర,శశాంక్ కి డైరిలో రాసివున్న మొదట కవిత చదివి వినిపించింది.. అది విన్న శశాంక్ ' ఇది మనం మొదటిసారి ఒకరిని ఒకరం చూసుకున్నప్పుడు మన మదిలో మెదిలిన భావం కదు. ఆ భావం పేరు ఏమిటో కూడ అప్పుడు మనకు తెలిదు కదా అన్నాడు.. శిశిర అవును అంది సిగ్గు పడుతూ.

శశాంక్ రెండో కవిత చదువు అన్నాడు. సరే అని శిశిర పేజి తిప్పుతుండగా కాలింగ్ బెల్ మ్రోగింది. కాలింగ్ బెల్ మ్రోగడంతో అక్కడ వినిపిస్తున్న మాటలు ఒక్కసారిగా ఆగిపోయాయి. రీట బయటకు వచ్చి ఈ సమయంలో ఎవరు వచ్చారు? అనుకుంటూ తలుపులు తెరిచింది.. ఎదురుగ అజయ్ స్నేహితులను చూసి ఆశ్చర్యపోయి ..! మీరు ఏంటి ఇక్కడ..? అది ఇంత రాత్రి? అని అడిగింది. లోపలకు రానివ్వకుండా గుమ్మంలోనే సమాధానం చెప్పాలా? అని నవ్వుతూ అడిగారు అజయ్ స్నేహితులు. అది ఏమీ లేదు లోపలకు రండి అని పిలిచింది రీట. అజయ్ ఎక్కడ? అని అడిగారు తన స్నేహితులు. రీట గదిలో పడుకుని ఉన్నారు అని చెప్పింది. స్నేహితులు అందరూ అజయ్ వద్దకు వెళ్లి తనను నిద్ర లేపి సర్ప్రైస్ చేసారు. రీట అందరికి కాఫీ తయారు చేసి తీసుకు వచ్చింది.

స్నేహితులు అందరు అజయ్ ను వాళ్ళతో పాటు గోవా ట్రిప్ కు రమ్మని బలవంతం పెట్టారు. అజయ్ నేను రీటాను వదిలి రాను అని చెప్పాడు. అయితే రీట నువ్వు కూడా మాతోరా అని పిలిచారు స్నేహితులు. రీట మీ అందరి స్నేహితులు మధ్య నేను ఎందుకు? వద్దు నేను రాను అని చెప్పింది. అజయ్ తన స్నేహితులకి తను కూడా రాను అని చెప్పాడు. రీట అజయ్ కి పరవాలేదు ఒక వారమేగా వెళ్ళి రా నీకు రిలాక్స్ గా ఉంటుంది అని చెప్పి గోవా వెళ్ళడానికి ఒప్పించింది. అజయ్ సరే అని స్నేహితులతో ట్రిప్ కి వెళ్ళడానికి ఒప్పుకున్నాడు.

అజయ్ గోవాకు బయలుదేరిన తరువాత తన పని ముగించుకుని డైరి చదువుదాం అనుకుని తన గదిలోపలకు వెళ్ళి తన టేబుల్ పైన చూసింది.. అక్కడ డైరీ లేకపోవడంతో నేను నిన్న రాత్రి ఇక్కడే పెట్టాను ఎక్కడకు వెళ్లింది? అని అనుకుంటూ గది బయట లాన్ లోకి వచ్చింది..అక్కడ టేబుల్ పైన డైరిని చూసి..'ఈ బంగళాలో ఏదో జరుగుతోంది. నేను చూసేవి, వినేవి నా భ్రమ కాదు ' అని అనుకుని టేబుల్ పైన ఉన్న డైరిని పట్టుకుని హాల్ లోకి వచ్చి రంగయ్యను పిలిచింది రీట. రంగయ్య ఏటి అమ్మ ? అని హాల్ లోకి వచ్చి అడిగాడు. రంగయ్య 'ఈ

బంగళాను ఎవరు కటించారు? నీకు తెలుసా?' అని అడిగింది రీట. తెలుసు అమ్మ మా పక్క ఊరు జమీందారుగారి అబ్బాయి శశాంక్ బాబు కటించారు అని చెప్పాడు రంగయ్య. శశాంక్ పేరు వినగానే ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచింది రీట కూర్చున్న చోటులోంచి. రీట లేచి నించోగానే అమ్మ అని చెప్పాడు రంగయ్య. శశాంక్ ప్రేమించిన అమ్మాయి పేరు తెలుసా? అని అడిగింది రీట.

ఆ అమ్మాయి పేరు నాలుక మెద ఆడుతుంది కాని బయటకు రాట్లేదు అమ్మ.. పేరు చివర " ర" అని వస్తది అమ్మ అని చెప్పాడు రంగయ్య. అమ్మాయి పేరు "శిశిర" న ? అడిగింది రీట. అవును అమ్మ "గా" పేరే అని అన్నాడు రంగయ్య. నేను రాత్రి చూసే దృశ్యం మరియు వినే మాటలు నా భ్రమ కాదు అని నిర్ధారించుకున్ది రీట. ఇప్పుడు ఎందుకు అమ్మ ఈ మాటలు అడుగుతున్నారు అని అడిగాడు రంగయ్య. రీట ఏమీ లేదు ఊరికినే తెలుసుకోవాలి అనిపించి అడుగుతున్న అని చెప్పి.. నీకు ఇంక ఏమైనా తెలుసా వాళ్ళ గురించి? అని అడిగింది రంగయ్యని.

శశాంక్ బాబు శిశిర అమ్మగారు ఇద్దరు పెమించుకున్నారు. శిశిర అమ్మకి డబ్బులు లేకపోయినా, జమీందారుగారు కొడుకు మీద పేమతో శిశిర అమ్మతో పెళ్ళి చెయ్యడానికి ఒప్పుకున్నారు కాని..

పెళ్ళి రోజునాడే శశాంక్ బాబు, శిశిర అమ్మ ఇద్దరు విషం తాగి చనిపోయారు అని చెప్పాడు రంగయ్య. "ఏంటీ పెద్దలు ఒప్పుకుని పెళ్ళి చేస్తుంటే చనిపోయారా ఎందుకు?" అని అడిగింది రీట. "గా" సంగతే ఎవరికి తెలీదు అమ్మ అని చెప్పి తన గదిలోకి వెళ్ళిపోయాడు రంగయ్య.

(ఇంకా ఉంది )



# “ తిన మరిగిన కోడి ..ఇల్లెక్కి కూసిందట “

కడుపు నిండిన వాళ్ళు చెప్పే ప్రవచనాలు కడుపు కాలిన వాళ్ళకు కూడు పెట్టవు .కూడు పెట్టక పోయినా ఫరవాలేదు , నోటికాడ కూడు  లాగకుండా ఉంటె అదే పదివేలు .

ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ప్రవచనకర్తగా పేరొందిన ఓ ఉద్దండ పండితుడు పేద పిల్లలకు పెట్టె మధ్యాహ్న భోజనం గురించి అవాకులు చెవాకులు మాట్లాడటం ఆయన అజ్ఞానాన్ని బయట పెడుతుంది తప్ప ఇంకొకటి కాదు .

“పేద పిల్లలకు భోజనం పెట్టి , పుస్తకాలు ఉచితంగా ఇచ్చి , బట్టలిచ్చి ...ఇన్ని చేస్తే వాడు చదువుతాడా ? శోభనం పెళ్లి కొడుకులా మంచమెక్కి కూర్చుంటాడు ..” అంటూ వ్యాఖ్యానించటం చాల అమానసీయం ,అమానుషం

పేద పిల్లలకు హోటల్లో లాగానో లేక పెద్దవాళ్ళ ఇళ్ళలో లాగానో రెండుమూడు కూరలు ,పప్పు, సంబారు , గడ్డ పెరుగుతో భోజనం అందించటం లేదు ప్రభుత్వం . ఇంటి దగ్గర గంజి కుడా దొరకక ఆకలి కడుపులతో వచ్చే పసిపిల్లలకు చదువు వంట బట్టటానికి , ఆహారాన్ని అందిస్తున్నాయి ప్రభుత్వాలు .మన దేశం లో  ఎన్నో పేద కుటుంబాలు పిల్లలకు ఒక ఉత ఆహారాన్ని కుడా అందించలేక పోతున్నాయి.అటువంటి కుటుంబాల పిల్లలలను బడికి పంపే బదులు , పనికి పంపితే  కాస్త కడుపులన్నా నిండుతాయని , పసి బిడ్డలను పనులకు పంపుతున్నారు అటువంటి వారికోసమే మధ్యాన్న భోజన పధకాన్ని ప్రవేశ పెట్టారు .ఈ మాత్రం జ్ఞానం కూడా లేని అయ్యవారి పాండిత్యం ఏమి పండిత్యమో మరి . విద్యార్థుల హాజరు శాతం పెంచి, డ్రాపౌట్స్ తగ్గించడం, విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి కలిగించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, విద్యార్థులలో

# కబుర్లు... ఉత్తినే

సామాజిక సమానత్వాన్ని కల్పించడంలాంటివి పథకం ముఖ్య ఉద్దేశ్యాలు కుడా ఈ పండుతులకు అర్థం కాక పోవటం శోచనీయం .చదువును గౌరవించే వాళ్ళెవరు ఇటువంటి వాఖ్యలు చెయ్యరు. పూర్వం , చదువుకునే పేద బ్రాహ్మణ పిల్లలు చాలామంది వారాలు చేసుకునే వాళ్ళు .అంటే పేద బ్రాహ్మణ పిల్లలకు అనేక మంది డబ్బున్న కుటుంబాల వాళ్ళు భోజనం ఉచితంగా అందించే వాళ్ళు .ఒకరకంగా ఇదే మధ్యాహ్న భోజన పథకానికి మూలం.

మన దేశంలో మధ్యాహన్న భోజన పథకం స్వాతంత్ర్యానికి ముందే ప్రారంభించబడింది . 1920లో, మద్రాసు ప్రెసిడెన్సీ మొదటి ముఖ్యమంత్రి అయిన ఎ. సుబ్బరాయలు రెడ్డియార్ , థౌజండ్ లైట్స్ ప్రాంతంలోని ఒక కార్పొరేషన్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ సమయంలో జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న పి. త్యాగరాయ చెట్టి ప్రతిపాదించిన ఆలోచన ఆధారంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. మధ్యాహ్న భోజన పథకం 1930 నుండి ఫ్రెంచ్ పరిపాలనలో పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలో అమలు చేయబడింది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో, మధ్యాహ్న భోజన పథకం మొట్టమొదట తమిళనాడులో ప్రారంభించబడింది , దీనికి 1960ల ప్రారంభంలో మాజీ ముఖ్యమంత్రి కె. కామరాజ్ దీనిని మొదట చెన్నైలో ప్రవేశపెట్టి, తరువాత తమిళనాడులోని అన్ని జిల్లాలకు విస్తరించారు. 1982 జూలై 1 నుండి, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.జి. రామచంద్రన్ , సుమారు 68 లక్షల మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని 'పోషకమైన మధ్యాహ్న భోజన పథకం'గా ఉన్నతీకరించారు . 1984లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన రెండవ రాష్ట్రం గుజరాత్. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 9వ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. భారత ప్రభుత్వం 1995 ఆగస్టు 15న ప్రాథమిక విద్యకు పోషకాహారం అనే జాతీయ కార్యక్రమాన్ని (NP-NSPE) ప్రారంభించింది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని (పిఎం పోషణ్) “డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం”గా అమలు చేస్తున్నారు.

ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా అమలు చేస్తున్నాది. అక్షయపాత్ర ఇస్కాన్ యొక్క అనుబంధ సంస్థ. దీనికి దేశవ్యాప్తంగా వంటశాలలు ఉన్నాయి. సుశిక్షితులైన స్వయంసేవకులు ఉన్నారు.ఈటీవల ఈ పథకం పేరు PM-POSHAN అని పేరుమార్చేరు.అక్షయపాత్ర దేశవ్యాప్తంగా కొన్ని లక్షల పాఠశాలలకు శుచిగా,శుభ్రంగా అంకిత భావంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాది. అందిన నిధులలో 90% పైగా భోజనాలకు ఖర్చు చేస్తున్నారు. నిర్వహణ ఖర్చులు 10%కన్నా తక్కువ . వీరికి కులమత బేధాలు లేవు. అక్షయపాత్ర ఫౌండేషన్ గొప్ప మైలురాయిని చేరుకుంది. పాతికేళ్ల ప్రస్తానంలో దేశవ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులకు 500 కోట్ల భోజనాలు అందించి చరిత్రలో నిలిచిపోయే ఘనత సాధించింది. మానవాళికి సేవ చేయడం, ఆపన్నులను ఆదుకోవడం ద్వారానే మెరుగైన ప్రపంచాన్ని నిర్మించగలమనే సందేశాన్ని అక్షయపాత్ర సంస్థ అందిస్తోంది.


ఈయనగారు ఇంకో అడుగు ముందుకు వేసి” భోజనం లో కోడిగుడ్డు ఏమిటండి ..గాడిద గుడ్డు , అసలు ఎవరికీ చదువులు రావట్లేదు ..భోజనాలే వస్తున్నాయి “ అంటూ తన పాండిత్యాన్ని ప్రదర్శించారు .కేవలం పేద పిల్లలకు నాణ్యమైన ఆహారమే కాదు ఆరోగ్యానికి, ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యం. ఇది మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజాలు, పిండి పదార్థాలు, కొవ్వులు, పీచు పదార్థాలతో కూడిన

సమతుల్య ఆహారం. ఇది వ్యాధులను నివారించి, శక్తిని అందిస్తూ, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. అటువంటి ఆహారం లో కోడిగుడ్డు ముఖ్యమైన పాత్ర వహిస్తుంది .అందుకనే ప్రభుత్వాలు , కోడి గుడ్డు , రాగి జావా ,వేరుఎనగా చిక్కి వంటివి మధ్యాన్న భోజనంలో అందిస్తున్నాయి  గత ప్రభుత్వ హాయం లో  విద్యార్థుల్లో రకహీనతను తగ్గించేందుకు రాగి జావ, కోడిగుడ్డు, చిక్కీ వంటి పోషకాహారం అందించి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధమిక లక్ష్యంగా ఉందని కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కితాబిచ్చింది. దేశంలో ఇదో అద్భుతమైన కార్యక్రమంగా ప్రకటించింది. ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో రాగి జావ, ఉడికించిన గుడ్లు పంపిణీ, ఎముకల బలాన్ని పెంచేందుకు చిక్కీ (వేరుశనగ బార్ ) పంపిణీ చేస్తూ విద్యార్థులందరికీ శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రాథమిక లక్ష్యంగా గోరుముద్ద కొనసాగుతోందని కేంద్ర అధికారులు అభినందించారు. కౌమార దశ విద్యార్థుల్లో రక్తహీనత నివారణ కోసం చేస్తున్న విశేష సేవలకు జాతీయస్థాయి ప్రథమ బహుమతినికుడా అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అందజేసింది.

చాల మంది దాతలు గుళ్ళల్లో ప్రసాదాలను పంచుతూ ఉంటారు .ఆ రోజు ప్రసాదాన్ని ఎవరు పంచారు గుడి లోపల  వారి వివరాలు ప్రదర్శిస్తారు. అసలు గుడిలో ప్రసాదం ఎందుకు పంచుతారో ఈ పండితులవారు సెలవివ్వాలి . అది తెలిస్తే ఈయన గారు అల్లా వ్యాఖ్యానించారు . పూర్వం రాజుల పాలనలో గుళ్ళు గోపురాలు ఉండేవి . గుళ్ళల్లో పేదవాళ్ళ కడుపు నింపటానికి ఏర్పాటు చేసిందే దేవుని ప్రసాధం .కాని రోజులు మారి పోయాయి , ప్రసాదాన్ని కుడా అమ్ముకునే పరిస్థుతుల్లో ఉన్నాము . గుడి లో ప్రసాదం పంచక పోయిన ఫరవాలేదు , బడిలో మాత్రం పేద పిల్లలకు భోజనం పెట్టాలి . ప్రసాదం కన్నా విలువైనది, పవిత్రమైనది బడిలో మధ్యాన్న భోజనం . విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఈ పథకంలో దాతలు, పారిశ్రామిక వేత్తలు పాలు పంచుకునేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. దాతల సహాయానికి గుర్తింపుగా బడులలో ఒక డిస్ ప్లే బోర్డ్‌లో వారి వివరాలు నమోదు చేస్తే గౌరవప్రదంగా ఉండడమే కాకుండా ప్రోత్సాహకరంగా కూడా ఉంటుంది. దీనిని అమలు చేసేటట్టు  ప్రభుత్వాలు కుడా పాఠశాల ప్రదానోపాధ్యునికి అవకాశము ఇవ్వాలి .

ఇక నైనా అహంకారం తో, అజ్ఞానం తో పేదవాడి ఆకలి మీద వ్యాఖ్యలు చెయ్యరని ఆసిస్తూ ...

★★★



# యధీష్టరుని ధర్మభుద్ధి

చిరంజీవి అయిన మార్కండేయ మహర్షి వద్ద పుణ్యకథలు వినిన తరువాత ధర్మాత్ములైన పాండవులు పరమసాధ్వి అయిన ద్రౌపదీదేవి పురోహితుడైన ధౌమ్యుల వారు ద్వైతవనానికి చేరారు. అక్కడ ఉండగా ఒక రోజు ఒకానొక భూసురోత్తముడు పఱుగులిడుతూ వచ్చి "ఓ ధర్మనరెదనా! యజ్ఞార్థము నేను అరణి (నిప్పు పుట్టించెడు కొయ్య) అరణ్యమునుండి కొనివచ్చి వాటిని ఒక తరుశాఖ మీద పెట్టి మిగిలిన ఏర్పాట్లు చేయుచుండగా ఒక జింక ఎక్కడి నుంచో పఱుగు పఱుగున వచ్చి ఆ వృక్షము ప్రక్కగా వెళ్ళినంత దాని కొమ్ములకు నా అరణి చిక్కుకుంది. అలా నా అరణి తీసుకుని ఆ జింక మళ్ళీ అడవిలోకి పారిపోయింది. నా నిత్యకర్మకు అంతరాయం కలుగ కుండా నా అరిణి తెచ్చి కాపాడు" అని వేడుకున్నాడు.

ఆర్తరక్షణే ప్రథమ కర్తవ్యం అని భావించే ధర్మజుడు వెంటనే తన విల్లందుకుని తన తమ్ములతో పాటు ఆ జింక వెళ్ళిన వైపున పఱుగు తీశాడు. అద్భుత వేగంతో పోతున్న ఆ జింక ఎంత ప్రయత్నించినా వారికి చిక్కలేదు. అలా ఎంతో దూరం ఆ జింక వెనకాల పఱుగెట్టారు పాండవులు. తీవ్రమైన అలసట దప్పిక వారిని బాధించాయి అయినా కర్తవ్య పాలనార్థం జింకను వెంబడిస్తూనేవున్నారు. చివరికి వారు దట్టమైన కాఱడవి లోపలికి చేరుకున్నారు. అక్కడ ఆ జింక కనుమఱుగైపోయింది. మానవ ప్రయత్నం విఫలంకాగా ఎంతో శ్రమతో ఆయాసపడుతున్న పాండవులు ఒక పెద్ద మఱిచెట్టు క్రింద విశ్రాంతి తీసుకున్నారు. అప్పుడు నకులుడు ధర్మరాజుతో ఇలా అన్నాడు "నిరంతరము సత్యమార్గమును అనుసరించుచూ ధర్మముతప్పకుండా చెరించే మనకు ఈ దుర్గతి ఎందుకు పట్టినదో? ఒక జింకను పట్టి ఆ బ్రాహ్మణుని అరణి తిరిగి ఇవ్వలేక పోతున్నామే. హతవిధి"! అది విని ప్రాజ్ఞుడైన యుధిష్ఠిరుడు ఇలా బదులిచ్చాడు

"నాయనా! సుఖము దుఃఖము మనము పూర్వం చేసిన కర్మ బట్టే ఉంటాయి. సత్కర్మలకు సత్ఫలము దుష్కర్మలకు దుఃఖము తప్పదు. చేసిన కర్మ చెడని పదార్థం. కర్మ వశముగా కాక ఏదీ జరుగదు". భీమసేడు ఆ సత్యవాక్కులు విని "అయితే పరసతి పరమపతివ్రత పైగా ఏకవస్త్ర (రజస్వల) గా ఉన్న పాంచాలీ దేవిని కురుసభకు జుట్టుపట్టుకుని ఈడ్చుకువచ్చిన అతిదురాత్ముడైన దుశ్శాశనుని అక్కడే వధించకుండా ఊరక ఉన్నందుకే మనకి ఈ దుర్గతి పట్టి ఉండ వచ్చు" అని అన్నాడు. అది విని శ్రీ కృష్ణ ప్రియ సఖుడైన అర్జునుడిలా అన్నాడు "ధర్మాధర్మ విచక్షణ లేకుండా

# మన పురాణాలు

ఇష్టంవచ్చినట్టు కురువృద్ధుల ముందర నోటికి వచ్చినట్టు మాట్లాడిన ఆ కర్ణుని నోరుమూయించక ఓర్చుకున్నందుకే మనకీ దుఃఖములు". అప్పుడు సహదేవుడు "దుష్టశీలుడైన దుర్యోధనుడు అధర్మ జ్యూదం ఆడి మనలను మోసగించినపుడే దుష్టశిక్షణ చేయనందులకే మనకీ దుర్గతి పట్టినది' అని అన్నాడు (జ్యూదంలో పందెం కాసేవాడే ఆడాలన్నది నియమం. అలా కాకుండా తను ధనంవొడ్డి శకునిచే ఆడించి గెలుచుట అధర్మం అని సహదేవుని ఆంతర్యం)..

ఇలా ఏవిధాల మాటలాడు తున్న సోదరులను చూచి అజాతశత్రుడైన పాండవాగ్రజుడు నకులునితో ఇలా అన్నాడు "నాయనా! నీ సోదరులందరూ తీవ్ర దాహముతో ప్రాణాలుకడపట్టుకు ఉన్నారు. ఈ వృక్షం ఎక్కి దగ్గరలో ఏదైనా జలధార ఉన్నదేమో చూడు". వెంటనే నలుకుడు ఆ చెట్టెక్కి నలువైపులా చూశాడు. దగ్గరలోనే అతి మనోహరమైన తటాకమున్నదని చెప్పాడు. అప్పుడు ధర్మరాజు "నీవు వెళ్ళి నీరు త్రాగి దప్పిక తీర్చుకొని మాకు కూడా కొంత జలం పట్టుకు రా" అని నకులునితో అన్నాడు. నకులుడు వెళ్ళి తటాకములోని నీరు త్రాగబోతుండగా ఒక అశరీరవాణి ఇలా పలికింది "ఓ మాద్రీనందన! ఈ జలములు నా ఆధీనములో ఉన్నాయి. నీవు ఇవి త్రాగదలుచు కుంటే ముందు నా ప్రశ్నలకు సమాధానాలు చెప్పు". దాహముతో తపిస్తున్న నకులుడు ఆ మాటలు పట్టించుకోకుండా నీళ్ళు త్రాగినాడు. మఱుక్షణం నిశ్చేష్టుడై పడిపోయాడు.

ఆ తరువాత సహదేవ అర్జున భీములు ఒక్కొక్కరుగా వచ్చి సాహసించి ఆ తటాకములో నుండీ నీరు త్రాగి మృతుల వలె ఆ తీరమువద్ద పడిపోయినారు. ఎంతకీ తిరిగి రాని సోదరులను వెతుకుతూ చివరికి ధర్మనందనుడు కూడా ఆ తటాకానికి చేరుకున్నాడు. యుధిష్ఠిరుడు తీరమువద్ద పడివున్న తన ప్రియ సోదరులను చూచి ఆశ్చర్యపోయాడు. వారికేమైనదో అని దుఃఖించాడు. అసమానశూరులు వీరాధివీరులైన ఆ నలుగురు ఏ కారణంబుగా ఈ స్థితిలో ఉన్నారో అని బాధపడ్డాడు. పుణ్యచరిత అయిన కుంతీ దేవికి ఈ విషయము తెలిసిన ఎంత దుఃఖించునో అని తలచినాడు. "భీష్మ విదురాది పెద్దలు అడిగితే ఏమి సమాధానము చెప్పాలి?" అని ఇట్లు పరిపరి విధముల వగచి దాహముతో ప్రాణాలుపోతున్న ఆ ధర్మజుడు తటాకములోని జలములు త్రాగుటకు ఉపక్రమించెను. మఱల ఆ అశరీరవాణి ఇట్లనియె "నీ సోదరులు సాహసించి ఈ నీరు త్రాగి మరణించిరి. నీవీనీరు త్రాగవలెనన్న నా ప్రశ్నలకు విమల బుద్ధితో సమాధానములు ఇవ్వవలెను". "అయ్యా! నీవు శివుడవో అగ్నిదేవుడవో వాయుదేవుడవో ఇంద్రుడవో? ఇట్టి అజేయులకు ఈ స్థితిని ఇంకెవరు కల్పించగలరు? నాయందు దయ ఉంచి మీ నిజరూపంబు చూపి నా భయము తొలగించండి" అని వేడుకొనిన అతి ఘోరాకృతిలో ఉన్న యక్షుడు యుధిష్ఠిరుని ఎదుట నిల్చి నా ప్రశ్నలకు ఉత్తరములు ఈమని అడిగెను. సహజ వినయ సౌశీల్యుడైన ధర్మనందనుడు అతనికి ప్రణమిల్లి "దేవా మీ చిత్తము. కానీ నాబోటి వానికి మీ ప్రశ్నలకు జవాబులిచ్చుట సాధ్యమా? అయినా నాకు తెలిసినంతలో చెప్తాను" అని అన్నాడు.

ఆ యక్షుని ప్రశ్నలకు ధర్మజుడు అద్భుతరీతలో ఉత్తరములను ఇచ్చినాడు. సంతృప్తుడైన యక్షుడు "మహాత్మా! నా ప్రశ్నలన్నిటికీ నీవు సదుత్తరములు ఇచ్చి నన్ను మెప్పించినావు. నీ తమ్ములలో ఒకని ప్రాణంబులిచ్చెద. కోరుకొనుము" అని వరమొసంగినాడు. శ్యామాంగుడైన నకులుని బ్రతికించ మని ధర్మరాజు కోరగా యక్షుడు ఆశ్చర్యముగా ఇలా ప్రశ్నించాడు "భీమార్జునులు అతిభీమబలులు. భీమసేనుడు అతని భుజబలముచే నిన్ను నీ సోదరులను అనేక మాల్లు మత్సరముచే చంపాలనుకొన్న దుర్యోధనుని కుయుక్తుల బారినుండి కాపాడినాడు. ఇక అర్జునునికి సాటి రాగల వీరుడు ఈ లోకంలో లేడు. ఆతడే మఱల నీ రాజ్యము నీకు అప్పించగలడు. వీరిలో ఒక్కరిని కోరక నకులుని ఎందులకు

# మన పురాణాలు

కోరినావు"? సమవర్తి అయిన యుధిష్ఠిరుడు ఇలా ధర్మ్యము మాట్లాడినాడు కుంతీదేవి కుమారులైన ముగ్గురిలో నేను మిగిలినాను. అలాగే మాత యగు మాద్రీదేవి ఇద్దరు పుత్రులలో ఒకడైనా బ్రతకాలి కదా! అందుకే నకులుని బ్రతికించమని కోరినాను. ఇట్లు కాక అన్యుల బ్రతికించమని కోరి అధర్మము చేయలేను". ధర్మజుని ధర్మబుద్ధికి మెచ్చి ఆ యక్షుడు "నీ తమ్ములందఱిని బ్రతికించెదను" అని కరుణించినాడు. వెంటనే ఆ నలుగురు లేచి కూర్చున్నారు. వారందరి దాహమూ తీరిపోయినది. ఆ యక్షుడి శక్తి చూచి ఆశ్చర్యపోయి "దేవా! నీవు సామాన్య యక్షుడవు కావు. ఇంద్రుడవో వరుణుడవో అగ్నివో వాయుదేవుడవో లేక ధర్మప్రభువైన నా తండ్రి యముడవో చెప్పుము" అని ప్రార్థింప ధర్ముడు కరుణించి తన నిజ స్వరూపము చూపి వారికి ఆనందము కలిగించినాడు.

"ఓ రాజా! నేను యమధర్మరాజును. సత్యము శౌచము దయ దానం తపం శమము దాంతి యశము జ్ఞానము యుక్తి నా మూర్తులు. నీ ధర్మబుద్ధి పరీక్షించుటకు వచ్చినాను. నీ ధర్మవర్తనమునకు మెచ్చినాను. ఏమి వరము కావలయునో కోరుకొనుము" అని కాలుడు అడిగినాడు. అప్పుడు పాండవాగ్రజుడు ఆ ధర్ముని స్తుతించి "అయ్యా! నా ఆశ్రమము వద్ద ఉండే విప్రోత్తముడి అరణి ఒక హరిణము ఎత్తుకుపోయింది. ఆ మహనీయుని నిత్యకర్మకు లోపము రాకుండా అతనికి ఆ అరణి ఇప్పించు స్వామి"! అని కోరినాడు. అంతట ఆ ధర్ముడు తానే మృగ రూపమున వచ్చెనని ధర్మరాజుకు ఎఱింగించి అతనికి విపుని అరణి ఇచ్చెను. "నాయనా! రానున్న అజ్ఞాతవాసములో మీకు కావలిసిన రూపములు నా అనుగ్రహం వల్ల కలుగుతాయి. ఇందువల్ల అసత్య దోషం కలుగకుండా మీరు అజ్ఞాతవాస కాలము పూర్తిచేయగలుగుతారు. నాయనా ధర్మరాజా! నీ కర్తవ్య దీక్షకు మెచ్చి ఇంకొక వరమిస్తాను కోరుకో" అని కాలుడన్నాడు. అప్పుడు ధర్మనందనుడు "స్వామీ! నీ అనుగ్రహము కన్న నాకు కావలసిన దేమున్నది. నా మనసులో అప్పుడూ క్రోధమోహాలు రాకుండా ఎల్లప్పుడూ ధర్మమార్గాన ఉండేటట్లు ఆశీర్వదించండి" అని కోరినాడు. అటులనే దీవించించి యముడు అదృశ్యమయ్యాక పాండవులు ఆశ్రమము చేరి భూసురునకు అరణి ఇచ్చి ఆనందముగ ఉండసాగిరి.

★★★

## వాల్ పోస్టర్



# " నాగ బంధం "

1962 లో హిమాలయాల ప్రాంతంలో కథ మొదలవుతుంది. కాలవృక్షంలో వందలేళ్లు బందీగా ఉన్న బైరాగి (గరుడ) ఆలి (రిషబ్ సహ్ని) కి బ్రహ్మ కమలం ఎక్కడుందో తెలుసుకునే పని అప్పజెబుతాడు. అది తెలుసుకునే మార్గం ఒక పుస్తకంలో ఉంటుంది. ఆ పుస్తకమెక్కడుందో కనిపెట్టడం ఒక పని. అయితే అదే సమయంలో టెస్లా అనే మరొకడికి ఆ పుస్తకం హిమాలయ ప్రాంతంలోనే దొరుకుతుంది. అది ఈ ఆలి చేతుల్లో పడకుండా జాగ్రత్తగా తీసుకొచ్చి ఆర్కియాలజిస్ట్ ప్రభాకర్ (జగపతిబాబు) కి అందజేస్తాడు.

బ్రహ్మ కమలం చేతికొస్తే ముల్లోకాలని శాసించవచ్చు. ఆ బ్రహ్మ కమలం ఫలానా రోజు తన సమక్షానికి వస్తే శాపవిముక్తుడౌతాడు బైరాగి.

ఇదిలా ఉంటే రుద్ర (విరాట్ కర్ణ) అనే యువకుడు, అతని కుటుంబం ఒక గ్రామంలో ఉంటారు. అతనిని పార్వతి (నభా నటేష్) ప్రేమిస్తుంది.

బ్రహ్మ కమలం శ్రీరంగపురంలోని దేవాలయంలో పద్మనాభ స్వామి విగ్రహంతో పాటు ఉందని తెలుస్తుంది. దానిని తస్కరించే పనికి కొందరు నియమింపబడతారు. అయితే దానిని తస్కరించింది ఎవరు? అది చేతులు మారి రుద్ర వద్దకు ఎలా వస్తుంది. ఇంతకీ రుద్ర ఎవరు? అసలీ బ్రహ్మ కమలం మూలం ఎక్కడ? వీటికి సమాధానాలు

# వాల్ పోస్టర్

చెబుతూ కథ 1752కి వెళ్తుంది. ఆ కథ ఏమిటి? చివరికి ఏమౌతుంది అనేది తెరపై చూడాలి.

సనాతన ధర్మ పరిరక్షణ అనే అంశం మీద సినిమాలు వస్తూనే ఉన్నాయి. మొన్న మధ్య వచ్చిన అఖండ–2 ఒక ఉదాహరణ. అయితే, ఆ విషయాన్ని బలవంతంగా చెప్పడం, సరైన డ్రామా పండకుండా చూపించడం వంటి కారణాల వల్ల ఈ సెల్లింగ్ పాయింట్ కూడా మిస్ అవుతోంది.

అసలు ఈ సినిమాలో ప్రధానమైన మైనస్ ఏంటంటే బ్రహ్మ కమలం దొరికితే ఏమవుతుంది? దాని వల్ల ఏం జరుగుతుంది? అనేది బలంగా ప్రేక్షకుల్లో నాటుకోలేదు. ఎమోషనల్ యాంగిల్ తెరపై నడుస్తున్నా, అది ప్రేక్షకుల మనసుకు చేరదు.

పైగా, చర్చిలో జీసస్ ముందు ఒక చిన్న పిల్ల విలన్ తో "దేవుడు చూస్తూనే ఉన్నాడు మిమ్మల్ని శిక్షిస్తాడు" అంటుంది. అటు జీసస్, ఇటు శివుడు, పద్మనాభ స్వామి వంటి దేవుళ్లు ఉన్నా చివరికి వాళ్లు ఎవరిని కాపాడారు? అసలు వాళ్ల పాత్ర ఏంటో కూడా అర్థం కాని క్లైమాక్స్ ఇది. భగవంతుడు అంటే దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ జరగాలి. కానీ ఇక్కడ దుష్టులతో పాటు శిష్టులూ శిక్ష అనుభవిస్తారు. అక్కడే కథ తేడా కొట్టేసింది.

నెగెటివ్ పాయింట్ ఎలా ఉన్నా ఈ సినిమాలో ముఖ్యంగా టెక్నికల్ యాస్పెక్ట్స్ గురించి చెప్పుకోవాలి.

ఈ సినిమాకు అతిపెద్ద బలం విజువల్స్. సౌందర్ రాజన్ తన అద్భుతమైన సినిమాటోగ్రఫీతో ప్రతి ఫ్రేము ఎంతో గ్రాండ్గా తీర్చిదిద్దారు. ఫ్రేమింగ్, లైటింగ్, కెమెరా యాంగిల్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. విజువల్ ఎఫెక్ట్స్ కూడా ఎక్కువ భాగం ఆకట్టుకుంటాయి. కొన్ని సన్నివేశాలు అటు ఇటుగా ఉన్నా, మొత్తం మీద ఈ చిత్రం గ్రాండ్ విజువల్ అనుభూతిని అందిస్తుంది. ముఖ్యంగా భారీ బడ్జెట్ లేదా అగ్ర దర్శకుడి ప్రాజెక్ట్ కాకపోయినా, ఆ స్థాయి విజువల్ క్వాలిటీని చూపించడం విశేషం.

★★★

# వెబ్ పోస్టర్





. తెలుగులో విభిన్నమైన మైథలాజికల్ డార్క్ థ్రిల్లర్‌గా రూపొందిన 'త్రికాల' చిత్రం థియేటర్ల తర్వాత ఇప్పుడు ఓటీటీ వేదికలపై సంచలనం సృష్టిస్తోంది. 'A Script of God' అనే సబ్‌టైటిల్‌తో వచ్చిన ఈ మూవీ ప్రస్తుతం జియో హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్, సన్ నెక్స్ట్ వంటి మూడు ప్రధాన ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ చిత్రాన్ని దర్శకుడు మణి తెల్లగూటి తెరకెక్కించారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్, ఆమని ప్రధాన పాత్రలు పోషించారు.

దర్శకుడు మణి తెల్లగూటి ఈ చిత్రాన్ని కేవలం డైలాగులకే పరిమితం చేయకుండా కర్మ సిద్ధాంతం, గో సంరక్షణ ప్రాధాన్యత, పునర్జన్మల నేపథ్యాన్ని వెండితెరపై విజువల్ వండర్‌గా ఆవిష్కరించారు. మైథాలజీ, సైకాలజికల్ హారర్, డార్క్ ఫాంటసీ అంశాలను అద్భుతంగా మేళవించి ప్రతి ఫ్రేమ్‌ను క్లాసిక్‌గా డిజైన్ చేశారు. ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడంలో పవన్ చెన్న అందించిన డార్క్ విజువల్స్, షాజీద్ హ్యూమాయన్, హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన మైండ్ బ్లోయింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం ప్రధాన బలాలుగా నిలిచాయి. చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాధిక శ్రీనివాస్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

తెలుగు సినీ ఇండస్ట్రీలో విభిన్నమైన కథాంశంతో, మైథలాజికల్ డార్క్ థ్రిల్లర్‌గా రూపొందిన 'త్రికాల' చిత్రం థియేటర్లలో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. వెండితెరపై ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ విజువల్ వండర్, ఇప్పుడు డిజిటల్ వేదికలపై కూడా తన హవా కొనసాగిస్తోంది. 'A Script of God' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ చిత్రం మే 28న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. దాదాపు రెండు నెలల విరామం తర్వాత గురువారం సన్ నెక్స్ట్ (Sun NXT) ఓటీటీ ద్వారా డిజిటల్ స్ట్రీమింగ్‌ను ప్రారంభించిన ఈ చిత్రం, ఆడియన్స్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో కేవలం రెండు రోజుల్లోనే అమెజాన్ ప్రైమ్ వీడియో (Amazon Prime Video), జియో హాట్‌స్టార్ (Jio Hotstar) ప్లాట్‌ఫామ్‌లలోకి కూడా దూసుకొచ్చింది. ప్రస్తుతం ఈ మూడు టాప్ ఓటీటీల్లో తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ చిత్రం ప్రముఖ రేటింగ్ సంస్థ ఐఎండీబీ (IMDb)లో ఏకంగా 9.1 రేటింగ్ సాధించి టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

సీరియల్

# పడిలేచిన కెరటం



యశోదా కైలాష్

జనవరి ఇరవై ఆరు తారీఖున రాష్ట్ర గవర్నర్ తో బాటూ, మరికొంత మంది మినిష్టర్లు, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ల సమక్షంలో సత్ప్రవర్తన కలిగి, నిజాయితాగా ఉంటూ కష్టపడి పనిచేసివారికి ఒక్కొక్కరికీ పాతిక వేల రూపాయలు ఈనామ్ గా ఇస్తూ ఖైదీలను విడుదల చేసారు.

శ్రీకాంత్ మౌనంగా తల వంచుకుని తన గమ్యం ఎవైపాననుకుంటూ బయలదేరి జనప్రవాహంలో కలసిపోయాడు.

పిల్లల పెళ్లిళ్లు మూడు రోజు ల్లోకి వచ్చేసింది. వినయ్, సందీప్ కలసి ఆఫీస్ లకు దగ్గరగా ఉండేటట్లు హై టెక్ సిటీలో ఒక విల్లా బుక్ చేసారు. కాకినాడలో వారి సొంతింటిని అద్దెకిచ్చేసారు. హరిణి కొన్న ఫ్లాట్ ని సరస్వతమ్మగారికి ఇచ్చేసారు.

పెళ్లికి అమెరికానుండి ఆకాష్ అక్కా, బావ, మిగతా బంధువులందరూ చేరుకున్నారు. బెంగుళూర్ నుండి అర్జున్, రమ్యా వచ్చేసారు. గండిపేటలో ఒక పెద్ద కన్వెన్షన్ హాల్ లో పెళ్లిళ్లకి వేదిక, అలంకరణలు మొదలయ్యాయి. మెహందీ, సంగీత్ పార్టీలు, పెళ్లికూతుళ్లని, పెళ్లి కొడుకులను తయారు చేసే వేడుకలు మొదలయ్యాయి. ఎంతో ప్లేన్డ్ గా అన్ని పద్ధతలనూ పాటిస్తూ శాస్త్రోక్తంగా పెళ్లిళ్లు చేయిస్తున్నారు.

అనుకున్న ముహూర్తానికి రెండు జంటల పెళ్లిళ్లు చాలా గ్రాండ్ గా జరిగాయి. తపస్వి అక్కా, బావ పీటలమీద కూర్చుని కన్యాదానం చేసారు. హరిణి కి బాబాయ్ వరుస అయిన రాఘవరావుగారికి పిల్లలు లేరు. ఆయన, వారి సతీమణి ఇద్దరూ కూర్చుని కన్యాదానం చేసారు. ఇటువంటి అదృష్టానికి తాము పెట్టిపుట్టినందుకు సంతోషంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. మహిమ బాధ్యత మాదే, మా ఇంటి ఆడపిల్లంటూ ఖర్చులన్నీ మానస, సందీపే పెట్టుకున్నారు. తపస్విచేత ఖర్చు పెట్టనీయలేదు. ఆ డబ్బంతా మహిమ పేరు మీద బేంక్ లో వేయమంటూ సలహా ఇచ్చారు.



# పడిలేచిన కెరటం

భూదేవంత అరుగుమీద ఆకాశమంత పందిర వేసి, ఊరంతా చుట్టాలను, స్నేహితులను, హితులను, శ్రేయోభిలాషు లను ఏ ఒక్కరినీ మరచిపోకుండా పిలిచి చక్కని అతిథిమర్యాదలతో జరిపించిన వివాహాలు. వధూవరులకు మరచిపోలేని ఎన్నో మధురానుభూతులను పంచి ఇచ్చింది.

అప్పగింతల సమయంలో మాటి మాటికి గదిలోకి వెళ్లి కళ్లు తుడుచుకు వస్తోంది తపస్వి. మానస ఆ విషయాన్ని గ్రహించింది. మహిమ అత్తగారూ, మామగారు తపస్వితో చాలా సార్లు అన్నారు. మీరు కూడా మా ఇంటికి వచ్చేయండి. అందరం కలసి ఉందామని. మహిమ మీ కళ్లెదురుగానే ఉంటుంది. తన గురించి బెంగ పెట్టుకోకండి. మహిమ, ఆకాష్ ఇద్దరూ ఎక్కడున్నా వాళ్లు సంతోషంగా ఉంటే చాలు. ఆకాష్ కూడా మీకు ఒక కొడుకులా అనుకోండి తపస్వీ. వారిరువురికీ ఏ నియమ నిబంధనలూ లేవు. కావాలంటే మీరే దగ్గర ఉంచుకోండి. మీరు మహిమ మీ నుండి దూరం వెళ్లిపోతోందని భావించద్దొంటూ ధైర్యం చెప్పినా, తపస్వికి దుఖం పొంగుకొస్తోంది.

మానస, సందీప్ లు తపస్విని గదిలోకి పిలిచి ఊరడించసాగారు. చూడమ్మా తపస్వీ, మహిమ విషయంలో ఎంతో తల్లడిల్లావు. దానికి మంచి భర్త, అర్థం చేసుకునే అత్తమామలూ దొరికారు. ఒక పెద్ద కుటుంబంలోకి కోడలిగా వెళ్లింది. ఎంత ఆనందపడాలి!" మనమందరం ఇదే ఊళ్లో ఉంటున్నాం. నీవూ మా దగ్గరకు వచ్చేయి. అందరం కలసి ఆనందంగా ఉందాం. పడినన్నాళ్లూ కష్టాలు పడ్డావు. ఏ సుఖసంతోషానికి నోచుకోలేదు. కానీ ఇప్పుడు? నీకు మహిమ, ఆకాష్ ఉన్నారు. నీ ముద్దు, మురిపాలు, ముచ్చట్లన్నీ వాళ్లతోనే ఇకనుండి. మేము నీ వెన్నంటి లేమా తల్లీ అంటూ సందీప్ అనగానే తపస్వి కళ్లల్లోనుండి కన్నీళ్లు రాలుతున్నాయి. "నీకొకకటి తెలుసా తపస్వీ!?" కష్టాలు మనలను చుట్టుముట్టినపుడు కెరటాన్ని ఆదర్శంగా తీసుకుంటాం. విరిగి పడినందుకు కాదు, పడినా లేచినందుకు. నీవు "పడిలేచిన కెరటానివి" తపస్వీ. లే, ఫ్రెష్ అప్ అయి బయటకు రా. మహీను, ఆకాష్ ను సాగనంపడానికి. అందరూ నీకోసమే ఎదురుచూస్తున్నారంటూ మానస, సందీప్ బయటకు వచ్చారు.

సమాప్తం

కథ

# ఉరి ’ తాళి ‘



ఈ శ్రీనివాస రెడ్డి

“ ఏమండి లాయరు గారు అసలు మీకు మతి ఉండే వాదిస్తున్నారా .దేవుడు మరణించటం ఏమిటి?. ఆయనకు వారసురాలు అంటూ ఈ ముసలావిడ రావటం ఏమిటి ? తగుదునమ్మా అని మీరు ఈ కేసు టేకప్ చెయ్యటం ఏమిటి. అసలు నాకు ఏమి అర్ధం కావట్లేదు “జడ్జి పరంధామం లాయర్ విశ్వనాధం మీద విసుక్కున్నాడు

“ ఎస్ యువర్ ఆనర్ ..ఇందులో అర్ధం కాకపోవటానికి ఏమి లేదు .సిరిపురం గ్రామం లోని వేణుగోపాల స్వామి ఆలయానికి పది ఎకరాల మాగాణి భూమి ఉంది .ఇప్పటి దాక ఆ వేణుగోపాలునికి వారసులు ఎవరో తెలియక పోవటంతో దాని మీద వచ్చే ఆదాయం ప్రభుత్వానికి వెళుతోంది .ఇప్పుడు నా క్లైంట్ ఎల్లమ్మ వారసురాలని తెలియచేస్తూ అందుకు తగిన సాక్ష్యాలు కోర్టు ముందు ఉంచుతున్నాను .కాబట్టి ఆమెను వారసురాలిగా ప్రకటించి ఆ భూమి మీద వచ్చే ఆదాయాన్ని సదరు నా క్లైంట్ అనుభావిన్చేతట్లు ఉతర్వులు ఇవ్వమని కోర్టు వారిని సవివరంగా విన్నవిస్తున్నా “అంటూ తన వాదన వినిపించాడు విశ్వనాధం

“ మీ క్లైంట్ వేణుగోపాలునుకి వారసురాలా .అందుకు సాక్ష్యాలు కుడా కోర్టు ముందు ఉంచావా ..ఏమిటి కోర్టులంటే మరీ అంత వేళాకోళంగా ఉందా ..ఆర్టు సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు నీ మీద చర్యలు తీసుకో బడుతుంది తెలుసా “ ఈసారి జడ్జి పరంధామం అరిచినంత పనిచేసాడు

“ నో యువర్ ఆనర్ , మీ సమయం విలువైనదని తెలుసు, నేను వేళాకోలంగా మాట్లాడటం లేదు .నిజంగానే నా క్లైంట్ వేణుగోపాలునికి వారసురాలు .ఆమె ఆ వేణుగోపాలుడు తాళి కట్టిన తొమ్మిదో భార్య ” అంటూ గట్టిగా బదులిచ్చాడు

లాయర్ విశ్వనాధం అంత గట్టిగా చెపుతున్నాడు విషయం ఏమిటా అని కోర్టుకు సమర్పించి సాక్ష్యాలు పరిశిలించ సాగాడు పరంధామం

“ యువర్ ఆనర ..నా క్లైంటు ఎల్లమ్మను వేణుగోపాలుడు ది12-10-1980 లో వివాహం చేసుకున్నాడు .అందుకు

సాక్ష్యం గా ఆనాడు తీసిన ఫోటోలు మీముందు ఉంచాను .పరిశీలించా మనవి ..”

అప్పటికి గాని పరంధామానికి అర్ధం కాలేదు ఎల్లమ్మ ఓ జోగిని అని.అక్కడి సాంప్రదాయం ప్రకారం చిన్నతనం లోనే ఎల్లమ్మను దేవుడికి ఇచ్చి వివాహం చేసారు .

“ ఆమె ఓ జోగిని ఈ పెళ్లి ఎలా చెల్లుతుంది ...”ప్రశ్నించాడు పరంధామం

“ యువర్ ఆనర్..ఎందుకు ఈ పెళ్లి చెల్లదు ...ఊళ్ళో అందరి సమ్మతితో అందరు చూస్తుండగా ఆ దేవుడితో తాళి కట్టించుకుంది ..పై పెచ్చు ఫోటోలు కుడా ఉన్నాయి సాక్ష్యానికి “

“ ఎలా చెల్లుతుంది .ఆ దేవుడు దిగి వచ్చి పెళ్లి చేసుకున్నాడా ..” వెటకారంగా అడిగాడు పరంధామం

“ ఆ రాముడు దిగి వస్తేనే , ప్రతి ఏడాది సీతారాముల కల్యాణం చేస్తున్నారా ? విగ్రహాలకేగా పెళ్లి చేస్తోంది . ఆ పెళ్లి నిజం అయినప్పుడు ఈ పెళ్లి ఎందుకు చెల్లదు “ లా పాయింటు తీసాడు విశ్వనాధం

“ అసలు ఈ జోగిని అనే ఆచారమే చెల్లదు .ఇంకా పెళ్లి ఎందుకు చెల్లుతుంది ..”

“ ఆ ఆచారమే చెల్లనప్పుడు , ఇంకా ఇలాంటి దురాచారాలు జరుగుతుంటే , అభం శుభం తెలియని అమయకులైన ఆడపిల్లలు బలి అవుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది , కోర్టులు ఏమి చేస్తున్నాయి “ మళ్ళీ బంతిని పరంధామం కోర్టులోకి నెట్టాడు

వేలికేస్తే కాలికి , కాలికేస్తే వెలికి వేస్తున్నాడని అర్ధం చేసుకున్న పరంధామం

“సరే , కాసేపు ఈ పెళ్లి చట్ట పరంగా చెల్లుతుంది అనుకుందాం ..కాని ఈవిడ భర్త అదే ఆ వేణు గోపాలుడు మరణించాడని సాక్ష్యం కావాలి కదా ఆ సాక్ష్యం తీసుకుని రండి ” అంటూ మళ్ళీ బంతిని విశ్వనాధం ముందుకు తోసాడు

“ ఇందులో సాక్ష్యాలు అవసరం లేదు యువర్ ఆనర్ , వేణుగోపాలుడు ద్వాపరయుగం లోనే అవతారం చాలించాడని అందరికి తెలుసు “

“ అవన్నీ పురాణాలు కోర్టుకు సాక్ష్యాలు కావలి ..... ది కోర్ట్ ఇస్ అడ్జర్నడ” అంటూ లేచి వెళ్ళాడు పరంధామం

★★★★★

ఎల్లమ్మ గుడి లోపలి రావటం చూసి వేణు గోపాలుడి గుడిలో ఉన్న వాళ్ళందరూ ఒక పక్కకు జరిగారు. అందులో వాళ్ళ తప్పు ఏమి లేదు, ఎల్లమ్మ అవతారం, ఆకారం అటు వంటిది .ఆస్థిపంజరానికి గుడ్డ చుట్టినట్టు, ముడతలు పడి ఎముకలకు అతుక్కు పోయిన శరీరం, కనుగుడ్లు రెండు లోపలి పీక్కు పోయి నడిచొస్తున్న శవంలా అగుపిస్తోంది .

అక్కడి వాళ్లకు ఎల్లమ్మ తెలియంది గాదు .ఎల్లమ్మ పుట్టి పెరిగింది ఆ ఊళ్లోనే . కాని ఆ ఊళ్లోనే పరాయి మనిషిలా, ఎవరికీ కాని మనిషిగా బతుకుతోంది ఎల్లమ్మ

“ స్వామీ వారికి ఇంకా నైవేద్యం నివేదించ లేదు ..” ఎల్లమ్మ గుడిలోకి ఎందుకు వస్తుందో తెలిసిన గుడి పూజారి నోట్లోనుంచి కాస్త కఠవుగా వచ్చాయి మాటలు

“ ప్రసాదం కోసం రాలేదయ్యా ..” జవాబిచ్చింది ఎల్లమ్మ

మరి ఎందుకొచ్చావ్ అన్నట్టు చూసాడు గుడి పూజారి

“ అయ్యా పూజారి గోరు ..మీ దేవుడు బతికున్నాడా ?..చచ్చిపోయాడా ?” అమాయకంగా అడిగింది ఎల్లమ్మ

ఆ ప్రశ్న విన్న అక్కడున్న వాళ్ళందరూ ఎల్లమ్మ వంక విచిత్రంగా చూడసాగారు

కథ

“ ఏమిటా అప్రాచ్యపు మాటలు..దేవుడేమిటి ,మరణించటం ఏమిటి ..మతి ఉండే మాట్లాడుతున్నావా ?” కోపంతో అరిచినంత పనిచేసాడు పూజారి

ఒక్క క్షణం మౌనంగా ఉండి పోయింది ఎల్లమ్మ

“అదికాదయ్యా అయ్యోరు ..కృష్ణ పరమాత్మ చెట్ల మాటున నక్కితే ఎవరో బోయోడు బాణం పెట్టి కొడితే చనిపోయాడట కదా ?”ఎవరో చెప్పిన కథను అమాయకంగా తిరిగి చెప్పింది ఎల్లమ్మ

“ ఈ తెలివితేటలకు ఏమీ తక్కువ లేదు ..దాన్ని మరణించటం అనరు ...అవతారం చాలించటం అంటారు “ విసుక్కున్నాడు పూజారి

“ ఎదో ఒకటిలే అయ్యా ..కాస్త అదేదో కాగితం ముక్క మీద రాసిద్దురు ..” నసిగింది ఎల్లమ్మ

“ ఏమిటి కాగితం మీద రాసేది నీకేమన్నా పిచ్చి కాని పట్టిందా ..ముందు బయటకు నడువు ..”అంటూ తోసినంత పని చేసాడు పూజారి

పూజారి మాటలు ఏమి పట్టించుకోకుండా “ అయ్యా చచ్చి నీ కడుపునా పుడతా ....అదేదో కాస్త కాగితం ముక్క మీద రాసివ్వయ్యా ..” అంటూ మళ్ళీ పూజారి కాళ్ళ మీద పడబోయింది

“ఒకసారి చెపితే అర్థం కాదా ... ముందు దీన్ని బయటకు గెంటండి “ అక్కడున్న వాళ్ళకు సైగ చేసాడు

అక్కడున్న గుంపులోని ఓ మొగాడు ఎల్లమ్మ చెయ్యి దొరక బుచ్చుకుని బయటకు ఈడ్చుకుంటూ లాక్కుని వెళ్ళాడు

★★★★

“ ఎంటి ఎల్లమ్మా అట్టా ఆపకండా దగ్గుతున్నావు .. ఓ నాలుగు దినాలు పనికి రాకపోతే ఏమైతాది “ బీడిలు చుట్ట కడుతున్న ఎల్లమ్మను ఆప్యాయంగా పలకరించాడు సూపర్ వైజర్ షరీఫ్

“ పనికి రాక పోతే ఈ కాసింత కూడు కూడా దొరకదు బిడ్డా ..” ఆయాస పడుతూ మెల్లగా గొణిగింది ఎల్లమ్మ

“నీ ఒక్కదానికి అంత గంజి దొరకదా ..నన్నడిగితే నేనే పంపిద్దును కదా ..” పెద్ద మనసు చాటుకున్నాడు షరీఫ్

“ఎన్నాళ్ళు పంపిస్తావు బేటా ...ఒక్క రోజుతో పోయేది కాదు ఇది ..పాడు ప్రాణం ..పోయినా బాగుణ్ణు ..”తన పరిస్థితి కి తనని తాను తిట్టుకుంది ఎల్లమ్మ

ఒకప్పుడు ఎట్టా బతికింది ..ఇప్పుడు ఎలా బతుకుతోంది ..ఒక్కసారి కళ్ళ ముందు కదిలాడింది గతం .

ఎల్లమ్మ దేవదాసి కులం లో పుట్టింది . పుట్టగానే ఊళ్ళో ఎదో ప్రాణాంతక కలరా వ్యాధి ప్రబలిందని , అభం శుభం తెలియని వయసులో ఎల్లమ్మను జోగినిగా మార్చి ఆ ఊరి దేవుడు మురళి కృష్ణుడికి ఇచ్చి పెళ్లి చేసారు ఆ ఊరి పెద్దలు .

అజ్ఞానం లో కురుకు పోయిన ఊళ్ళో కలరా రాక ఏమి చేస్తుంది. కలరా రావటానికి కారణం శుభ్రత లేకపోవటం .అది వదిలేసి, ఓ ఆడపిల్లను దేవుడికి ఇచ్చి పెళ్లి చెయ్యటం ఆ ఉరి పెద్దల మూర్ఖత్వానికి తార్కాణం . దేవుడిని వివాహం చేసుకున్నందు ఊళ్ళో వాళ్ళ ద్రుష్టి లో ఎల్లమ్మ జీవితాంతం ‘నిత్య సుమంగళి’గా పరిగణించబడుతుంది.

కాని ఊరికి ఉపకారం అంటూనే ఎల్లమ్మను ఉంపుడుగత్తెగా మార్చుకున్నారు ఆ ఊరి పెద్దలు . ఊరి పెద్దల దృష్టిలో ఎల్లమ్మ ఓ విలాస వస్తువు ,నిత్య వ్యభిచారి

వయసులో ఉన్నంత వరకు ఎల్లమ్మకు ఏ లోటు లేకుండా ఊరి పెద్దలే చూసుకున్నారు ,ఎందుకంటే అవసరం వాళ్ళది కదా ?ఎల్లమ్మ వయసు అయ్యిన తరువాత అవసరం లేకపోవటంతో ఊరి అవతలకు విసిరేశారు .అప్పటినుండి ఎల్లమ్మ జీవితం దుర్భరంగా తయారయ్యింది.ఊరి బయట చిన్న గుడిశలో బతుకు ఈడుస్తోంది.సాయం చెయ్యటానికి ఒక్కరు ముందుకు రాక పోగా వెటకారంగా, సూటి పోటి

మాటలతో ఎల్లమ్మను పొడుచుకు తినే వాళ్ళు .

ఒక దశలో ఎల్లమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోదామని చూసింది ..కాని ధైర్యం చాలలేదు .అప్పటినుండి బీడీల ఫాక్టరీలో బీడిలు చుడుతూ కాలం వెళ్ళపోస్తోంది .

తలచుకుంటేనే గుండెలు బరువెక్కుతున్నాయి, అప్రయత్నంగా ఎల్లమ్మ కళ్ళ నుండి జల జలా కన్నీళ్లు రాలాయి

ఎల్లమ్మ కళ్ళల్లో నీళ్ళు గమనించిన షరీఫ్ ,"అయ్యో ఇంతదానికే ..కన్నీళ్ళా ..నేను లేనా ..నేను సాబ్ తో మాట్లాడి ఎదో ఒకటి చేస్తాను .." సముదాయించ బోయాడు హరీఫ్

" నీకున్న మంచి బుద్ది ..ఆయబ్బకు లేదయ్యా .." ఎల్లమ్మ పక్కనే ఉన్న సత్తమ్మ షరీఫ్ ని చూస్తూ అన్నది . ఆ మాటలు ఎంతవరకు మాట నిలబెట్టుకుంటావు అని అడిగినట్టు ఉన్నాయి

"నిజమే ..ఎక్కడైనా కులీ రోజులెక్కన ఇస్తారు ..కానీ ఇక్కడ బీడీ కట్టల లెక్కన ఇస్తారు .ఎన్ని కట్టలు కడితే అంత డబ్బు వస్తుంది .పాపం ఇక్కడ పనిచేసే వాళ్ళందరూ యాభై ఏళ్లకు పైబడ్డ వాళ్ళే ,అదీ ఆడోళ్ళు ...ముక్కుకుంటూ మూలుగుతూ రోజుకి ఓ వంద రూపాయలు సంపాదిస్తే గొప్పే .అదేమట్టి పని కెళితే ఎక్కువే సంపాదించ వచ్చు, కాని వయసు అయిపొయింది కదా.. వీళ్ళని ఎవ్వరు పిలవరు .అందుకనే ఇక్కడ ఎంత ఇచ్చినా పనిచేస్తారు . రోజుకి 30 నుంచి 35 బీడీ కట్టలు కడతారు .కట్టకు రెండు నుంచి మూడు రూపాయలు వస్తాయి .కట్టలో పాతిక బీడిలు ఉంటాయి .అంటే ఒక బీడీ చుడితే 10 పైసలు అన్నమాట . వీళ్ళ అవసరాన్ని అవకాశం గా తీసుకుంటున్నారు బీడీ కంపెని ఓనర్లు "అని మనసులో అనుకున్నాడు షరీఫ్

"బిడ్డా నా కోసం నువ్వు మాట పడొద్దు ..నాకేదాన్నా సాయం చెయ్య గలిగితే ముసలోళ్ళకు ఇచ్చే ఆ పింఛను ఎదో నాకు ఇప్పిచ్చయ్యా . చచ్చి నీ కడుపున పుడతా, .."షరీఫ్ కాళ్ళు పట్టుకోబోయింది ఎల్లమ్మ

" అయ్యో అంత మాటెందుకు ..నా స్నేహితుడొకడు లాయర్ ఉన్నాడు వాడిని అడిగి చూస్తా .." అంటూ అభయం ఇచ్చాడు షరీఫ్

★★★★

" ఎల్లమ్మా నీకెన్నేళ్ళు ...." అడిగాడు షరీఫ్

" ఎమోనయ్యా ...మాకేమన్నా చదువులా ..చట్టుబండలా ..నేను పుట్టినప్పుడు మనూళ్ళో కలరా వచ్చిందట " గుర్తులు చెప్పింది ఎల్లమ్మ

" అంటే 1970ల లో పుట్టావన్న మాట .."ఊహించాడు షరీఫ్

" అంటే ఎన్నేళ్లు .." అయోమయంగా అడిగింది ఎల్లమ్మ

"ఓ 55 ..56 ఉంటాయి ఎల్లమ్మా ..కాని నీకు పింఛను రావాలంటే 60 ఏళ్ళు దాటాలి "లెక్కకట్టాడు షరీఫ్

" అంటే నాకు పింఛను రాదంటావా .."నిరాశగా అడిగింది ఎల్లమ్మ

" రాదు ...నీకు పింఛను రాయలంటే నువ్వు 1970లో పుట్టినట్టు కాగితం కావాలి ...అది ఇప్పుడు తేవటం కష్టమే ,నువ్వు బడిలో నన్నా చేరి ఉంటె అక్కడ నుంచి అయినా తెద్దును ..అదీ లేదాయే " అంటూ ఆలోచనలో పడ్డాడు షరీఫ్

హరీఫ్ ఏమి చెప్పబోతున్నాడో అని ఆశగా ఎదురు చూడసాగింది ఎల్లమ్మ

ఓ నిమిషం తరువాత .." కాని ఇంకో మార్గం ఉందిలే ,నీకు వితంతు పింఛను వస్తుంది అనుకుంటా ఎల్లమ్మా

..”షరీఫ్ మాట పూర్తి కాక మునుపే

“అదేదో కాస్త చూడయ్యా చచ్చి నీ కడుపునా పుడతా ..” ఎల్లమ్మ ప్రాధేయ పడింది

“ ఇది పెద్ద కష్టమేమి కాదు ఎల్లమ్మా , వృద్ధాప్యపు పింఛను అంటే పుట్టిన తేదీ కోసం తిరగాలి ..ఇదేముంది మీ ఆయన పోయినట్టు ఊరి కాపరి దగ్గర కాగితం రాయించు కొస్తే సరిపోతాది ...ఇంతకీ మీ అయన పేరేమిటి ..” అంటూ అడిగాడు షరీఫ్

హరీఫ్ అడిగిన ప్రశ్నకు ఎల్లమ్మ దగ్గర సమాధానం లేక , మౌనంగా ఉండి పోయింది .

“ ఎం ఎల్లమ్మా మాట్లాడవు ..మీ అయన ఎవరు ,ఎప్పుడు పోయాడు ..”గట్టిగా అడిగాడు షరీఫ్

“ మురళీ కృష్ణుడు ...” గొణుగుతున్నట్టు సమాధానం ఇచ్చింది

“పేరు చెప్పమంటే గొణుగుతావేమిటి విసుక్కున్నాడు షరీఫ్

”మురళీ కృష్ణుడు అయ్యా ..గుళ్ళో ఉంటాడే ఆ సామి ..చిన్నాప్పుడే నన్ను ఆ సామి కిచ్చి పెళ్లి చేసారు “ అంటూ సమాధానం ఇచ్చింది ఎల్లమ్మ

ఎల్లమ్మ సమాధానం విన్న షరీఫ్ బిత్తర పోయాడు ,“అంటే...”అర్థం కాక అడిగాడు

“ అదేనయ్యా ..మేము జోగినులం ..మా కులాచారం ప్రకారం మమ్మల్ని చిన్నప్పుడే దేవుడికిచ్చి పెళ్లి చేస్తారు ..” చెప్పుకొచ్చింది ఎల్లమ్మ

“ మరి ఇప్పుడెట్లా ఎల్లమ్మా ... నీకు దేవుడిని ఇచ్చి పెళ్లి చేసారు అంటున్నావు .అయితే ఈ పింఛను కూడా రాదే “నిరాశతో అన్నాడు షరీఫ్”

“ అట్టా అనమాకయ్యా ...ఎదో ఒక ఉపాయం ఉండక పోదు ..అయినా కృష్ణ పరమాత్ముడు కూడా చచ్చిపోయాడంట కదా..హరిదాసయ్య చెప్పాడు “తనకున్న మిడి మిడి జ్ఞానం తో జవాబిచ్చింది

“ ఏమో ఎల్లమ్మా నాకేలా తెలుస్తుంది మీ దేవుడి గురించి ..అయినా దేవుడు చచ్చిపోవటం ఏమిటి ఎల్లమ్మా ...నీ పిచ్చి కాకపోతే ..”కొట్టి పారేసాడు షరీఫ్

“ నీకు తెలియదయ్యా , నే చెప్పేది నిజం ....కావాలంటే మా గుళ్ళో పూజరయ్య ఉంటాడు అయిన చేత చెప్పిస్తాను “ అమాయకంగా షరీఫ్ ని నమ్మించే ప్రయత్నం చేసింది

“ ఏమో ఎల్లమ్మా .....నాకేం అర్థం కావట్లేదు..సరే పూజారి గారి చేత రాయించుకురా “ అంటూ అప్పటికి తెలివిగా తప్పుకున్నాడు షరీఫ్

★★★★

“ అయ్యా ..పూజారయ్య ..దేవుడు చచ్చి పోయాడని రాసివ్వమంటే ..ఒప్పుకోవట్లేదు ..”కళ్ళ నీళ్ళతో చెప్పింది ఎల్లమ్మ

ఎల్లమ్మ అమాయకత్వానికి షరీఫ్ కి నవ్వు వచ్చింది .ఈ మనుషులు ఆడే వింత నాటకం లో ఎల్లమ్మ లాంటి వాళ్ళు అనేకమంది బలి అయి పోతున్నారు .దేవుడ్ని దేవుడిగా చూడకుండా, మనిషిగా భావించి ఎల్లమ్మ లాంటి అమాయకురాళ్ళను దేవుడికిచ్చి ఇచ్చి పెళ్లి చేస్తారు . మరి దేవుడు మనిషి అయినప్పుడు మరణం కుడా సహజమేగా . ఆ మాటంటే ఒప్పుకోరు ..అవతార సమాప్తం అంటారు .దానికి దీనికి తేడా ఏమిటో ? అని అనుకుంటూ ,పాపం ఎల్లమ్మ పరిస్థితికి జాలిపడటం తప్ప చేసేది ఏమి లేదనుకున్నాడు మనసులో

“ అయ్యా ...” ఆశ చావని ఎల్లమ్మ షరీఫ్ వంక కళ్ళ నీళ్ళతో పిలిచింది

“చెప్పు ఎల్లామ్మా ..”ఎల్లమ్మ ఏమి చేపుతుందా అని

ఎదురు చూడసాగాడు

"అయ్యా గొడవలు అవుతాయని ఇంత వరకు నేను ఎవరి దగ్గరా అనలేదు ..మన ఊరి పెదకాపు ఒకరోజు నా మెడలో పసుపు కొమ్ము కట్టాడు .."మెల్లగా చెవిలో చెప్పింది

ఆ జవాబుకు నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు షరీఫ్ కి

"పెదకాపు ఎల్లమ్మను ఉంచుకున్నాడు అంటే నమ్ముతారు కాని, పెదకాపు ఎల్లమ్మను పెళ్ళాడాడు అంటే ఎవరూ నమ్మరు ... అయినా పెద కాపు పోయి పదేళ్లయ్యింది.... ఎవరు సాక్ష్యం చెపుతారు ..ఎవరు కాగితం ఇస్తారు... అరిచి గీపెడితే ఆ దేవుడన్నా దిగివచ్చి నాతో ఎల్లమ్మకు పెళ్లి అయ్యింది అని చెబుతాడేమో కాని ఈ మనుషులు మాత్రం చచ్చినా ఒప్పుకోరు " అని మనసులో అనుకున్నాడు

"ఏంటయ్యా మాటాడవు .." అమాయకంగా అడిగింది

ఏమి మాట్లాడాలో అర్థం కాక మౌనం గా ఉండి పోయాడు. కాని మనసులో మాత్రం ఎలాగైనా ఎల్లమ్మకు పించను ఇప్పించాలని గట్టిగా నిశ్చయించుకున్నాడు .తన స్నేహితుడు లాయర్ విశ్వనాధం కి జరిగినదంతా చెప్పాడు

★★★★★★

"ఏమండి లాయరు గారు , వేణు గోపాలుడు మరణించాడని అదే అవతారం చాలించాడని సర్టిఫికేట్ తెచ్చారా .." ఎకసెక్కంగా అడిగాడు పరంధామం

" లేదు యువర్ ఆనర్ , ఈవిడ భర్త బతికే ఉన్నాడట ..ఎవరిని అడిగినా అదే చెపుతున్నారు , దేవుడు చిరంజీవి అని .." అంటూ ఆపాడు విశ్వనాధం

" మరింక కేసు ఏముంది ...కేసు కొట్టేస్తున్నాము .." అంటూ తీర్పు రాయటానికి ముందుకు వంగాడు పరంధామం

" ఒక్క నిమిషం యువర్ ఆనర్ ..."

" మళ్ళీ ఏమిటి ...నువ్వేగా భర్త బతికున్నాడన్నావు .."

" ఈవిడ భర్త ఈవిడని సరిగా చుసుకోవట్లేదు ..ఇంటికి వచ్చి 50 ఏళ్ళు అయ్యింది ..అందుకని విడాకులు మంజూరు చేసి ఈవిడ జరుగుబాటు కోసం భరణం ఇప్పించమని కోర్టు వారిని ప్రార్థిస్తున్నా " అంటూ ముగించాడు విశ్వనాధం

అప్పటికి గాని పరంధామానికి అర్థం కాలేదు విశ్వనాధం ఎందుకు కాలికేస్తే వెలికి వేలికేస్తే కాలికి వేసి విసిగిస్తున్నాడో .

" విశ్వనాధం మీ క్లైంట్ బాధను కోర్టు అర్థం చేసుకుంది ..ఇంతకి మీకు ఏమి కావాలి .." అంటూ అడిగాడు పరంధామం

ఎల్లమ్మకు జరిగిన అన్యాయం మొత్తం వివరించాడు విశ్వనాధం .ఎల్లమ్మ వృద్ధాప్యపు పెన్షనుకు కుడా నోచుకో కుండా ఎలా అవస్థ పడుతుందో చెప్పుకొచ్చాడు

మొత్తం విన్న పరంధామం ," ఎల్లమ్మ బాధను ఈ కోర్టు మానాతా దృక్పధం తో అర్థం చేసుకుంది . ఎల్లమ్మ బతకటానికి నెలకు పది వేలు గుడి ఆదాయం లో నుంచి ఇవ్వవలసినదిగా కోర్టు అదేసిస్తోందో .అలాగే ఇకముందున్నా ఇటువంటి అనాగరికమైన జోగిని వ్యవస్థలను పూర్తిగా రూపు మాపెతట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని అదేసిస్తోంది " అంటూ తీర్పు చెప్పాడు పరంధామం

సమాప్తం

సమాప్తం★★★సమాప్తం ★★★





## ఆధ్యాత్మికం

# ధర్మ సందేహాలు

ప్రతి మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలను "తాపత్రయం" అని అంటారు.

"తాపం" అంటే బాధ, దుఃఖం.

ఈ తాపాలు మూడు విధాలుగా ఉంటాయి:

ఆధ్యాత్మిక తాపం
ఆదిభౌతిక తాపం
ఆదిదైవిక తాపం

మనిషి ధనవంతుడైనా, పేదవాడైనా, రాజైనా, సాధారణ వ్యక్తైనా ఈ మూడు రకాల దుఃఖాలను ఏదో ఒక సమయంలో అనుభవించవచ్చు. అయితే వేదాంతం చెప్పేది ఏమిటంటే, పరమాత్మ చింతన, భక్తి, ధ్యానం, ధర్మాచరణ మనసుకు బలాన్ని ఇచ్చి ఈ దుఃఖాలను అధిగమించే శక్తిని పెంచుతాయి.

1. ఆధ్యాత్మిక. దుఃఖం

ఇది మన శరీరం, మనస్సు, బుద్ధి నుండి ఉత్పన్నమయ్యే బాధ.

ఉదాహరణలు

జ్వరం, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు.
కోపం వల్ల ఆరోగ్యం పాడవడం.
అసూయ వల్ల మనశ్శాంతి కోల్పోవడం.
లోభం వల్ల నిద్ర లేకపోవడం.
సోమరితనం వల్ల జీవితంలో వెనుకబడటం.
కపటం వల్ల స్నేహితులను కోల్పోవడం.
మద్యం, మత్తు పదార్థాల అలవాట్ల వల్ల కుటుంబ సమస్యలు.
భయం, ఆందోళన, నిరాశ.
అహంకారం వల్ల బంధాలు దెబ్బతినడం.
అధిక కోరికల వల్ల అసంతృప్తి.

సారం: మనలోనే పుట్టే బాధలు ఆధ్యాత్మిక (అధ్యాత్మిక) దుఃఖాలు.

2. ఆదిభౌతిక దుఃఖం

ఇవి ఇతర జీవులు లేదా ప్రకృతిలోని భౌతిక కారణాల వల్ల కలిగే బాధలు.

ఉదాహరణలు

పాము కాటు.
కుక్క కరవడం.
దోమల వల్ల వ్యాధులు.
పంటలను పురుగులు నాశనం చేయడం.
దొంగతనం.
శత్రువుల వల్ల ఇబ్బందులు.
రోడ్డు ప్రమాదం.
అగ్ని ప్రమాదం.
గాలి, నీరు, భూమి కాలుష్యం వల్ల కలిగే అనారోగ్యం.
అడవి జంతువుల దాడి.

సారం: ఇతర జీవులు లేదా పంచభూతాలతో సంబంధం ఉన్న బాధలు ఆదిభౌతిక దుఃఖాలు.

3. ఆదిదైవిక దుఃఖం

మన నియంత్రణకు అతీతంగా జరిగే ప్రకృతి వైపరీత్యాలు లేదా విశాల ప్రకృతి శక్తులతో సంబంధించిన బాధలు.

ఉదహరణలు

అతివృష్టి.
అనావృష్టి.
తుఫానులు.
పిడుగుపాటు.
భూకంపం.
తీవ్రమైన ఎండలు.
వడగళ్ల వాన.
ప్రకృతి విపత్తుల వల్ల ఆస్తి నష్టం.
మహమ్మారుల వంటి విస్తృత విపత్తులు.
రైతులకు ప్రకృతి కారణంగా పంట నష్టం.

సారం: మనిషి నియంత్రణకు మించిన ప్రకృతి సంఘటనల వల్ల కలిగే బాధలు ఆదిదైవిక దుఃఖాలు.



పరమాత్మ చింతన ఎందుకు అవసరం?

పరమాత్మ చింతన అంటే కేవలం దేవుని పేరు జపించడం మాత్రమే కాదు. ధర్మంగా జీవించడం, సత్యాన్ని అనుసరించడం, మనస్సును ప్రశాంతంగా ఉంచడం, కర్తవ్యాన్ని నిష్కామ భావంతో చేయడం కూడా అందులో భాగమే.

పరమాత్మ చింతన వల్ల:
మనస్సుకు ప్రశాంతత వస్తుంది.
భయం తగ్గుతుంది.
బాధలను తట్టుకునే ధైర్యం పెరుగుతుంది.
కోపం, అసూయ, లోభం తగ్గుతాయి.
సహనం, క్షమ, దయ వంటి సద్గుణాలు పెరుగుతాయి.
కష్టకాలంలో ఆశను కోల్పోకుండా నిలబడగలుగుతారు.
జీవితం పట్ల సమతాభావం ఏర్పడుతుంది.
దీని అర్థం పరమాత్మ చింతనతో అన్ని కష్టాలు పూర్తిగా లేకపోతాయని కాదు; వాటిని ఎదుర్కొనే అంతర్గత శక్తి, ధైర్యం, మనశ్శాంతి పెరుగుతాయని వేదాంతం బోధిస్తుంది.

ఒక చిన్న ఉదాహరణ

ఇద్దరు రైతులకు ఒకే విధంగా అనావృష్టి వచ్చింది.
మొదటి రైతు నిరాశలో కూర్చున్నాడు.
రెండవ రైతు పరమాత్మపై విశ్వాసంతో ధైర్యంగా ప్రత్యామ్నాయ మార్గాలు వెతికి మళ్లీ వ్యవసాయం ప్రారంభించాడు.

ఇద్దరికీ కష్టం ఒకటే. కానీ దాన్ని ఎదుర్కొనే మనోబలం వేరు. పరమాత్మ చింతన ఆ మనోబలాన్ని పెంచుతుంది.

ప్రతి మనిషి జీవితంలో
ఆధ్యాత్మిక,
ఆదిభౌతిక,
ఆదిదైవిక అనే మూడు రకాల దుఃఖాలు రావచ్చు.

వాటిని పూర్తిగా తప్పించుకోవడం ఎల్లప్పుడూ సాధ్యం కాకపోవచ్చు. కానీ ధర్మాచరణ, భక్తి, ధ్యానం, పరమాత్మ చింతన, సత్కర్మల ద్వారా మనిషి అంతర్గత శాంతిని పొందగలడు.

ఆ శాంతి వల్ల ఏ కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుంది. ఇదే తాపత్రయాన్ని అధిగమించే వేదాంత బోధ యొక్క ప్రధాన సందేశం. ★★★★







# " అయ్యగారి సాంబశివరావు "

ఎ.యస్.రావు గా ప్రసిద్ధుడైన అయ్యగారి సాంబశివరావు (1914–2003) భారతదేశ అణు శాస్త్రవేత్త. హైదరాబాదు లోని ఈ.సీ.ఐ.ఎల్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇండియా లిమిటెడ్) సంస్థ వ్యవస్థాపకుడు పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. ఈయన పేరు మీదుగానే హైదరాబాదులో ఈ.సి.ఐ.ఎల్ ఉద్యోగులు నివసించే కాలనీకి ఎ.యస్.రావు నగర్ గా నామకరణం చేశారు.

ఎ.యస్.రావు సెప్టెంబర్ 20, 1914 న పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో జన్మించాడు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి విజ్ఞానశాస్త్రంలో మాస్టరు డిగ్రీ అందుకొని అక్కడే అధ్యాపకునిగా ఆరు సంవత్సరాల పాటు పరిశోధనలు చేశాడు. 1946లో సాంబశివరావు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ చేయటానికి ప్రతిష్ఠాత్మక టాటా ఉపకార వేతనాలకు ఎన్నికైనాడు. 1947లో స్టాన్‌ఫర్డ్ నుండి ఇంజనీరింగు పట్టాపుచ్చుకొని భారతదేశము తిరిగివచ్చిన తర్వాత భారతదేశ అణుశక్తి విభాగములో అణు శాస్త్రవేత్తగా చేరాడు. అక్కడ హోమీ బాబా వంటి ప్రముఖులతో కలసి పనిచేశాడు. ఇతను 2003, అక్టోబర్ 31న మరణించాడు.

సాంబశివరావు హోమీ భాభా, విక్రం సారాభాయ్ లతో కలసి పనిచేశాడు. అతడు భారతదేశంలో గల యువ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారనే పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించాడు. ఈ ముగ్గురు, మరికొంతమంది ప్రతిభావంతులలో ఒకరైన సూరి భగవంతం లతో కలసి ఒక ఎలక్ట్రానిక్స్ కమిటీ యేర్పాటు చేయబడింది. దీనిని "భాభా కమిటీ" అని అంటారు. ఇది పరిశ్రమల అభివృద్ధికి ఎలక్ట్రానిక్స్ అధ్యయనం భారతదేశంలో ఎలా ఉండాలో పరిపూర్ణ నివేదికను, సూచనలను అందజేసింది.



# పిల్లల సైన్స్ కథలు ..

భాభా కమిటీ నివేదిక భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల అభివృద్ధికి మొదటి నమూనా అయింది. ఇది రావుగారి నమ్మకానికి, ప్రయోగాత్మక అనుభవాలకు గుర్తుగా ఉంది. ఈ నివేదిక ప్రాప్తికి భారత ప్రభుత్వం స్వంతంగా ఇసిఐయల్ అనే సంస్థను 1967 ఏప్రిల్ 11 లో స్థాపించింది. దీనికి ఛైర్మన్ గా విక్రం సారాభాయ్, మొదటి బోర్డు డైరక్టర్ రావు మేనేజింగ్ డైరక్టర్ గా వ్యవహరించాడు. మొదటి పది సంవత్సరాలలో రావు ఇసిఐయల్ కు చుక్కానిగా ఉండి ఉత్పత్తి సామర్థ్యాన్ని, వ్యాపారాన్ని, సహాయాన్ని, ఉపాధి సామర్థ్యాన్ని విశేషంగా పెంచారు. ఈ సంస్థలో రావు అనుభవాల వలన భారత ప్రభుత్వం 1971 లో రావుగారిని ఎలక్ట్రానిక్స్ కమిషన్ లో ముఖ్య సభ్యునిగా నియమించింది.

డా. ఎ.ఎస్.రావు గారు ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త, ఇంజనీరు, వ్యవస్థాపకుడు, నాయకుడు. స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించడంలో, భారత అణు రియాక్టర్లను నియంత్రించు వ్యవస్థలను అభివృద్ధిచేయుటకు కాస్మిక్ కిరణాలపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్త. ఆయన ప్రసిద్ధ మానవతా వాది, సామ్యవాది. ఆయన మధ్య తరగతి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాడు. ఆయన కాలంలో సామాన్య ప్రజలకు మరుగుదొడ్లు కట్టించుటకు విశేషకృషి చేయడం అతనికికు ప్రజలపై ఉన్న అభిమానానికి గుర్తుగా చెప్పుకోవచ్చు.


డా.ఎ.ఎస్ రావు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసి భారత దేశ ఖ్యాతిని పెంపొందించిన వ్యక్తి. అతను 31 అక్టోబర్, 2003 న మరణించాడు.

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) లో కాస్మిక్ కిరణాలపై పరిశోధనల్లో డాక్టర్ ఏఎస్‌రావు అద్భుత విజయం సాధించారు. ఆసియా ఖండంలోనే మొదటిసారిగా భారత్ రూపొందించిన అణు రియాక్టర్ అప్సరకు కంట్రోల్, మానిటరింగ్ పరికరాలను సమకూర్చారు. బార్క్‌లో ఎలక్ట్రానిక్స్ గ్రూప్‌కి డైరెక్టర్‌గా పనిచేసినపుడు డిజైన్, డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ అంశాల మీద పరిశోధనలు చేశారు. అప్పుడే స్వదేశీ పరిజ్ఞానంతో డిఫెన్స్, అణుశక్తిరంగాలకు ఎలక్ట్రానిక్స్ వ్యాప్తి చేయాల్సిన అవశ్యకత ఏర్పడింది. దీంతో కేంద్రం హోమి జే బాబా నేతృత్వంలో విక్రమ్ సారాభాయ్, భగవంతం, ఏఎస్‌రావు సభ్యులుగా ఎలక్ట్రానిక్స్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతిపాదన నుంచి ఉద్భవించిందే ఈసీఐఎల్ సంస్థ.

హైదరాబాద్‌లో ఈసీఐఎల్ సంస్థ ఆవిర్భావానికి డాక్టర్ ఏఎస్‌రావు కృషి మరవలేనిది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, అణు శాస్త్రవేత్త హోమి జె. బాబాతో ఉన్న పరిచయాలతో 1967 ఏప్రిల్ 11న కాప్రాపట్టణం కుషాయిగూడలో ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ను స్థాపించి డాక్టర్ విక్రం సారాభాయ్ ఛైర్మన్‌గా, ఏఎస్‌రావు ఎండీగా వ్యవహరించారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నలుపు–తెలుపు టీవీలు, కంప్యూటర్‌లను రూపొందించారు. సంస్థ స్థాపనతో దేశంలోని అనేక ప్రాంతాల వారికి ఉద్యోగావకాశాలు లభించాయి. ప్రస్తుతం ఇందులో సుమారు 3వేల మంది పనిచేస్తున్నారు. విభిన్న రంగాలకు ఉత్పత్తులను అందజేస్తూ సంస్థ అగ్రస్థానంలో నిలుస్తోంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, చంద్రయాన్ 32మీటర్ డీఎస్ఎన్ యాంటీనా, బ్రహ్మోస్ మిసైల్ చెక్అవుట్ వెహికల్, అణువిద్యుత్ కంట్రోల్ సిస్టమ్స్, మేజర్ అట్మాస్పెరిక్ చెరెంకోవ్ ఎక్స్‌పెరిమెంట్ (మేస్) టెలిస్కోప్, నిషేధిత ప్రాంతాల్లో భద్రతకు రోడ్డు బ్లాకర్, ఎక్స్‌రే బ్యాగేజ్.. ఇలా రక్షణ, అంతరిక్షం తదితర రంగాలకు పలు ఉత్పత్తులను అందించింది.

★★★★

# తాతయ్య కథలు ..



## టక్కరి నక్క

అనగనగా ఒక నక్క నక్కంటే ఇక చెప్పాల్సిందేముంది? అది భలే టక్కరిది. ఎంత వాళ్ళనైనా సరే ఇంతలో బోల్తా గొట్టించేది.

ఒక రోజు అది అడవిలో తిరుగుతుండగా దానికొక ఏనుగు శవం కన్పించింది. ఇంకేముంది? నక్క ఎగిరి గంతేసింది. ఈ మధ్య దానికి ఏనుగు మాంసం ఎప్పుడూ చిక్కలేదు. ఏనుగంటే మాటలా? దాన్ని చంపడం సింహానికి తప్ప ఎవరికీ సాధ్యంకాదు. అటువంటి ఏనుగు అనుకోకుండా తనకు దక్కింది. అంతేనా? ఏనుగంటే చిన్నదిగాదు. చిన్న కొండంత వుంటుంది. కనీసం ఓ నెలరోజులైనా హాయిగా తినొచ్చు. నెలనాళ్ళు తిండికోసం వెతుక్కోనక్కరలేదు.

ఇలా ఇలా అనుకొంటూ, నోట్లో నీళ్ళు వూరుతుంటే నక్క ఏనుగు దగ్గరి కెళ్ళింది. చర్మాన్ని చీలుద్దామని చూచింది. అయితే ఏనుగు చర్మం చాలా మందం. చాలా గట్టి కదా. నక్కగోళ్ళేమో అంత వాడిగా లేవు. ఏం చెయ్యాలబ్బా అనుకొంటూ చూస్తూ కూచుంది.

ఇంతలో జరగరానిది జరిగింది. ఓ సింహం అటు వచ్చింది. నక్క గొంతులో వెలక్కాయపడ్డట్టయింది.

'ఈ సింహం ఏనుగుని వదిలి పెడుతుందా? పెట్టదు. పీకలదాకా మెక్కుతుంది. తర్వాత తన పెళ్ళాన్నీ, బిడ్డల్నీ తీసుకొచ్చి వాటికి మేపుతుంది. ఇక తనకి వట్టి ఎముకలు తప్ప ఏమీ మిగలవు. సరే అయినా ఏదో ఒకటి చెయ్యాలి' అనుకొంది నక్క

సింహానికి ఎదురువెళ్ళి "మహారాజా! వచ్చారా! తమకోసమే ఎదురు చూస్తున్నాను. ఈ ఏనుగును బోల్తా కొట్టించి చంపాను. కానీ ఏనుగంటే రాజావారికిష్టమని తెలిసిందాన్ని కాబట్టి మీ కోసం ఎదురు చూస్తూ దీన్ని ఏ జంతువూ ఎంగిలి చెయ్యకుండా కాపలా కాస్తున్నాను. ఆరగించండి' అని ఎక్కడలేని గౌరవం వుట్టిపడేలా అనింది.

'నక్క ఏనుగును చంపడం. దాన్ని నేను తినడమా? ఎంత సిగ్గు చేటు' అనుకొంది సింహం. 'నక్కబావా! ఇది నీ సొమ్ము. నీ కష్టార్జితం. ఇది నీకే దక్కడం న్యాయం' అంటూ వెళ్ళిపోయింది.

''హమ్మయ్య గండం గడిచింది' అని నక్క మళ్ళీ ఏనుగు చర్మాన్ని చీల్చడానికి కూర్చుంది. ఎంత చీల్చినా చీలితేగా, నక్క ఇలా తంటాలు పడుతుంటే పెద్దపులి ఒకటి ఎదురుగా వస్తోంది. 'చచ్చాంరా బాబూ. ఇది యమ తిండిపోతు.

పైగా దీనికి గంపెడు సంసారం. ఒక్కముక్క కూడా నాకు మిగల్చదు' అనుకొంది నక్క. 'అయినా సింహాన్నే బురిడీ కొట్టించిన నాకు పులి ఒకలెక్కా అనుకొని "రా పులిబావా రా! ఎంతైనా నువ్వు అదృష్టజాతకుడివి. ఇప్పుడే సింహం ఈ ఏనుగుని చంపి స్నానానికి వెళ్ళింది. వచ్చేదాకా ఏ పులీ దీన్ని తాకకుండా చూడమని నన్ను కాపలా పెట్టింది. అయినా ఈ పాడు సింహానికి పులులంటే చచ్చేంత కోపం ఎందుకనో? పులిని తలచుకొంటేనే ఒంటికాలు మీద లేస్తోంది. ఇంతకు ముందు ఇలానే సింహం ఓ ఏనుగును చంపి స్నానానికెళితే ఒకపులి వచ్చి ఏనుగు మెదడుకాస్తా తినేసిందట గదా!" అని రాగాలు తీస్తూ చెప్పింది.

పులికి పై ప్రాణాలు పైనే పొయ్యాయి. "అవును తాను ఎంతైనా అదృష్టజాతకుడే. ఒక్క నిమిషం ముందు వచ్చివుటే ఏమై ఉండేది? సింహం చేతిలో కుక్కచావు చావల్సి వచ్చేది. ఇప్పుడైనా ఈ నక్క చెప్పబట్టి సరిపొయ్యింది. లేకపోతే ఈ ఏనుగును తినబోయి సింహం నోట్లో పడేదాన్ని "అనుకొని ఒకే పరుగు లంచించుకొంది. దాని పరుగు చూసి నక్క నవ్వు ఆపుకోలేకపొయ్యింది.

మళ్ళీ ఏనుగును చీల్చడానికి పూనుకొని ఏనుగు చర్మాన్ని పీకింది నక్క ఎంత లాగినా చర్మం చీలితేగా శ్రమ తప్ప ఫలితం దక్కడంలేదు. ఈసారి ఎవరు వస్తారోనని అనుమానంగా అటూ ఇటూ చూసింది. అనుకొన్నంత పని జరగనే జరిగింది. అల్లంత దూరం నుంచి ఓ చిరుతపులి వస్తోంది.

చిరుతపులి చారలచారల తోలు చూస్తేనే నక్కకు చచ్చేంత భయం పైగా చిరుతపులి మహా కోపిష్టి ఏ మాటా చెప్పేదాకా వినదు. భలే దుడుకు. ఏం చెయ్యాలి?' అనుకొంటుండగానే జొల్లు కార్చుకుంటూ చిరుత రానేవచ్చేసింది. నక్క తక్కువ తినిందా! ఓ ఉపాయం పన్నింది. 'చిరుతగోళ్ళు, కోరలు చాలా వాడిగా వుంటాయి. దానిచేత ఏనుగు చర్మాన్ని చీల్చిస్తే తొందరగా తినచ్చు' అనుకొంది.

"చిరుతబావా! రారా! సమయానికి వచ్చావు. ఈ ఏనుగును సింహం చంపి నన్నుకాపలా పెట్టింది. స్నానానికి వెళ్ళి వస్తానంది. ఏమైనా అది రావడానికి గంటయినా పడుతుంది. ఇంతలో ఆ పక్క కొంచెం లాగించెయ్, అడిగితే నేనేదో చెపుతాగా. కాపలా కాసినందుకు నాకు భాగం పెట్టిందిలే. అది నీకిస్తా అంతే. ఎంతైనా నువ్వు నాకు కావల్సిన వాడివి. పైగా పాపం ఆకలితో వున్నట్టున్నావు" అంది.

చిరుతకు ఏనుగు మాంసమంటే నోరూరుతోంది. సింహమంటే గుండెల్లో గుభేలుమంటోంది.

"ఆ పాపిష్టి సింహంతో పనిగాదు. అనుమానం వచ్చి వెనక్కి వచ్చినా వస్తుంది. బతికుంటే బలుసాకు తినొచ్చు. నాకంత అదృష్టం లేదులే నక్కబావా" అని చిరుత వాపోయింది.

"ఏం ఫరవాలేదు చిరుతా! నేను కాపలా వుంటాగా, కానీయ్, ఇదిగో నేనీ రాయిమీద ఎక్కి చూస్తుంటా. సింహం వచ్చే దారి నాకు తెలుసుగా, కన్పించగానే అరుస్తా. బొక్కిందే దక్కింది అనుకొని పరుగెత్తు" అని భరోసా యిచ్చింది నక్క

చిరుత ఆకల్ని చంపుకోలేకపొయ్యింది. ఏనుగు దగ్గరికొచ్చి వాసన చూసింది. తర్వాత రంగంలోకి దిగింది. వాడిగోళ్ళతో, కోరలతో చర్మాన్ని చీల్చింది. ఇక నోరు పెట్టబోతోంది. అంతే సింహం వచ్చేసింది. వచ్చేసింది. అని నక్కగావుకేకలు పెట్టింది.

ఇక చెప్పేదేముంది? చిరుత క్షణం వుంటే వొట్టు. ఒంటికాలు మీదు దౌడుతీసి ఆమడదూరం పెరుగెత్తింది.

నక్క లక్షణంగా లొట్టలు వేస్తూ ఏనుగుని ఆరగించింది. ఒక్క రోజుగాదు నెలరోజులు పీకలదాకా ఆరగించింది.


★★★

# సృజన

**బొమ్మకు రంగులు వెయ్యండి**



## దారి కనిపెట్టటానికి సహాయం



# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




ఈ మాసం అన్ని రంగాల వారికి యోగదాయకమే. ధనలాభం, వస్త్రప్రాప్తి ఉన్నాయి. వ్యవహారాల్లో చాకచక్యంగా మెలుగుతారు. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. ఖర్చులు విపరీతం. డబ్బుకు ఇబ్బంది ఉండదు. తరచు ఆత్మీయులతో సంభాషిస్తుంటారు. దంపతుల మధ్య ఏకాభిప్రాయం నెలకొంటుంది. వివాహయత్నాలు సాగిస్తారు. ఒక సంబంధం కలిసివస్తుంది. ఇతరుల తాహతును క్షుణ్ణంగా తెలుసుకోండి. చిన్ననాటి గురువులు తారసపడతారు. గత సంఘటనలు ఉల్లాసం కలిగిస్తాయి. సంతానం ఉన్నత విద్యాయత్నం ఫలిస్తుంది. వ్యాపారాల్లో ఆటుపోట్లను సమర్థంగా ఎదుర్కుంటారు. మీ పథకాలు మునుముందు సత్ఫలితాలిస్తాయి. ఉద్యోగస్తులకు ఏకాగ్రత, సమయపాలన ప్రధాన ఉపాధ్యాయులకు స్థానచలనం కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు.




రుణవిముక్తులై తాకట్టు విడిపించుకుంటారు. ఖర్చులు భారమనిపించవు. కొత్త యత్నాలకు శ్రీకారం చుడతారు. అవకాశాలను తక్షణం అందిపుచ్చుకోండి. అనుమానాలు, అపోహలకు తావివ్వవద్దు, పరిచయాలు, బలపడతాయి. ముఖ్య సమాచారం అందిస్తారు. గృహమార్పు అనివార్యం. విలువైన వస్తువులు జాగ్రత్త. బాధ్యతలు పురమాయించవద్దు. ఫోన్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. పత్రాల్లో వివరణలు అనుకూలిస్తాయి. సంతానం కదలికలపై దృష్టి సారించండి. ఏ విషయాన్నీ తేలికగా తీసుకోవద్దు. ఉద్యోగస్తులకు ఉన్నత పదవీయోగం, వ్యాపారాలు ఊపందుకుంటాయి. నష్టాలను భర్తీ చేసుకుంటారు. ఉపాధి పథకాలు చేపడతారు. వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి.




అనుకున్న లక్ష్యం సాధిస్తారు. మీ సమర్థతపై గురి కుదురుతుంది. ఆదాయానికి తగ్గట్టుగా బడ్జెట్ వేసుకుంటారు. అంచనాలు ఫలిస్తాయి. ప్రముఖులను ఆకట్టుకుంటారు. కొత్త వ్యక్తులతో జాగ్రత్త. ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. పత్రాలు లభ్యమవుతాయి. మీ శ్రీమతి వైఖరిలో మార్పు వస్తుంది. కుటుంబ సౌఖ్యం, ప్రశాంతత పొందుతారు. మీ ప్రమేయంతో ఒక సమస్య సానుకూలం అవుతుంది. సంతానం చదువులపై దృష్టి పెడతారు. బంధుమిత్రుల రాకపోకలు అధికమవతాయి. గృహం సందడిగా ఉంటుంది. ఉపాధి పథకాలు చేపడతారు. వ్యాపారాల్లో స్వల్ప చికాకులు మినహా ఇబ్బందులు వుండవు. చిరువ్యాపారులకు ఆశాజనకం. ఉద్యోగస్తులకు పదోన్నతి. వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. ఏకాగ్రతతో వాహనం నడపండి.



# రాశి ఫలాలు


## ఈ నెల మీ అదృష్టం....




ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. పురోగతి లేక నిస్తేజానికి లోనవుతారు. ఖర్చులు విపరీతం. మీ కష్టం మరొకరికి కలిసివస్తుంది. ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగేయాలి. దంపతుల మధ్య అరమరికలు తగవు. వ్యవహారాలతో సతమతమవుతారు. ఆత్మీయులతో సంభాషణ ఉపశమనాన్నిస్తుంది. ఆహ్వానం, నోటీసులు అందుకుంటారు. ఒక సమాచారం తీవ్రంగా ఆలోచింపచేస్తుంది. సోదరులతో సంప్రదింపులు జరుపుతారు. ఒంటెద్దు పోకడ తగదు. అనుభవజ్ఞుల సలహా పాటించండి. సంతానం ఉన్నత విద్యాయత్నం ఫలిస్తుంది, చిన్ననాటి పరిచయస్తులను కలుసుకుంటారు. ఆరోగ్యం జాగ్రత్త అతిగా శ్రమించవద్దు. వృత్తి ఉద్యోగ బాధ్యతల పట్ల శ్రద్ధ వహించండి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. నూతన వ్యాపారాలు కలిసిరావు. ఆకస్మిక ప్రయాణం చేయవలసి వస్తుంది.




సంతోషకరమైన వార్తలు వింటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. అవకాశాలను అందిపుచ్చుకుంటారు. ఆదాయం సంతృప్తికరం. దుబారా ఖర్చులు విపరీతం. ఆప్తులకు సాయం అందిస్తారు. కష్టమనుకున్న పనులు తేలికగా పూర్తిచేయగల్గుతారు. తెగిపోయిన బంధుత్వాలు బలపడతాయి. సంతానం ఉన్నత విద్యాయత్నం ఫలిస్తుంది. తరచు ఆత్మీయులతో కాలక్షేపం చేస్తారు. మీ సాయంతో ఒకరికి మంచి జరుగుతుంది. గృహమరమ్మతులు చేపడతారు. వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. పత్రాల్లో సవరణలు సాధ్యపడవు. మరోసారి యత్నించండి. నేడు అనుకూలించనిది రేపు సాధ్యపడుతుంది. విందుకు హాజరవుతారు. బెట్టింగ్లకు పాల్పడవద్దు.




కార్యసిద్ధి, వ్యవహారజయం ఉన్నాయి. మాటతీరుతో ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చాకచక్యంగా అడుగులేస్తారు. అప్రయత్నంగా అవకాశాలు కలిసివస్తాయి. ఆదాయం సంతృప్తికరం. ఆర్భాటాలకు విపరీతంగా వ్యయం చేస్తారు. పరిచయస్తులు, ధనసహాయం అర్థిస్తారు. పెద్దమొత్తం సాయం తగదు. మీ ఇష్టాయిష్టాలను సామరస్యంగా తెలియజేయండి. వేడుకను ఘనంగా చేస్తారు. మీ ఉన్నతి కొందరికి అపోహ కలిగిస్తుంది. విమర్శలు, వ్యాఖ్యలు పట్టించుకోవద్దు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సానుకూలమవుతాయి. అవివాహితులు శుభవార్త వింటారు. సంతానం అత్యుత్సాహం అదుపు చేయండి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆటుపోట్లకు ధీటుగా స్పందిస్తారు. అధికారులకు హోదా మార్పు, స్థానచలనం, నిరుద్యోగులకు ఉద్యోగయోగం. ముఖ్యులకు స్వాగతం, వీడ్కోలు పలుకుతారు.



## రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




ప్రతి విషయంలోను మీదే పైచేయి. వాగ్ధాటితో నెట్టుకొస్తారు. కార్యసిద్ధి, వస్త్రప్రాప్తి ఉన్నాయి. ఆదాయం బాగుంటుంది. వాహనం, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. రశీదులు, కలక పత్రాలు జాగ్రత్త. దంపతులు ఏకాభిప్రాయానికి రాగలుగుతారు. ప్రముఖులతో పరిచయాలు బలపడతాయి. కీలక బాధ్యతలు స్వీకరిస్తారు. బంధుమిత్రుల రాకపోకలు అధికమవుతాయి. గృహం నిత్యం సందడిగా ఉంటుంది. సంతానానికి శుభఫలితాలున్నాయి. మీ చొరవతో వివాహసంబంధం కుదురుతుంది. తరచు సన్నిహితులతో సంభాషిస్తుంటారు. కనిపించకుండా పోయిన పత్రాలు లభ్యమవుతాయి. ఉద్యోగస్తులకు బదిలీతో కూడిన పదోన్నతి, ఉపాధ్యాయులకు ఒత్తిడి, పనిభారం. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉమ్మడిగా కంటే సొంత వ్యాపారాలే కలిసివస్తాయి. వాయిదా పడిన మొక్కులు తీర్చుకుంటారు.




ఈ మాసం ద్వితీయార్ధం అనుకూలం. తలపెట్టిన కార్యం విజయవంతమవుతుంది. కొత్తపనులు చేపడతారు. అప్రయత్నంగా అవకాశాలు కలిసివస్తాయి. ఆహ్వానం అందుకుంటారు. తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. సంతానం ఉన్నత చదువులు కోసం శ్రమిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలేర్పడతాయి. వ్యవహార ఒప్పందాల్లో ఏకాగ్రత వహించండి. అనాలోచిత నిర్ణయాలు తగవు, అనుభవజ్ఞుల సలహా పాటించండి. మొహమ్మాటాలు, భేషజాలకు పోవద్దు. చిన్నవాటి పరిచయస్తులు తారసపడతారు. గత సంఘటనలు అనుభూతినిస్తాయి. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. నూతన పెట్టుబడులను తరుణం కాదు. ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలను సరిదిద్దుకుంటారు. వేడుకకు హాజరవుతారు. వాహనం ఇతరులకు ఇవ్వవద్దు.





గ్రహాల సంచారం ప్రతికూలంగా ఉంది. వ్యవహారాల్లో ఏకాగ్రత వహించండి. పనిభారం, ఒత్తిడి అధికం. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. ఆలోచనల్లో మార్పు వస్తుంది. మనోధైర్యంతో ముందుకు సాగుతారు. దంపతుల మధ్య సఖ్యత లోపం. చిన్న విషయానికే ఆందోళన చెందుతారు. ఖర్చులు విపరీతం. గృహోపకరణాలు మరమ్మతుకు గురవుతాయి. ఆత్మీయుల రాక ఉల్లాసాన్ని కలిగిస్తుంది. కొత్త యత్నాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సంతానానికి ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. పత్రాల్లో సవరణలు అనుకూలిస్తాయి. ఒక ఆహ్వానం సందిగ్ధానికి గురిచేస్తుంది. అయిన వారితో సంప్రదింపులు జరుపుతారు. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ఉద్యోగస్తులకు బాధ్యతల మార్పు, అధికారులకు స్థానచలనం. ఆస్తి వివాదాలు కొలిక్కివస్తాయి.



# రాశి ఫలాలు ఈ నెల మీ అదృష్టం....




ఈ మాసం నిరాశాజనకం. ప్రతి విషయంలోను అప్రమత్తంగా ఉండాలి. తప్పటడుగు వేసే ఆస్కారం ఉంది. సన్నిహితుల సలహా పాటించండి. ఏ విషయాన్ని తేలికగా తీసుకోవద్దు. ఆత్మీయులతో తరచుగా సంభాషిస్తుంటారు. ఒక సమాచారం ఉపశమనం కలిగిస్తుంది. ఖర్చులు అధికం. చేతిలో ధనం నిలవదు. రుణాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. ఆరోగ్యం నిలకడగా ఉంది. మీ శ్రీమతి ప్రోద్బలంతో కొత్తయత్నాలు చేపడతారు. కలిసివచ్చిన అవకాశాన్ని తక్షణం అందిపుచ్చుకోండి. అనుమానాలు, అపోహలకు తావివ్వవద్దు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సానుకూలంగా సాగుతాయి. ఉపాధి పథకాలు సామాన్యంగా సాగుతాయి. వ్యాపారాభివృద్ధికి పథకాలు రూపొందిస్తారు. సరుకు నిల్వలో జాగ్రత్త, పందాలు, బెట్టింగ్లకు పాల్పడవద్దు.




అన్ని రంగాల వారికి కలిసివచ్చే సమయం. లక్ష్యం నెరవేరుతుంది. వ్యూహాత్మకంగా అడుగులేస్తారు. రావలసిన ధనం అందుతుంది. అవసరాలు తీరుతాయి. ఆత్మీయులకు సాయం అందిస్తారు. మీ చొరవతో ఒక సమస్య సానుకూలమవుతుంది. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. కుటుంబ సౌఖ్యం పొందుతారు. సంతానం కదలికలపై దృష్టిపెట్టండి. చెప్పుడు మాటలు పట్టించుకోవద్దు. వ్యవహార ఒప్పందాల్లో ఏకాగ్ర వహించండి. పెద్దల గురించి ఆందోళన చెందుతారు. సోదరుల మధ్య కొత్త విషయాలు ప్రస్తావనకు వస్తాయి. మీ ప్రతిపాదనలకు స్పందన లభిస్తుంది. వ్యాపారాల్లో ఆశించిన లాభాలు గడిస్తారు. చిరు వ్యాపారులకు ఆశాజనకం. వృత్తుల వారికి ఆదాయాభివృద్ధి ఉద్యోగస్తులకు పదవీయోగం, అధికారులకు హోదా మార్పు, ఏకాగ్రతతో వాహనం నడపండి.




నిర్దిష్ట ప్రణాళికలతో ముందుకు సాగుతారు. వ్యూహాలు, అంచనాలు ఫలిస్తాయి. ఆశలొదిలేసుకున్న ధనం అందుతుంది. దుబారా ఖర్చులు తగ్గించుకుంటారు. పరిచయస్తులు ధనసహాయం అర్థిస్తారు. పెద్దమొత్తం సాయం తగదు. వివాహయత్నం ఫలిస్తుంది. కళ్యాణమంటపాలు అన్వేషిస్తారు. బంధుమిత్రులు రాకపోకలు అధికమవుతాయి. కీలక వ్యవహారాలు మీ సమర్థంలో సాగుతాయి. మీ సలహా ఉభయులకూ ఆమోదయోగ్యమవుతుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తవుతాయి. మీ శ్రీమతి ఆరోగ్యం కుదుటపడుతుంది. చిన్ననాటి ఉపాధ్యాయులను కలుసుకుంటారు. పత్రాల రెన్యువల్లో జాప్యం తగదు. నిరుద్యోగుల కృషి ఫలిస్తుంది. ఉద్యోగస్తుల కార్యక్రమాలు ప్రశాంతంగా సాగుతాయి. నూతన వ్యాపారాలు కలిసివస్తాయి. విందులు, వేడుకలకు హాజరవుతారు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com


**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక 2026 నుండి


ప్రతి వెల. **రూ. 50 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 500/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 2500/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక
రూ.200 విలువచేసే పుస్తకాలను
ఉచితంగా పంపబడును





చందా కట్టదలచిన వారు కింది
నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే
చెయ్యండి
7 8 9 3 1 1 1 9 8 5
చందా కట్టిన వారికి ప్రతి నెల
flip బుక్ పాస్ వర్డ్ తో
పంపబడును

